www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 19-1-2019 | పేజీలు: 16 + 20 | వెల: రూ. 6.50 | సంపుటి: 59 సంచిక: 274 | శ్రీవిళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: త్రయోదశి సా. 5.35 తదుపరి చతుర్దశి; నక్షత్రం: మృగశిర ఉ. 10.32 తదుపరి ఆరుద్ర; వర్జ్యం: రా. 6.05-7.32; దుర్ముహూర్తం: ఉ. 6.55-8.23; అమృతఘడియలు: రా. 11.08-12.34; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.55; సూర్యాస్తమయం: 5.58 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

లోక్‌సభ ఎన్నికలకు మార్చి తొలివారంలో షెడ్యూలు

వరాలు రెడీ!

ఆలోగానే రైతుబంధు పథకం ప్రకటన



- హెక్టారుకు 15 వేలు ఇచ్చే అవకాశం.. ఆదాయ పన్ను పరిమితి రెట్టింపు?
- ఓబీసీల వర్గీకరణకు కసరత్తు.. 60 రోజుల్లోగా చేయగల పనుల గుర్తింపు
- కోడ్ లోగానే వరాల వర్షానికి ఏర్పాట్లు.. రాయితీలన్నీ నగదు బదిలీతోనే

న్యూఢిల్లీ, జనవరి 18: సార్వత్రిక ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల సంఘం మార్చి మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఆరేడు దశల్లో పోలింగ్ నిర్వహించనుంది. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల సంఘం నుంచి సంకేతాలు వెలువడ్డాయి. దాంతో

మిగతా 13వ పేజీలో...

నేడే మమత మెగా షో

కోల్‌కతాలో బీజేపీ వ్యతిరేక పార్టీల సమైక్య బల ప్రదర్శన



- చంద్రబాబు, అఖిలేశ్, పవార్ సహా 20 పార్టీల అగ్ర నాయకులు హాజరు
- రాహుల్, సోనియా, మాయా దూరం వారికి బదులుగా సీనియర్ల రాక
- రాబోమన్న కేసీఆర్, నవీన్ పట్నాయక్.. జగన్‌కు అందని ఆహ్వానం

16



కోహ్లీసేన

కొత్త చరిత్ర

2-1తో వన్డే సిరీస్ కైవసం

ఆస్ట్రేలియాలో తొలి ద్వైపాక్షిక సిరీస్ సొంతం

మరో కల నెరవేరింది. వరల్డ్‌కప్ సమీపిస్తున్న సమయంలో కిక్ ఇచ్చే విక్టరీ ఇది! టెస్ట్ సిరీస్‌లో ఆస్ట్రేలియాను ఆ దేశంలోనే తొలిసారిగా మట్టికరిపించి ఔరా అనిపించిన టీమిండియా.. వన్డే సిరీస్‌లోనూ చరిత్ర సృష్టించింది. ఆఖరు వన్డేలో కోహ్లీసేన 7 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో ఆస్ట్రేలియాను ఆస్ట్రేలియాలో ఓడించడం భారత్‌కు ఇదే తొలిసారి. శుక్రవారం మెల్‌బోర్న్‌లో జరిగిన చివరి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 230 పరుగులకు ఆలౌటైంది. సిరీస్‌లో తొలిసారి చాన్స్ దక్కించుకున్న లెగ్‌స్పిన్నర్ యజువేంద్ర చాహల్, బ్యాట్స్‌మన్ కేదార్ జాదవ్ అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నారు. చాహల్ 6 వికెట్లతో ఆసీస్ వెన్ను విరిస్తే.. ధోనీ (114 బంతుల్లో 87నాటౌట్; 6ఫోర్లు)తో కలిసి జాదవ్ (57బంతుల్లో 61నాటౌట్; 7ఫోర్లు) ఛేజింగ్‌ను పూర్తి చేశాడు. ఇద్దరూ అభేద్యమైన నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించడంతో టీమిండియా మరో 4 బంతులు మిగిలివుండగానే గెలుపొందింది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావడంతో కోహ్లీసేన రెట్టించిన ఉత్సాహంతో న్యూజిలాండ్‌లో పర్యటించనుంది.

15


ఒకటికి మూడు

గిప్పులిస్తాం!

చేతకాని వాళ్లం కాదు

ముగ్గురు మోదీలు కలిశారు

- అయినా ఏమీ చేయలేరు
- మోదీతో విభేదించాకే కేసీఆర్ విషం కక్కుతున్నారు
- కులాల మధ్య చిచ్చుకు యత్నం
- ఇంత నీచ రాజకీయమా?
- మోదీ వల్లే రాష్ట్రానికి కష్టాలు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పోరాడతాం
- సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



సత్తెనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, స్పీకర్ కోడెల

సత్తెనపల్లి/గుంటూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): "రాష్ట్రం ఎదుర్కొంటున్న కష్టాలకు, ఇబ్బందులకు ప్రధాని మోదీయే కారణం. ఎన్టీఆర్ స్ఫూర్తితో పోరాడి బీజేపీ నేతలకు తగిన బుద్ధి చెబుతాం! కేసీఆర్, జగన్ కలిసినా రాష్ట్రాన్ని, నన్నూ ఏమీ చేయలేరు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రధాని

మిగతా 5వ పేజీలో...

'మధ్యాహ్న' వంట ఖర్చు పెంపు

- అన్ని పాఠశాలలకూ 5.35 శాతం..
- 2018 ఏప్రిల్ నుంచి వర్తింపు
- రాష్ట్రంపై 40% అదనపు భారం

2

ప్రత్యేక హోదా కాదు..

ఆంధ్రాకు స్పెషల్ ట్రీట్‌మెంట్



- రాష్ట్రం ఉక్కు సమాచారం ఇవ్వలేదు
- అందుకే కడప ఫ్యాక్టరీ ఏర్పాటులో జాప్యం
- ఎంత చేస్తున్నా ఏమీ చేయలేదంటారా?
- పీవీని అవమానించిన వారితో బాబు దోస్తీ
- మహాపురుషుడు ఎన్టీఆర్‌కు ఘననివాళి
- కడప సమ్మేళనంలో రాజ్‌నాథ్

5

కోడికత్తిపై సర్కారు పిటిషన్

- హైకోర్టులో దాఖలు.. ఎన్ఐఏకు అప్పగించడంపై సవాల్
- ముగిసిన కస్టడీ.. రాజమహేంద్రి జైలుకు నిందితుడు

5


ఆయేషా కేసులో సీబీఐ దూకుడు

- కోనేరు సతీశ్, సత్యంబాబులను ప్రశ్నించిన బృందాలు
- సతీశ్ బీరువా పగులకొట్టి సోదాలు.. 14గంటల విచారణ
- పలు పత్రాలు సీజ్.. ఏ విచారణకైనా సిద్ధమే: సతీశ్

2

ఇక.. జీవితకాల సర్టిఫికెట్లు

13





ఈషణ త్రయం.. సంసారబంధం

కర్మబంధితుడైన మనిషి.. ధనేషణ (ధనం పట్ల మోహం), పుత్రేషణ (పుత్ర సంతానం వల్ల స్వర్గప్రాప్తి, పరలోకసౌఖ్యం కలుగుతాయని భావించి వారి కోసం తపించడం), దారేషణ (భార్య పట్ల మోహం-కామం) అనే మూడు రకాలైన మోహాలతో (ఈషణ త్రయంతో) పీడింపబడుతూ ఉంటాడు. లోకంలో అందరూ తనను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకోవాలనే మరో కోర్కె కూడా మానవుడికి ఉంటుంది. దీన్ని లోకైషణ అంటారు. ఈ కోరికల ప్రేరేపణతో మనిషి కర్మలనాచరిస్తాడు. ఈ కర్మ సంస్కారాల వలన అతని మనస్సు సంకుచితమై పునర్జన్మకు కారణమౌతుంది. ఈ మానవజన్మలో చేసిన సత్కర్మలుగానీ, దుష్కర్మలుగానీ, ఆ జన్మలోనైనా మరు జన్మలోనైనా వాటి ఫలం అనుభవించక తప్పదు. భోగాల స్థాయిని దృష్టిలో నుంచుకొనే యోగ్యత ఒక్క మనుష్యునికి మాత్రమే ఉంటుంది. పశువులు తమ కర్మఫలం అనుభవించి మనుష్య జన్మం వైపు మరలుతాయి. కానీ, మనుషులు మాత్రం నిషిద్ధ భోగాలవైపు పయనిస్తూ, అనుభవిస్తూ పశు జన్మల వైపునకు వెళ్తున్నారు. పశుపక్ష్యాదులు పురోగాములైతే, మనుషులు తిరోగాములవుతున్నారు. ఇంద్రియ సుఖాసక్తులైన మానవులు.. భగవంతుని సైతం వాటి కోసమే స్మరిస్తున్నారు. విషయసుఖాలకే దాసులవుతున్నారు. మరీ ముఖ్యంగా.. ధనప్రాప్తితోనే మనిషికి ప్రసన్నత. ఆ ధనం నశించగానే తాను కూడా నశించినట్లు భావిస్తాడు. లోభం పెరిగే కొద్దీ ధనసంపాదనకు అధార్మిక పద్ధతులను అనుసరిస్తాడు. మోసం, కపటం, చౌర్యం మొదలైన దుర్గుణాలు అలవడతాయి. ధనసంపాదనపై ఉన్న కోరికవల్ల వాటన్నిటినీ సద్గుణాలుగానే భావిస్తాడు. నమ్ముతాడు. ఇతరులకు కూడా బోధించి అధర్మమార్గానికి త్రోవ ఏర్పరుస్తాడు. కానీ.. ఆ వ్యక్తి మరణించగానే అతనికి ఆ ధనంతో సంబంధం తీరిపోతుందన్న విషయాన్ని గుర్తించలేడు.

> ధనాని భూమౌ పశవశ్చ గోష్ఠే
> నారీ గృహద్వారి సుతః శ్మశానే
> దేహశ్చితాయాం పరలోకమార్గే
> ధర్మానుగోగచ్ఛతి జీవ ఏకః

అనగా జీవుడు తన శరీరం విడిచినప్పుడు అతడు సంపాదించిన ధనం దాచిన చోటునే ఉండిపోతుంది. పశువులు చావడిలోనే ఉండిపోతాయి. భార్య ఇంటి ద్వారం దాకానే వస్తుంది. పుత్రులు శ్మశానం వరకూ వెంట ఉంటారు. శరీరం చితిలో కాలి భస్మమౌతుంది. ఆ పిదప ఆ జీవితో బాటు పరలోకానికి పయనించేది కేవలం అతడాచరించిన ధర్మం ఒక్కటే! ఇంకేదీ తన వెంట రాదు. కావున పూర్వ జన్మవాసనలను పూర్తిగా వదలుకోలేనివాడు ఈ సంసార పథంలో జారిపడడమే కాక, లెక్కపెట్టలేని చిన్నచిన్న వస్తువుల చేత కూడా ఓడింపబడతాడు. అందువున మానవులు సంసార బంధాలలో ఉన్న ఈ ఈషణత్రయాలను వదలి భగవంతుని ధ్యానంలో పునీతులై శాంతి సౌఖ్యాలను పొందాలి. జన్మలను చరితార్థం చేసుకోవాలి. త్రిగుణాతీతులుగా మెలగాలి.

- పి.వి.సీతారామమూర్తి, 94903 86015

Paramjyothi
పరంజ్యోతి

దేశం చుడుతున్న వీరుడు!

పైసా ఖర్చులేకుండా పర్యటన.. లిఫ్టులు, కాలినడకతో ప్రయాణం

విశాఖ చేరుకున్న కేరళ యువకుడు



భుజానికి ఉన్న బ్యాగ్‌లో నాలుగు జతల దుస్తులు! అలసిన వేళ విశ్రమించేందుకు సిద్ధంగా... ఒక టెంట్! లిఫ్ట్ అడిగి బైక్‌పై ప్రయాణం! గుళ్లలో ఆశ్రయం! ప్రసాదాలే ఆహారం! ఇదే... ఆ యువకుడి ప్రస్థానం! రూపాయి ఖర్చు లేకుండా దేశాటన చేయాలన్నది అతడి లక్ష్యం! ఆ యువకుడి పేరు చిట్టయ్‌పల్లి జిమ్సన్. వయసు 23 సంవత్సరాలు. ఊరు... కేరళలోని గురువాయూర్ సమీపంలోని సోరోజన్ గ్రామం. పైసా ఖర్చుకాకుండా దేశం మొత్తం పర్యటించాలని నిర్ణయించుకుని గత నెల 15వ తేదీన ఇంటి నుంచి బయలుదేరాడు. నడక, లిఫ్టులతోనే నాలుగు రాష్ట్రాలు దాటి గురువారం విశాఖ చేరుకున్నాడు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'తో తన అనుభవాలను పంచుకున్నాడు. "మా నాన్న వ్యాపారవేత్త. నేను కూడా ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసులు ప్రారంభించాను. గతంలో దేశమంతా బైక్‌పై పర్యటించాను. ఈసారి ఎటువంటి ఖర్చు లేకుండా దేశమంతా తిరగాలనుకున్నా" అని జిమ్సన్ తెలిపాడు. బస్సు, లారీ, రైలు ఇలాంటివేవీ ఎక్కకుండా... కేవలం ద్విచక్ర వాహనదారులను లిఫ్ట్ అడుగుతూ ఇక్కడిదాకా వచ్చానన్నాడు. ఒకటి రెండుచోట్ల మాత్రం అనుమానంతో బాగ్ లాక్కుని పరిశీలించారని చెప్పారు.

- బీచ్‌రోడ్డు (విశాఖపట్నం)

భిన్న సంస్కృతులు తెలిశాయి!

"ఇప్పటికి 4 రాష్ట్రాలు దాటాను. భిన్నమైన సంస్కృతులు తెలిశాయి. భాష ముఖ్యం కాదని మనసు మంచిదై, భావాలు అర్థమైతే చాలని తెలుసుకున్నాను. రాత్రివేళ ఆలయాలు, చర్చిలు, మసీదుల ఆవరణలో నిద్రిస్తున్నాను. నాతోపాటు టెంట్ ఉండనే ఉంది. లిఫ్ట్ ఇవ్వకపోతే నడిచి వెళుతున్నాను. పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ నాలోని శక్తిని పెంచుకుంటున్నాను. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఎవరి నుంచీ డబ్బులు తీసుకోలేదు!" **- జిమ్సన్**

పింఛన్లపై స్పందన భళా

- **అధికారంపై అసంతృప్తిని పక్కకు నెట్టింది**
- **టీడీపీ నేతల్లో పెల్లుబుకుతున్న ఆనందం**
- **పంపిణీని ఘనంగా చేపట్టే యోచన**

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ పింఛన్ల కింద ఇచ్చే మొత్తాన్ని రెట్టింపు చేస్తూ తీసుకొన్న నిర్ణయానికి క్షేత్రస్థాయిలో వస్తున్న స్పందనపై టీడీపీ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. 'సార్వత్రిక ఎన్నికలకు మూడు నాలుగు నెలల ముందు అమలు చేసిన ఈ నిర్ణయం ఆటనే మార్చేసింది. మమ్మల్ని ముందు పీఠిలో నిలిపింది' అని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. పేదల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వృత్తిపని వారికి ఇస్తున్న పింఛన్ల మొత్తాన్ని రెట్టింపు చేస్తూ సీఎం చంద్రబాబు కొద్ది రోజుల కిందట నిర్ణయం ప్రకటించారు. వృద్ధులు, వితంతువులకు ప్రస్తుతం నెలకు రూ.1000 వంతున ఇస్తున్న పింఛన్‌ను రూ.2000 చేశారు. వికలాంగులకు రూ.1500వంతున ఇస్తున్న మొత్తాన్ని రూ.3000 చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అన్ని విభాగాల్లో ఇటువంటి పింఛన్లు పొందుతున్న వారు 54లక్షల మంది ఉన్నారు. కొత్తగా మరో 3లక్షల మందికి పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పింఛన్లను ఐదేళ్లలో రెండు దఫాలు పెంచడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. పొరుగున ఉన్న తెలంగాణలో కూడా పెంపు ప్రకటించినా వచ్చే ఏప్రిల్ నుంచి దానిని అమలు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఏడాదికి రూ.ఆరున్నర వేల కోట్లుగా ఉన్న పింఛన్ల ఖర్చు పెంచిన తరువాత ఏడాదికి రూ.13 వేల కోట్లకు చేరనుంది. సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం ప్రకటిస్తారని ఎవరూ ఊహించలేదు. ఆకస్మికంగా నిర్ణయం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆనందాశ్చర్యాలు వ్యక్తమయ్యాయి. ఈ నిర్ణయం క్షేత్ర స్థాయిలో బలమైన ప్రభావం చూపిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. 'అధికారంలో ఉన్న పార్టీపై రకరకాల అసంతృప్తులు ఉండటం సహజం. ఈ నిర్ణయం అటువంటి అసంతృప్తులను పక్కకు తోసేసింది. పేదవర్గాల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత పెంచింది. ప్రతిపక్ష పార్టీకి బలమైన ఓటు బ్యాంకులుగా ఉన్న వర్గాల్లో కూడా కొంత భాగం టీడీపీ వైపు ఈ నిర్ణయంతో మళ్లుతున్నాయి. వాతావరణం టీడీపీకి అనుకూలంగా మారుతోందన్న అభిప్రాయాన్ని ఈ నిర్ణయం కలిగిస్తోంది' అని ఒక మంత్రి చెప్పారు. పెంచిన పింఛన్లను పండగ వాతావరణంలో పంపిణీ చేయాలని ప్రభుత్వం తలపెట్టింది. ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకూ ప్రతి గ్రామం, వార్డులో లబ్ధిదారులకు పెంచిన మొత్తాన్ని స్వయంగా చేతికి అందచేయాలని అధికార వర్గాలను ఆదేశించారు. వారికి భోజనం పెట్టి మరీ ఇవ్వాలని, దీనివల్ల వారిని ఆదరంగా చూసుకొన్నట్లు అవుతుందని నిర్ణయించారు. సీఎం సందేశాన్ని కూడా వారికి అందించాలని తలపెట్టారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నేతలను సీఎం ఆదేశించారు.

బ్రాహ్మణ పింఛన్లు రెట్టింపు!

- **అర్చకులకే చిన్న ఆలయాలు: కేఈ**



అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని బ్రాహ్మణులకు ఇస్తున్న పింఛన్లను రెట్టింపు చేయనున్నామని, నామమాత్రపు ఆదాయం కలిగిన చిన్నఆలయాల యాజమాన్యపు బాధ్యతలను ఆయా ఆలయాల్లోని అర్చకులకే అప్పగించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి వెల్లడించారు. త్వరలోనే ఉత్తర్వులు విడుదలయ్యేలా సీఎంతో చర్చిస్తామని చెప్పారు. దేవదాయశాఖ అధికారులు, దాని అనుబంధ సంస్థల ప్రతినిధులతో శుక్రవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. పేద బ్రాహ్మణులు, అర్చకుల సంక్షేమం కోసం ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీశారు. పేద బ్రాహ్మణులతో పాటు విద్యార్థులను ఆదుకునేందుకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలను రూపొందించినట్లు కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సూర్య వివరించారు. వృద్ధ బ్రాహ్మణులకు, వితంతువులకు కార్పొరేషన్ ద్వారా రూ.1000 పింఛన్ ఇస్తున్నామని, దీనిని రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందని, సీఎం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని కేఈ తెలిపారు.

'మధ్యాహ్న' వంట ఖర్చు పెంపు

- **అన్ని పాఠశాలలకూ 5.35 శాతం.. 2018 ఏప్రిల్ నుంచి వర్తింపు**

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకపు(ఎండీఎం) వంట వ్యయాన్ని ప్రభుత్వం పెంచింది. నిర్దేశిత మెనూ అమలుకు ప్రస్తుతం చెల్లిస్తున్న వంట ఖర్చు సరిపోవడం లేదన్న అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. 2018-19కి గత ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరుగుదల వర్తిస్తుంది. ప్రస్తుతం వంట వ్యయం ప్రాథమిక పాఠశాలల్లో రూ.4.15, ప్రాథమికోన్నత పాఠశాలలు, బాలకార్మిక, ఉన్నత పాఠశాలల్లో రూ.6.18లు ఉంది. ఇప్పుడది రూ.4.35/రూ.6.51 లకు పెరగనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. మధ్యాహ్న భోజనానికి అయ్యే వంట వ్యయంలో 60% కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి. 9,10 తరగతులకు మాత్రం 100% వంట వ్యయాన్ని రాష్ట్రమే సమకూర్చుకోవలసి ఉంటుంది. ఇప్పటి వరకు ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమల్లో ఉన్న వంట వ్యయానికి సమానంగా 9, 10 తరగతులకు అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యా కమిషనర్ గత నవంబరు 30న వంట వ్యయం పెంపుదలకు వీలుగా బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాయగా, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల్లో 16.8 లక్షల మంది చదువుతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 9.7 లక్షల మంది చదువుతున్నారు. బాల కార్మిక పాఠశాలల్లో 3,955 మంది విద్యార్థులున్నారు. ఉన్నత పాఠశాలల్లోని 9,10 తరగతుల్లో 7,18,417 మంది చదువుతున్నారు.

శాంతిభద్రతల ఏడీజీగా అయ్యన్నార్

- **8 మంది ఐపీఎస్‌లకు పదోన్నతులు**
- **విశాఖ డీఐజీగా పాలరాజు**
- **ఏలూరుకు త్రివిక్రమ వర్మ**



అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర శాంతిభద్రతల అదనపు డీజీగా రవిశంకర్ అయ్యన్నార్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే పదోన్నతిపై విశాఖ డీఐజీగా పాలరాజు, ఏలూరు రేంజ్ డీఐజీగా తివిక్రమ వర్మ నియమితులయ్యారు. పోలీసు శాఖ ఏటా జనవరిలో ఐపీఎస్‌లకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేపడుతుంది. కానీ రాష్ట్ర విభజన అనంతరం జనవరిలో ఇవి జరగడం లేదు. ఈ సంవత్సరం మాత్రం 8 మంది అధికారులకు పదోన్నతి కల్పించి.. వారితో సహా మొత్తం 10 మందికి పోస్టింగులు ఇచ్చింది. అందులో కీలకమైన శాంతిభద్రతల ఏడీజీగా అయ్యన్నార్‌ను నియమించింది. ప్రస్తుతం ఆయన డీజీపీ కార్యాలయంలో శాంతిభద్రతల ఐజీపీగా ఉన్నారు. సుదీర్ఘకాలంగా శాంతిభద్రతల ఏడీజీగా ఉన్న హరీశ్‌కుమార్ గుప్తాను పీ అండ్ ఎల్ అదనపు డీజీగా బదిలీ చేసింది. ఏలూరు రేంజ్ ప్రస్తుత డీఐజీ రవికుమార్ మూర్తి ఈ నెలాఖరులో రిటైర్ కానున్నారు. ఆయన స్థానంలో త్రివిక్రమ వర్మను నియమించి.. 31న బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. విశాఖ కొత్త డీఐజీ పాలరాజుకు విజయనగరం ఇన్‌చార్జి ఎస్పీ బాధ్యతలను అదనంగా అప్పగించింది. రవాణా కమిషనర్ బాలసుబ్రమణ్యంకు పదోన్నతి కల్పించి అదే స్థానంలో కొనసాగించింది.

8 మందికి పదోన్నతులు

1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారులు కుమార్ విశ్వజిత్, రవి శంకర్ అయ్యన్నార్, ఎన్.బాలసుబ్రమణ్యం, యు.కృపానంద్ త్రిపాఠి లకు ఐజీ నుంచి అదనపు డీజీలుగా పదోన్నతి లభించింది. 2001 బ్యాచ్‌కు చెందిన వినీత్ బ్రిజ్‌లాల్ డీఐజీ నుంచి ఐజీగా పదోన్నతి పొందారు. 2005 బ్యాచ్‌కు చెందిన ఎస్.శ్యాంసుందర్, త్రివిక్రమ వర్మ, పాలరాజులకు ఎస్పీ నుంచి డీఐజీలుగా పదోన్నతి కల్పించింది. వీరితో పాటు 1989 బ్యాచ్‌కు చెందిన విజయవాడ పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమలరావు, ఐబీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు, రైల్వే అదనపు డీజీ కేఆర్ఎం కిశోర్‌కుమార్‌లకు పదోన్నతులకు అనుమతి కోరుతూ ప్రభుత్వం యూపీఎస్‌సీకి నివేదిక పంపింది.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కుమార్ విశ్వజీత్	ఐజీపీ, ఓ అండ్ సీ	ఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్
రవిశంకర్ అయ్యన్నార్	ఐజీపీ, శాంతిభద్రతలు	ఏడీజీ, శాంతిభద్రతలు
యు.కృపానంద్ త్రిపాఠి	ఐజీపీ, హోంగార్డులు	ఏడీజీ, హోంగార్డులు
హరీష్‌కుమార్ గుప్తా	శాంత్రిభద్రతల ఏడీజీ	పీ అండ్ ఎల్ ఏడీజీ
వినీత్ బ్రిజ్‌లాల్	డీఐజీ గ్రేహౌండ్స్	ఐజీపీ గ్రేహౌండ్స్
సీఎం త్రివిక్రమవర్మ	ఎస్పీ శ్రీకాకుళం	డీఐజీ ఏలూరు
జి.పాలరాజు	ఎస్పీ విజయనగరం	డీఐజీ విశాఖ
సీహెచ్ శ్రీకాంత్	విశాఖ డీఐజీ	టెక్నికల్ సర్వీసెస్ డీఐజీ



బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో చెలరేగిన మంటలు

స్టీల్‌ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లోని బ్లాస్ట్‌ఫర్నేస్(బీఎఫ్)-3లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. ఉదయం 9 గంటలకు మొదలయ్యే జనరల్ షిఫ్ట్‌కు ముందే ఈ ప్రమాదం జరగడంతో అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. వివరాలిలా ఉన్నాయి.. బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో ట్యూయర్స్ సహాయంతో మిక్స్‌డ్ మెటీరియల్ బ్లాస్ట్ అయి లిక్విడ్ స్టీల్‌గా మారుతుంది. ఇక్కడ తయారైన లిక్విడ్ స్టీల్‌ను ఎస్ఎంఎస్ విభాగానికి తరలిస్తుంటారు. శుక్రవారం 'ఏ' షిఫ్ట్‌కు వచ్చిన అధికారులు, ఉద్యోగుల పర్యవేక్షణలో రోజూ మాదిరిగానే ఉత్పత్తి జరుగుతుండగా.. ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ట్యూయర్ నంబరు 20 నుంచి స్లాగ్, మెటల్, కోల్ బయటకు వచ్చి ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. కేబిన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అతికష్టమ్మీద ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఒక ఎక్స్‌కవేటర్, మూడు ఫోర్స్ లిఫ్టులు, ఏడు ద్విచక్ర వాహనాలు కాలి బూడిదయ్యాయి.

రైతుల ఆపద్బాంధవుడు చంద్రబాబు

- **తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ప్రశంస**
- **'ఆంధ్రజ్యోతి'కి అభినందన**

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పెథాయ్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబుకు ఏపీ తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు అన్నదాతలకు ఆపద్బాంధవుడిలా మారి, రైతులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కొనియాడారు. తడిసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐ కొనుగోలు చేయక పోవడం, మిల్లర్లు బాగా తక్కువకు అడుగుతున్న వైనంపై ప్రత్యేక కథనం ప్రచురించిన 'ఆంధ్రజ్యోతి'కి అభినందనలు తెలిపారు.

పీడబ్ల్యూడీ మైదానం సేఫ్

- **పులిచింతల వ్యయం వివాదంలో కోర్టులో 200 కోట్లు డిపాజిట్**

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): విజయవాడ నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్(పీడబ్ల్యూడీ) మైదానాన్ని వేలం బారి నుంచి రాష్ట్ర జల వనరుల శాఖ కాపాడుకుంది. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగినందున.. ఆ మొత్తాన్ని చెల్లించాలని నిర్మాణ సంస్థ ఎస్‌సీఎల్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ అభ్యర్థనను జల వనరుల శాఖ అధికారులు తిరస్కరిస్తూ వచ్చారు. దీంతో ఆ సంస్థ 2011లో మచిలీపట్నం కోర్టును ఆశ్రయించింది. ఈ వివాదంలో ఎస్‌సీఎల్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. బకాయిలు చెల్లించకుంటే జల వనరుల శాఖకు చెందిన విజయవాడలోని పీడబ్ల్యూడీ గ్రౌండ్‌ను వేలం వేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో బకాయిల మొత్తంలో వడ్డీతో కలసి 50 శాతాన్ని కోర్టులో డిపాజిట్ చేయాలని నిర్ణయించిన ఆ శాఖ.. కేఎల్‌రావు పులిచింతల ప్రాజెక్టుకు ఆర్బిట్రేషన్ కింద రూ.199,67,12,165ను విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ఆయేషా కేసులో సీబీఐ దూకుడు

- **కోనేరు సతీశ్, సత్యంబాబులను ప్రశ్నించిన బృందాలు**
- **సతీశ్‌ను 14గంటలపాటు విచారణ**
- **ఏ విచారణకైనా సిద్ధమే: సతీశ్**
- **నాకే పాపం తెలియదు: సత్యంబాబు**

గుణదల/నందిగామ, జనవరి 18: ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిన పిడతల సత్యంబాబును, ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కోనేరు రంగారావు మనవడు కోనేరు సతీశ్‌ను సీబీఐ బృందాలు సుదీర్ఘంగా ప్రశ్నించాయి. సత్యంబాబును అతని ఇంట్లో 10 గంటలపాటు, కోనేరు సతీశ్‌ను 14 గంటలపాటు విచారించాయి. మరో సీబీఐ బృందం ఆయేషా మీరా హత్య జరిగిన హాస్టల్ వార్డెన్ పద్మ ఇంటికి వెళ్లింది. గూడవల్లిలోని సతీశ్ ఇంటిని సీబీఐ అధికారులు సోదా చేశారు. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న కోనేరు సతీశ్, అతని సహచరుడు అనిల్ వద్ద ఉన్న ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో ఓ బీరువా తాళం లేదని చెప్పడంతో, దానిని బద్దలు కొట్టి తనిఖీ చేశారు. మాజీ ఎంపీ మల్లు రవి భార్య రాజభవానీని హైదరాబాద్ నుంచి పిలిపించి ప్రశ్నించారు. విచారణ తర్వాత పలు కీలక పత్రాలు, సీడీలను తమతోతీసుకెళ్లారు. ఈ కేసులో ఇదే కుటుంబంలోని జిత్తు అనే వ్యక్తి పేరు కొత్తగా బయటికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. విచారణ అనంతరం సతీశ్ మీడియాతో మాట్లాడారు. 'విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాను. ఏ స్థాయి విచారణకైనా సిద్ధంగా ఉన్నాను' అని చెప్పాడు.



కోనేరు సతీశ్

నలుగురు సీబీఐ అధికారులు నందిగామ శివారు అనాసాగరంలోని సత్యంబాబు నివాసానికి ఉదయం 8గంటలకు చేరుకుని తలుపులు మూసి విచారణ చేపట్టారు. విశ్వసనీయ వర్గాల కథనం మేరకు.. సత్యంబాబు ఖాతాలో ఉన్న రూ.35 వేలు ఎలా వచ్చాయని ప్రశ్నించగా.. ఇందులో రూ.16 వేలు జైలులో ఉండగా పని చేసినందుకు వచ్చింది కాగా, మిగిలిన డబ్బులను కొందరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విరాళంగా ఇచ్చారని సత్యంబాబు తెలిపాడు. ప్రభుత్వం కేటాయించిన ఇంటి నిమిత్తం తన తల్లి బ్యాంక్ ఖాతాలో రూ.2 లక్షలు ఉన్నాయని, ఆమె ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఆ డబ్బులు స్తంభించి పోయాయని చెప్పాడు. పోలీసులు కుట్ర పూరితంగా తనను ఈ కేసులో ఇరికించారని, తనకేపాపం తెలీదని, ఆయేషాను, ఆమె హాస్టల్‌ను ఇంతవరకూ చూడలేదని సీబీఐ అధికారులకు సత్యంబాబు చెప్పినట్లు సమాచారం.

నాలుగేళ్ల బీఎస్సీ ఉంటేనే 'ఉద్యాన' పోస్టులు

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఏపీలో ఉద్యాన శాఖ అధికారి పోస్టులకు భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) గుర్తింపుతో కూడిన నాలుగేళ్ల బీఎస్సీ డిగ్రీ/బీఎస్సీ (ఆనర్స్) డిగ్రీనే అర్హతగా పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ, పశు సంవర్ధకశాఖల్లో ఇప్పటికే ఈ నిబంధన అమల్లో ఉంది. అయితే ఉద్యానశాఖలో మాత్రం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) గుర్తింపు ఉన్న కళాశాలల నుంచి మూడేళ్ల బీఎస్సీ డిగ్రీ పట్టా తీసుకున్న విద్యార్థులను అనుమతించారు. కానీ, నాలుగేళ్ల బీఎస్సీ(హార్టీకల్చర్) డిగ్రీ విద్యార్థులకే ఉద్యానశాఖ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గతంలో ఉన్న నిబంధనను సవరించి ప్రభుత్వం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

కీచక టీచరుకు మూడేళ్ల జైలు

విశాఖపట్నం-లీగల్, జనవరి 18: ఐదో తరగతి విద్యార్థినిని లైంగికంగా వేధించిన కేసులో కీచక టీచర్‌కు మూడేళ్ల జైలుశిక్ష పడింది. రూ.25వేలు జరిమానా కూడా విధిస్తూ రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేణుగోపాలరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. కొత్తపాలెంలోని ఎంపీ ఈపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే కొల్లి సింహాచలం అదే స్కూలులో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఆమె ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో కేసు నమోదైంది.

లోకం తీరు



చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
కుమరంభీం	12.0	28.0
నిజామాబాద్	15.5	31.9
హైదరాబాద్	14.9	30.9
ఖమ్మం	16.0	32.0
నల్లగొండ	17.0	31.4

కమ్ముకున్న పొగ మంచు

విశాఖపట్నం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కోస్తా, రాయలసీమల్లో పొగమంచు కురిసింది. పలుచోట్ల తెల్లవారుజాము నుంచి దట్టంగా కురిసిన పొగమంచుతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ఉదయం తిరుపతిలో విజిబిలిటీ 50 మీటర్ల కంటే తక్కువకు పడిపోయింది. కోస్తాలో రెంటచింతల, మచిలీపట్నం, ఒంగోలు, నందిగామ ప్రాంతాల్లో 500 మీటర్లలోపునకు విజిబిలిటీ పడిపోయిందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు, మూడురోజుల వరకు పొగమంచు ప్రభావం కొనసాగుతుందని, అందువల్ల ఉదయం పూట వాహనాలు నడిపేవారంతా అప్రమత్తంగా వుండాలని వాతావరణ అధికారి ఒకరు తెలిపారు.



ఈ ఢిల్లీలో ఉండలేను బాబోయ్

గతంలో ఢిల్లీలో నివసించేందుకు చాలా ఇష్టపడేవాణ్ని. కానీ ఇప్పుడు ఎక్కువ కాలం ఇక్కడ ఉండాలని అనిపించడం లేదు. ఈ నగరంలో కాలుష్యం, వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ఢిల్లీ ఒక గ్యాస్ చాంబర్‌లా మారింది. అందుకే నా రిటైర్‌మెంట్ తర్వాత ఢిల్లీ నగరంలో ఉండబోను.

- జస్టిస్ అరుణ్ మిశ్రా, సుప్రీంకోర్టు న్యాయమూర్తి



నన్ను మన్నించండి!

ఎల్‌జీబీటీల హక్కులపై నా తండ్రి బలవంతంతోనే ఆనాడు అలా ప్రశ్నించా. సమాజంలోని ప్రతి ఒక్కరి విశ్వాసాన్ని, వైవాహిక బంధాన్ని నేను తప్పకుండా గౌరవిస్తా. కావాలంటే కొన్నేళ్లుగా చట్టసభల్లో నా శైలిని గమనించండి. ఈ మేరకు ఆ వర్గం క్షమాపణలు కోరుతున్నా.

- అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయాలని భావిస్తున్న తులసి గబ్బార్డ్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్ (విజయవాడలో)		డీజిల్	
పాత ధర	రూ. 74.13	పాత ధర	రూ. 69.20
కొత్త ధర	రూ. 74.45	కొత్త ధర	రూ. 69.92
పెరుగుదల: 32 పైసలు		పెరుగుదల: 72 పైసలు	

ఊబకాయ 'అణువులు' గుర్తింపు

వాషింగ్టన్, జనవరి 18: ఊబకాయానికి కారణమయ్యే అణువుల సమూహాన్ని పరిశోధకులు కనుగొన్నారు. అధిక బరువు పెరుగుదలలో మెదడులోని హైపోథాలమస్ పాత్రపై అధ్యయనం చేసిన యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి, చిల్డ్రన్స్ హాస్పిటల్ లాస్‌ఏంజెలిస్ పరిశోధకులు ఈ అణువులను గుర్తించారు. శరీరంలో పోషకాలు తగ్గినపుడు ఆహారం తీసుకోవాలని సంకేతాలు పంపడంలో హైపోథాలమస్ కీలకం. ఈ సంకేతాలను హైపోథాలమస్‌లోని సెమాఫోరిన్స్ అనే అణువులు నియంత్రిస్తాయని పరిశోధకులు గుర్తించారు. వాటి పని తీరులో మార్పులు వచ్చినపుడు ఊబకాయం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.

వ్యాధులను వేగంగా గుర్తించే ఎంజైమ్ టెస్ట్!

లండన్, జనవరి 18: శరీరంలోని వ్యాధులను, బ్యాక్టీరియా వలన వచ్చే అంటు రోగాలను తక్కువ ఖర్చుతోనే కచ్చితత్వంతో గుర్తించే ఎంజైమ్ టెస్ట్‌ను బ్రిటన్‌లోని క్వీన్స్ యూనివర్సిటీ పరిశోధకులు అభివృద్ధి చేశారు. మనుషులు, జంతువులు, ఆహార ఉత్పత్తుల్లో ప్రొటీసెస్‌గా పిలిచే ఎంజైమ్ మార్కర్‌లను ఈ పరీక్ష ద్వారా గుర్తించవచ్చు. సూక్ష్మజీవుల అభివృద్ధి, వ్యాధుల పురోగతిలో ప్రొటీసెస్ కీలకపాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఈ ఎంజైమ్‌లను గుర్తించే పద్ధతి చాలా ఖర్చుతో కూడుకున్నది. పైగా ఎక్కువ సమయం తీసుకుటుంది. అయితే తక్కువ ఖర్చుతో 90 నిమిషాల్లోనే ఫలితాన్నిచ్చే నానోసెన్సర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీని సాయంతో రోగకారక ఎంజైమ్‌లను గుర్తించవచ్చు.



అరకులోయలో ఎగురుతున్న బెలూన్లు

అరకులోయలో ఆకాశయానం!

అట్టహాసంగా మొదలైన బెలూన్ ఫెస్టివల్.. 15 దేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు

అరకులోయ రూరల్/అనంతగిరి, జనవరి 18: ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో సరికొత్త అందాలు ఆవిష్కృతమయ్యాయి. నీలిమేఘాల మధ్య రంగుల రంగుల బెలూన్లు సందడి చేశాయి. రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అరకులోయలో మూడు రోజుల బెలూన్ ఫెస్టివల్ శుక్రవారం ప్రారంభమైంది. స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో ఉదయం పది గంటలకు హాట్‌ఎయిర్ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. 15 దేశాల నుంచి వచ్చిన పైలట్లు సందర్శకుల కేరింతల నడుమ ఒకరి తర్వాత ఒకరుగా తమ బెలూన్లతో గాలిలోకి ఎగిరారు. అరకులోయకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడంతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగించేందుకు ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని ప్రారంభోత్సవ సభలో ఏపీటీడీసీ ఎండీ హిమాంశ్ శుక్లా తెలిపారు.

ఇకపై ఏటా బెలూన్ ఫెస్టివల్: అఖిలప్రియ

పర్యాటక కేంద్రం అరకులోయకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కొత్త ఈవెంట్లు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అఖిలప్రియ చెప్పారు. అరకులోయలో ప్రారంభమైన బెలూన్ ఫెస్టివల్‌లో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. బెలూన్ ఫెస్టివల్‌కు అరకులోయ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచేలా ఏటా దీన్ని నిర్వహిస్తామన్నారు.



21న తిరుమలలో పున్నమి గరుడసేవ

తిరుమల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో ఈ నెల 21న పున్నమి గరుడ సేవ జరగనుంది. ఆ రోజు మలయప్ప గరుడ వాహనంపై ఊరేగుతారు. అదేరోజు శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి కూడా కనువిందుగా జరుగుతుంది. శ్రీవారి ఆలయానికి 6 మైళ్ల దూరంలో ఉన్న ఇక్కడ ఏటా రామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహిస్తారు.

శ్రీవారిసేవలో రైల్వే బోర్డు చైర్మన్



తిరుమల, జనవరి 18: రైల్వే బోర్డు చైర్మన్ వినోద్‌కుమార్ యాదవ్ శుక్రవారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేకువజామున అభిషేక సేవలో పాల్గొన్నారు.

రేపటి నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఈ నెల 20 నుంచి మూడు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

అసెంబ్లీ సమావేశాలకు 3 రోజుల విరామం

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30న గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమవుతాయి. ఆ వెంటనే మూడు రోజులు విరామం ప్రకటించనున్నారు. పెంచిన పింఛను మొత్తాన్ని ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మూడు రోజులపాటు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందులో ఎమ్మెల్యేలు పాల్గొనే నిమిత్తం అసెంబ్లీ సమావేశాలకు విరామం ఇస్తున్నారు.

తెలుగు భాష పట్ల బాబుకు చిత్తశుద్ధి లేదు: యార్లగడ్డ

విశాఖపట్నం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాష, సాహిత్యాల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రద్ధ, చిత్తశుద్ధి లేవని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విమర్శించారు. ఆయన విశాఖలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల నాలుగు అకాడమీలకు చైర్మన్లను సీఎం నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. యోగ్యులు, అర్హులైన వారినే చైర్మన్లుగా నియమించారని, అయితే వారు ఇప్పుడు చేయడానికి ఏమీలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

అంగన్‌వాడీల పాల ధరకు కమిటీ

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీలో భాగంగా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఏపీడీడీసీఎఫ్ఎల్ ద్వారా పాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కమిటీ సభ్యులుగా పశు సంవర్ధకశాఖ ముఖ్యకార్యదర్శి, పాల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఎండీ, వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖ ముఖ్యకార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శి, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సభ్యులుగా, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కమిషనర్ కన్వీనర్‌గా ఉంటారు.

పలువురు ఐఏఎస్‌లకు పదోన్నతులు

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మూడు బ్యాచ్‌లకు చెందిన ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్‌కు చెందిన అధికారి, ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాశ్‌కు ముఖ్యకార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. 2003 బ్యాచ్‌కు చెందిన అధికారులు కోన శశిధర్, బాబు ఏ, కేవీ రమణ, వెంకటరామిరెడ్డి, లక్ష్మీనరసింహంలకు అదనపు కార్యదర్శి నుంచి కార్యదర్శి హోదా కల్పించారు. 2006 బ్యాచ్‌కు చెందిన అధికారులు ప్రవీణ్‌కుమార్, సుజాత శర్మ, జె.మురళి, ఎంవీ శేషగిరిబాబు, డి.మురళీధర్‌రెడ్డి, బి.లక్ష్మీకాంతం, కె.కన్నబాబు, ఎస్.సత్యనారాయణ, కె.ధనుంజయరెడ్డిలకు సంయుక్త కార్యదర్శి నుంచి అదనపు కార్యదర్శి హోదా ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాసులును అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న రెవెన్యూ అధికారి జి.గణేష్‌కుమార్‌ను పశ్చిమగోదావరి డీఆర్‌డీఏ పీడీగా నియమించారు.

వర్గీకరణపై పార్టీలు మౌనం వీడాలి: మంద కృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 18: ఎస్సీ వర్గీకరణ విషయంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో కేంద్రానికి లేఖ పంపారని, అయితే తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పుకొంటున్న జగన్ వర్గీకరణ విషయంలో మౌనం వహిస్తున్నారని ఆరోపించారు.

ఐదుగురికి ఎన్టీఆర్ పురస్కారాలు

గుంటూరు (సాంస్కృతికం), జనవరి 18 : ఎన్టీఆర్ అవార్డు అందుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అలనాటి కథానాయిక రాజశ్రీ అన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కళాదర్బార్ అమరావతి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీరామారావు స్మారక ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. రాజశ్రీతో పాటు శరత్‌బాబు, సినీ నిర్మాత కాట్రగడ్డప్రసాద్, భానుచందర్, గౌతమిలకు కళాదర్బార్ అమరావతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పురస్కారాలను అందజేశారు.



శ్రీవారి ఆలయ నిర్మాణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న టీటీడీ ఈవో

శ్రీవారి ఆలయానికి 31న భూమిపూజ

అమరావతిలో ఘనంగా ఏర్పాట్లు: టీటీడీ చైర్మన్ పుట్టా

150 కోట్లతో టెండర్లు ఖరారు

విశాఖ, భువనేశ్వర్‌లోనూ వెంకన్న ఆలయాలు: ఈవో

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి ఈ నెల 31 తేదీన ఉదయం 9.15 నుంచి 9.50 మధ్య భూమి పూజ చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయాన్ని 25 ఎకరాల్లో రూ. 150 కోట్లతో అద్భుతంగా నిర్మించేందుకు టెండర్లు కూడా ఖరారు చేశామన్నారు. కాగా, అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణ స్థలంలో ఆగమ శాస్త్రం ప్రకారం.. భూకర్షణం కోసం జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో పోలా భాస్కర్, సీవీఎస్‌వో గోపీనాథ్‌జెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ భూమి పూజకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు. సీఆర్‌డీఏ 25 ఎకరాలు టీటీడీకి కేటాయించిందని, ఇందులో 5 ఎకరాల్లో శ్రీవారి ఆలయం, మిగిలిన 20 ఎకరాల్లో ఆధ్యాత్మిక కార్యకలాపాల నిర్వహణ కోసం ఆడిటోరియాలు, కల్యాణ మండపాల వంటివాటి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. శ్రీవారి భక్తుల కోరిక మేరకు గత ఏడాది జూలైలో కురుక్షేత్రలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపట్టామని, జనవరి 27న కన్యాకుమారిలో శ్రీవారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం, మార్చి 13న హైదరాబాద్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఈవో తెలిపారు. ఏజెన్సీప్రాంతాలైన సీతంపేట, రంపచోడవరం, పార్వతీపురంలలో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేశామన్నారు. విశాఖపట్నం, భువనేశ్వర్‌లో శ్రీవారి ఆలయాలతోపాటు చెన్నైలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భూకర్షణం కోసం హోమగుండాలు, వేదిక సీఆర్‌డీఏ స్టాళ్లు, ఆలయ నమూనా ఎగ్జిబిషన్, ప్రత్యక్ష ప్రసారాలు, డిస్‌ప్లే స్క్రీన్లు తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. భూమి పూజలో భాగంగా శ్రీవారి కల్యాణోత్సవం, వసంతోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భూకర్షణం తర్వాత 10 రోజులు అర్చకులు ఆగమోక్తంగా వైదిక కార్యక్రమాలు, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు, తర్వాత ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సీఎం సూచనల మేరకు ఆలయ భూమి పూజ కార్యక్రమానికి శ్రీవారి సేవకులను, భజన మండళ్ల సభ్యులను ఆహ్వానిస్తున్నామని, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో కోరారు. కార్యక్రమంలో టీటీడీ ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లు,ఎస్వీబీసీ సీఈవో వెంకట నగేష్ ఏఈవో గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

బంధుత్వాలు ఇంట్లోనే: పుట్టా

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రోటోకాల్ ప్రకారమే టీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శ్రీవారి దర్శనం చేసుకుని వెళ్లారని, ఆ సమయంలో తాను అక్కడలేనని టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఆయనతో తనకు బంధుత్వ ఉన్నప్పటికీ, అది ఇంటి వరకే పరిమితమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు తమకు ముఖ్యమని, ఆయన లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో తనను కలిసిన మీడియాతో పుట్టా మాట్లాడారు. సీఎం చంద్రబాబు బీసీలకు సముచిత స్థానం ఇస్తున్నారని, బీసీలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ టీడీపీయేనని అన్నారు. 1993 నుంచి ఇంత వరకు టీటీడీ పాలక మండలి చైర్మన్ పదవి బీసీకి ఇవ్వలేదని.. సీఎం చంద్రబాబు మాత్రం బీసీనైన తనకు అవకాశం ఇచ్చారని సుధాకర్ పేర్కొన్నారు.

జర్నలిస్టుకు సామాజికత ఉండాలి

'ఎన్ఆర్ చందూర్ జగతి' స్మారకోపన్యాసంలో 'ఆంధ్రజ్యోతి' అసోసియేట్ ఎడిటర్ కృష్ణారావు



విశాఖపట్నం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు సామాజిక దృక్పథం అవసరమని 'ఆంధ్రజ్యోతి' అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'ఎన్ఆర్ చందూర్ జగతి' స్మారకోపన్యాసంలో 'పాత్రికేయం-సాహిత్యం-సామాజిక దృక్పథం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. జగతి పత్రికను ఐదు దశాబ్దాలపాటు నడిపి, పాత్రికేయ రంగానికి విశేష సేవలు అందించిన ఎన్ఆర్ చందూర్ స్మారకంగా ఈ ప్రసంగం ఏర్పాటయింది. అనేక సామాజిక రుగ్మతలపై అధ్యయనం చేసి రచనలు చేసిన కవులు, రచయితలంతా తొలినాళ్లలో పత్రికా రంగంలో పనిచేసినవారేనని ఈ సందర్భంగా కృష్ణారావు పేర్కొన్నారు. "పత్రికలలో పనిచేసే వారికి సాహిత్యంతో పరిచయం, ప్రవేశం ఉండాలి. సాహిత్యం, భాషపై పట్టు సాధిస్తేనే పత్రికారచనలో స్పష్టత వస్తుంది." అని చెప్పారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారాలను విశాఖపట్నంలో శనివారం ప్రదానం చేయనున్నట్టు ఫౌండేషన్ అ ధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ ఏడాది సాహిత్య పురస్కారాన్ని అంపశయ్య నవీన్‌కు,. బాలల వికాసానికి చేసిన కృషికి గుర్తింపుగా మంగాదేవికి, దివ్యాంగులు, కళా సాహిత్య సాం స్కృతిక రంగాలకు చేసిన సేవలకు గుర్తింపుగా వంశీ రామరాజుకు జీవన సాఫల్య పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు.

పట్టపగలు మావోయిస్టుల హల్‌చల్

అందరూ చూస్తుండగానే వాహనం దహనం

వ్యాపారులు, ఇద్దరు ఆటో డ్రైవర్లపై దాడి

చింతూరు, జనవరి 18: పట్టపగలు, ఊరి నడిబొడ్డున అందరూ చూస్తుండగా వాహనాన్ని దహనం చేసి, తండ్రీకొడుకులను, ఇద్దరు ఆటో డ్రైవర్లను మావోయిస్టులు చితకబాదారు. తూర్పుగోదావరి జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి ఔట్ పోస్టు పరిధి పేగ గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఏడుగురాళ్లపల్లిలో శుక్రవారం నిర్వహించిన సంతకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కుంటకు చెందిన వ్యాపారి దేసు నర్సింహారావు, అతడి కుమారుడు సుబ్రహ్మణ్యం వచ్చారు. అక్కడి నుంచి ఆరు కిలో మీటర్ల దూరంలో పేగ గ్రామంలో వీరిద్దరూ అటవీ ఉత్పత్తుల దుకాణం తెరిచారు. సంతకు చేరుకోవాలంటే పేగ మీదుగా వెళ్లాలి. మధ్యాహ్నం 12గంటల సమయంలో ఆరుగురు సభ్యుల మావోయిస్టుల బృందం ఛత్తీస్‌గఢ్ వైపు నుంచి పేగ చేరుకుంది. దేసు నర్సింహారావు, సుబ్రహ్మణ్యం దుకాణం వద్దకు వెళ్లి వారి టాటా ఏస్ వాహనాన్ని మావోయిస్టులు దహనం చేశారు. తర్వాత తండ్రీ కొడుకులను చితకబాదారు. ఆటోలు నిలిపి ఈ తతంగాన్ని చూస్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్లనూ చితకబాదారు. తర్వాత అక్కడ నుంచి మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్లినట్టు సమాచారం. కాగా.. ఈ దాడికి పాల్పడింది మావోయిస్టులా, మిలీషియా సభ్యులా విషయం తేలాల్సి ఉంది.

క్రికెట్ బెట్టింగ్ పేరిట 29 లక్షలు టోకరా!

ఒంగోలులో ప్రైవేటు ఉపాధ్యాయుడి నిర్వాకం

ఒంగోలు (క్రైం), జనవరి 18: ఓ విద్యార్థికి క్రికెట్‌పై ఉన్న మోజును ఆసరాగా చేసుకుని ఒక ప్రైవేటు ఉపాధ్యాయుడు బెట్టింగ్‌ల పేరుతో ముగ్గులోకి దించి రూ.29 లక్షలు కాజేశాడు. వివరాలు.. ప్రకాశం జిల్లా ఒంగోలులోని సంతపేటకు చెందిన చలువాది పవన్‌కుమార్ బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల తండ్రి మృతి చెందడంతో కుటుంబానికి సంబంధించిన నగదు లావాదేవీలన్నీ అతనే చూస్తున్నాడు. క్రికెట్ పోటీల సందర్భంగా పవన్‌కు మద్దిపాడు మండలం గుండ్లాపల్లికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు వేమిరెడ్డి నరేంద్ర రెడ్డితో పరిచయమైంది. నరేంద్రరెడ్డి క్రికెట్ బెట్టింగ్‌ల్లో లక్షలు సంపాదించవచ్చని పవన్‌కుమార్‌ను ఉచ్చులోకి దింపాడు. క్రికెట్ మ్యాచ్ జరిగే సమయంలో ఫోన్‌చేసి 10 వేలకు లక్ష రూపాయలు వచ్చే పోటీ ఉందని చెప్పేవాడు. దీంతో పవన్ పందెం కోసం డబ్బులు ఇచ్చేవాడు. ఇలా అనేక సార్లు రూ. 20 లక్షల వరకూ నరేంద్రరెడ్డికి ముట్టజెప్పాడు. పైసా కూడా చేతికి రాలేదు. 300 గ్రాముల బంగారం కూడా అతనికిచ్చి పోగొట్టుకున్నాడు. ఇవిగాక మరో రూ. 10 లక్షలు కూడా బాకీ పడ్డాడు. బ్యాంకులో ఉన్న నగదును పలుమార్లు డ్రా చేసినట్లు గుర్తించిన తల్లి పవన్‌ను ప్రశ్నించింది. తాను ఆన్‌లైన్ వ్యాపా రం చేస్తున్నానని ఆమెను నమ్మించాడు. బంగారం కూడా కనిపించకపోవడంతో తల్లి నిలదీయగా అంతా బయటపడింది. దీంతో వారు ఒంగోలు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. కాగా, క్రికెట్ బెట్టింగ్ పెట్టకుండానే పెట్టినట్లు నరేంద్రరెడ్డి చెప్పి పవన్ వద్ద డబ్బులు తీసుకున్నట్టు విచారణలో పోలీసులకు చెప్పాడని తెలుస్తోంది.

న్యాయం–అన్యాయం

కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ దినేశ్ మహేశ్వరి, ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ సంజీవ్ ఖన్నాలు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. వీరిద్దరి రాకతో, ఇప్పటికే అధిక పనిభారంతో సతమతమవుతున్న సుప్రీంకోర్టుకు కొంత ఉపశమనం లభిస్తుంది. ముగ్గురు న్యాయమూర్తుల పదవీ విరమణతో 26కు తగ్గిపోయిన సంఖ్య వీరిద్దరితో కాస్త హెచ్చినా, అనుమతించిన సంఖ్యకంటే ఇప్పటికీ ముగ్గురు తక్కువే. దినేశ్, సంజీవ్‌ల రాక అవసరమైనదే అయినప్పటికీ, వారి పదోన్నతులు మాత్రం తీవ్ర దుమారాన్ని రేపాయి. సీనియర్లను కాదని, ఈ ఇద్దరినీ పైకి తీసుకురావడం పలు విమర్శలకు, ప్రశ్నలకు తావిస్తున్నది.


ఇప్పటివరకూ న్యాయమూర్తుల పదోన్నతుల విషయంలో ప్రభుత్వానికీ, న్యాయవ్యవస్థకూ మధ్యే ఘర్షణ ఉండేది. కొలీజియం సిఫార్సులకు పాలకులు మోకాలడ్డటం, అర్థంలేని అభ్యంతరాలతో జాబితాను తోసిపుచ్చడం వంటివి జరుగుతుండేవి. జస్టిస్ జోసెఫ్ విషయంలో మోదీ ప్రభుత్వం పాత కక్షల కారణంగా ఎంత దుర్మార్గంగా ప్రవర్తించిందో తెలిసిందే. చివరకు కొలీజియం మాటకు తలొగ్గవలసి వచ్చినప్పటికీ, ప్రమాణస్వీకారం జాబితాలో ఆయన పేరు చివరన చేర్చి జీవితంలో ఆయన ప్రధాన న్యాయమూర్తి కాకుండా పాలకులు కసి తీర్చుకున్నారు. న్యాయమూర్తుల ఎంపికలో రాజకీయుల పెత్తనం కాక, కొలీజియం మాటే నిలిచి నెగ్గాలంటూ న్యాయవ్యవస్థ సమస్తమూ ఒక్కటై పోరాడిన ఘట్టాలు అనేకం. కానీ, ఈ మారు ఈ ఇద్దరి పదోన్నతి వెనుక వెలుపలి శక్తుల ప్రమేయం కాక, అంతర్గత వైరాలు, అహాలు బాగా పనిచేశాయని వదంతులు వ్యాపిస్తున్నాయి. డిసెంబరు 12వతేదీన కొలీజియం సమావేశమై సీనియారిటీకి అనుగుణంగా ఉన్న ప్రదీప్ నంద్రజాగ్, రాజేంద్ర మీనన్‌ల పేర్లను ఖరారు చేసిన తరువాత, ఇప్పుడు అకస్మాత్తుగా వారిద్దరినీ తీసిపారేసి, సీనియారిటీలో 33వ స్థానంలో ఉన్న ఖన్నాను, 21వ స్థానంలో ఉన్న మహేశ్వరినీ పైకి తీసుకురావడం వివాదం రేపడం సహజం. కొంతమంది సీనియర్లకు ఈ చర్య నష్టం చేకూర్చడాన్ని అటుంచితే, కొలీజియం ఒక భేటీలో తీసుకున్న నిర్ణయం మరుసటి భేటీకి పూర్తిగా రద్దుకావడం, కొత్త పేర్లు ఖాయం కావడం ఆశ్చర్యకరమైన పరిణామమే. ఈ మార్పుకు కారణాలను ప్రశ్నిస్తూ, నిర్ణయాన్ని నిరసిస్తూ కొందరు సీనియర్ న్యాయమూర్తులు, రిటైర్డ్ న్యాయమూర్తులు లేఖలు రాయడం, ప్రకటనలు చేయడం, న్యాయవ్యవస్థకు అప్రదిష్ట తెచ్చిపెడుతున్నది. న్యాయమూర్తుల మధ్య వైరాలు, బంధుత్వాలు ఇందుకు కారణమంటూ విశ్లేషణలు చేయడానికీ, దురుద్దేశాలను ఆపాదించడానికి ఈ నిర్ణయం అవకాశం ఇచ్చింది. డిసెంబరు 12నాటి సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, ఎంపిక చేసిన వారి నేపథ్యాలను తెలుసుకోవడం వంటి ప్రక్రియలేమీ పూర్తికాలేదనీ, అందువల్ల అప్పట్లో జరిగింది కేవలం పరిశీలనే తప్ప, ఖరారు కాదని అధికారిక ప్రకటనలు అసమగ్ర వివరణలు ఇస్తున్నాయి. తరువాత శీతాకాల సెలవులు రావడం తోనూ, మదన్ లోకుర్ రిటైర్ కావడంతో జనవరి 10నాటి కొలీజియం సమావేశం తిరిగి ఎంపిక ప్రక్రియ తిరిగి జరిపిందని వాదన. గతంలో అనుకున్న రెండుపేర్లను తప్పించడానికి 'కొత్తగా అందిన అదనపు సమాచారం' కారణమని చెబుతున్నప్పటికీ, ఈ అదనపు సమాచారం ఏమిటో, ఇద్దరు సీనియర్లను సుప్రీంకోర్టు పదవులకు అనర్హులుగా నిర్ధారించే అంశాలు అందులో ఏమున్నవో ఎవరికీ తెలియదు. ఈ రెండు పేర్లూ ఖరారై, కేవలం కొలీజియం సంతకాలు మిగిలివున్న దశలో, ఈ పేర్లు బయటకు పొక్కడం పట్ల ప్రధాన న్యాయమూర్తికి ఆగ్రహం కలిగిందన్న వదంతి ఒక్కటే బయటకు తెలిసిన విషయం.

మాజీ ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా సీనియారిటీని గౌరవించడం లేదనీ, జూనియర్లలో తనకు నచ్చినవారిని సైతం ధర్మాసనాలు ఎక్కిస్తున్నారంటూ గతంలో బాహాటంగా తిరుగుబాటు చేసినవారిలో రంజన్ గొగోయ్ కూడా ఉన్నారు. ఒక వ్యక్తి సమర్థతను సీనియారిటీ ఒక్కటే నిర్ణయించలేదన్నమాట నిజమే అయినప్పటికీ, ఈ ఇద్దరి కోసం పక్కనబెట్టిన మిగతా సీనియర్లలో సమర్థులు లేరా? అన్న ప్రశ్న తప్పక వస్తుంది. గత నవంబరులో మహేశ్వరి జూనియర్ ఒకరిని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడం, అప్పుడు వద్దనుకున్న మహేశ్వరి ఇప్పుడు సమర్థుడుగా కనిపించడం, ఈయనకోసం మరికొంతమందికి అన్యాయం చేయడం వంటివి ఎవరికైనా ఆశ్చర్యం కలిగించే అంశాలు. దీపక్ మిశ్రాను ఆడిపోసుకోవడం వల్ల ప్రయోజనం లేదనీ, ఆ స్థానంలోకి ఎవరు వచ్చినా తీరు మారదని ఈ పరిణామాల సారాంశం.

మేథో ఉగ్రవాదులే అర్బన్ నక్సల్స్

'అర్బన్ నక్సల్స్', 'హాఫ్ మావోయిస్ట్స్' అన్నమాటలు ఇప్పుడు దేశమంతటా ప్రతిధ్వనిస్తున్నాయి. మావోయిస్టు మద్దతుదారులను ఉద్దేశించిన మాటలు ఇవి. నగర ప్రాంతాలలో స్థావరాల గురించి ఒకటిన్నర దశాబ్దం క్రితం మావోయిస్టులు కన్న కల ఇప్పుడు ఫలిస్తున్నది. దేశరాజధాని ఢిల్లీలో 'ప్రజాస్వామ్యం–అసమ్మతి' అన్న అంశం మీద జరిగిన సదస్సులో ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే దేశద్రోహమా, అలా ప్రశ్నించినందుకు 'అర్బన్ నక్సల్స్' అని ముద్ర వేస్తారా? అని ఆక్రోశించారు వక్తలు. ప్రశ్నించడమే తప్పా అంటూ ఇంకొందరు మేధావులు హైదరాబాద్ సదస్సులో నిలదీశారు. జీఎన్ సాయిబాబా, వెర్నాన్, అరుణ్ ఫెరీరా, గౌతం నవలఖా, సుధా భరద్వాజ్, వరవరరావు, సోమాసేన్, రోనా విల్సన్, సురేంద్ర గాడ్లింగ్ వంటివారిని విడుదల చేయాలని ఆ సదస్సులో మాట్లాడిన ప్రొ. హరగోపాల్ అన్నారు. కానీ చాలామంది ప్రజల పెదవుల మీదే ఉండిపోయిన ప్రశ్న – ప్రధానిని, ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే వీరిపైన దేశద్రోహం కేసు పెట్టారా? మోదీని విమర్శించినందుకు ఎవరి మీద, ఎన్ని కేసులు నమోదైనాయి? మోదీని 'మృత్యు బేహారి' అని నిందించినవారు, కాల్చి పారేయాలని ముచ్చటపడినవారు ఇప్పటికీ వేదికలెక్కి ప్రసంగిస్తూనే ఉన్నారు కదా? మోదీని విమర్శిస్తే కేసులు పెడుతున్నారా? లేక, కసబ్ భజన చేసినందుకూ, ఉరికి ప్రతీకారం తీర్చుకుంటామని పిడికిలి బిగించినందుకు, అఫ్జల్‌గురును కీర్తించినందుకూ పెట్టారా? ఎన్డీఏ విధానాలను విమర్శించినందుకు పెట్టారా లేక కశ్మీర్ ఉగ్రవాదానికి మద్దతునిస్తూ దేశాన్ని విభజిస్తామని నినదించినందుకు పెట్టారా? స్వయం ప్రకటిత మేధావులు, హక్కుల కార్యకర్తలు, సాంస్కృతిక కార్యకర్తలు, చరిత్రకారులు, పత్రికా రచయితలు, కాలమిస్టులు ఈ 'అర్బన్ నక్సల్స్' ముద్రతో ఉన్నారు. భీమాకొరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్నదన్న కారణంగా, ప్రధాని మోదీపై హత్య కుట్ర ఆరోపణతోను వరవరరావు సహా ఐదుగురు మావోయిస్టు 'మద్దతుదారు'లను అరెస్టు చేస్తే అనేకమంది కట్టగట్టుకొని మరీ అర్థరాత్రి సుప్రీంకోర్టు కొలువు తీరేటట్టు చేశారు.

అవార్డు వాపసీ వెనుక ఉన్నవారు, పాక్ అనుకూల నినాదాలు చేసేవారు, జాతీయ జెండా మీద, వందేమాతరం మీద వివాదాలు లేపేవారు, హిందుత్వ మీద విషం చల్లే వారు అంతా విశ్వవిద్యాలయాలలోనే తయారవుతున్నారు. రేపు అడవులలో పనిచేయడానికి ఇలాంటి వారి నుంచి కార్యకర్తలను, నాయకులను ఎంపిక చేసే బాధ్యతని కొందరు ఆచార్యులు భుజానికెత్తుకున్నారు. కొందరు రచయితలు, కళాకారులు ఆ ముసుగుల్లో ఈ ప్రక్రియకు అదనపు హంగును సమకూరుస్తున్నారు. టీవీలలో, పత్రికలలో మావోయిస్టేతర రచనలను, వాదాలను వెకిలిగా అవహేళన చేయడం కూడా ఇందులో భాగమే కనుక అర్బన్ నక్సల్స్ అన్న పదాన్ని మేధో ఉగ్రవాదానికి పర్యాయపదంగా కూడా ప్రజలు భావిస్తున్నారు. ఈ దేశంలో హక్కులను అనుభవించే అర్హత మొదట ఎవరిదీ అంటే, చట్టాలను ఉల్లంఘించే వారిదేనన్న వాదనతో కొన్ని చానళ్లు దద్దరిల్లుతాయి. ప్రత్యామ్నాయ సిద్ధాంతాలేవీ చెప్పడానికి వీలు లేదని దౌర్జన్యమైన, అప్రజాస్వామికమైన పద్ధతులలో వామపక్ష విద్యార్థులను తయారు చేస్తూ రెచ్చిపోతున్నారు. మోదీ హయాంలో భావ ప్రకటనా స్వేచ్ఛ పాతాళానికి పోయిందని గగ్గోలు పెట్టేది వారే. అణచివేతకు గురై, ఆధునిక విద్యకు నోచుకోని అమాయకులు సాగిస్తున్న అలజడిగా ఇస్లామిక్ ఫండమెంటలిజాన్ని ఈ మేధావులు చిత్రిస్తారు. అలా రెండు ఉగ్రవాద ధోరణులకు జనామోదం సమకూర్చడమే అర్బన్ నక్సల్స్ ప్రథమ కర్తవ్యం. 2004లో 40 నక్సలైట్ సంస్థలు విలీనమైనప్పుడు రెండు ప్రధాన లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. వాటిని 'ది స్ట్రాటజీస్ అండ్ టాక్టిక్స్ ఆఫ్ ఇండియన్ రివల్యూషన్ 2004', 'అర్బన్ పెర్‌స్పెక్టివ్' అన్న పత్రాలలో నమోదు చేశారు. అర్బన్ పెర్‌స్పెక్టివ్ పత్రం ప్రకారం పట్టణాలలో, నగరాలలో అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేయాలి, కార్యకర్తలను సేకరించ డంతో పాటు, నాయకత్వాన్ని అభివృద్ధి చేసే పని జరగాలి. సెక్యులర్ శక్తులను, పీడనకు గురి అవుతున్న అల్ప సంఖ్యాక వర్గాలను హిందూ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ఏకం చేయడం కూడా అందులో ఉంది. కాబట్టి మోదీ మీద వీరి తీవ్ర వ్యతిరేకతకు, కొరెగావ్ గర్జనల వెనుక ఉన్న లక్ష్యం సులభంగానే అర్థం చేసుకోవచ్చు.



అర్బన్ నక్సల్స్‌కు ఒక ప్రశ్న: ఒక గిరిజనుడినో, లొంగిపోయిన మావోయిస్టునో తీసుకొచ్చి ఎందుకు మాట్లాడించరు? భావ ప్రకటనా స్వేచ్ఛ మీద, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల మీద నిజంగా గౌరవం ఉంటే, వారు ఈ ధోరణి నుంచి బయటపడాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కు చాటునే రాజ్యాంగాన్ని బలహీనం చేసే దుశ్చర్యలను వీడాలి.

నక్సల్స్ పార్టీల కార్యాచరణ, కాలం చెల్లిన లక్ష్యాలు సిద్ధాంతాలతో నేటి యువతరం మమేకం కాలేకపోతున్నది. ఆర్థిక సంస్కరణల తరువాత యువత నక్సల్స్ పార్టీలకు మరింత దూరమైంది. దీంతో నగరాలు పట్టణాలపై దృష్టి కేంద్రీకరించడం కోసం నక్సల్స్ అధినాయకత్వం శ్రమిస్తూనే ఉంది. 2004 సంవత్సరం తర్వాత దాని కార్యాచరణ అంతా 'అర్బన్ నక్సల్' విధానాల్లో సాగుతున్నది. ఎంపిక చేసిన తమ నక్సల్ నాయకులను జనజీవన స్రవంతిలో కలిపి, పోరాట పంథాను మార్చి భావప్రకటన స్వేచ్ఛ ముసుగులో వివిధ ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో దేశ సార్వభౌమత్వంపై భారత ప్రభుత్వంపై తమ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజా ఉద్యమాల పేరుతో విద్యార్థులను మహిళలను ఆదివాసీలను యుద్ధతంత్రంలో భాగస్వాములుగా చేస్తూ భారతీయ సంస్కృతి మూలాలపై దాడులు చేస్తూ దేశ విభజన రాజకీయాలను ఉధృతం చేస్తున్నారు. ఓవైపు విశ్వవిద్యాలయాల్లో జిహాదీ శక్తులకు మద్దతు కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు మిషనరీ శక్తులతో అనుబంధాన్ని కొనసాగిస్తూ రాజ్యంపై దాడి సాగిస్తున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్ సంస్థలపై తమ అక్కసును వెళ్లగక్కడం అర్బన్ నక్సల్స్ ఒక వ్యూహంగా అమలు చేస్తుండటం గమనించదగ్గ విషయం. భద్రతాబలగాలు తక్కువగా ఉండే గ్రామాలలో మిలటరీ టాస్క్ ఆరంభించి, క్రమంగా పట్టణాలు, నగరాల మీద పట్టు సాధించాలని కూడా ఆ పత్రం నిర్దేశించింది. మరి, అడవులలో ఉన్నవారు పట్టణాలలో, నగరాలలో తమ సమర్థకులను ఎలా తయారు చేయగలరు? ఇందుకే విశ్వ విద్యాలయాలని, మీడియాను మావోయిస్టు సంస్థలు ఎంచుకున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ఒకప్పటి రాడికల్ విద్యార్థి సంఘాల పాత్రను అధ్యాపకులు, మేధావులు పోషిస్తున్నారు. హైదరాబాద్, ఢిల్లీ విశ్వవిద్యాలయాల్లో జరిగిన సంఘటనలను గమనిస్తే ఇది అర్థమవుతుంది. అయినా అర్బన్ నక్సల్స్‌కు ఎవరైనా ఒక ప్రశ్న వేయవచ్చు. అన్నీ మీరే మాట్లాడతారా? ఒక గిరిజనుడినో, లొంగిపోయిన మావోయిస్టునో తీసుకొచ్చి ఎందుకు మాట్లాడించరు? భావ ప్రకటనా స్వేచ్ఛ మీద, రాజ్యాంగం ఇచ్చిన హక్కు మీద నిజంగా గౌరవం ఉంటే, ఈ ధోరణి నుంచి బయటపడాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కు చాటునే రాజ్యాంగాన్ని బలహీనం చేసే దుశ్చర్యను వీడాలి.

■ కొట్టె మురళీకృష్ణ


ముందున్నది మంచికాలమేనా?

■ పి. చిదంబరం



'పళని' పలుకు

క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి సెలవులు, పండుగ వేడుకలు కష్టపడి పనిచేసే భారత ప్రజలకు కొత్త శక్తి నిచ్చివుంటాయి (ఇవే రోజుల్లో న్యూఢిల్లీ లో సమావేశమైన పార్లమెంటు సభ్యులు తమ విధ్యుక్త ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహించారా? అందుకు వారు ప్రత్యేక శ్రద్ధతో కష్టపడ్డారా?). దేశ పాలన, ఆర్థిక వ్యవస్థ ఈ సంవత్సరం ఒక మలుపు తిరుగుతాయని ఎందుకోగానీ నాకు అనిపించింది. ఈ రోజు నుంచి నాలుగు నెలలకు ఒక కొత్త ప్రభుత్వం అధికారంలో ఉంటుంది (ప్రజల తీర్పు ప్రకారం). దేశ ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులను తీసుకురాగల చర్యలు వేటినీ జనవరి 19 – ఏప్రిల్ 30 మధ్య ప్రస్తుత ప్రభుత్వం తీసుకోలేదు. 2019 ఆరంభంలో, దేశ ఆర్థిక వ్యవస్థలో ఏ పరిస్థితులు ఉన్నాయో తదుపరి ప్రభుత్వం అధికారం చేపట్టినపుడు కూడా అవే పరిస్థితులు ఉంటాయి. కనుక దేశ ఆర్థిక వ్యవస్థ మంచి చెడ్డలను నిశితంగా పరిశీలిద్దాం.



గత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును పరిమితం చేసే విషయమై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం సాధించలేకపోయింది. 2018–19 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును 3.3 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం లక్ష్య నిర్దేశం చేసుకున్నది. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా ఆ లక్ష్య పరిపూర్తి జరిగే అవకాశం లేదు. నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు లక్ష్యానికి అనుగుణంగా లేవు. అలాగే వస్తుసేవల పన్ను (జీఎస్టీ)లో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా. ఈ కారణంగా జీఎస్టీ పరిహారం చెల్లింపులకు ఏర్పాటు చేసిన నిధి నుంచి కొంత సొమ్మును తీసుకోవడం ద్వారాను, ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ ద్వారాను, మధ్యకాలిక డివిడెండ్ గా తన నిల్వ నిధుల నుంచి రూ.23,000 కోట్లు ఇచ్చే విధంగా రిజర్వ్ బ్యాంకుకు 'నచ్చచెప్పడం' ద్వారాను తనకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

కరెంట్ ఖాతా లోటు (సిఏడి) వ్యవహారం ఒక విఫల పోరాటమే. 2017–18 ఆర్థిక సంవత్సర స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో 1.9 శాతంగా ఉన్న కరెంట్ ఖాతా లోటు 2018–19 ఆర్థిక సంవత్సరంలో నిశ్చితంగా 2.5 నుంచి 3.0 శాతం మధ్యన ఉండగలదు. గత నెలలో సరుకుల ఎగుమతులు కేవలం 0.34 శాతం మాత్రమే పెరిగాయి. దిగుమతులు 2.44 శాతంమేరకు తగ్గిపోయాయి. అయినప్పటికీ మన వాణిజ్యలోటు 13.08 బిలియన్ డాలర్లు! వచ్చే ఆర్థిక సంవత్సరం మరింత రుణ భారం, తక్కువ విదేశీ మారక ద్రవ్య నిల్వలతో ప్రారంభమవనున్నది.

2018–19 ఆర్థిక సంవత్సరంలో ఇంతవరకు విదేశీ సంస్థాగత మదుపుదారులు మొత్తం రూ.94,259 కోట్లను దేశం నుంచి ఉపసంహరించుకున్నారు. 2018 డిసెంబర్ 31న సావరిన్ బాండ్ రేట్ 7.3 శాతంగా ఉన్నది. మరి భారత్ 'అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ' ఎలా అవుతుంది? 2019 మేలో ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చగలదా?

2016 నవంబర్ 8న పెద్ద విలువ గల కరెన్సీ నోట్లను చెలామణీ నుంచి ఉపసంహరించారు. 2016–17 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో డిమానిటైజేషన్ జరిగింది. 2016 డిసెంబర్‌తో ముగిసిన 11 త్రైమాసికాలలో జీడీపీ వృద్ధిరేటు 7.7 శాతంగా ఉన్నది. ఆ తరువాత 2018 సెప్టెంబర్ తో ముగిసిన ఏడు త్రైమాసికాలలో జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతానికి తగ్గిపోయింది. 2018–19 ఆర్థిక సంవత్సర ప్రథమార్ధంలో జీడీపీ వృద్ధి రేటు 7.6 శాతంగా ఉన్నది. అయితే ఇదే ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో ఆ వృద్ధిరేటు 7 శాతానికి తగ్గిపోగలదని సిఎస్ ఓ 9 సెంట్రల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్) అంచనా వేసింది.

జీడీపీ వృద్ధిరేటు ఎందుకు తగ్గిపోతోంది? పెట్టుబడులు తగ్గిపోవడమేనన డంలో సందేహం లేదు ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో మదుపులు గణనీయంగా తగ్గిపోయాయి. పెట్టుబడులు స్వల్పంగా ఉంటే ఉత్పత్తి కార్యకలాపాలు పెరగవు కదా. ఇక గత మూడు సంవత్సరాలుగా స్థూల స్థిర మూల ధన కల్పన (గ్రాస్ ఫిక్స్ డ్ కేపిటల్ ఫార్మేషన్) రేటు 28. 5 శాతం వద్ద స్తంభించి పోయి వున్నది. 2018–19 ఆర్థిక సంవత్సరంలో కూడా అది అదే విధంగా గాక మరో విధంగా ఉండే అవకాశం ఎంత మాత్రం లేదు. వృద్ధిరేటు స్వల్ప స్థాయిలో ఉండిపోవడం వల్లే కొత్త ఉద్యోగాల సృష్టి నిలిచిపోయింది. సిఎమ్ఐఇ (సెంటర్ ఫర్ మానిటోరింగ్ ఇండియాన్ ఎకానమీ) గణాంకాలను విశ్వసిస్తే ఉద్యోగాలు లేక పోవడం పెరిగిపోతుండడమేకాదు, 2018లో 11 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. ప్రస్తుతం నిరుద్యోగిత రేటు 7.3 శాతంగా ఉన్నది.

ఇక వ్యవసాయరంగాన్ని చూద్దాం. దీన్ని మించిన వెతల రంగం మరొకటి ఏముంటుంది? సేద్య రంగానికి సంబంధించిన ప్రతి సూచిక కూడా రైతుల దురవస్థను నొక్కి చెపుతోంది. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనా కాలంలో వ్యవసాయ రంగ వృద్ధిరేటు వరుసగా 0.2, 0.6, 6.3, 3.4 శాతంగా ఉన్నది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ తరువాత కూడా వ్యవసాయరంగ జీడీపీ వాస్తవ స్థాయి, వ్యవసాయ కుటుంబాల వాస్తవ ఆదాయాలు ఏ మాత్రం మారలేదని, యథాతథంగా ఉండిపోయాయని 2017–18 ఆర్థిక సంవత్సర ఆర్థిక సర్వే అంగీకరించడం గమనార్హం. తమ పరిస్థితులు ఇంత దైన్యంగా ఉంటే అన్నదాతలు హాహాకారాలు చేయకుండా ఎలా వుంటారు? వ్యవసాయ ఉత్పత్తుల టోకు ధరలు అత్యంత నిరుత్సాహకరంగా ఉన్నాయి (ఉల్లిపాయల ధర గణనీయంగా తగ్గిపోవడం ఇందుకొక తాజా ఉదాహరణ); కనీస మద్దతు ధర (ఎమ్ఎస్ పి) ఒక అభూత కల్పన కాదూ? దానివల్ల లబ్ధి పొందుతున్న రైతులు ఎంతమంది? పంటల బీమా పథకం రైతులను దోచి బీమా కంపెనీలను మరింత సుసంపన్నం చేసింది!

యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకం గ్రామీణ ఉపాధి హామీ ఇంకెంతమాత్రం ప్రయోజనకరంగా అమలుకావడం లేదు. అసలు ఆ పథకానికి కేటాయిస్తున్న నిధులు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. వ్యవసాయ రంగంలో స్థూల మూల ధన కల్పన పరిస్థితి కూడా ఏ మాత్రం మెరుగ్గా లేదు. రైతు రుణ భారం అమితంగా పెరిగిపోయింది. రుణాలు చెల్లించలేక ఇప్పటికీ ఏటా వేలాది రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఈ దుస్థితి కారణంగానే రైతు రుణాల మాఫీ అనివార్యమైపోయింది. అయినప్పటికీ రైతుల ఆత్మహత్యలు ఆగిపోవడం లేదు. వ్యవసాయ కుటుంబాల సగటు నెలసరి ఆదాయం రూ.8931గా మాత్రమే ఉందంటే రైతులు ఎంతగా పేదరికంలో మగ్గిపోతున్నారో విశదమవుతుంది.

అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? పారిశ్రామికీకరణ ద్వారానే అనేది నిర్వివాదం. మన సగటు తలసరి ఆదాయం పెరగడమనేది పారిశ్రామికాభివృద్ధితోనే సాధ్యం. అభివృద్ధిచెందిన దేశంగా మనం ఎదగాలంటే పారిశ్రామికాభివృద్ధికి మనం అగ్ర ప్రాధాన్యమివ్వాలి. వ్యవసాయరంగం 45 శాతం శ్రామిక శక్తిని తట్టుకోలేదు. దేశ జనాభాలోని 60 శాతం మందికి ప్రధాన జీవనాధారంకాలేదు. వ్యవసాయరంగంపై ఒత్తిడి పెరిగిపోయిందన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. పరిశ్రమలు, ఎగుమతులు మాత్రమే కొత్త ఉద్యోగాలను సృష్టించగలవు. అయితే ఈ రెండు రంగాలూ ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పారిశ్రామిక ఉత్పత్తుల సూచీ 2018 ఏప్రిల్‌నవంబర్ ల మధ్యకాలంలో 122.6 126.4 మధ్యనే ఉండిపోయింది. దాదాపు 927 ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయింది. వీటిలో 674 ప్రైవేట్ రంగంలోనివి మదుపుల ప్రతిపాదనలు 2010–11 లో రూ.25,32,177 కోట్ల నుంచి 2017–18లో రూ.10,80,974 కోట్లకు తగ్గిపోయాయని సి ఎమ్ ఐ ఇ నివేదిక వెల్లడించింది. పారిశ్రామిక రంగానికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు సుముఖంగా లేవు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడానికి పరిశ్రమల ప్రమోటర్లు సైతం సుముఖంగా లేరు! 2016 ఏప్రిల్ జూన్ త్రైమాసికం నుంచి పారిశ్రామిక రంగానికి పరపతి సదుపాయం పెరుగుదల అతి తక్కువ స్థాయిలో ఉన్నది. అది నాలుగు వరుస త్రైమాసికాలలో ప్రతికూలంగా ఉండగా పది త్రైమాసికాలలో కేవలం రెండు త్రైమాసికాలలో మాత్రమే 2 శాతాన్ని అధిగమించింది.

పారిశ్రామిక రంగం పరిస్థితి ఇలావుంటే ఎగుమతుల రంగం తీరుతెన్నులు మరింత అధ్వాన్నంగా ఉన్నాయి. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నాలుగేళ్ళ పాలనలో ఏ ఒక్క సంవత్సరమూ సరుకుల ఎగుమతి విలువ 311 బిలియన్ డాలర్లకు మించలేదు. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఈ ఎగుమతుల విలువ 315 బిలియన్ డాలర్లుగా ఉన్నదనేది గమనార్హం. ఎన్డీఏ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనలో ఉద్యోగాలను గణనీయంగా సృష్టించే రెండు రంగాలూ జౌళి ఉత్పత్తులు, జెమ్స్ అండ్ జ్యువలరీ తీవ్రంగా దెబ్బ తిన్నాయి.

ప్రపంచ స్థాయిలో సాటిలేని మేటి ఆర్థిక శక్తిగా ఎదగగలిగే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే వాస్తవాన్ని ప్రపంచం గుర్తించింది. అయినా ప్రస్తుతం భారత్ ఆర్థిక వ్యవస్థ అనేకానేక సమస్యలతో సతమతమవుతుండడం చాలా దేశాలను కలవరపరుస్తోంది. 2018–19 ఆర్థిక సంవత్సరంలో ఇంతవరకువిదేశీ పోర్ట్ ఫోలియో మదుపుదారులు, విదేశీ సంస్థాగత మదుపుదారులు మొత్తం రూ.94,259 కోట్లను దేశం నుంచి ఉపసంహరించుకున్నారు. 2018 డిసెంబర్ 31న సావరిన్ బాండ్ రేట్ 7.3 శాతంగా ఉన్నది. మరి భారత్ 'అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ' ఎలా అవుతుంది? ఈ పరిస్థితి మారాలి. 2019 మేలో ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం ఈ పరిస్థితిని సత్వరమే మార్చగలదని ఆశిద్దాం.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

తమిళ హృదిలో మహాత్ముడు

■ రామచంద్ర గుహ



గతానుగతం

మహాత్మా గాంధీ విశ్వ భారతీయుడు. ఆధునిక యుగపు మరే భారతీయుని కంటే అత్యంత ప్రభావశీలంగా తన జన్మతహ గుర్తింపులను అధిగమించిన మహోన్నతుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీయే. హిందూ మతస్థుడైన గాంధీ ముస్లింలకు సమానహక్కులు చేకూర్చడానికి తన జీవిత కృషిని అంకితం చేయడమే కాదు, అంతిమంగా జీవితాన్నే త్యాగం చేసిన ఉదాత్త భారతీయుడు. 1922లో దేశద్రోహ నేరం కేసులో ఆయనపై విచారణ జరిపిన బ్రిటిష్ న్యాయమూర్తి 'మీ వృత్తి ఏమిటి?' అని ప్రశ్నించగా 'సేద్యం, చేనేత' అని గాంధీ సమాధానమిచ్చారు. వ్యాపారస్తులైన గాంధీ పూర్వీకులకు ఏమాత్రం తెలియని వృత్తులవి.

గాంధీ మాతృభాష గుజరాతీ. మహాత్ముడు తన తల్లిభాషను మాతృమూర్తిలా ప్రేమించి గౌరవించారు. తన విశిష్ట రచనలతో గుజరాత్ భాషా సాహిత్యాలను సమున్నతం చేశారు. గుజరాతీని, గుజరాత్ ను ప్రేమించినట్టే ఈ విశాల దేశంలోని ఇతర భాషా ప్రాంతాలను, ఆ భాషలను కూడా ఆయన ప్రగాఢంగా ప్రేమించి, గౌరవించారు. పలు భారతీయ భాషలలో ఆయనకు ప్రాథమిక ప్రవేశమున్నది. ఎటువంటి సాంఘిక దురభిమానాలూ ఏ మాత్రం లేని సజ్జనుడు గాంధీజీ. ఆయన జీవితాన్ని, వివిధ రంగాలలో ఆయన కృషిని సమగ్రంగా అధ్యయనం చేసినందున నేనా విషయాన్ని స్పష్టంగా, కచ్చితంగా చెప్పగలను. కొద్ది రోజుల క్రితం కోయంబత్తూరు లో మహాత్ముని 150వ జయంతి (వచ్చే అక్టోబర్ 2)ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలకు హాజరయినప్పుడు అద్వితీయమైన ఆయన అఖిల భారతీయ ప్రతిష్ఠ ఎలాంటిదో నాకు సరికొత్తగా, మరపురాని విధంగా విశదమయింది. ఆ రోజు మహాత్ముని స్మృతిని గౌరవించడానికి వెయ్యి మందికి పైగా కోయంబత్తూరు పౌరులు అన్ని మతాలకు చెందిన యువజనులు, వృద్ధులు, స్త్రీ పురుషులు, బాలలు ఉదయం 9 గంటలకే సభాస్థలికి చేరుకున్నారు.


బాల బాలికలచే దేశభక్తి గీతాలాపనలో గాంధీజీ జయంత్యుత్సవాలు ఆరంభమయ్యాయి. మృదుస్వరంతో, శ్రుతి మిశ్రణంతో వారి గానం శ్రవణపేయంగా సాగింది. తమిళ మహాకవి సుబ్రమణ్య భారతి దేశభక్తి గేయాలను వారు తొలుత ఆలాపించారు. ఆ తరువాత కవి ప్రదీప్ 1954లో హిందీ సినిమా 'జాగృతి'కి రాసిన 'సబర్మతి కా సంత్ తూనే కమాల్ కర్ దియా' అన్న పాటను పాడారు (సినిమాలో గానం చేసిన వారు యువ ఆశా భోస్లే). అనంతరం మరి కొన్ని తమిళ పాటలు పాడి చివరకు గాంధీజీకి ఎంతో ప్రీతిపాత్రమైన భజనలువైష్ణవ జనాతో, రఘుపతి రాఘవ రాజారాం గానం చేశారు.

బాల బాలికలు తమ గానాన్ని ముగించి వేదిక దిగిపోయిన తరువాత కొంతమంది పెద్దలు వేదిక పైకి వచ్చారు. వారిలో ఒకరు డర్బన్ నగరవాసి ఇలా గాంధీ. ఆమెతో పాటు ఆ పెద్దలందరికీ ఆ రోజు సత్కారం జరిగింది. ఇలా గాంధీ మహాత్ముని మనవరాలు. దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్ష దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధ. జాతుల మధ్య సామరస్యానికి కృషి చేసిన ఉదాత్తురాలు. జాత్యహంకార పాలన ముగిసిన అనంతరం దక్షిణాఫ్రికా తొలి బహుళజాతుల పార్లమెంటు ఆమెకు 'శాంతి సంరక్షకురాలు' (డిఫెండర్ ఆఫ్ పీస్) అవార్డును ప్రదానం చేసింది. ఆమెతో పాటు సత్కారం పొందిన వారు సర్వోదయ ఉద్యమంలో పనిచేసిన సాంఘిక సేవకులు. బేసిక్ ఎడ్యుకేషన్, నూలు వడకటం, చేనేత, సుస్థిరాభివృద్ధి మొదలైన గాంధేయ ఆదర్శాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు తమ జీవితాలను అంకితం చేసినవారు. ఈ గౌరవనీయులలో 104 సంవత్సరాల వృద్ధుడు ఒకరు ఉన్నారు.

కోయంబత్తూరులో గాంధీ జయంత్యుత్సవాల నిర్వహణకు ప్రధానంగా రెండు సంస్థలు బాధ్యత వహించాయి. వీటిలో ఒకటిభారతీయ విద్యాభవన్. రచయిత, న్యాయవాది, దేశభక్తుడు కె.ఎమ్.మున్షీ 1938లో మహాత్మా గాంధీ ఆశీస్సులతో ఈ సంస్థను ప్రారంభించారు. మహాత్మునితో పాటు వల్లభ్ భాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ, చక్రవర్తి రాజగోపాలాచారి, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ల ఆశీస్సులు కూడా తమకు ఉన్నాయని భారతీయ విద్యాభవన్ ప్రతినిధి ఒకరు కోయంబత్తూరు వేడుకల్లో మాకు గుర్తుచేశారు.. ఈ వేడుకల రెండో ప్రధాన నిర్వహణదారు శాంతి ఆశ్రమం. గాంధేయ విద్యావేత్త డాక్టర్ ఎమ్. ఆరమ్ 1986లో ఈ సంస్థను ప్రారంభించారు. డాక్టర్ ఆరమ్ నాగాలాండ్ విద్యారంగంలో పలు సంవత్సరాలు కృషి చేసిన అనంతరం స్వరాష్ట్రమైన తమిళనాడుకు తిరిగివచ్చి గాంధీగ్రామ్ గ్రామీణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పని చేశారు. శాంతి ఆశ్రమంను ఇప్పుడు ఆయన కుమార్తె డాక్టర్ వినుఆరమ్ నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్య భద్రతా సేవలు అందించడంలో ఈ సంస్థ విశేష కృషి చేస్తోంది.

భారతీయ విద్యాభవన్, శాంతి ఆశ్రమంతో పాటు మరో యాభై సంస్థలు కూడా కోయంబత్తూరులో గాంధీ జయంత్యుత్సవాల నిర్వహణలో పాలుపంచుకున్నాయి. వీటిలో గురుద్వారా సింగ్ సభ, జమాత్ ఎ ఇస్లామి హింద్, క్రిస్టియన్ ఫెలోషిప్ హాస్పిటల్, బ్రహ్మ కుమారీస్, శ్రీ అయ్యప్పన్ పూజా సంఘం, ప్రపంచ తెలుగు సమాఖ్య, శ్రీ కోయంబత్తూర్ గుజరాతీ సభ, కర్ణాటక అసోసియేషన్, కోయంబత్తూరు హిందీ ప్రచార సభ, రాజస్థానీ సంఘ్ మొదలైనవి వీటిలో ఉన్నాయి. కోయంబత్తూరులోని నన్నేరి కజగం, కంబన్ కజగం అనే తమిళ సంస్థలను కూడా ప్రధానంగా పేర్కొని తీరాలి. అలాగే తమిళనాడులోని గాంధేయ సంస్థలు కూడా ఈ వేడుకలకు సహాయ సహకారాలు అందించాయి కస్తూర్బా గాంధీ మెమోరియల్ ట్రస్ట్, గాంధీపురం సర్వోదయ సంఘ్, అహింసా ఫౌండేషన్ మొదలైనవి 'ఆతిథేయుల కమిటీ' జాబితాలో ఉన్నాయి. ఈ సంస్థల నేపథ్యాలలో భాషా, మత పరమైన వైవిధ్యం ఉండడం గమనార్హం. వీటిలో ప్రతి ఒక్కటీ గాంధేయ సంస్థే కావడం కూడా గుర్తుంచుకోదగ్గ విషయం. మరింత ముఖ్యమైన విషయం ఈ వేడుకల నిర్వహణ పూర్తిగా మహాత్ముని స్ఫూర్తికి అనుగుణంగా జరగడం. ఏ ప్రభుత్వ విభాగం గానీ, ఏ కార్పొరేట్ కంపెనీ కానీ ఆతిథేయి కమిటీలో లేదు. నగర పౌరులు, పౌరుల బృందాలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది.

తమిళులతోను, తమిళనాడుతోను మహాత్ముని సంబంధ బాంధవ్యాలు చాలా ప్రగాఢమైనవి. గాంధీజీ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడే అవి ప్రారంభమయ్యాయి. భారతదేశంలో ఎల్లెడలా ఉన్న అస్పృశ్యతా దురాచార నిర్మూలన ఆవశ్యకతను తొలుత గాంధీజీ దృష్టికి తీసుకువెళ్ళింది జె.ఎమ్. లాజరస్ అనే తమిళుడే. రాజనీతిజ్ఞుడు రాజాజీ, ఆర్థికవేత్త కుమారప్ప, సంఘసేవిక డాక్టర్ సౌందరం మొదలైన తమిళులు గాంధీజీకి సన్నిహితులు.



తమిళులతోను, తమిళనాడుతోను మహాత్ముని సంబంధ బాంధవ్యాలు చాలా ప్రగాఢమైనవి. గాంధీజీ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడే అవి ప్రారంభమయ్యాయి. ఆ దేశంలో గాంధీజీ నిర్వహించిన సత్యాగ్రహ ఉద్యమాలలో తమిళులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీమతి తంబి నాయుడు వంటివారు గాంధీజీ ఉద్యమాలకు అంకితమవ్వగా నాగప్పన్, వలియమ్మ లాంటి వారు ఆ ఉద్యమాలపై జరిగిన దమనకాండలో అమరులయ్యారు. భారతదేశంలో ఎల్లెడలా ఉన్న అస్పృశ్యతా దురాచార నిర్మూలన ఆవశ్యకతను తొలుత గాంధీజీ దృష్టికి తీసుకువెళ్ళింది జె.ఎమ్. లాజరస్ అనే తమిళుడే. మాతృదేశంలో మీరు ఎటువంటి రాజకీయ ఉద్యమాలు నిర్వహించినప్పటికీ అంటరానితనం నిర్మూలనే వాటి ప్రధాన ధ్యేయంగా ఉండి తీరాలని గాంధీజీకి లాజరస్ స్పష్టంగా చెప్పారు.

భారత్ కు తిరిగివచ్చిన తరువాత గాంధీజీ నిర్వహించిన వివిధ ఉద్యమాలలో ఆయనకు సన్నిహిత సహచరులుగా ఉన్న వారిలో పలువురు ప్రముఖులు తమిళులే. వీరిలో అత్యంత ప్రముఖ వ్యక్తి చక్రవర్తుల రాజగోపాలాచారి. 'రాజాజీ'గా సుప్రసిద్ధుడైన రాజగోపాలాచారి గాంధీజీకి దక్షిణాది కమాండర్.. మహాత్ముని సందేశాలను ప్రజల వద్దకు చేరవేసిన ఉదాత్త నాయకుడు రాజాజీ. మత సామరస్యం, అస్పృశ్యతా నివారణ, ఖద్దరును ప్రోత్సహించడం మొదలైన అన్ని కార్యక్రమాల అమలులో తమిళనాడు దేశంలో అగ్రగామిగా ఉందంటే అందుకు రాజాజీ నాయకత్వమే ప్రధాన కారణంగా చెప్పక తప్పదు. ధైర్య సాహసాలకు, స్వతంత్ర ఆలోచనా వైఖరికి రాజాజీ పేరు పొందారు. కనుకనే గాంధీజీ ఒకసారి రాజాజీని 'నా అంతరాత్మ సంరక్షకుడు'అని ప్రస్తుతించారు. గాంధీజీకి సన్నిహితుడైన మరో తమిళ ప్రముఖుడు తమిళ క్రైస్తవుడు జె.సి.కుమారప్ప. ఈయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రంలో శిక్షణ పొందారు (డాక్టర్ అంబేద్కర్ డాక్టోరల్ రీసెర్చ్‌కు గైడ్‌గా ఉన్న ఇ.ఆర్.ఏ. సెలిగ్మానే, కుమారప్ప పరిశోధనకు కూడా గైడ్‌గా ఉన్నారు). 1929లో కుమారప్ప తన అకౌంటెన్సీ వృత్తికి స్వస్తి చెప్పి గాంధీజీ కి సహచరుడు అయ్యారు. దరిమిలా నాలుగు దశాబ్దాల పాటు 'అపరివర్తిత ఆర్థిక వ్యవస్థ' భావనను ప్రతిపాదించి, దాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి కుమారప్ప కృషి చేశారు. పెట్టుబడిదారీ, కమ్యూనిస్టు పారిశ్రామిక సమాజాలు ధరిత్రిని, అంతిమంగా సకల జీవరాశిని ధ్వంసం చేస్తాయని కుమారప్ప విశ్వసించారు. నీటివనరుల సంరక్షణ, రసాయన ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువుల వాడకం, హస్తకళలను పునరుజ్జీవింప చేయడం మొదలైన కార్యక్రమాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి కుమారప్ప ప్రయత్నించారు. మరో ప్రముఖ తమిళ గాంధేయ వాది డాక్టర్ సౌందరం రామచంద్రన్. కోటీశ్వరుల కుటుంబంలో జన్మించిన ఈమె గాంధీజీ స్ఫూర్తితో తన సిరిసంపదలను త్యజించి పేదల సేవకు అంకితమయ్యారు. తమిళనాడుతో మహాత్ముడికి వ్యక్తిగత, కుటుంబ పరమైన సంబంధ బాంధవ్యాలు కూడా ఉన్నాయి. గాంధీజీ సంతానం నలుగురిలో ముగ్గురు గుజరాతీలను వివాహం చేసుకోగా మరొకరు తమిళ మహిళను పరిణయమాడారు. ఈ వివాహ బంధంతో జన్మించిన పిల్లలు, మనవళ్లు, మునిమనవళ్ళు తమిళనాడుతో గాంధీజీ బాంధవ్యాన్ని మరింత సమున్నతంగా ముందుకు తీసుకు పోతున్నారు.

తమిళులకు గాంధీజీ చాలా రుణపడివున్నారు. అలాగే మహాత్మునికి తమిళనాడు కూడా చాలా రుణపడివున్నది. తమిళనాడుతోనే కాదు ఇతర ప్రధాన భారతీయ రాష్ట్రాలతో కూడా గాంధీజీకి అదే విధమైన సన్నిహిత సంబంధాలు ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. మహాత్ముని జీవితం, జీవిత కృషి అఖిల భారతీయ స్థాయిలో సాగాయి.ఆయన వారసత్వమూ అఖిల భారతీయమే. కనుకనే ఈ దేశంలో ప్రభవించిన సాంఘిక సంస్కర్తలు, రాజకీయ నాయకులు అందరిలో గాంధీజీయే విశిష్టుడు, అద్వితీయుడు. 2019 అక్టోబర్ 2న మహాత్ముని 150 వ జయంత్యుత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయన గురించిన తమ సొంత అవగాహనను ప్రతి భారతీయ రాష్ట్రమూ మరింత ముందుకు తీసుకుపోవాలి. ఆ జయంత్యుత్సవాలు సముచిత రీతిలో నిర్వహించాలి. కోయంబత్తూరులో జరిగిన వేడుకలను అందుకు ఆదర్శంగా తీసుకోవచ్చు. పౌరులే సంకల్పించి పౌరులే నిర్వహించిన వేడుకలవి. పూర్తిగా మతసామరస్య స్ఫూర్తి, అంతర్‌మత సంఘీభావంతో నిర్వహించిన వేడుకలవి. మరి ఆ స్ఫూర్తి, సంఘీభావాలే ఈ దేశానికి మహాత్ముని నుంచి సంక్రమించిన మహోన్నత వారసత్వాలు.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

ఆంధ్ర రైతాంగానికి కేసీఆర్ వెన్నుపోటు

ఆయనతో చేరి రైతు ద్రోహిగా మారిన జగన్.. కళా బహిరంగ లేఖ



అమరావతి, జనవరి 18(ఆంధ్ర జ్యోతి): "అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ, రాష్ట్ర రైతాంగానికి వెన్నుపోటు పొడుస్తున్న కేసీఆర్‌తో పొత్తుకు సిద్ధపడటం ద్వారా వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆంధ్ర ప్రజల ద్రోహిగా మారారు. రాష్ట్రానికి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా ఎగువ నుంచి రావాల్సిన నీటిని ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మైత్రికి జగన్ తహతహలాడుతున్నారు" అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన జగన్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు. "ఆంధ్రప్రదేశ్‌లో సాగునీరు కాదు కదా... కనీసం తాగు నీరు కూడా అందకుండా చేయాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి తీసుకొంటున్న నీటిని తక్కువ చేసి దొంగ లెక్కలు చూపించారు. అక్రమంగా 120 టీఎంసీల నీటిని వినియోగించుకొనేలా పాలమూరు- రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఒక్క రోజు కూడా వీటిపై నోరు మెదపలేదు. మిగులు జలాల్లో వాటా వద్దని లేఖ ఇవ్వడం ద్వారా వైఎస్ రాజశేఖరరెడ్డి రైతాంగం గొంతు కోస్తే... ఇప్పుడు కేసీఆర్‌కు తొత్తుగా మారి జగన్ మరింత ద్రోహం చేస్తున్నారు. అధికారంలో ఉంటే ధన యజ్ఞాలు చేయడం... ప్రతిపక్షంలో ఉంటే ద్రోహ కార్యాలు చేయడం జగన్ నైజంగా మారింది" అంటూ కళా విరుచుకుపడ్డారు.

ఫెడరల్ ఫ్రంట్ బూటకం

మరో 30 ఏళ్లు ఖాయంగా జగన్ జైల్లోనే...

కోడికత్తి కేసులో కేంద్రానిది అతి స్పందన: మంత్రులు, టీడీపీ నేతలు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): వైసీపీ, టీఆర్ఎస్‌ల కలయికపై అధికార పార్టీ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రం నలుమూలలా జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్న పలువురు మంత్రులు జగన్, కేసీఆర్‌లపై విరుచుకుపడ్డారు. "జగన్, కేసీఆర్ తెలుగు ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. కేసీఆర్ ఏర్పాటు చేసే ఫెడరల్ ఫ్రంట్ ఓ బూటకం. అది ఎటువంటి ప్రభావం చూపదు" అని మంత్రి యనమల రామకృష్ణుడు కాకినాడలో అన్నారు. పాత గాజువాక జంక్షన్, నర్సీపట్నంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి అయ్యన్న పాత్రుడు మాట్లాడారు. "కేసీఆర్, జగన్ కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చంద్రబాబును ఏమీ చేయలేరు. 30 ఏళ్ల పాటు అధికారంలో ఉంటానంటూ ప్రకటనలు చేస్తున్న జగన్ మరో 30 ఏళ్లు జైలులో ఉండడం ఖాయం. 'జగన్ నీచుడు, దుర్మార్గుడు' అంటూ ఎంపీ కవిత దారుణంగా దూషించారు. హైదరాబాద్ జైలులో కాకుండా ఆంధ్ర జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అవమానపరిచారు. అటువంటి కేసీఆర్, జగన్‌ల కలయికను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌కు అధికారం ఇస్తే రాజధానిని ఇడుపులపాయకు, వాళ్ల నాన్న సమాధి పక్కకు తీసుకుపోతాడు' అని విమర్శించారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవడానికి మోదీతో కలసి కేసీఆర్ ఆడుతున్న నాటకం గతంలోనే వెలుగులోకి వచ్చింది. జగన్మోహన్‌రెడ్డి వారితో కలిసి కుట్రలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర విభజన జరగటానికి ముఖ్యకారణం వైఎస్ జగనే అనే అంశం కేటీఆర్ భేటీతో నిర్ధారణ అయింది" అని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ తిరుమలలో అన్నారు. విజయనగరంలో కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ, "రాష్ట్రానికి కీడు తలపెట్టిన వారితో జగన్ స్నేహం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. కోడికత్తి కేసులో కేంద్రం అతిగా స్పందిస్తోంది" అని అన్నారు. మంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ, "జగన్ కేంద్రంతో చేతులు కలిపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారు" అని హెచ్చరించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో జయహో బీసీ సదస్సులో మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. "జగన్, కేసీఆర్‌లు ఆంధ్రా ద్రోహులు. అడుగడుగునా రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్న కేసీఆర్‌తో కలసి ప్రయాణం చేసేందుకు జగన్ సిద్ధపడుతున్నాడు" అని మంత్రి విమర్శించారు. రాప్తాడులో మంత్రి సునీత మీడియాతో మాట్లాడారు. టీఆర్ఎస్, వైసీపీ ఏకమైనా వచ్చే ఎన్నికల్లో విజయం తెలుగుదేశం పార్టీదేనన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు విజయవాడలో మీడియాతో మాట్లాడారు. "వైసీపీలో అన్ని పదవులూ రెండు సామాజిక వర్గాలే అనుభవిస్తున్నాయి. రిజర్వుడ్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలుగా కూడా ఆ సామాజిక వర్గాల వారినే నియమిస్తూ ఇతర వర్గాలను అణచివేసే కుట్ర జరుగుతోంది" అని అన్నారు.



మహానాయకుడికి ఘన నివాళి

ఘాట్ వరకు అమర జ్యోతి ర్యాలీ.. కుటుంబ సభ్యులు, నేతల పుష్పాంజలి

హైదరాబాద్/హైదరాబాద్‌సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు, అభిమానులు ఆయనకు ఘన నివాళులర్పించారు. అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అమరజ్యోతి ర్యాలీని సినీనటుడు నందమూరి బాలకృష్ణ, సుహాసిని ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, కల్యాణ్‌రామ్, రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, సుహాసినితోపాటు సినీ దర్శకులు క్రిష్, వైవీఎస్ చౌదరి, టీడీపీ టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ, పొలిట్ బ్యూరో సభ్యులు నివాళులర్పించారు. బాలకృష్ణ మాట్లాడుతూ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ వ్యవహారాలను ప్రజల ముందుకు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో ఎన్టీఆర్ కుమార్తెలు లోకేశ్వరి, ఉమామహేశ్వరి, బాలకృష్ణ సతీమణి వసుంధర, బ్రాహ్మణి తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు.

ప్రత్యేక హోదా కాదు.. ఆంధ్రకు

స్పెషల్ ట్రీట్‌మెంట్

రాష్ట్రం ఉక్కు సమాచారం ఇవ్వలేదు

అందుకే కడప ఫ్యాక్టరీ ఏర్పాటులో జాప్యం

ఎంత చేస్తున్నా ఏమీ చేయడం లేదంటారా?

పీవీని అవమానించిన కాంగ్రెస్‌తో బాబు దోస్తీ

మహాపురుషుడు ఎన్టీఆర్‌కు ఘననివాళి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

బీజేపీ శ్రేణులకు రాజ్‌నాథ్ పిలుపు

కడపలో సీమ శక్తికేంద్రాల సమ్మేళనం



కడపలో బీజేపీ సమ్మేళనంలో రాజ్‌నాథ్, నేతల అభివాదం

కడప, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాదని.. ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇస్తామని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కడపలో శుక్రవారం రాయలసీమ పరిధిలోని బీజేపీ శక్తి కేంద్రాల సమ్మేళనం నిర్వహించారు. దీనికి రాజ్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట తెలుగులో 'రాయలసీమలోని ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాల నుంచి విచ్చేసిన ప్రముఖులు, బూత్ కమిటి కన్వీనర్లకు నమస్కారం' అని అన్నారు. అనంతరం హిందీలో తన ప్రసంగం కొనసాగించారు. 'రాష్ట్ర వికాసమే మా లక్ష్యం. సీఎం చంద్రబాబు స్పెషల్ స్టేటస్ అంటూ ఒకే మంత్రం జపిస్తున్నారు. మేం రాష్ట్రానికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇస్తున్నాం. కేంద్రం ఎంత చేసినా సీఎం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు.విభజన చట్టంలోని హామీలను పదేళ్లలో అమలు చేయాలని ఉన్నా రెండేళ్లలోనే 80 శాతం చేశాం. ఒకట్రెండేళ్లలో వంద శాతం పూర్తి చేస్తాం. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం కేంద్రం టాస్క్‌ఫోర్స్ నియమించింది. రాష్ట్రప్రభుత్వమే సమాచారమివ్వడం లేదు. అందువల్లే దాని ఏర్పాటులో జాప్యం జరుగుతోంది' అని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌తో దోస్తీ కడుతున్నాయని, ఆ పార్టీలు బతికి బట్టకట్టేది లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో జత కట్టడంతో టీడీపీ ఉన్న సీట్లు కూడా కోల్పోయిందని, కాంగ్రెస్‌తో వెళ్తే భూస్థాపితమవుతారని హెచ్చరించారు. దేశంలోనే బీజేపీ అతి పెద్ద పార్టీగా ఉందన్నారు. 12 కోట్ల మంది సభ్యులున్నారని, 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోందని గుర్తుచేశారు. గత నాలుగున్నరేళ్లలోనే మోదీ ప్రపంచంలో దేశాన్ని బలమైన శక్తిగా మార్చారని చెప్పారు. ప్రపంచంలో ఆర్థిక శక్తివంతమైన పది దేశాల్లో గతంలో తొమ్మిదో స్థానంలో భారత్ ఉండేదని, మోదీ పాలనలో 6వ స్థానంలోకి చేరామని.. మరో సంవత్సరంలో మూడు బలమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోదీకి దీటు లేరు: రామ్‌మాధవ్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్ మాట్లాడుతూ.. మోదీకి దీటైన వ్యక్తి కేంద్రంలో లేరని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా మారుతుందని తెలిపారు. కాంగ్రెస్‌తో కలిస్తే ఎన్టీఆర్ ఆత్మ ఘోషిస్తుందన్నారు. విభజన చట్టంలో ఉన్న అన్ని అంశాలను ఐదేళ్లలో కేంద్రం పూర్తి చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. సమావేశంలో బీజేపీ నేతలు పురందేశ్వరి, మురళీధర్‌రావు, సునీల్ దేవధర్, సోము వీర్రాజు, సురేశ్‌రెడ్డి, చల్లపల్లి నరసింహారెడ్డి, కందుల రాజమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జాతీయ నాయకుడు..

'ఇవాళ స్వర్గీయ ఎన్‌టీఆర్‌కు ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఆయన కేవలం రాష్ట్ర నాయకుడే కాదు. గొప్ప జాతీయ నాయకుడిగా వెలుగొందారు. అలాంటి మహాపురుషుడు పరమపదించిన రోజు ఈ రోజే కావడం.. ఈ క్షేత్రానికి వచ్చి ఆయనను స్మరించుకుంటున్నాను.. వ్యక్తిగతంగా కాదు పార్టీపరంగా నివాళులర్పిస్తున్నాను. ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడంతో పాటు దేశ గౌరవాన్ని కాపాడేందుకు ఆనాడు ఆయన కాంగ్రెస్‌ను వ్యతిరేకించి రాజకీయాలు చేశారు. అదే తరహాలో ప్రధాని మోదీ కూడా ఆంధ్ర, దేశ ప్రజల ఆత్మగౌరవం, దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు' అని రాజ్‌నాథ్ చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు 1991లో తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశంలో నూతన ఆర్థిక మహాశక్తి ఏర్పాటుకు దోహదపడ్డాయని ప్రశంసించారు. ఆయన ఐదేళ్లు పాలించారని.. అలాంటి వ్యక్తి మరణిస్తే.. ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలో పెట్టనివ్వకుండా కాంగ్రెస్ అధిష్ఠానం తెలుగుజాతిని అవమానపరిచిందన్నారు. అలాంటి కాంగ్రెస్‌తో చంద్రబాబు దోస్తీ కట్టారని విమర్శించారు.

నామినేషన్ల గడువు ముగిసేదాకా..

నిరంతరం ఓట్ల నమోదు

తొలగింపు కూడా: సీఈవో ద్వివేది

పార్టీలకు ఓటర్ల తుది జాబితా అందజేత



అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసే వరకూ కొత్త ఓటర్ల నమోదు, నకిలీ ఓటర్ల తొలగింపు కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీ ఈవో) గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. శుక్రవారం సచివాలయం లో పలు పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి, ఈ నెల 11న రూపొందించిన తుది ఓటర్ల జాబితాను హార్డ్‌డిస్క్ రూపంలో ఆయా పార్టీల నేతలకు అందజేశారు. ఓటర్ల జాబితాతోపాటు ఇతర ఏ సమస్యలైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాగా, జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25 తేదీన విజయవాడలో నిర్వహిస్తామని సీఈవో ద్వివేది చెప్పారు. ఈ కార్యక్రమానికి గవర్నరు నరసింహన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో టీడీపీ నేత వర్ల రామయ్య.. వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, కాంగ్రెస్ నేత టి.సూరిబాబు, బీజేపీ నేత జూపూడి రంగరాజు, సీపీ ఎం నాయకులు ఎం. కృష్ణమూర్తి, వైవీ పాల్గొన్నారు.

జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి: వర్ల

'ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని సీఈవోను కోరాం. ఇది రొటీన్‌గా జరిగే సమావేశమే. జాబితాల్లో సందేహాలపై చర్చించామన్నారు'

54 లక్షల నకిలీ ఓట్లు..: వైసీపీ నేతలు

'గ్రామాల్లో అధికారులను టీడీపీ లోబరుచుకుని నకిలీ ఓట్లు చేర్పించింది. ఆధారాలు చూపిస్తే చర్యలు తీసుకుంటామని సీఈవో చెప్పారు. తుది ఓటర్ల జాబితాలో 54,63,579 బోగస్ ఓట్లు ఉన్నట్లు మా టీమ్ గుర్తించింది. తెలంగాణలో ఉన్న ఏపీ ఓటర్లకు ఆంధ్రలో కూడా ఓట్లు ఉన్నాయి'

ఈవీఎంలపై అనుమానాలు: సీపీఎం

'ఈవీఎంలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. తుది ఓటర్ల జాబితాల్లో ఉన్న తప్పులను సరిచేయాలని విజ్ఞప్తి చేశాం'

21న జనసేనలో చేరతా



ఎమ్మెల్యే పదవికి, బీజేపీకి రాజీనామా

జనసేన ఆత్మీయ సమావేశంలో ఆకుల

రాజమహేంద్రవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): "ఈ నెల 21న విజయవాడలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరతా. అంతకు ముందే ఎమ్మెల్యే పదవికి, బీజేపీకి రాజీనామా చేస్తా. రాజీనామా పత్రాన్ని స్పీకర్ ఫార్మెట్‌లో పంపిస్తాను" అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ చెప్పారు. ఆయన్ను పార్టీలోకి ఆహ్వానిస్తూ శుక్రవారం రాజమహేంద్రవరంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇప్పటికే పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యాను. 21వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలో ఆయన సమక్షంలో సహచరి లక్ష్మీపద్మావతితో కలిసి పార్టీ తీర్థం తీసుకుంటా. నేను బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నా భార్య ఐదేళ్లుగా జనసేనలోనే ఉన్నారు" అని ఆకుల తెలిపారు.

థర్డ్ ఫ్రంట్‌కు అవకాశం లేదు: రఘువీరా

మడకశిర, జనవరి 18: "దేశంలో థర్డ్ ఫ్రంట్‌కు అవకాశమేలేదు. రెండు ప్రాంతీయ పార్టీలు కలిసినంత మాత్రాన అది ఫ్రంట్ ఏర్పాటైనట్లు కాదు. టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇప్పటికే థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుకు కొన్ని పార్టీలతో కలిశారు. ఏ ఒక్క పార్టీ అయినా కలిసి నడుద్దామని భరోసా ఇచ్చాయా?" అని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం అనంతపురం జిల్లా మడకశిరలో విలేకరులతో మాట్లాడారు. "42 మంది ఎంపీలు కలిసినంత మాత్రాన సాధించేది ఏముంది? పార్లమెంటులో 543 మంది ఎంపీలుంటారు. 270 మంది మద్దతు ఇస్తేనే ఏదైనా సాధ్యం. అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుంది" అని రఘువీరా అన్నారు.

బీజేపీయేతర శక్తులు ఏకం కావాలి: నారాయణ

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): "దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు న్యాయమూర్తులు, మేధావులు ప్రజలను అర్థించే పరిస్థితి నెలకొనడం దారుణం. పెను ప్రమాదంలో చిక్కుకున్న ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉంది" అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రముఖ మేధావి ఆనంద్ తేల్తుంబ్డే ప్రజల మద్దతు కోరుతూ రాసిన లేఖపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో మీడియాతో మాట్లాడారు. "ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగదళ్ వంటి మతోన్మాద సంస్థలు యథేచ్ఛగా తమ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నాయి. ఇందులో భాగంగా వీటిని వ్యతిరేకించేవారిని భయపెట్టేందుకు, అణచివేసేందుకు, మట్టుపెట్టేందుకు కూడా వెనుకాడడం లేదు" అని పేర్కొన్నారు.

బాబు ఓ అసమర్థ నేత: కేటీఆర్

టీఆర్ఎస్‌లో చేరిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఓ అసమర్థ నాయకుడని.. ఆయన తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు మోదీని, ఇతరులను బూచిగా చూపిస్తూ ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. టీపీసీసీ అధికార ప్రతినిధి వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'ఏపీపై గద్దల్లా వాలుతున్నారు' అని బాబు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'బీజేపీ అంటే.. బిల్డప్ జాతీయ పార్టీ' అని అన్నారు. మోదీదంతా పైన పటారం.. లోన లొటారమని విమర్శించారు.

విషపురుగు తలసాని : బచ్చుల ధ్వజం

విజయవాడ (విద్యాధరపురం), జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : విషాన్ని వెదజల్లే విషపురుగులాగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తయారయ్యాడని, జగన్, కేసీఆర్ మెప్పు పొందడానికి టీడీపీ నాయకత్వంపై అనుచిత విమర్శలు చేస్తున్నాడని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. శుక్రవారం విజయవాడలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తలసాని ఏపీకి వచ్చి ఎవరైతే ఆయనకు రాజకీయ బిక్షపెట్టి, రాజకీయాల్లో ఉన్నత స్థితికి తీసుకెళ్లారో వారిపైనే దాడి చేస్తున్నారని అన్నారు. బీసీ వర్గాలలో తలసాని శ్రీనివాస్‌కు ఉన్న గౌరవాన్ని ఆయనే పోగొట్టుకుంటున్నారని అన్నారు. కేసీఆర్, జగన్‌లు ప్రజల దృష్టి మళ్లించడానికి షర్మిల, తలసానితో లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని తెలిపారు.



కోడికత్తి నిందితుడు శ్రీనివాసరావు(ముసుగు)ను సెంట్రల్ జైలుకు తీసుకొచ్చిన ఎన్ఐఏ అధికారులు

రాజమహేంద్రి జైలుకు

కోడికత్తి నిందితుడు

ముగిసిన ఎన్ఐఏ కస్టడీ.. 25 వరకు రిమాండ్

విజయవాడ/రాజమహేంద్రవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కోడికత్తి కేసు నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. వారం రోజులపాటు అతడ్ని హైదరాబాద్‌లో విచారించిన ఎన్ఐఏ అధికారులు శుక్రవారం విజయవాడలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని మరో 3 రోజులు కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఎన్ఐఏ పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రచారం జరిగింది. ఎన్ఐఏ మాత్రం ఎలాంటి పిటిషన్‌ను దాఖలు చేయలేదు. నిందితుడు శ్రీనివాసరావు తరఫు న్యాయవాది సలీమ్ మూడు పిటిషన్లను దాఖలు చేశారు. విజయవాడలోని జిల్లా జైలులో శ్రీనివాసరావుకు భద్రత లేదని, రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు తరలించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి పార్థసారధి నిందితుడిని ప్రశ్నించగా.. తనకెలాంటి ప్రమాదం లేదని బదులిచ్చాడు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు విన్నారు. విజయవాడ జిల్లా జైలులో భద్రతను పెంచలేమని ఆయన స్పష్టం చేయడంతో.. నిందితుడిని రాజమహేంద్రిలోని సెంట్రల్ జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 25వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగించారు. విశాఖ జైలులో ఉండగా నిందితుడు రాసుకున్న 20 పేజీల లేఖను, జైలు అధికారులు లాక్కున్నారని, ఆ లేఖను ఇప్పించాలని దాఖలైన మరో పిటిషన్‌పై వాదనలు వినిపించారు. దీనికి ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరాలను వ్యక్తం చేయడంతో తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అలాగే రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉండగా.. తాను తప్ప ఇతర న్యాయవాదులెవ్వరూ నిందితుడిని కలవకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది సలీమ్ మరో పిటిషన్ వేశారు. కాగా, కోర్టు ఆదేశాలతో ఏఆర్ పోలీసుల భద్రత మధ్య నిందితుడు శ్రీనివాసరావును శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు ఎన్ఐఏ ఎస్పీ షాజిత్ మహమ్మద్ నేతృత్వంలో అధికారులు తీసుకొచ్చారు. విశాఖ సిట్ పోలీసులు కేసు రికార్డులను ఎన్ఐఏకి అప్పగించాలని న్యాయమూర్తి పార్థసారథి ఆదేశాలు జారీ చేశారు. కాగా.. ఎన్ఐఏ అధికారుల బృందం నిందితుడు శ్రీనివాసరావు స్వగ్రామమైన ఠాణేలంకలో శుక్రవారం విచారణ నిర్వహించింది.

హైకోర్టులో రాష్ట్రం పిటిషన్

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కోడికత్తి కేసును ఎన్ఐఏకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఉగ్రవాదం, రెండు, మూడు రాష్ట్రాలకు సంబంధించిన నేరాలు జరిగినప్పుడు మాత్రమే ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది. శనివారం ఇది హౌస్ మోషన్‌కు వచ్చే అవకాశం ఉంది. హైకోర్టుకు సెలవులు ఉండడంతో ఈ పిటిషన్‌ను ప్రస్తుతానికి ఏదో ఒక న్యాయమూర్తి ఇంటిదగ్గరే విచారణకు తీసుకుంటారు. ఇలా తీసుకుంటే సత్వరం విచారణకు వస్తుంది.



గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో నిర్మించిన తారకరామసాగర్

ఒకటికి మూడు గిఫ్టులిస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

మోదీతో బాగున్నంత వరకు తెలంగాణ సీఎం కేసీఆర్ మనతో బాగానే ఉన్నారని.. మోదీతో విభేదించినప్పటి నుంచే విషం కక్కుతున్నారని విమర్శించారు. "అక్కడ సెంటిమెంట్ గురించి మాట్లాడుతూ, ఇక్కడ కులాల మధ్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంత నీచమా!' అని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని తారకరామ సాగర్ చెరువు మధ్యలో ఏర్పాటు చేసిన 36అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఎన్టీఆర్ పార్కు, వావిలాల ఘాట్‌లను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. "కేసీఆర్ ఒక గిఫ్ట్ ఇస్తే 3 గిఫ్టులు తిరిగి ఇస్తాం. మనం చేతకానివాళ్లమా చెప్పం డి తమ్ముళ్లూ!" అంటూ సభకుహాజరైన వారిని ప్రశ్నించారు.

ఒక అడుగు ముందుకే..

"విభజనతో దగా పడ్డాం. న్యాయం చేస్తారని నమ్మితే కేంద్రం నమ్మక ద్రోహం చేసింది. విభజన హామీలు అమలై ఉంటే ఇబ్బందులుండేవి కావు. బీజేపీ వైఖరి పుండు మీద కారం చల్లినట్లుగా ఉంది" అని చంద్రబాబు ఆక్రోశించారు. ముగ్గురు మోదీలు ఒక్కటై అభివృద్ధికి అడ్డం పడుతున్నా, కేంద్రం సహకరించకపోయినా అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. "రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలు చేశాం. దేశంలో ఎక్కడాలేని విధంగా చంద్రన్న బీమా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నాం" అని చంద్రబాబు తెలిపారు. "రైతులకు రూ.24 వేల కోట్లు రుణ విముక్తి చేసిన ప్రభుత్వం మాదే. భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పిన సర్కారు కూడా మాదే" అని చంద్రబాబు తెలిపారు.

కోర్టు చెబితే ఒకే..

జగన్‌పై జరిగిన కోడికత్తి దాడి కేసులో కేంద్ర జోక్యాన్ని చంద్రబాబు తప్పుపట్టారు. ఈ కేసుతో కేంద్రానికి ఏం సంబంధముందన్నారు. "శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. నేరాలపై రాష్ట్ర పోలీసులే దర్యాప్తు జరపాలి. కానీ.. కోడికత్తి కేసును కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్ఐఏకు అప్పగించింది. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని కోర్టుకు వెళ్లారు. కోర్టు ఆదేశాలతో ఏ దర్యాప్తు సంస్థకు ఇచ్చినా ఓకే. ఎందుకంటే... ఆ కేసులో ఏమీలేదు. కానీ, మీకులేని అధికారాన్ని ఎలా చేతికి తీసుకుంటారు?" అని బాబు ప్రశ్నించారు. 'ఎన్టీఆర్ యుగ పురుషుడు. ఆయనకు మరొకరితో పోలిక లేదు. ఆయనకు ఆయనే సాటి, ఆయనే పోటీ' అని చంద్రబాబు తెలిపారు. సత్తెనపల్లిలోని చెరువు మధ్య 36 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర సినిమాను బాలకృష్ణ గొప్పగా తీశారన్నారు.

మళ్లీ చంద్రబాబు వస్తేనే!

"గత 1750 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక విజయాలు సాధించింది. ఎన్నికలకు మిగిలింది 75 రోజులే. ఇప్పుడే అప్రమత్తంగా ఉండాలి. పొరుగు రాష్ట్రం నుంచి రాబందులు మన రాష్ట్రంపై పడి విచ్ఛిన్న రాజకీయాలు చేస్తున్నాయి. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి కొనసాగుతుంది" అని ఈ సభలో స్పీకర్ కోడెల తెలిపారు.



వావిలాల గోపాలకృష్ణయ్యకు నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇక వందరోజులే సమయం!

టీడీపీ శ్రేణులకు సీఎం దిశా నిర్దేశం

అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): "నిరంకుశత్వాన్ని ఎదిరించాలని ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఆ నిరంకుశత్వం ఇప్పుడు మోదీ రూపంలో ఉంది. అందుకే ఆయనపైనా, బీజేపీపైనా ధర్మపోరాటం చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు. శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ నేతలతో మాట్లాడారు. ఎన్నికలకు ఇంకా 100 రోజుల సమయమే ఉందని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ద్వారా దేశ రాజకీయాల్లోనూ కీలక భూమిక పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి ఈ ఫలితాల సాధన తప్పనిసరని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ఇవ్వకుండా కడపలో బీజేపీ జాతీయ నేతలు సభ నిర్వహిస్తున్నారని, అసత్యాలతో దుష్ప్రచారం చేసేందుకే ఇది ఏర్పాటు చేశారని విమర్శించారు.

టీఆర్ఎస్, వైసీపీ మోదీ గూటి పక్షులు!

టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు వ్యాఖ్యలు

తదుపరి వ్యూహంపై సమాలోచనలు

"కోల్‌కతా ర్యాలీకి టీఆర్ఎస్, వైసీపీ మినహా మిగిలిన పార్టీల నేతలంతా వస్తున్నారు. మోదీ గూటి పక్షులు కాబట్టే ఆ రెండూ రావడం లేదు' అని టీడీపీ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు అన్నారు. శుక్రవారం టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. శుక్రవారం రాత్రి ఆయన కోల్‌కతా చేరుకుని రాజకీయ సమాలోచనలు ప్రారంభించారు. తాను బస చేస్తున్న తాజ్ బెంగాల్ హోటల్లో అసోం మాజీ సీఎం ప్రఫుల్ కుమార్ మహంత, అరుణాచల్ ప్రదేశ్ మాజీ సీఎం అపాంగ్‌తో సమావేశం అవుతారు. శనివారం మాజీ ప్రధాని దేవెగౌడ, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా, మహారాష్ట్ర మాజీ సీఎం శరద్ పవార్, ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌లతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 12 నుంచి బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత... ఉమ్మడి కార్యాచరణపై చర్చించుకుంటారు. కోల్‌కతా ర్యాలీ తర్వాత మరో సభ నిర్వహణపై ఇందులో నిర్ణయం జరిగే అవకాశం ఉంది. బెంగుళూరులో రైతులతో భారీ సభ నిర్వహిస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి కుమార స్వామి ప్రతిపాదించారు. అమరావతిలో సభ నిర్వహణకు చంద్రబాబు నాయుడు కూడా ఆసక్తితో ఉన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో మరో సభ ఏర్పాటు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రజ్యోతి
రియల్ ఎస్టేట్
REAL ESTATE
6 విజయవాడ • శనివారం 19 జనవరి 2019



నవ్యాంధ్ర రాజధాని అమరావతి ప్రాంతంలో గేటెట్ కమ్యూనిటీ కాలనీల నిర్మాణం జోరందుకుంది. ఆర్థిక స్తోమత ఉన్న కొనుగోలుదారులు అపార్ట్‌మెంట్ల కంటే ఈ కాలనీలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. జాతీయ రహదారిని ఆసరాగా చేసుకుని మంగళగిరి కేంద్రంగా జరుగుతున్న గేటెట్ కమ్యూనిటీ కాలనీల నిర్మాణంపై ఈ వారం ప్రత్యేక స్టోరీ..

'గేటెడ్ కమ్యూనిటీ'లపైనే ఆసక్తి

మంగళగిరి కేంద్రంగా జోరుగా నిర్మాణం.. ఎకరా ధర రూ.4 కోట్లు పైమాటే

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

ఇంటికి సంబంధించిన అభిరుచులు మారిపోతున్నాయి. ఇంటితో పాటు ఇంటి పరిసరాల్లోనే వినోదం, విహారం, ఆహ్లాదం, ఆటవిడుపులతో కూడిన అత్యాధునిక సౌకర్యాలన్నీ దగ్గరలోనే ఉండాలని కొనుగోలుదార్లు ఆశిస్తున్నారు. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకాడడం లేదు. దీన్ని గ్రహించిన డెవలపర్లు అందుకు తగ్గట్టే అత్యాధునిక సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీ కాలనీలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతి ప్రాంతంలో ఇప్పుడీ ట్రెండ్ ఊపందుకుంది. ముఖ్యంగా మంగళగిరి పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారిని ఆసరాగా చేసుకుని పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ కాలనీలు వెలుస్తున్నాయి. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలు, సాధారణ అపార్టుమెంట్ల కంటే ఈ గేటెడ్ కమ్యూనిటీల వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

చుక్కల్లో ధరలు

ప్రస్తుతం రాజధాని అమరావతి ప్రాంతంలో కంటే, మంగళగిరి పరిసర ప్రాంతాల్లోనే అభివద్ధి వేగంగా జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో భూముల ధర చుక్కలనంటుతోంది. జాతీయ రహదారికి తూర్పుముఖంగా ఉన్న వ్యవసాయ భూములు కొద్ది నెలల క్రితం ఎకరా రూ.కోటి నుంచి రూ.2 కోట్లు పలికేవి. ఇప్పుడు ఈ ధర రూ.4 కోట్లు దాటిపోయింది. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలకు తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మంగళగిరి కేంద్రంగా అధునాతన కాలనీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

నిర్వహణ ఖర్చులు

ఈ గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో అధునాతన హంగులతో కూడిన ఫ్లాట్‌లతో పాటు స్విమ్మింగ్‌పూల్, వాకింగ్ ట్రాక్, జిమ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో ఫ్లాటుదారునికి నెలకు రూ.3,000 వరకు నిర్వహణ ఖర్చులు పడతాయి. ఆ ఖర్చులు తప్పించేందుకు నిర్మాణ సంస్థలు, సరికొత్త ఉపాయాన్ని ఆచరణలోకి తెస్తున్నాయి. గేటెడ్ కాలనీల్లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్న మాదిరిగానే అతిథి గృహాలు, హోటళ్లను నిర్మిస్తున్నారు. బంధుమిత్రులు ఎవరైనా వస్తే వారికి ఈ అతిథి గృహాలు, హోటళ్లలో వసతి కల్పిస్తారు. వారి నుంచి వసూలయ్యే సొమ్మును, కాలనీ నిర్వహణ ఖర్చుల కోసం ఖర్చు చేస్తారు. అయితే ఈ అతిథి గృహాలు, హోటళ్ల నిర్మాణాలకయ్యే ఖర్చును ఫ్లాటు కొనుగోలు ఖర్చులో కలిపి నిర్మాణ సంస్థ ముందుగానే వసూలు చేస్తుంది.

కొత్త పద్ధతిలో నిధుల సమీకరణ

ఇదంతా ఒక ఎత్తయితే.... మంగళగిరి ప్రాంతంలోని చిన్నచిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పుడు కొత్త పద్ధతిలో పెట్టుబడులు సమకూర్చుకుంటున్నారు.బడా రియల్టీ కంపెనీలు బ్యాంకులు లేదా ఎన్‌బీఎఫ్‌సీల నుంచి పెద్ద మొత్తంలో రుణాలు సమకూర్చుకుంటాయి. చిన్న బిల్డర్లకు అంత అవకాశం ఉండదు. ఎంత రాజధాని ప్రాంతమైనా చిన్న చిన్న బిల్డర్లకు నిధులు సమకూర్చేందుకు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ముందుకు రావడం లేదు. అయినా అనేక చిరు నిర్మాణ సంస్థలు అపార్టుమెంట్ల ప్రాంగణంలోనే వాణిజ్య సముదాయాలను నిర్మిస్తున్నాయి. ఇందుకోసం ఆకర్షణీయమైన పెట్టుబడి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నాయి. స్థానిక వ్యాపారుల నుంచి రూ.కోటి వంతున పెట్టుబడులు స్వీకరిస్తున్నారు. ఈ పెట్టుబడులపై నెలనెలా వడ్డీ చెల్లిస్తారు. నిర్మాణం పూర్తయ్యాక వారికి నిర్దిష్టమైన విస్తీర్ణంలో వాణిజ్య ఫ్లాట్‌ను స్వాధీనం చేస్తున్నారు. రాజధాని ప్రాంతం కావడం తో వాణిజ్య ఫ్లాటుకు నెలకు లక్షల్లో అద్దెలు వస్తాయన్న నమ్మకాన్ని కల్పించడంలో ఈ చిన్న వ్యాపారులు సఫలీకృతులవుతున్నారు.

కొత్తగా వెలుస్తున్న కాలనీలు

కనకదుర్గ వారధి మొదలు నాగార్జున యూనివర్సిటీ వరకు ఏడుకు పైగా గేటెడ్ కమ్యూనిటీ కాలనీల నిర్మాణం జరుగుతోంది. ఈ వెంచర్లలో సుమారు 6,000-7,000 ఫ్లాట్లు అందుబాటులోకి వస్తాయని అంచనా. అపార్టుమెంట్లలో మరో వెయ్యికిపైగా ఫ్లాట్‌లు అందుబాటులోకి రానున్నాయి. మంగళగిరి మండలం చినకాకాని వద్ద హాయ్‌లాండ్‌కు వెళ్లే రోడ్డుమార్గం వెంబడి మరి కొన్ని గేటెడ్ కమ్యూనిటీ కాలనీలను నిర్మిస్తున్నారు.

ఆకర్షిస్తున్న అంశాలు

గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో ఏర్పాటవుతున్న క్లబ్ హౌస్‌లు, స్విమ్మింగ్‌పూల్స్, జిమ్ సెంటర్లు, అందమైన ఉద్యానవనాలు, పిల్లల పార్కులు, యాంఫీ థియేటర్లు, బాల్ బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ రూమ్‌లు, బాంక్వెట్ హాల్స్, కాఫీలాంజ్, రెస్టారెంట్లు, లైబ్రరీ, బిజినెస్ సెంటర్లు, పవర్ బ్యాకప్‌ల వంటి అత్యాధునిక సౌకర్యాలు కొనుగోలుదార్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.





అందరి చూపు భీమిలి వైపే



విశాఖపట్నం జిల్లాలో సాగరతీర పట్టణం భీమిలి ప్రాంతంలో స్థిరాస్తి రంగం జోరు మీద ఉంది. ఇక్కడ నివాసాలు ఏర్పరచుకోవడానికి అన్ని వర్గాల వారు ఆసక్తి చూపుతున్నారు. ప్రశాంత వాతావరణం, సాగర తీరం, జీవన వ్యయం తక్కువగా ఉండడం, స్థానికంగానే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండడం ఇందుకు కలిసొస్తోంది. రెండు దశాబ్దాల క్రితమే ఈ విషయాన్ని గుర్తించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి లేఔట్లు వేశారు. ఇలా వందలాది ఎకరాల వ్యవసాయ భూములు రియల్టీ వెంచర్లుగా మారిపోయాయి. సాగర తీరాన్ని ఆనుకొని ఉన్న గ్రామాలే కాకుండా ప్రధాన రహదారికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లోనూ ప్రస్తుతం కొత్త లేఔట్లు వెలుస్తున్నాయి.

రహదారి విస్తరణ

విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డును ప్రస్తుతం నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనిని భోగాపురం విమానాశ్రయం వరకు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఈ ప్రాంత భూములకు మరింత గిరాకీ ఏర్పడింది. ఇప్పటికే విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులో అనేక నివాస కాలనీలు వచ్చేశాయి. మధ్యలో అక్కడక్కడ మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. రిసార్ట్సు, హోటళ్లు, రుషికొండలో ఐటీ సిటీతో బీచ్‌రోడ్డులో రాకపోకలు పెరిగిపోయాయి.

పెరిగిన డిమాండ్

రుషికొండలో యూరోపియన్ నమూనాలో 'వుడా' గతంలో నిర్మించిన రో హౌసింగ్‌కు అప్పట్లో పెద్దగా డిమాండ్ లేదు. ఇప్పుడు మాత్రం ఈ వెంచర్‌పై జనం బాగా ఆసక్తి చూపుతున్నారు. ఇందులో వ్యక్తిగత గృహం కోటి రూపాయల వరకు పలుకుతోంది. దశాబ్దం క్రితం వుడా రుషికొండలో నిర్మించిన హరిత ప్రాజెక్టుకు కూడా ఇప్పుడు డిమాండ్ పెరిగింది. ఐటీ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని 'వుడా', ఐటీ సిటీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ కంపెనీ 'వర్క్ టు వాక్' తరహాలో పనిచేసే చోటే నివాస గృహాలు అంటూ 25 ఎకరాల్లో హౌసింగ్ ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందించాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు డెవలపర్లు కొత్త లేఔట్లు వేస్తున్నారు. కాపులుప్పాడ, చేపలుప్పాడల్లో ప్రైవేటు స్థలాలు అమ్మకానికి పెట్టగానే అయిపోతున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఎన్‌ఆర్‌ఐలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందినవారు పెట్టుబడులు పెడుతున్నారు. రుషికొండ వరకు అపార్ట్‌మెంట్లు, అక్కడి నుంచి వ్యక్తిగత ఇళ్ల నిర్మాణానికి డిమాండ్ పెరిగింది.

పెద్దఎత్తున విద్యా సంస్థలు

బీచ్‌రోడ్డు విస్తరణ చేపట్టిన తరువాత ఈ ప్రాంతంలో స్థిరాస్తుల ధర మరింత పెరిగింది. ఈ ప్రాంతాల్లో ఇప్పుడు విద్యా సంస్థలు కూడా పెరిగిపోయాయి. గాయత్రి, గీతం, విజ్ఞాన్ సంస్థలతో పాటు కొత్త సంస్థలు ఇక్కడ భూములు సేకరించి విద్యాలయాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాయి. మరోవైపు తీరాన్ని ఆనుకొని రొయ్యల పెంపకానికి హేచరీలు ఉన్నాయి.

రూరల్ మండలం

భీమిలి రూరల్ మండలంలోని అనేక గ్రామాలలో కొత్త లేఔట్లు వెలుస్తున్నాయి. జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న తాళ్లవలసలో సుమారు 20కిపైగా లేఔట్లు వచ్చాయి. సింగనబంద, దాకమర్రి, బోడమిట్లపాలెం, చిప్పాడ, రాయినిపేట, ఐనాడ, పెద్దిపాలెం తదితర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు ఇప్పుడు లేఔట్లుగా మారిపోతున్నాయి. ఒక్కో లేఔట్‌లో 200 ప్లాట్ల నుంచి 500 ప్లాట్లు వేస్తున్నారు. పందలపాక, పాలవలస, తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లోని పంట భూముల్లోను లేఔట్లు వెలుస్తున్నాయి.

ఆసక్తి ఎందుకంటే?

- ★ విశాఖపట్నం-విజయనగరం జిల్లా కేంద్రాలకు భీమిలి సమాన దూరంలో ఉంది.
- ★ పల్లెటూరికి, నగరానికి మధ్యస్థంగా ప్రశాంతమైన వాతావరణం
- ★ సాగర తీరంలో బీచ్ రోడ్డు నుంచి జాతీయ రహదారి మీదుగా భీమిలికి అప్రోచ్ మార్గాలు ఉండడం
- ★ భీమిలి పరిసరాల్లో ఎనిమిది ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు మెడికల్ కళాశాలలు ఉండడం.
- ★ ఇతర ప్రాంతాలతో పోలిస్తే కాలుష్యం లేకపోవటం
- ★ తగరపువలస జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరిస్తుండటం సానుకూల అంశాలుగా ఉన్నాయి.

దీంతో భీమిలి ప్రాంతంలో స్థిరాస్తి రంగం పుంజుకుంది. మరోవైపు ఈ ప్రాంతంలో భూముల రేట్లు చుక్కలంటుతున్నాయి.

పెరిగిన ధరలు

భీమిలి మండలంలో ఒకప్పుడు వ్యవసాయ భూముల ధర నామమాత్రంగానే ఉండేది. ప్రస్తుతం ఎకరం రూ.10 కోట్లపైనే పలుకుతోంది. మండలంలో 14 గ్రామాలు సముద్ర తీరాన్ని ఆనుకొని ఉన్నాయి. దాంతో బీచ్ రోడ్డులో స్థలాలకు మంచి గిరాకీ ఏర్పడింది. కాపులుప్పాడ, చేపలుప్పాడ, తిమ్మాపురం, చొక్కవానిపాలెం, మంగమారిపేట వంటి ప్రాంతాలలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వుడా అనుమతి పొందిన లేఔట్లు కాకుండా పంచాయతీ అప్రూవల్ అంటూ, కొందరు ప్రైవేటు లేఔట్లు వేసి గజం రూ.10,000 నుంచి అమ్ముతున్నారు. 'వుడా' అనుమతి ఉన్న లేఔట్లలో మాత్రం గజం రూ.14,000 నుంచి రూ.30,000 వరకు పలుకుతోంది.

వీఎంఆర్‌డీఏ దృష్టి

భీమిలి మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి విశాఖపట్నం మెట్రో ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)నే శ్రీకారం చుట్టింది. తారకరామ, బాలాజీ, కాపులుప్పాడ, రుషికొండలతో పాటు కుమ్మరిపాలెంలలో లేఔట్లు వేసింది. దశాబ్దం క్రితం జాయింట్ వెంచర్ కింద దాకమర్రిలో లేఔట్ వేసింది. ఇది జాతీయ రహదారిని ఆనుకొని ఉంది. దీంతో ఈ లేఔట్‌లో గజం స్థలం వేలంలో రూ.14,000 దాటింది. అప్పట్లో అక్కడి మార్కెట్ ధర కేవలం రూ.6,000 మాత్రమే. కాపులుప్పాడలో 800 ప్లాట్లతో వేసిన లేఔట్‌లోని ప్లాట్లన్నీ హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి.

(భీమునిపట్నం రూరల్)

పక్కా ప్లాన్‌తో సులువుగా ఇంటి నిర్మాణం



ఇది నిర్మాణాలకు కలిసొచ్చే సమయం. సిమెంట్, ఇసుక, స్టీలు, ఇటుకల ధరలు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఇంటి నిర్మాణానికి సంబంధించి పక్కా ప్లాన్‌తో అన్ని అనుమతులు పొంది ఉండాలి. ఈ అనుమతులకు తోడు కొద్దిపాటి జాగ్రత్తలతో రూ.10 లక్షల్లోనే వంద గజాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకోవచ్చు.

(హైదరాబాద్ సిటీ,ఆంధ్రజ్యోతి)

'ఇల్లు కట్టి చూడు లేదా పెళ్లి చేసి చూడు' అన్నారు పెద్దలు. ఈ రెండింటి కోసం కుటుంబ యజమాని పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. ఈ రెండు విషయాల్లో ఏ మాత్రం తాహతుకు మించిపోయినా, అప్పుల అప్పారావులా మిగిలిపోతారు. నగర శివార్లలో 100 లేదా 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కొనుక్కుని ఆ స్థలాల్లో సొంతిల్లు కట్టుకోవాలనుకునే మధ్య తరగతి ప్రజలు ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. పక్కా ప్రణాళికతో ముందుకెళితే రూ.10 లక్షల్లోనే వంద గజాల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టుకోవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే

- ఇంటిని మున్ముందు ఎలాంటి అవసరాలకు ఉపయోగిస్తామో ముందుగానే నిర్ణయించుకోవాలి
- ఇంటి స్థలం ఎక్స్, వై జంక్షన్‌తో పాటు రోడ్డు వైపు ఉంటే భవిష్యత్‌లో షాప్ పెట్టేందుకు అనువుగా ఉంటుందో లేదో చూసుకోవాలి
- భవిష్యత్‌లో అదనపు అంతస్తులు వేసి ఇంటిని అద్దెలకు ఇవ్వాలనుకుంటే అందుకు తగ్గట్టుగా నిర్మాణం చేసుకోవాలి.
- ఇంటి నిర్మాణంపై ఓ స్పష్టత వచ్చిన తర్వాత ఆర్కిటెక్చర్‌తో ప్లాన్ చేయించుకోవాలి
- బెడ్‌రూమ్స్ ఏ పక్కన ఉండాలి? బాత్రుమ్స్ ఎక్కడ ఉండాలి? వంటగది, పూజ మందిరం ఎటువైపు రావాలి? హాల్ సైజ్.. గాలి, వెలుతురు వచ్చే విధంగా ప్రధాన ద్వారం, కిటికీలు ఎటువైపు ఉండాలి? ఇలా అన్ని అంశాలతో ఆర్కిటెక్చర్ ప్లాన్ ఉండాలి
- వాస్తుపై నమ్మకముంటే వాస్తు శాస్త్ర నిపుణుడిని సంప్రదించి ప్లాన్‌పై అభిప్రాయాలు తీసుకోవాలి
- వాస్తుపై బంధుమిత్రులు వ్యక్తం చేసే సందేహాలు పట్టించుకోకుండా స్పష్టమైన విధానంతో ఇంటి నిర్మాణానికి సిద్ధమవ్వాలి

అనుమతులున్న లేఔట్ల ప్లాట్లు

- ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఔట్లలో ఇల్లు నిర్మించుకునేందుకు మున్సిపాలిటీకి గానీ, కార్పొరేషన్‌కు గానీ దరఖాస్తు చేసుకోవాలి.
- ఇంటి ప్లాన్, సెట్‌బ్యాక్‌తో సహా అన్నీ సక్రమంగా ఉంటే నెల రోజుల్లోనే అనుమతులు వస్తాయి.
- ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఔట్లలో రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలుంటాయి.
- డ్రైనేజీ కోసం కేవలం కనెక్షన్ ఇచ్చుకుంటే సరిపోతుంది. విద్యుత్ కనెక్షన్ కూడా వస్తుంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యాకే మంచి నీటి కనెక్షన్ ఇస్తారు.

అక్రమ లేఔట్లలోని ప్లాట్లు

- అక్రమ లేఔట్లలో ప్లాట్ ఉంటే రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాలుండవు. నిర్మాణం కోసం అనుమతులు రావడానికి ఇబ్బందులు ఎదురవుతాయి.
- ఈ ప్లాట్లలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి గృహ రుణం పొందడం కష్టమవుతుంది. ప్రైవేట్ బ్యాంకులు రుణం ఇచ్చినా వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది.

గృహ రుణాలు

- అనుమతులున్న లేఔట్లలో నిర్మించే ఇళ్ల నిర్మాణానికి గృహ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులు ముందుకొస్తాయి.
- అలా అని పూర్తిగా బ్యాంకు రుణంపైనే ఆధారపడకూడదు. ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే నిధుల్లో కనీసం 20-30 శాతమైనా సొంత నిధులు ఉండాలి.
- బ్యాంకుకు చెల్లించే ఈఎంఐలు కూడా పదేళ్ల లోపు ఉండేలా చూసుకోవాలి. అంతకు మించితే భవిష్యత్‌లో ఇబ్బందులు వచ్చే అవకాశముంది.



నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇంటి నిర్మాణ సమయంలో అదనపు ఖర్చులు రాకుండా చూసుకోవాలి. ఇందుకోసం పునాదుల నుంచి స్లాబుల నిర్మాణం వరకు అంతా ప్రణాళికాబద్ధంగా జరగాలి. ఉదాహరణకు ఇంటి నిర్మాణ సమయంలో పునాదుల కోసం తీసే మట్టిని పక్కనే పోయించుకుంటే పిల్లర్, పునాదుల పనులు పూర్తయిన వెంటనే పూడ్చుకునే అవకాశముంటుంది. నిర్మాణ పనులు చేపట్టే మేస్త్రీ, ఈ ఇల్లు పూర్తయ్యాకే మరో ఇంటి పనులు చేపట్టే విధంగా ఉండాలి. ఒకేసారి మూడు, నాలుగు ఇళ్ల పనులు చేస్తున్న మేస్త్రీ, రోజువారి కూలీలకే పనులన్నీ అప్పగించి పర్యవేక్షణకు మాత్రమే పరిమితమవుతారు. దాంతో ఇంటి నిర్మాణం అనుకున్న సమయంలో, అనుకున్న విధంగా పూర్తికాదు.

నిర్మాణాలకు అనుకూల సమయమిదే

మరో మూడు నెలల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. వచ్చే కేంద్ర బడ్జెట్‌తో ఇనుము, సిమెంట్, స్టీలు ధరలు మరింత పెరగడానికి లేదా తగ్గడానికి అవకాశం ఉంది. ధరలు మరింత పెరిగే అవకాశముందనుకుంటే ముందుగానే కొనుగోలు చేసి పెట్టుకోవడం మంచిది. ప్రస్తుతం ఇసుక ధరలు దిగివచ్చాయి. మే నెల వరకు వర్షాలు లేకపోతే, ధరలు మరింత దిగివచ్చే అవకాశముంది. ఇటుకలదీ ఇదే పరిస్థితి. కాకపోతే వేసవి నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి నీటి లభ్యత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది. ఏదేమైనా వచ్చే జూన్ లోపే నిర్మాణాలు పూర్తి చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

రూ.10 లక్షల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు

నగరాల్లో చాలా ప్రాంతాల్లో ఎంతో కాలంగా ఉంటున్న పాత ఇళ్లను కూల్చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించుకుంటున్నారు. అదే శివారు ప్రాంతాల్లో అయితే 100 చదరపు గజాల స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించుకుంటున్నారు. ఇంటీరియర్, ఫ్లోరింగ్ వంటి ఆడంబరాలకు పోకుండా ప్రణాళికా బద్ధంగా నిర్మించుకుంటే ఈ ఇళ్లను రూ.10 లక్షల్లోనే పూర్తి చేయవచ్చు. ఇలాంటి స్థలాల్లో ఎక్కువ మంది బ్యాంకు రుణాలతో జీ ప్లస్ వన్ ఇళ్లను నిర్మించుకుంటున్నారు. ఫస్ట్ ఫ్లోర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇంటిని నిర్మించుకుని, గ్రౌండ్ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూమ్స్ వచ్చేలా నిర్మిస్తున్నారు.



చలికాలం వేడి వేడి సూపు తాగితే ఆ మజానే వేరు. చల్లటి వాతావరణంలో సూపులు శరీరానికి వెచ్చదనాన్ని పంచుతాయి. అంతేనా...ఎన్నో ఆరోగ్య గుణాలు వీటిల్లో దాగున్నాయి. ఈ సీజన్‌లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ సూప్స్‌ను ఎంచక్కా ఎంజాయ్ చేస్తారు. అందుకే కొన్ని వెజ్, నాన్‌వెజ్ సూప్స్‌ను ఈ వారం 'నవ్య' మీకు అందిస్తోంది. వీటిని రుచి చూస్తే 'సుర్రు సూపరే' అనకుండా ఉంటారా...!

సుర్రుర్రుర్రు.. 'సూప్'ర్!



చికెన్‌తో...

కావలసినవి: నచ్చిన గ్రీన్ వెజిటబుల్ ముక్కలు - ఐదు, చికెన్ - ఉడకబెట్టి, ఉల్లికాడలు - నాలుగు, చికెన్ నీళ్లు - ఐదు పెద్ద స్పూన్లు, పుట్టగొడుగులు - ఐదు.

తయారీ:

- స్కిన్‌లెస్ చికెన్‌ను పెద్ద ముక్కలుగా కట్ చేయాలి.
- పుట్టగొడుగులను కూడా సమ పరిమాణంలో ముక్కలుగా తరగాలి.
- ఒవెన్‌లో ఉపయోగించే పాత్రలో చికెన్ ముక్కలు, గ్రీన్ వెజిటబుల్ ముక్కలు, పుట్టగొడుగులు వేయాలి.
- చికెన్ స్టాక్ (నీళ్లు) అందులో పోయాలి.
- ఈ మిశ్రమాన్ని ఒవెన్‌లో గంటపాటు ఉడికించాలి.
- తర్వాత దానిపై కొత్తిమీర చల్లాలి. ఈ చికెన్ సూప్‌ను వేడి వేడిగా తాగితే బాగుంటుంది.

పోషకాలెన్నో..

- చికెన్‌లోని పోషకవిలువలతోపాటు కూరగాయముక్కల్లో పీచుపదార్థాలు బాగా ఉంటాయి.
- తాగగానే ఆకలి అవుతుంది.
- పుట్టగొడుగులు వేయడం వల్ల మంచి సువాసన వస్తుంది.

రొయ్యలతో...

కావలసినవి: నల్లమిరియాలు - ఒక టీస్పూన్, నల్ల ఆవాలు - అర టీస్పూన్, ధనియాలు - రెండు టీస్పూన్లు, మెంతులు - 1/8 టీస్పూను, ఉల్లిపాయలు - మూడు, కరివేపాకు - ఒక రెబ్బ, సన్నగా తరిగిన వెల్లుల్లి ముక్కలు - రెండు టీస్పూన్లు, సన్నగా తరిగిన చిన్న అల్లంముక్క, ఎర్రకారం ముద్ద - ఒకటిన్నర టీస్పూను, ఫిష్ స్టాక్ - 750 ఎంఎల్, రొయ్యలు - 500 గ్రాములు, నిమ్మరసం - రెండు టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు - 125 ఎంఎల్.

తయారీ:

- పాన్‌లో నల్లమిరియాలు, ఆవాలు, కరివేపాకు, మెంతులు వేసి నూనె లేకుండా వేగించాలి. ఇలా వేగించిన మిశ్రమాన్ని మెత్తటి పొడిగా చేయాలి.
- పాన్‌లో నూనె వేడిచేసి అందులో ఉల్లిపాయముక్కలు, కరివేపాకు, అల్లం, వెల్లుల్ని ముక్కలు వేసి మూడు నిమిషాలు వేగించాలి. అతుక్కుపోకుండా రెండు టేబుల్‌స్పూన్ల నీళ్లు పోయాలి.
- అందులో పొడి మసాలా, కారం ముద్ద వేసి కాసేపటికి స్టాక్ (చేప నీళ్లను) అందులో పోయాలి. తర్వాత కొత్తిమీర చల్లాలి.
- రెడీగా పెట్టుకున్న రొయ్యలను వేసి మెత్తగా ఉడికించాలి.
- ఆ సూప్‌లో కొబ్బరిపాలు, నిమ్మరసం కలిపి వేడి వేడిగా తాగితే బాగుంటుంది.

కండరాల వృద్ధికి..

- రొయ్యల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలుంటాయి.
- వీటిలో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఉన్నాయి. ఇవి గుండె జబ్బుల నుంచి కాపాడతాయి.
- రొయ్యలు కండరాల శక్తిని పెంచుతాయి.
- వీటిల్లో కొలెస్ట్రాల్ కూడా ఉంది కాబట్టి మితంగా తింటే మంచిది.
- థైరాయిడ్ గ్రంథి బాగా పనిచేయడానికి అవసరమయ్యే అయోడిన్ కూడా రొయ్యల్లో ఉంటుంది.

ఉలవలతో...

కావలసినవి: ఉలవలు - అరకప్పు (రాత్రంతా నీళ్లల్లో నానబెట్టాలి), నూనె - రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు, జీలకర్ర - ఒక్కొక్కటీ చెరొక అర టీస్పూను, మెంతులు - చిటికెడు (ఛాయిస్), కరివేపాకురెబ్బలు - రెండు, ఎండుమిర్చి - రెండు, పచ్చిమిర్చి (రెండుముక్కలుగా చీరి) - రెండు, వెల్లుల్లి పేస్టు - ఒక టీస్పూను, ధనియాలపొడి, మిరియాల పొడి - ఒక్కొక్కటీ ఒక్కో అర టీస్పూను, ఉప్పు - రుచికి సరిపడా, పసుపు - పావు టీస్పూను, చింతపండు నీళ్లు - ఒక కప్పు (లేదా రుచికి సరిపడా వాడొచ్చు), చక్కెర - అర టీస్పూను (ఛాయిస్), కొత్తిమీర - ఒక టీస్పూను (అలంకరణకు).

తయారీ:

- ప్రెషర్ కుక్కర్‌లో మూడుకప్పుల నీళ్లు పోసి అందులో నానబెట్టిన ఉలవలను వేయాలి. మొదటి విజిల్ వచ్చిన తర్వాత దాన్ని చిన్న మంటపై పది నిమిషాలు ఉడికించి దించాలి.
- చల్లారిన తర్వాత కుక్కర్‌లోని నీళ్లను పూర్తిగా వడగొట్టాలి.
- నాలుగు టేబుల్‌స్పూన్ల ఉడికించిన ఉలవలను తీసుకుని మెత్తటి పేస్టులా చేయాలి.
- పాన్‌లో నూనె వేసి వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, మెంతులు వేయాలి. అవి చిటపటలాడ్డం మొదలవగానే ఎండుమిర్చి, పచ్చిమిర్చి, కరివేపాకు అందులో వేసి కొన్ని సెకన్లపాటు గరిటెతో అటుఇటు కలపాలి. తర్వాత అందులో వెల్లుల్లి పేస్టు, ధనియాలు, మిరియాల పొడి వేసి కొన్ని సెకన్లపాటు వేగించాలి.
- అందులో నీళ్లు, రెడీగా పెట్టుకున్న ఉలవల పేస్టు, చింతపండు నీళ్లు, ఉప్పు, చక్కెర వేసి బాగా కలపాలి.
- ఈ మిశ్రమాన్ని మరిగించాలి. సన్నని మంటపై ఇరవై నిమిషాలు దీన్ని ఉడికించాలి. తర్వాత దానిపై కొత్తిమీర చల్లి బౌల్స్‌లో పోసుకుని సూప్ తాగితే అది వేడి వేడిగా గొంతులోకి జారుతూ చలికాలంలో ఎంతో హాయిగా అనిపిస్తుంది.



బరువు తగ్గుతారు

- ఉలవలలో ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి.
- యాంటి బాక్టీరియల్, యాంటీ ఫంగల్‌గా కూడా ఉలవలు పనిచేస్తాయి.
- బరువు తగ్గిస్తాయి. శరీరానికి శక్తినిస్తాయి.

క్యాబేజీ-మటన్‌తో..

కావలసినవి: నెయ్యి - ఒక టేబుల్‌స్పూను, ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరిగి), గొర్రె మాంసం - 500 గ్రాములు (బోన్స్‌తో), తులసి ఆకు - ఒకటి, ధనియాలు, జీలకర్ర, నల్లమిరియాలు - ఒక్కో టీస్పూను, మిరప్పొడి - ఒకటిన్నర టీస్పూను, షిమ్లా మిర్చి - ఒక టీస్పూను (కలర్ కోసం), ధనియాలపొడి - ఒక టీస్పూను, ఉప్పు - రుచికి సరిపడా, టొమాటోలు - ఒక టిన్, క్యాబేజీ - 400 గ్రాములు, పచ్చి శెనగపప్పు - సరిపడా (కొద్ది గంటలు నీళ్లల్లో నానబెట్టి).

తయారీ:

- గుండ్రని పాత్రలో నెయ్యి వేడిచేయాలి. అందులో మాంసం ముక్కలు, ఉల్లిపాయముక్కలు, జీలకర్ర, ధనియాలు, నల్లమిరియాలు, తులసి ఆకు వేయాలి.
- మాంసం ముక్కలు బ్రౌన్ రంగులోకి వచ్చేదాకా పెద్ద మంటపై ముక్కలను గరిటెతో కలుపుతుండాలి.
- అవి దగ్గర పడినతర్వాత అందులో అన్ని మసాలా దినుసులు వేసి నీళ్లు పోసి బాగా కలపాలి.
- ఆ పాత్రపై మూతపెట్టి సన్నని మంటపై నలభై ఐదు నిమిషాలు ఉడికించాలి. క్యాబేజీని కడిగి సన్నటి ముక్కలుగా తరుక్కోవాలి. టిన్డ్ టొమాటోలు అందులో కలిపి మెత్తగా అవనివ్వాలి.
- తర్వాత అందులో క్యాబేజీ ముక్కలు, టొమాటోలు, నానబెట్టిన శెనగపప్పు వేసి సన్నని మంటపై రెండు గంటలపాటు ఉడికించాలి.
- ఇలా చేయడంతో పప్పుదినుసులతోపాటు, మాంసం ముక్కలు మృదువుగా అవుతాయి. ఎముకలకు పట్టుకున్న మాంసం కూడా విడిపోతుంది.
- రుచికరమైన క్యాబేజి-మటన్ సూప్ రెడీ. ఈ సూప్‌ను బ్రెడ్‌తో తింటే వెరైటీగా ఉంటుంది.



ఎనర్జిటిక్‌గా..

- ఈ సూప్‌లోని గొర్రె మాంసంలో, శెనగపప్పులో ప్రొటీన్లు, పీచుపదార్థాలు, పోషకపదార్థాలు అధికపాళ్లల్లో ఉన్నాయి.
- ఐరన్, విటమిన్-ఎ, విటమిన్-బి, సెలెనియం, రిబోఫ్లావిన్, థియామిన్ లాంటివి ఉన్నాయి.
- ఈ సూప్ తాగడం వల్ల రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు.

మునగాకుతో...

కావలసినవి: మునగాకులు - రెండు కప్పులు, చిన్న ఉల్లిపాయలు - ఏడు, వెల్లుల్లిపాయలు - ఆరు, టొమాటో - రెండు, జీలకర్ర - ఒక టీస్పూను, నల్ల మిరియాలు - ఒక టీస్పూను, ధనియాల పొడి - ఒక టీస్పూను.

తయారీ:

- మునగాకును బాగా కడగాలి. ఆకులను అంటిపెట్టుకున్న కాండం సన్నగా ఉంటే వాడొచ్చు కానీ లావుగా ఉంటే మాత్రం సూప్‌లో వాడొద్దు.
- టొమాటోలను సన్నటి ముక్కలుగా తరిగి రెడీ పెట్టుకోవాలి.
- రుచికి సరిపడేలా ఉప్పు, మిరియాలపొడి వేయాలి.
- ప్రెషర్ కుక్కర్‌లో రెండు కప్పుల నీళ్లు పోయాలి.
- అందులో మునగాకును వేయాలి. దాంతోపాటు ఉల్లిపాయలు, వెల్లుల్లి పాయలు, టొమాటో, జీలకర్ర, నల్లమిరియాలు, పసుపు, ధనియాలపొడి వేసి నాలుగు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి.
- కాసేపైన తర్వాత ప్రెషర్ కుక్కర్ మూత తీయాలి.
- స్టెయిన్‌లెస్ స్టీల్ సూప్ స్ట్రైనర్‌లో ఈ సూప్‌ను వడగట్టాలి.
- ఇలా వడగట్టిన సూప్‌ను తిరిగి వేడిచేయాలి.
- రుచి కోసం ఇందులో కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి చల్లుకోవాలి. వేడి వేడి మునగాకు సూప్ ఆరోగ్యకరం కూడా.

గుండెకు బలం..

- మునగాకులో కాల్షియం ఉంటుంది.
- రక్తహీనత తగ్గి హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది.
- మధుమేహ లక్షణాలను తగ్గిస్తుంది.
- ఇది గుండెకు ఎంతో మంచిది.



వెల్లుల్లితో...

కావలసినవి: వెల్లుల్లిపాయలు - అర కప్పు, చికెన్ స్టాక్ - నాలుగు కప్పులు, ఉల్లిపాయముక్కలు - అరకప్పు, కొత్తిమీర - పావు కప్పు, చీజ్ తరుగు - పావు కప్పు, వెన్న - ఒక టేబుల్‌స్పూను, మైదా - ఒక టేబుల్‌స్పూను, మిరియాల పొడి, ఉప్పు - రుచికి సరిపడా.

తయారీ:

- వెల్లుల్లిని సన్నని ముక్కలుగా తరగాలి.
- పాన్‌లో వెన్న వేడిచేసి అందులో ఉల్లిపాయ, వెల్లుల్లిపాయ ముక్కల్ని బ్రౌన్ రంగులోకి వచ్చి మెత్తగా అయ్యేదాకా వేగించాలి.
- అందులో మైదా వేసి కలిపి వేగించాలి.
- ఇందులో చికెన్ స్టాక్ పోసి ఉడికించాలి.
- తర్వాత మిరియాల పొడి, ఉప్పు, కొత్తిమీర తరుగు వేయాలి. సన్నని మంటపై ఈ మిశ్రమాన్ని అరగంటసేపు ఉడికించాలి.
- ఈ సూప్‌ని బౌల్స్‌లో పోసి చీజ్ తరుగును దానిపై చల్లాలి.
- వేడి వేడి గార్లిక్ సూప్ తాగుతుంటే శరీరం తేలికవుతుంది.



జలుబు, జ్వరాలకు ..

- వెల్లుల్లి యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది. యాంటివైరల్ సుగుణాలున్నాయి. ఇందులో వాడిన చికెన్ నీళ్ల వల్ల కూడా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- జలుబు, జ్వరాలు వచ్చే ఈ చలికాలంలో వెల్లుల్లి సూప్ మంచిది.

గుడ్‌ఫుడ్

గుమ్మడితో ఇన్ఫెక్షన్లకు చెక్!



చలికాలంలో ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయల్లో గుమ్మడికాయ ఒకటి. ఇది శరీరానికి కావలసిన వేడిని అందిస్తుంది. జీవక్రియ బాగా జరిగేలా చేసే పీచుపదార్థాలు ఇందులో పుష్కలం. గుమ్మడిలోని ఆరోగ్య సుగుణాలివి...

- గుమ్మడికాయలో కెరొటనాయిడ్స్, పీచుపదార్థాలు, పొటాషియం, విటమిన్-సిలతో పాటు జింక్, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి.
- చలికాలంలో జింకు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- పోషక విలువలు కూడా వీటిల్లో పుష్కలం. విటమిన్-ఎ అధికం.
- క్యాలరీలు తక్కువ.
- వీటిల్లోని యాంటి ఆక్సిడెంట్ల వల్ల క్రానిక్ జబ్బుల రిస్కు తక్కువ.
- ఇన్ఫెక్షన్లను నిరోధిస్తాయి.
- గుమ్మడికాయలో విటమిన్-సి ఎక్కువగా ఉండడం వల్ల తెల్ల రక్తకణాలను వృద్ధి చేస్తుంది. దీంతో రోగనిరోధక కణాలు మరింత శక్తివంతంగా పనిచేస్తాయి. గాయాలు తొందరగా మానిపోతాయి.
- వీటిలోని విటమిన్-ఎ, ల్యూటిన్, జెక్సాన్థిన్‌లు కంటిచూపును పరిరక్షిస్తాయి. విటమిన్-సి, విటమిన్-ఇలు యాంటి ఆక్సిడెంట్లుగా పనిచేసి కంటిలోని కణాలను ఫ్రీ ర్యాడికల్స్ నుంచి రక్షిస్తాయి.
- పోషకవిలువల గాఢత ఎక్కువ. ఇందులోని తక్కువ క్యాలరీల వల్ల బరువు తగ్గుతారు.
- గుమ్మడికాయలోని యాంటి ఆక్సిడెంట్లు ఉదరం, గొంతు, పాంక్రియాస్, రొమ్ము కేన్సర్ల రిస్కు నుంచి కాపాడతాయి.
- పొటాషియం, విటమిన్-సి, పీచుపదార్థాలు, యాంటి ఆక్సిడెంట్ల వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్తపోటును క్రమబద్ధీకరిస్తుంది.
- గుమ్మడికాయలోని బెటా కెరొటినా సూర్యకిరణాల ప్రభావం చర్మంపై పడకుండా నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది.
- ఇందులోని విటమిన్-సి, విటమిన్-ఇలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- గుమ్మడికాయ గింజల్లో కూడా ఎన్నో పోషకాలు ఉన్నాయి.
- మధుమేహాన్ని గుమ్మడి నియంత్రిస్తుంది. బ్లడ్ షుగర్‌ని కట్టడి చేస్తుంది.
- చర్మ సౌందర్యాన్ని ఇనుమడిస్తుంది. దాంతో యంగ్‌గా కనిపిస్తారు.
- కాలేయాన్ని శుభ్రంచేస్తుంది. దీన్ని కొద్దిగా తింటే చాలు కడుపునిండుగా ఉండి ఆకలి ఉండదు.

అవగాహన

రొమ్ము కేన్సర్ రాకుండా...!



పోషకాహారం తీసుకోవడం, బరువును అదుపులో ఉంచుకోవడం ద్వారా రొమ్ము కేన్సర్ వచ్చే అవకాశాలను తగ్గించవచ్చంటున్నారు వైద్యులు. కేన్సర్‌ని వారణకు ఉపయోగపడే కొన్ని ఆహార పదార్థాలివి...

బ్రకోలి: ఇందులో సల్ఫోరాపానే అనే మిశ్రమం ఉంటుంది. కేన్సర్ విస్తరించడానికి, మళ్లీ తిరిగిరావటానికి కారణమయ్యే మూలకణాల సంఖ్యను ఇది తగ్గిస్తుంది. బ్రకోలిని తినటం ద్వారా తగినంత సల్ఫోరాపానే విడుదల అవుతుంది. బ్రకోలిని పచ్చిగా లేదా ఉడికించిగానీ, వేయించిగానీ తినవచ్చు.



వాల్‌నట్స్: వాపును నివారించే గుణాలు వాల్‌నట్స్‌లో ఉన్నాయి. ఒమేగా - 3 ఫ్యాట్ ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్, ఫైటోస్టెరోల్స్, యాంటి ఆక్సిడెంట్స్‌లు కేన్సర్ గడ్డలతో పోరాడే శక్తినిస్తాయి. కేన్సర్ పెరుగుదలను అడ్డుకుంటాయి.

ఆలివ్ ఆయిల్: ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, ఒలిక్ యాసిడ్, మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్లు ఉంటాయి. ఇవి ప్రాణాంతక కేన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి.

అలోవేరా జ్యూస్: కలబంద రసంలో కేన్సర్ గడ్డలను తగ్గించే ఆరు రకాల పదార్థాలు ఉన్నాయి. కేన్సర్‌ను నివారించటంలో ఇవి బాగా పనిచేస్తాయి. కలబంద ఆకులు-3, తేనె 50 గ్రాములు తీసుకోవాలి. కలబందను శుభ్రంగా కడిగి మెత్తగా రుబ్బాలి. దానికి తేనె కలపాలి. తర్వాత బాటిల్‌లో పోసి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచాలి. ఈ మిశ్రమాన్ని పరగడుపున 1-2 టీ స్పూన్లు తీసుకోవాలి.

అవిసె గింజలు: మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చినప్పుడు పెరిగే కణజాల వ్యాప్తిని అడ్డుకునే గుణాలు అవిసె గింజల్లో ఉన్నాయి.

గోధుమగడ్డి: ఆక్సిజన్ తక్కువగా ఉండే వాతావరణంలో కేన్సర్ వృద్ధి చెందుతుంది. గోధుమగడ్డి రక్తంలో ప్రాణవాయువు మోతాదును పెంచుతుంది. దీనివల్ల ఎర్ర రక్తకణాల సంఖ్య పెరుగుతుంది. రక్తాన్ని శుద్ధి చేసి, విషపదార్థాలను ఇది తొలగిస్తుంది.

ఫుడ్ బాస్కెట్

మల్టీ విటమిన్ ఫ్రూట్ జ్యూస్!

ప్యాకేజ్డ్ జ్యూస్ బ్రాండ్ ట్రాపికానా కొత్తగా మల్టీ విటమిన్స్‌తో కూడిన ఫ్రూట్ జ్యూసును మార్కెట్‌లో విడుదల చేసింది. ఇటీవల కాలంలో మల్టీ విటమిన్లకు సంబంధించిన అవగాహన పెరగడంతో ఈ ఫ్రూట్‌జ్యూస్‌ను యాపిల్, సంత్రా, ఉసిరి జ్యూసుల మిశ్రమంతో చేసింది. అందరికీ ఆరోగ్యపరంగా ఈ డ్రింక్ మంచిది. ఈ ప్రొడక్టు అన్ని రిటైల్ స్టోర్సుల్లో అందుబాటులో ఉంది. లీటరు ప్యాకెట్ ధర 149/-రూపాయలు.



హెయిర్ డ్రయ్యర్



ఎలా పనిచేస్తుంది?

జుట్టు ఆరబెట్టుకోవడానికి ఒకప్పుడు సాంబ్రాణి పొగ పట్టేవారు. ఇప్పుడు తడి జుట్టును తొందరగా ఆరబెట్టేందుకు ప్రస్తుతం హెయిర్ డ్రయ్యర్‌ను (వెంట్రుకల్ని ఆరబెట్టే పరికరం) ఉపయోగిస్తున్నారు చాలామంది.

హెయిర్ డ్రయ్యర్ ఎలా పనిచేస్తుందిలా:

- తీగలో నుంచి విద్యుత్తును ప్రవహింపచేసినప్పుడు తీగ వేడెక్కుతుంది. విద్యుత్ ప్రవాహంలోని ఈ గుణాన్ని 'ఎలక్ట్రో థర్మల్ ఎఫెక్ట్' అంటారు. ఎలక్ట్రిక్ హీటర్లు, బల్బు మాదిరిగానే హెయిర్ డ్రయ్యర్ కూడా ఇదే సూత్రం ఆధారంగా పనిచేస్తుంది.
- డ్రయ్యర్ ఆకారం పిస్టలు మాదిరిగా ఉంటుంది. దీని పైభాగం ప్లాస్టిక్‌తో తయారై ఉంటుంది. దీనిలోపల 'నైక్రోమ్' అనే లోహంతో తయారైన తీగ చుట్ట (కాయిల్) ఉంటుంది. దీనిలోకి విద్యుత్తు ప్రవహించగానే వేడెక్కుతుంది.
- తీగ చుట్ట వెనక భాగంలో ఒక చిన్న ఫ్యాన్ అమర్చి ఉంటుంది. ఫ్యాన్‌కు, కాయిల్‌కు రెండు వేర్వేరు స్విచ్‌లు ఉంటాయి. ఒక స్విచ్ నొక్కగానే ఫ్యాన్ తిరుగుతూ బయట నుంచి గాలిని లోపలికి తీగచుట్ట మీదకు విసురుతుంది.
- రెండో స్విచ్ నొక్కగానే తీగచుట్ట వేడెక్కి, వేడి గాలి డ్రయ్యర్‌లోంచి బయటకు వస్తుంది. ఈ విధంగా హెయిర్ డ్రయ్యర్ జుట్టను ఆరబెడుతుంది.


బెలూన్‌తో హంస!

కావలసినవి: బెలూన్, దారం, మార్కర్ పెన్.

స్టెప్1: బెలూన్‌లో ముందుగా గాలి ఊదండి. బెలూన్‌లో గాలి రెండు అంగుళాలు మించకుండా చూడండి. అలా చేయడం వల్ల బెలూన్‌ను మెలితిప్పినప్పుడు ఇబ్బంది ఏర్పడదు. అలా గాలి నింపిన తరువాత బెలూన్‌ను గట్టిగా కట్టండి. బెలూన్ ముందు భాగంలో 4 అంగుళాల దూరంలో మెలితిప్పండి. (బొమ్మలో చూపిన విధంగా). మరో చివర కూడా బొమ్మలో చూపినట్టుగా చిన్న బుడగ వచ్చేలా చేయండి.

స్టెప్2: రెండు చివర్లు ఒకే వైపు వచ్చేటట్టుగా చేసి, అక్కడ దారంతో కట్టండి.

స్టెప్3: హంస తల పైకి వచ్చేటట్టు అమర్చి, దారంతో కట్టండి. హంస తల భాగంలో మార్కర్ పెన్నుతో కన్ను గీయండి. మీ బెలూన్ హంస రెడీ!



చేసేయండి!

అంతరించిన నేస్తాలు



కుహూ...కుహూ.. అని కూసే కోయిల కూత వినపడటం లేదు. కిచ్..కిచ్. మంటూ రొద చేసే బుర్రుపిట్టలు కనిపించడం లేదు. అరుదైన వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి. ఇప్పటికైనా మేల్కొనకపోతే మరెన్నో జీవరాశులు ఈ ప్రపంచం నుంచి శాశ్వతంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. కొన్ని ఏళ్లుగా కనిపించకుండా పోయిన అలాంటి కొన్ని వన్యప్రాణుల విశేషాలు ఇవి...

క్రిప్టిక్ ట్రీహంటర్

పసుపు రంగులో ప్రకృతి ప్రేమికుల మనసు దోచే విధంగా ఉన్న ఈ పక్షి జాతి కూడా అంతరించిపోయే దశలో ఉంది. క్రిప్టిక్ ట్రీహంటర్‌గా పిలిచే ఈ పక్షులు 2007లో బ్రెజిల్‌లో చివరిసారి కనిపించాయి. ప్రస్తుతం వీటి సంఖ్య 50లోపే ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

- శాస్త్రీయనామం : సిక్లొకొలాప్టెస్ మజర్‌బర్మెట్టి

హనీ క్రీపర్



హవాయి దీవుల్లో కనిపించే ఈ పక్షి కూడా అంతరించిపోయింది. దీన్ని పూ-ఉలి అని పిలుస్తారు. దీని ముఖం నల్లగా ఉంటుంది. అందుకే బ్లాక్ ఫేస్డ్ హనీక్రీపర్ అని కూడా అంటారు. 1998లో ఈ పక్షులను మూడింటిని గుర్తించారు. వాటిలో ఒకటి 2004లో చనిపోయింది. మిగతా రెండు పక్షుల జాడ ఇప్పటి వరకు లేదు. అంతరించిపోయి ఉంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 1973లో ఈ పక్షులను మొదటిసారి గుర్తించారు. చివరి సారిగా కనిపించింది 2004లో.

- శాస్త్రీయనామం: మెలామ్ ప్రొసప్స్ ఫెసోమా

బిగ్ క్యాట్



చూడటానికి చిరుతలా కనిపించే ఈ బిగ్ క్యాట్ యూఎస్, కెనడా ప్రాంతాల్లో జీవించేది. 1938లో చివరిసారిగా ఈ క్యాట్‌లు కనిపించాయి. 2011లో ఇవి పూర్తిగా అంతరించిపోయినట్టుగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బిగ్‌క్యాట్ అంతరించిపోయినట్టుగా గత ఏడాది జనవరిలో యూఎస్ ఫిష్, వైల్డ్‌లైఫ్ సర్వీస్ అధికారికంగా ప్రకటించింది.

- శాస్త్రీయనామం : పుమకం కోలర్ కౌగర్

సుడాన్



ప్రపంచంలో మిగిలి ఉన్న ఒకే ఒక్క తెల్ల మగ ఖడ్గమృగంగా దీనికి గుర్తింపు ఉండేది. దీని పేరు సుడాన్. 45 ఏళ్ల వయసున్న ఈ రైనో ఇటీవలే కెన్యాలోని కన్జర్వేటివ్ పార్క్‌లో మరణించింది. ఇక ప్రపంచం మీద రెండు తెల్ల రైనోలు మాత్రమే బతికి ఉన్నాయి. ఆ రెండు సుడాన్ సంతతికి చెందినవే. సుడాన్ కూతురు నజిన్, మనుమరాలు ఫటు మాత్రమే జీవించి ఉన్నాయి. మగ రైనో లేదు కాబట్టి ఇక్కడితో తెల్ల రైనోలు అంతరించిపోయినట్టే! అయితే శాస్త్రవేత్తలు సుడాన్ నుంచి వీర్యకణాలు సేకరించి భద్రపరిచారు. వాటితో ఐవిఎఫ్ పద్ధతిలో తెల్ల రైనోల జాతిని రక్షించాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు.

- పేరు : సుడాన్
- మార్చి19, 2018న మరణించింది.
- వయస్సు 45
- శాస్త్రీయ నామం : సెరటోథెరియం సిమం కొట్టొని.
- ఈ తెల్లఖడ్గమృగం ప్రత్యేకత ఏమిటంటే రెండు కొమ్ములుంటాయి. అవి 150 సెం.మీ వరకు పెరుగుతాయి.
- సుడాన్‌ను 2009లో చెక్ రిపబ్లిక్‌లో ఉన్న ఒక జంతప్రదర్శనశాల నుంచి కెన్యాకు తీసుకొచ్చారు.

స్పిక్స్ మకావు



ఎంతో అందంగా ఉన్న ఈ నీలి రంగు రామచిలుక ఇక మీకు కనిపించదు. 2011లో వచ్చిన డిస్నీ మూవీ 'రియో'లో ఈ బ్లూ ప్యారట్ గురించి ఉంటుంది. అంతరించిపోయిన జాతుల్లో ఇది కూడా ఉంది.

- శాస్త్రీయనామం : సైనోప్సిట్టా స్పిక్సి

రంగు మారే నీళ్లు


గాజు గ్లాసులో పోసిన చిక్కని వయెలెట్ రంగు ద్రవాన్ని ఎర్రని, పలుచని పదార్థంలా మార్చవచ్చు. వాటిని మళ్లీ తెల్లటి నీళ్లలా మార్చేయవచ్చు.

కావలసిన వస్తువులు:

గాజు గ్లాసు, ఎరుపు, నీలి రంగు ప్లాస్టిక్ ముక్కలు (ఈ ముక్కలు గాజు గ్లాసులో ఉంచితే సరిగ్గా సరిపోవాలి.)
చేతి రుమాలు, కాసిన్ని నీళ్లు.

విధానం:


- ముందుగా గ్లాసులో నీళ్లు నింపి, ప్లాస్టిక్ ముక్కలను రెండు గ్లాసు గోడలకు అంటుకునేలా ఉంచాలి. ముందు ఎరుపు రంగు ప్లాస్టిక్ ముక్క పెట్టి, లోపల నీలి రంగు ముక్క పెట్టాలి. అప్పుడు బయట నుంచి చూసేవారికి నీళ్లు చిక్కటి వయెలెట్ రంగులో కనిపిస్తాయి. ప్రదర్శనకు ముందు గ్లాసు బల్ల మీద పెట్టి చేతి రుమాలు కప్పి ఉంచాలి.
- ప్రేక్షకులకు ఇటువైపు చూడండని చెప్పి గ్లాసు మీద కప్పిన రుమాలు తీసేయాలి. వాళ్లకు గాజుగ్లాసు ముదురు వయెలెట్ రంగులో కనిపిస్తుంది. 'చూడండి ఈ నీళ్లను ఎరుపు రంగు వైన్‌లా చేస్తాన'ని చెప్పి మళ్లీ చేతి రుమాలును గ్లాసుపై కప్పి ఉంచాలి. ఏవో మంత్రాలు చదివినట్లు హంగామా చేసి, గ్లాసుపై రుమాలు తీసివేస్తూ గ్లాసులో ఉన్న నీలిరంగు ప్లాస్టిక్ ముక్కను నెమ్మదిగా తీసేయాలి.
- నీలిరంగు ప్లాస్టిక్ ముక్కను తీసివేసే సరికి ఎరుపు ప్లాస్టిక్ ముక్క లోపల ఉంటుంది. కాబట్టి గ్లాసులోని నీళ్లు ఎర్రగా కనిపిస్తాయి. మళ్లీ గ్లాసుమీద రుమాలు కప్పి 'ఇప్పుడు చూడండి నీళ్లు తెల్లగా మారిపోతాయి' అని అంటూ రుమాలుతో పాటు గ్లాసులోని ఎర్ర ప్లాస్టిక్ ముక్కనుకక ఊడా తీయాలి. ఇప్పుడు నీళ్లు తెల్లగా కనిపిస్తాయి. దాంతో ప్రేక్షకులు ఆశ్చర్యపోతారు.



కిడ్ సైంటిస్ట్!

కనుక్కోండి!

1. ఇందులో ముఖ్యంగా కనిపిస్తున్న పెద్ద లోపం ఏమిటి?
2. ఇక్కడ పాదచారులు రోడ్డు దాటుతున్నారు చూశారు కదా! అక్కడో తప్పుంది. ఏమిటది?
3. ఇక్కడ ట్రాఫిక్ రూల్స్‌లో కనిపిస్తున్న ప్రధానమైన తప్పిదం ఏమిటో గమనించారో?
4. బిల్డింగ్ మీద నుంచి ఓ వ్యక్తి దూకడానికి సిద్ధంగా ఉన్నాడు. నిచ్చెన ఇచ్చి అతడికి మీరే సహాయం చెయ్యాలి. ఎలాగో ఆలోచించండి?
5. ఇక్కడ నిప్పు అంటుకునేందుకు దోహదపడ్డ అగ్గిపెట్టె, అగ్గిపుల్ల ఎక్కడున్నాయో గుర్తించండి?
6. మంటను ఆర్పేందుకు ట్యాప్ ఎక్కడుంది?
7. ఈ ఇద్దరమ్మాయిలు తమ కెమెరా కోసం వెతుకుతున్నారు. ఎక్కడుందో చెప్పగలరా?



జవాబులు

డైలీ సుడోకు - 429

	4		2					
			3		6	2		1
				4		7		
8					3	4		
7		2	8		4	1		6
		4	1					5
		6		3				
2		8	7		9			
					1		9	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 428 సమాధానం

4	9	3	8	1	7	5	2	6
1	7	5	4	6	2	9	3	8
6	8	2	3	9	5	4	7	1
8	4	1	7	2	3	6	5	9
5	6	7	9	8	1	2	4	3
2	3	9	6	5	4	8	1	7
3	2	6	1	4	9	7	8	5
7	5	8	2	3	6	1	9	4
9	1	4	5	7	8	3	6	2

కథ



జ్ఞాపకం

మన రేడియో చిన్నమ్మ


నిర్మలా వసంత్ (1937-2019)

'ఆ... ఆ... ఏం ఎండలు- ఎందుకో మండిపోతున్నాయి. ఈ యేళ ఇటు ఎందుకొచ్చావ్ పెద్దయ్యా... సల్లపూట రావచ్చుగా! ఊ సరేగాని ముందు మజ్జిగ తాగు..!'

'అదిగాదు చిన్నమ్మా..!'

'చూడు పెద్దయ్యా... నువ్వు చెప్పబో యేది నాకు తెలుసు గానీ... ఈ ఎండ లకు చెమటలే చెమటలు- బయటికె ళ్లాలంటే భయంగా ఉంది. మరి ఆ పాడి పశువులు ఏంగానూ...'

'...ఆఁదదిగో ఆ విషయం చెప్పడానికే వచ్చా..!'

అంటూ కార్యక్రమం ప్రారంభమై ఓ పది నిమిషాల్లో సంబంధిత అంశం మొత్తం చెబుతారు. ఆకాశవాణి చరిత్రలో ఇంత వరకు స్క్రిప్ట్ లేకుండా నడుస్తున్న కార్యక్రమం ఈ 'వ్యవసాయదారుల కార్యక్రమం' ఒక్కటే!

1985 ప్రాంతంలో రేడియో అంటే ఆకాశవాణి మాత్రమే. అందరికీ అందుబాటులో ఉన్న ఏకైక వినోద సాధనం. ఆ కాలంలో మధ్యాహ్నం 1.20కి 'ఆ... పెద్దయ్యా' అంటూ ఓ గొంతు పలుకరించేది. ఆ స్వరంలో ఉన్న మాయ ఏమిటో గానీ... అది వ్యవసాయదారుల కార్యక్రమమే అయినా అసంఖ్యాకులు ఆమె గొంతుకు ఫిదా అయ్యారు. ఆ గొంతు చిన్నమ్మ! ఆ పాత్రకు అంతలా వన్నె తెచ్చింది నిర్మలా వసంత్. 1985 నుంచి 1995 వరకు చిన్నమ్మగా ఆకాశవాణి శ్రోతల గుండెల్లో గూడుకట్టుకున్న నిర్మల ఈ సంక్రాంతి నాడు ఉత్తరాయణ పుణ్య కాలంలో హఠాత్తుగా మరణించడం పెద్ద విషాదం.



ఎక్కడ ఉంటే అక్కడే సందడి...

చిన్నమ్మ ఆజానుబాహురాలు. పెద్దయ్య పాత్ర పోషించిన లక్ష్మారెడ్డి, విజయ్‌కుమార్ సన్నగా ఉండేవారు. చిన్నమ్మ, పెద్దయ్యను చూసిన వారెవరూ... వీరే వారనుకునేవారు కాదు. ముఖ్యంగా చిన్నమ్మ చొరవ, చలాకీతనం విశేషంగా ఆకట్టుకునేవి. రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు పెద్దయ్య నుంచి సమాధానాలు రాబట్టే తీరు అనితర సాధ్యం. ఆమె ఎక్కడ ఉంటే అక్కడే సందడి. చిన్నమ్మ పాత్రలో ఎలా ఒదిగిపోయిందో... అంతకంటే ఎక్కువగా అందరితో కలిసిపోయేది. మోముపై చెరగని చిరునగవుతో కార్యాలయాన్ని కుటుంబంలా మార్చిన ఘనత ఆమెదే! సహోద్యోగులు ఎవరు కనిపించినా ఆప్యాయంగా పలుకరించేది. స్వచ్ఛమైన కడప యాసలో మాట్లాడేది. ఇక సమష్టి మధ్యాహ్న భోజనాల్లో సందడే సందడి. మహిళా ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు వస్త్రధారణ నుంచి వంటల వరకు అన్ని విషయాలూ వివరంగా అడిగి తెలుసుకునేది.


భర్త వసంత్‌తో..

పాత్రకు జీవం...

నిర్మలమ్మది పల్లెటూరు నేపథ్యం కాదు. వ్యవసాయ కుటుంబం కాదు. హిందూ మతం కాదు. ఏ రకంగా చూసినా ఆచార వ్యవహారాలు, వ్యవసాయం, అనుపానులు, వ్యవసాయ కుటుంబాల గురించి ఎలాంటి అవగాహనా లేదు.

అయినా సరే... వ్యవసాయదారుల కార్యక్రమాన్ని అంత అద్భుతంగా నిర్వహించి, చిన్నమ్మ ఆ పాత్రకు జీవం పోసి, చిరస్థాయిగా నిలవడం అద్భుతం. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే... ప్రతి హిందూ పండుగకు పిండివంటలు చేసి తీసుకొచ్చి, అందరికీ పంచేది. తప్పనిసరిగా పాయసం తెచ్చేది. మా ఇళ్లల్లో ఏమేం చేశారని అడిగేది. ఆమె తలపై కొప్పుతో, చిన్న స్కూటర్‌పై వస్తుండే వారు. దానిపై ఓసారి దంపతులిద్దరూ రావడం చూసి, మా బాస్ నారాయణగారు జోకుల మీద జోకులు వేశారు. వారు కూడా ఆ జోకులను ఆస్వాదించేవారు.

ఆంగ్లంపై పట్టు...

నిర్మలమ్మ భర్త వసంత్ గారు. ఆజానుబాహుడు. నిజాం కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఇంగ్లిష్ బోధించేవారు. నిర్మలమ్మ ఆ రోజుల్లోనే మద్రాసు పచ్చయప్ప కళాశాలలో బీఏ (ఇంగ్లిష్), ఆ తరువాత బీఈడీ చేశారు. ఆంగ్లం, తమిళంపై కూడా మంచి పట్టుండేది. అయితే ఆ భాషల యాస ప్రభావం ఆమె తెలుగుపై ఉండేది కాదు. అది నిర్మలమ్మ గొప్పతనం. ఇంగ్లిష్ ప్రకటనలు అత్యద్భుతంగా ఇచ్చేవారు. చిన్నమ్మ పాత్రకు ఎంత జీవం పోసిందో... అనౌన్సర్‌గా తన విధులు అంతే నిబద్ధతతో నిర్వర్తించింది.

రేపు ఉదయం చెప్పాల్సిన ప్రకటనలు, సవరణలు అన్నింటినీ ముందు రోజే రాసుకునే వారు. అధికారులకు చూపించేవారు. శ్రోతలను మెప్పించేవారు.

చెరిగిపోని 'చిన్న'మ్మ జ్ఞాపకాలు...

చిన్నమ్మతో కలిసి నేను ఐదు సంవత్సరాలు పనిచేశాను. అది ఓ మధుర జ్ఞాపకం. 'పాడి-పంట' కార్యక్రమం రికార్డింగ్‌తో పాటు అప్పుడప్పుడూ వ్యవసాయ సూచనలు నిర్మలమ్మ చదివితే, వాటిని నేను రికార్డ్ చేసిన సందర్భాలు ఇంకా కళ్ల ముందు కదులుతున్నాయి. ఆ కాలంలో వ్యవసాయ విభాగంలో పనిచేసిన వసంత కోకిల, కామేశ్వరి, దేవదాస్, లక్ష్మీరెడ్డి, విజయ్‌కుమార్, విభాగపు అధిపతి ఈఎల్ నారాయణతో పాటు నాకూ ఎన్నో అనుభూతులున్నాయి.

చిన్నమ్మగా పేరొందిన నిర్మలమ్మ 1937లో పుట్టి, 1967లో ఆకాశవాణిలో ప్రవేశించి, 1995లో పదవీవిరమణ చేశారు. 80 సంవత్సరాల వయసులోనూ చలాకీగా ఉన్న ఆమె... ఈ లోకం విడిచి వెళ్లడం ఓ తరం జ్ఞాపకం... ఆకాశవాణి స్వర్ణయుగం కాంతులు మసకబారుతున్న స్థితి. ప్రస్తుత అచేతనం నుంచి చైతన్యం వైపునకు రావడమే ఆకాశవాణి ఆమెకిచ్చే నిజమైన నివాళి.

● **వలేటి గోపీచంద్**
ఆకాశవాణి, హైదరాబాద్


సంక్రాంతి ముందు హైదరాబాద్ ఆకాశవాణిలో కలిసిన అలనాటి సుమధుర గళసారథులతో..

సోరియాసిస్‌కు హోమియోకేర్

మీకు చర్మం ఎర్రబడడం, తరచుగా దురదకు గురికావడం, అరిచేతులు, అరిపాదాల చర్మం పొలుసులుగా ఊడిపోవడం, పగలడం, తీవ్రమైన నొప్పి కలగడం, గోళ్లు పెళుసుబారి త్వరగా విరిగిపోవడం లాంటి లక్షణాలు కనిపించినట్లయితే.. మీకు సోరియాసిస్ అనే చర్మ వ్యాధి ఉండే అవకాశం ఉంది.

మీరు ఏ డాక్టర్‌నైనా సంప్రదించి ఎన్ని మందులు వాడుతున్నప్పటికీ, ఫలితం కనిపించడం లేదా? మీ సమస్య హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స ద్వారా సంపూర్ణంగా నయం అయ్యే అవకాశం ఉంది.

సోరియాసిస్ దీర్ఘకాలం కొనసాగే చర్మ వ్యాధి. ఈ వ్యాధి సోకిన వారిలో చర్మం పైన దురదతో కూడిన వెండి రంగు పొలుసులు కనిపిస్తాయి. ఈ పొలుసులు ఎరుపుదనాన్ని, వాపును కలిగి ఉండవచ్చు. చర్మం మాత్రమే కాకుండా గోళ్లు, తల, మోచేతులు, అరిచేతులు, పాదాలు వంటి ఇతర శరీర భాగాలు కూడా ఈ వ్యాధి ప్రభావానికి లోనుకావచ్చు. పొలుసులను తొలగిస్తే అడుగున రక్తపు చారికలు కనిపిస్తాయి. బాధితుల్లో 10-30 శాతం మందికి అనుబంధ లక్షణంగా తీవ్రమైన కీళ్లనొప్పులు సంభవిస్తాయి. సోరియాసిస్ సాధారణంగా కుడి, ఎడమల సమానతను ప్రదర్శిస్తుంది. సోరియాసిస్ ఉబకాయం, డయాబెటిస్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్‌తో ముడిపడి ఉంటుంది.



కారణాలు: ఈ వ్యాధికి గల కచ్చితమైన కారణాలు తెలయరాలేదు. జన్యుపరమైన అంశాలు, పర్యావరణ కారణాల వల్ల ఈ వ్యాధి ఏర్పడవచ్చని తెలుస్తుంది. మానసిక ఒత్తిడి, వంశపారంపర్యత, రోగనిరోధక వ్యవస్థలో అసమతుల్యత వల్ల కూడా ఈ వ్యాధి రావచ్చు.

వ్యాధి పెరుగుదలకు కారణాలు:
చల్లటి వాతావరణం, తీవ్రమైన మానసిక ఒత్తిడి, నొప్పి మాత్రలు (NSA-ID) వంటివి వాడడం, రక్తపోటు తగ్గడానికి వేసుకొనే బీటా బ్లాకర్లు, మలేరియా నివారణ మందులు, అతిగా మద్యం, పొగతాగడం వంటి అలవాట్లు.

సోరియాసిస్ రకాలు:
సోరియాసిస్ వల్గారిస్: దీనిలో చర్మంపై ఎర్రటి మచ్చలుగా మొదలై పెద్ద పొలుసులుగా మారుతుంది
గట్టేట్ సోరియాసిస్: దీనిలో చర్మంపై చిన్న పొక్కులు, ఎర్రని మచ్చలు ఏర్పడతాయి.
ఇవ్వర్స్ సోరియాసిస్: ఇది చర్మపు మడతలలో ఏర్పడుతుంది.
వస్టులార్ సోరియాసిస్: దీనిలో సాధారణంగా చర్మంపై చీముతో నిండిన పొక్కులు కనిపిస్తాయి.
ఎర్రితో డర్మిక్ సోరియాసిస్: ఇది ప్రమాదకరమైంది. చర్మంలో చాలా భాగాన్ని ప్రభావితం చేస్తుంది. చర్మం పొలుసులు పెద్దగా ఊడిపోతాయి. ఇది గుండె సంబంధిత వ్యాధులకు కూడా దారితీస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా 125 మిలియన్ల మంది సోరియాసిస్‌తో బాధపడుతున్నారని అంచనా. ముఖ్యంగా 25-45 సంవత్సరాల వయసు వారిలో వచ్చే ఈ వ్యాధి మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

హోమియోకేర్ చికిత్స: హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో అందించే జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ సిమిలిమం విధానం ద్వారా ఎలాంటి చర్మ సమస్యలనైనా సమర్థవంతంగా నయం చేసే అవకాశం ఉంది. రోగి మానసిక, శరీరతత్వాన్ని పరిగణనలోకి తీసుకొని చికిత్స అందించడం ద్వారా రోగనిరోధక శక్తిని సరిచేయడం ద్వారా సోరియాసిస్ వ్యాధి సంపూర్ణంగా నయం చేసే అవకాశం ఉంది.

డాక్టర్ శ్రీకాంత్ మోర్లవర్ CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్
టోల్ ఫ్రీ: 1800 108 1212
ఉచిత కన్సల్టేషన్ 9550001188/99
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి



సల్మాన్‌కి విలన్‌గా?


సుదీప్

కన్నడ హీరో సుదీప్ విలన్‌గా నటించడం కొత్తమీ కాదు. తెలుగు 'ఈగ'లో క్రూరమైన పాత్రలో కనిపించారు. ఈసారి హిందీలో విలన్‌గా నటించనున్నారని టాక్. సల్మాన్‌ఖాన్ హీరోగా ప్రభుదేవా దర్శకత్వంలో రూపొందే చిత్రం 'దబాంగ్-3'. సూపర్‌హిట్ 'దబాంగ్' ఫ్రాంచైజీలో వస్తున్న ఈ మూడో చిత్రంలో సుదీప్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారని సమాచారం. ప్రస్తుతం చిత్రబృందానికి, ఆయనకి మధ్య చర్చలు జరుగుతున్నాయి. 'దబాంగ్-3'లో ఇద్దరు ప్రతినాయకులకు చోటుందట! మరో ప్రతినాయకుడిగా జగపతిబాబు నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే అందులో నిజం లేదని ముంబై వర్గాల కథనం! అజయ్ దేవగన్ హీరోగా నటిస్తున్న 'తానాజీ'లో జగపతిబాబు నటిస్తున్నారు.

'భారతీయుడు2' మొదలైంది


కమల్‌హాసన్

అవినీతిపరుల గుండెల్లో సింహస్వప్నంగా 23 ఏళ్ల క్రితం వెండితెరపై సంచలనం సృష్టించిన 'భారతీయుడు' (తమిళంలో 'ఇండియన్') సినిమాకి సీక్వెల్ ఎట్టకేలకు ప్రారంభమైంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై విశ్వనటుడు కమల్‌హాసన్‌తో దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకి శుక్రవారం చెన్నైలో క్లాప్ కొట్టారు. సెంట్రల్ స్టేషన్ సమీపంలోని మెమోరియల్ హాలులో యూనిట్ సభ్యుల సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించి, నిరాడంబరంగా చిత్రీకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్, శంకర్, హీరోయిన్ కాజల్ అగర్వాల్, సీనియర్ నిర్మాత ఏఎం రత్నం తదితరులు పాల్గొన్నారు. భారతీయుడు గెటప్‌లో కమల్‌హాసన్ తొలి లుక్‌లోనే అదరగొట్టారు. ఆయన ఆహార్యం చూసి యూనిట్ సభ్యులే ఆశ్చర్యపోగా, సోషల్ మీడియాలో 'సేనాపతి' గెటప్ వైరల్‌గా మారింది. రెండున్నర దశాబ్దాల క్రితం స్వశక్తిని మాత్రమే నమ్ముకుని అవినీతిపై పోరాడిన సేనాపతి.. రెండో భాగంలో టెక్నాలజీని ఉపయోగించి తన లక్ష్యాన్ని ఎలా సాధించాడో చూపించబోతున్నారు. ఆయన మనవడిగా సిద్ధార్థ్ నటించబోతున్నాడని సమాచారం. ఇదిలా ఉండగా, 'భారతీయుడు2' ప్రారంభోత్సవంలో భాగంగా ఆసక్తికరమైన విషయాలు బయటికొచ్చాయి. నిజానికి 'భారతీయుడు' చిత్రాన్ని రజనీకాంత్‌తో తీసేందుకు శంకర్ ప్లాన్ చేశారట. ఆ సమయంలో రజనీకాంత్ ఇతర సినిమాలతో బిజీగా ఉండడంతో ఈ సంచలనాత్మక చిత్రం కమల్‌హాసన్ ఖాతాలోకి వెళ్లింది. ఒకవేళ కమల్‌హాసన్‌తో కూడా కుదరకపోతే.. తెలుగు నటుడు రాజశేఖర్‌ని వృద్ధుడి పాత్రలో, నాగార్జున లేదా వెంకటేశ్‌లలో ఒకర్ని కొడుకు పాత్రలో నటింపజేయాలని శంకర్ భావించారట.



నాకు కన్నీళ్లు వచ్చేశాయి

- వెంకటేశ్

"సంక్రాంతికి హిట్.. సూపర్‌హిట్ అనుకున్నా. ప్రేక్షకులు సూపర్‌డూపర్ హిట్ చేసేశారు. పదేళ్ల తర్వాత థియేటర్‌కి వెళ్లా. ప్రేక్షకులంతా చాలా నవ్వుతున్నారు. నాకు మాత్రం కన్నీళ్లు వచ్చేశాయి. సంక్రాంతికి 'బొబ్బిలి రాజా' 'చంటి' నుంచి 'గణేశ్', 'ప్రేమించుకుందాం రా', 'మల్లీశ్వరి', 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' వరకూ నేను నటించిన ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలు వచ్చాయి. కానీ, చాలా రోజుల తర్వాత వినోదాత్మక చిత్రం చేయడం, ప్రేక్షకులు ఆదరించడం సంతోషం" అని వెంకటేశ్ అన్నారు. వరుణ్‌తేజ్‌తో కలిసి ఆయన నటించిన సినిమా 'ఎఫ్ 2'. 'ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' అనేది ఉపశీర్షిక. తమన్నా, మెహరీన్ హీరోయిన్లు. అనిల్ రావిపూడి దర్శకుడు. 'దిల్'రాజు చిత్ర సమర్పకుడు. శిరీష్, లక్ష్మణ్ నిర్మాతలు. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 12న విడుదలైన ఈ సినిమా సక్సెస్‌మీట్ శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "కామెడీ అంటే చిరంజీవి, వెంకటేశ్‌గారి చిత్రాలు చూసేవాణ్ణి. 'మనం ఇలా చేయగలుగుతామా? మనకు ఇంత ఉందా?' అనుకునేవాణ్ణి. ఈ చిత్రంలో వెంకటేశ్‌గారితో పని చేశాక... ఆయన్నుంచి చాలా స్ఫూర్తి పొందాను. అనిల్ సన్నివేశం వివరించాక.. వెంకటేశ్‌గారి పక్కన ఎలా చేస్తామని భయం వేసేది. కానీ, వెంకీగారు ఓ బ్రదర్‌లా చాలా సపోర్ట్ చేశారు. త్వరలో 'ఎఫ్ 3'తో ప్రేక్షకుల ముందుకొస్తాం. బయట హీరోలకు అభిమాన సంఘాలు, గ్రూపులు ఏవేవో ఉంటాయి. ప్రేక్షకుల అభిమాన హీరో ఎవరైనా వాళ్లందరికీ కామన్‌గా నచ్చే వ్యక్తి వెంకటేశ్‌గారు" అన్నారు. 'దిల్' రాజు మాట్లాడుతూ "అనిల్ రావిపూడి 'ఎఫ్2' అని సినిమా ప్రారంభిస్తే... 'వుయ్ 2' అని హీరోలిద్దరూ మాతో జాయిన్ అయ్యారు. విడుదల రోజున 'ఈ 2... ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌టైన్‌మెంట్' అని చాలామంది మెసేజ్‌లు చేశారు. చివరకు, 'బి 2... బొమ్మ బ్లాక్‌బస్టర్' అయ్యింది. మా సంస్థలో 31వ చిత్రమిది. సంస్థకు అత్యధిక లాభాలు తెచ్చిన చిత్రమిది. సంక్రాంతికి అద్భుతమైన విజయం అందుకోవడం సంతోషంగా ఉంది" అన్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ "వెంకటేశ్, వరుణ్‌తేజ్ మధ్య కెమిస్ట్రీ, వాళ్ల టైమింగ్ సూపర్బ్. వెంకటేశ్‌గారి దెబ్బ... బాక్సాఫీస్ అబ్బా! ఆయనో కామెడీ లైబ్రరీ. ఆయనకు నేను చెప్పేది ఏమీ ఉండదు. ఆయన ఇచ్చే హావభావాల్లో నేను కొన్నిటిని ఏరుకోవడమే. వరుణ్‌తేజ్ కూడా చాలా కష్టపడ్డాడు. నాకు ఎంతో మద్దతిచ్చాడు. తనతో మళ్లీ మళ్లీ చేయాలనుంది. మా చిత్రబృందమంతా నాకెంతో సహాయం చేశారు. ఈ చిత్రంతో ప్రేక్షకులను వందశాతం నవ్వించడానికి ప్రయత్నించా. ఆ నవ్వు విలువేంటో సంక్రాంతికి ఈ విజయంతో తెలిసింది. ఈ సంక్రాంతి నవ్వుల సంక్రాంతి.. నాకు జీవితాంతం గుర్తుండే సంక్రాంతి" అన్నారు.

వాళ్ల అంతు చూస్తా

- కంగనా రనౌత్



"నేను కూడా రాజ్‌పుత్‌నే. నన్ను ఇబ్బందిపెట్టడం మానకపోతే కర్ణిసేన అంతు చూస్తా" అని కంగనా రనౌత్ అన్నారు. ఆమె టైటిల్ పాత్రలో నటించి, క్రిష్ జాగర్లమూడితో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం 'మణికర్ణిక'. ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సినిమాలో తమకు అభ్యంతరకరమైన సన్నివేశాలున్నాయని, సినిమా విడుదలకు ముందే తమకు చూపించాలని కర్ణిసేన గురువారం డిమాండ్ చేసింది. "రాణీ ఝాన్సీ లక్ష్మీభాయ్‌కి బ్రిటీష్ ఆఫీసర్‌తో ఉన్న సంబంధాలను ఈ చిత్రంలో ప్రస్తావించారని తెలిసింది. మణికర్ణిక ప్రత్యేక పాటకు నృత్యం చేస్తున్నట్టు ఉండటం పట్ల కూడా మాకు అభ్యంతరాలున్నాయి" అని మహారాష్ట్ర కర్ణి సేన సభ్యులు తెలిపారు. దీని గురించి కంగనా రనౌత్ మాట్లాడుతూ "నలుగురు చరిత్రకారులు ఈ సినిమాను చూశారు. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చింది. కర్ణిసేనకు ఈ విషయాలన్నీ చెప్పాం. అయినా వాళ్లు నన్ను ఇబ్బందిపెడుతున్నారు. వాళ్లు తమ చర్యలను ఆపకపోతే, వాళ్లకు నేను కూడా రాజ్‌పుత్ ఆడపడుచునని తెలియజేస్తాను. నేను వాళ్ల అంతు చూస్తాను. నాశనాన్ని చూస్తాను" అని అన్నారు. అంకిత లోఖండే, అతుల్ కుల్‌కర్ణి, వైభవ్ తత్వవాది, డేనీ డెంజొప్పా, సురేశ్ ఒబెరాయ్, జిష్షు సేన్ గుప్తా తదితరులు ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శించనున్నారు. జీ స్టూడియోస్, కమల్ జైన్, నిశాంత్ పిట్టి కలిసి నిర్మించిన చిత్రమిది.

ఆ అభిమాని కుటుంబం బాధ్యత నాది!


సందీప్ కిషన్

"నేను ఓ సోదరుణ్ణి కోల్పోయా. నాకు అత్యంత నమ్మకస్తుడు, అభిమాని శివ చిన్న వయసులో ఈ లోకాన్ని వదలి వెళ్లాడు. అతడికి నేనప్పటికీ రుణపడి ఉంటాను" అని హీరో సందీప్ కిషన్ అన్నారు. అతడి కుటుంబం బాధ్యత తాను తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సందీప్ కిషన్ అభిమాన సంఘం అధ్యక్షుడు కడప శివ గుండెపోటు కారణంగా శుక్రవారం ఉదయం ప్రొద్దుటూరులో మరణించారు. అతడి తల్లికి ఎలాంటి ఆదాయ వనరు లేకపోవడంతో ప్రతి నెలా ఆమెకు రూ. 7,000 అందజేయాలని నిర్ణయించుకున్నట్టు సందీప్ కిషన్ తెలిపారు.

స్టూడియో ఏర్పాటుకు కృషి చేస్తా

- శివాజీరాజా



సిద్దిపేటలో సినీ స్టూడియో ఏర్పాటుకు కృషి చేస్తానని 'మా' అధ్యక్షుడు శివాజీరాజా చెప్పారు. సిద్దిపేట జిల్లా సినీ, టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. త్వరలోనే సిద్దిపేటకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ బృందంతో వచ్చి పరిసర ప్రాంతాలను చూపించి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసి సిద్దిపేటలో స్టూడియో ఏర్పాటు గురించి చర్చిస్తామని తెలిపారు.

రొమాంటిక్ హారర్...



"రొమాంటిక్ హారర్ థ్రిల్లర్ చిత్రమిది. ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నా" అని కె. వెంకట రామ్‌రెడ్డి అన్నారు. షేర్ దర్శకత్వంలో ఆయన నిర్మించిన సినిమా 'కెఎస్ 100'. సమీర్‌ఖాన్, శైలజ, సునీత పాండే, ఆశిరాయ్, శ్రద్ధ, అక్షత ప్రధాన పాత్రదారులు. గురువారం నిర్మాతలు సాయివెంకట్, 'మల్టీడైమెన్షన్' వాసు, అట్లూరి రామకృష్ణ ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "కెఎస్ అంటే కుమార్, స్వామి. హీరోల పేర్లు. వాళ్ల వందరోజుల స్నేహానికి గుర్తుగా 100 అని పెట్టాను. విభిన్న కథాంశంతో సందేశాత్మకంగా చిత్రాన్ని రూపొందించాం" అన్నారు. శ్రద్ధ, అజీమ్, సుమన్ నటించిన ఈ చిత్రానికి సాహిత్యం: భాస్కరభట్ల, సంగీతం: నవనీత్ చారి.

జోడీ కుదిరింది!

'ఆర్‌ఎక్స్ 100' ఫేమ్ కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాలను దర్శకుడిగా పరిచయం చేస్తూ అనిల్ కడియాల, తిరుమల్‌రెడ్డి ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 17న ఒంగోలులో చిత్రీకరణ ప్రారంభమైంది. ఇందులో కార్తికేయకు జోడీగా మలయాళీ భామ, తమిళ సినిమా 'నట్పే తునై'లో నటించిన అనఘా మరుతొరను ఎంపిక చేశారు. ఎంటెక్ చదివిన ఆమె క్లాసికల్


కార్తికేయ


అనఘ

డ్యాన్సర్ కూడా! తెలుగులో ఆమెకిదే తొలి సినిమా. కథ ప్రకారం కొత్త అమ్మాయి బావుంటుందని భావించిన దర్శకుడు, తమిళ సినిమాలో అనఘా మరుతొర నటన చూసి ఆమెను ఎంపిక చేశారట! ఈ సినిమా గురించి కార్తికేయ మాట్లాడుతూ "నేను 'ఆర్‌ఎక్స్ 100' విడుదలయ్యాక చాలా కథలు విన్నాను. వాటిలో అర్జున్ జంధ్యాల చెప్పిన ఈ చిత్రకథ అమితంగా నచ్చింది" అన్నారు. అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ "కార్తికేయగారు కథను, నన్ను నమ్మడంతో సినిమా త్వరగా పట్టాలు ఎక్కింది. నిర్మాతలు రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించాలనుకుంటున్నారు" అన్నారు. ఫిబ్రవరి 8 వరకు ఒంగోలు పరిసరాల్లో తొలి షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతుందని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి చైతన్య భరద్వాజ్ సంగీత దర్శకుడు, శివ మల్లాల ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

'రౌడీ భాయ్'కు రోశయ్య ఆశీస్సులు!


ఉదయభాస్కర్, రోశయ్య, రామసత్యనారాయణ

బీమవరం టాకీస్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'రౌడీ భాయ్' చిత్రం ఫస్ట్ లుక్‌ను మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సినిమా అంటే ఉన్న ప్రేమే రామసత్యనారాయణతో ఇప్పటివరకూ దాదాపు వంద సినిమాలు తీయించింది. కొత్త కథలను ఎన్నుకొని కొత్త నటీనటులతో సినిమాలు తీస్తున్నారు. ఆయన నిర్మించే ప్రతి సినిమా విజయవంతం కావాలి' అని ఆశీర్వదించారు. 'మా సినిమాలో మానస్, షిప్రా కౌర్ జంటగా నటించారు. షూటింగ్ పూర్తయింది. దర్శకుడు ఉదయభాస్కర్ సినిమాను ఆసక్తికరంగా రూపొందించారు. మిగిలిన కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తాం' అని చెప్పారు రామసత్యనారాయణ. సంజనా డెవలపర్స్ అధినేత జాన్ ఈ చిత్రానికి సమర్పకుడు.

నెల్లూరు కళాకారులతో..


సన

కిశోర్, సన జంటగా స్వీయ దర్శకత్వంలో రఘు గోపసాని నిర్మించిన 'చిత్రం 'దోషం'. 'నీకా.. దేవుడికా' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని సెన్సార్‌కు సిద్ధమైంది.

ఈ సందర్భంగా దర్శకనిర్మాత రఘు మాట్లాడుతూ 'మనిషిని పట్టి పీడిస్తున్న దోషాల తలలు కోయడానికి త్రిశూలంగా వస్తున్న చిత్రం 'దోషం'. ఈ చిత్రంలోని నటీనటులు నెల్లూరులోని రామాపురం వాస్తవ్యులు. విలన్‌గా ప్రవీణ్ పొన్నూరు నటించారు. ఫిబ్రవరి చివరిలో సినిమాను విడుదల చేయాలనుకొంటున్నాం' అని తెలిపారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: ఒంటేరు మాల్యాద్రి, మోహన్ రామచంద్రయ్య, సురేశ్ పెంట్యాల, కోపాఅటి రుషీల్, డబ్బుగుంట వెంకయ్య.

పవర్‌ఫుల్ పాత్రలో అన్నపూర్ణమ్మ


అన్నపూర్ణమ్మ, మాస్టర్ రవితేజ

సీనియర్ నటి అన్నపూర్ణమ్మ, మాస్టర్ రవితేజ కీలక పాత్రలు పోషిస్తున్న 'అన్నపూర్ణమ్మ గారి మనవడు' చిత్రం తాజా షెడ్యూల్ పూర్తయింది. నర్రా శివనాగేశ్వరరావు (శివనాగు) దర్శకత్వంలో ఎమ్మెన్నార్ చౌదరి ఈ చిత్రం నిర్మిస్తున్నారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో రూపుదిద్దుకొంటున్న ఈ చిత్రం కోసం దర్బార్ సెట్ వేశారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పంచాయతీ దర్బార్‌లో సమస్యను పరిష్కరించే పవర్‌ఫుల్ పాత్రలో అక్కినేని అన్నపూర్ణమ్మగా అన్నపూర్ణమ్మ నటిస్తున్నారనీ, ఆమెకు ఎదురు నిలిచే ప్రతినాయకుడు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుగా బెనర్జీ నటిస్తున్నారనీ దర్శకుడు చెప్పారు. నిర్మాత చౌదరి మాట్లాడుతూ 'చక్కని ప్లానింగ్‌తో షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. రెండు వందలమంది జూనియర్ ఆర్టిస్టులతో పంచాయతీ సన్నివేశాలను చిత్రీకరించాం. సినిమాలో ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా ఉంటుంది' అని తెలిపారు. అర్చన కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జీవా, రఘుబాబు, తాగుబోతు రమేశ్, శ్రీహర్ష, సుమన్‌శెట్టి, రమాప్రభ, శ్రీలక్ష్మి ప్రభ తదితరులు ఇతర ముఖ్య తారాగణం.



ఫలితాల విడుదల సమావేశంలో విప్రో సీఈఓ అబిదాలీ నీముచ్‌వాలా, సీఎఫ్‌ఓ జతిన్ దలాల్, సీఓఓ భానుమూర్తి, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్.

విప్రో బోనస్ ధమాకా

ప్రతి మూడు షేర్లకు ఒకటి

రెండేళ్లలో రెండోసారి బోనస్ ఇష్యూ

50 శాతం మధ్యంతర డివిడెండు

అధీకృత మూలధనం పెంపు

త్రైమాసిక లాభంలో 32% వృద్ధి

న్యూఢిల్లీ: దేశంలో మూడో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ విప్రో వాటాదారులకు బంపర్ బొనాంజా ప్రకటించింది. మధ్యంతర డివిడెండుతోపాటు 1:3 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రకటించింది. రూ.2 ముఖ విలువ కలిగిన 3 షేర్లకు ఒక షేరును బోనస్‌గా ఇవ్వాలని బోర్డు నిర్ణయించిందని కంపెనీ తెలిపింది. అమెరికన్ డిపాజిటరీ షేర్ (ఏడీఎస్) కలిగిన వారికి సైతం ఇదే నిష్పత్తిలో బోనస్ ఏడీఎస్‌లు జారీ చేస్తారు. అలాగే వాటాదారులకు ఒక్కో షేరుకు రూపాయి (50 శాతం) మధ్యంతర డివిడెండును ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపునకు ఈ నెల 30 తేదీని రికార్డు తేదీగా నిర్ణయించింది. విప్రో బోనస్ ఇష్యూను ప్రకటించడం రెండేళ్లలో ఇది రెండోసారి. 2017లో 1:1 నిష్పత్తిలో (ప్రతి షేరుకు ఒకటి) బోనస్ షేర్లను జారీ చేసింది. అదే ఏడాది ఏప్రిల్‌లో రూ.11,000 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు (బైబ్యాక్) చేసింది. గత ఏడాది చివరినాటికి కంపెనీ వద్ద రూ.46,847.90 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. అలాగే అధీకృత మూలధనాన్ని రూ.1,126.50 కోట్ల నుంచి రూ.2,526.50 కోట్లకు పెంచింది. ఇందుకోసం రూ.2 ముఖ విలువ కలిగిన 700 కోట్ల అదనపు షేర్లను జారీ చేసింది.

లాభం రూ.2,544 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి విప్రో రూ.2,544.50 కోట్లు నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాది క్రితం ఇదేకాలానికి నమోదైన రూ.1,930.10 కోట్ల లాభంతో పోలిస్తే 31.8 శాతం వృద్ధి చెందింది. గడిచిన మూడు నెలల్లో ఆదాయం 10.17 శాతం పెరిగి రూ.15,059.50 కోట్లకు చేరింది. ఏడాది క్రితం ఇదేకాలంలో రూ.13,669 కోట్ల ఆదాయం ఆర్జించగలిగింది. కంపెనీ ఆదాయంలో ఐటీ సేవల వ్యాపారానిదే మెజారిటీ వాటా. అక్టోబరు-డిసెంబరు కాలానికి విప్రో ఐటీ విభాగ ఆదాయం 204.65 కోట్ల డాలర్లు (రూ.14,666 కోట్లు)గా నమోదైంది. అంత క్రితం మూడు నెలల (జూలై-సెప్టెంబరు)తో పోలిస్తే 1.8 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం(జనవరి-మార్చి)లో ఐటీ సేవల విభాగ ఆదాయం 204.7-208.8 కోట్ల డాలర్ల స్థాయిలో ఉండవచ్చని విప్రో అంచనా వేసింది. అంటే, మూడో త్రైమాసికంతో పోలిస్తే 2 శాతం వృద్ధి అంచనా వేస్తోంది. గత త్రైమాసికంలో విప్రో కొత్తగా 928 మందిని చేర్చుకుంది. గతేడాది చివరినాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 1.72 లక్షలకు చేరింది. "కంపెనీ వ్యూహాత్మక పెట్టుబడులు, క్లయింట్లతో పటిష్ఠమైన సంబంధాలు, ఆధునిక విధానాల్లో వ్యాపారం కోసం క్లయింట్ల పెట్టుబడులు పెరగడం, డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ వంటి అంశాలు సంతృప్తికర ఆర్థిక ఫలితాలు నమోదు చేసుకోవడానికి తోడ్పడ్డాయి" అని విప్రో సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబిదాలీ జెడ్ నీముచ్‌వాలా అన్నారు.

డివిడెండ్లు, బైబ్యాక్‌ల ట్రెండ్

దేశంలోని ఐటీ కంపెనీలు తమ వద్దనున్న భారీ మిగులు నిల్వలను వాటాదారులకు పంచడంపై దృష్టిపెట్టాయి. ఇందుకోసం డివిడెండు, బోనస్ షేర్ల జారీ, బైబ్యాక్ మార్గాలను ఎంచుకుంటున్నాయి. మూడో త్రైమాసిక ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా ఇన్ఫోసిస్ రూ.10 వేల కోట్ల బైబ్యాక్, డివిడెండ్ ప్రకటించింది.

ముఖ్యాంశాలు

ఐటీ సేవల విభాగ ఆదాయం	:	రూ. 14,666 కోట్లు
ఐటీ సేవల నిర్వహణ లాభ శాతం	:	19.8%
షేరుకు ఆర్జన (ఈపీఎస్)	:	రూ.5.57

ప్రాంతాల వారీగా ఐటీ విభాగ ఆదాయ వృద్ధి

(త్రైమాసిక ప్రాతిపదికన.. స్థిర కరెన్సీ ఆధారంగా)

అమెరికా	3.7%
యూరప్	2.7%

ఐటీ సేవల్లో విభాగాల వారీగా వృద్ధి

(త్రైమాసిక ప్రాతిపదికన.. స్థిర కరెన్సీ ఆధారంగా)

5.3%	బీఎఫ్‌ఎస్‌ఐ
2.1%	కమ్యూనికేషన్స్
1.4%	కన్స్యూమర్
4.6%	ఎనర్జీ, యుటిలిటీస్

వైబ్రంట్ గుజరాత్ ప్రారంభమైన తొలి రోజునే కార్పొరేట్ దిగ్గజాలు భారీ పెట్టుబడుల ప్రణాళికలను ప్రకటించాయి. వచ్చే అయిదేళ్లలో గుజరాత్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో రూ.55,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ వెల్లడిస్తే.. పదేళ్లలో రూ.3 లక్షల కోట్లు పెడుతున్నట్లు రిలయన్స్ ప్రకటించింది.

సులభతర వాణిజ్య ర్యాంకింగ్

టార్గెట్: టాప్ 50

వచ్చే ఏడాదికల్లా సాధిస్తాం : ప్రధాని మోదీ

వైబ్రంట్ గుజరాత్

గాంధీనగర్: సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో భారత్‌ను వచ్చే ఏడాది నాటికల్లా టాప్ 50 దేశాల జాబితాలోకి చేర్చాలన్నది తమ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం నాడిక్కడ తొమ్మిదో ఎడిషన్ వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంక్ ప్రకటించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఏకంగా 75 స్థానాలను అధిగమించి ప్రస్తుతం 77 వ స్థానంలో నిలిచిందన్నారు. వచ్చే ఏడాది కల్లా భారత్‌ను 50 అగ్రశ్రేణి దేశాల జాబితాలోకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకనుగుణంగా పనిచేయాలని తన బృందానికి సూచించినట్లు ప్రధాని తెలిపారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోని నిబంధనలు, ప్రక్రియ అంతా అత్యుత్తమంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా భారత్‌లో వ్యాపారాన్ని సులభతరం చేయాలన్నది తమ అభిమతమని ఆయన పేర్కొన్నారు.

ఆటంకాలు లేకుండా చూస్తున్నాం...

సంస్కరణల అమలు, నియంత్రణలను ఎత్తివేయటం వంటి అంశాలను మరింత ముందుకు తీసుకుపోవటంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను అందుకునేందుకు గాను ఎక్కడా కూడా ఆటంకాలు, అవాంతరాలు లేకుండా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ప్రధాని తెలిపారు. వస్తు సేవల పన్ను చట్టం (జీఎస్‌టీ) అమల్లోకి తీసుకురావటంతో పన్ను చెల్లింపులు సులభతరం కావటంతో పాటు లావాదేవీల వ్యయం తగ్గటం సహా ప్రక్రియంతా సమర్థవంతంగా నిర్వహించే అవకాశం లభిందన్నారు. డిజిటల్ ప్రక్రియ, ఆన్‌లైన్ లావదేవీలు, సింగిల్ పాయింట్ ఇంటర్‌ఫేస్ విధానం.. వంటి అంశాలు వ్యాపార నిర్వహణను సులభతరం చేశాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రొక్యూర్‌మెంట్లు, కొనుగోళ్లలో ఐటీ-ఆధారిత లావాదేవీలను ప్రోత్సహించటంపై ప్రభుత్వం దృష్టి పెడుతోందన్నారు. అలాగే డిజిటల్ చెల్లింపులకు అవసరమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు.



ప్రభుత్వ పాత్రను తగ్గించటంపై దృష్టి..

వ్యాపార కార్యకలాపాల్లో ప్రభుత్వ పాత్రను తగ్గించి, గవర్నెన్స్‌ను పెంపొందించే విధంగా భారత పరిపాలనా వ్యవస్థ పనిచేస్తోందని ప్రధాని తెలిపారు. రిఫార్మ్ (సంస్కరణలు), పెర్‌ఫార్మ్ (ఆచరణ), ట్రాన్స్‌ఫార్మ్ (పరివర్తన), ఫర్‌దర్ ఫెర్‌ఫార్మ్ (మళ్లీ ఆచరణ) అనే నాలుగు మంత్రాలతో పారదర్శకత, ప్రభుత్వ పాత్రను తగ్గించటంపై పరిపాలనా వ్యవస్థ దృష్టి సారిస్తూ వస్తోందన్నారు. గడచిన నాలుగేళ్లలో తమ ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు వ్యవస్థల్లో పెను మార్పులు తీసుకువచ్చాయని ప్రధాని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ కనబరస్తున్న వృద్ధి పట్ల ప్రపంచ ఆర్థిక సంస్థలైన ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్.. విశ్వాసాన్ని కనబరిచాయని పేర్కొన్నారు.

అదానీ..

రూ.55,000 కోట్లు



గుజరాత్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో రూ.55,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ప్రకటించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచంలోనే అతి పెద్ద సౌర విద్యుత్ పార్క్ సహా కాపర్ ప్లాంట్, సిమెంట్ యూనిట్, లిథియం బ్యాటరీ తయారీ ప్లాంట్ కోసం ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ తెలిపారు. శుక్రవారం నాడిక్కడ తొమ్మిదో ఎడిషన్ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో గుజరాత్‌లో రూ.50,000 కోట్ల పెట్టుబడులు పెట్టామని, వచ్చే ఐదేళ్ల కాలంలో రూ.55,000 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఖావ్డా వద్ద రూ.30,000 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద సోలార్ పార్క్‌ను నెలకొల్పటంతో పాటు ముంద్రా వద్ద 1 గిగావాట్ డేటా సెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే లఖ్‌పథ్ వద్ద ఏటా 10 లక్షల టన్నుల సామర్థ్యంగల కాపర్ స్మెల్టింగ్ యూనిట్, రిఫైనింగ్ యూనిట్ సహా సిమెంట్, క్లింకర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పనున్నట్లు అదానీ వెల్లడించారు. వీటితో పాటు సమీకృత లిథియం బ్యాటరీ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్, ఫోటో వోల్టాయిక్ ఉత్పత్తి కేంద్రం విస్తరణ వంటి వాటిని చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మొత్తం ప్రాజెక్టులపై రూ.55,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టవచ్చని భావిస్తున్నట్లు అదానీ తెలిపారు. ప్రతిపాదిత పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50 వేలకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కాగా అదానీ గ్రూప్ నిర్వహణలోని ముంద్రా పోర్ట్ వద్ద బీఏఎస్ఎఫ్ భాగస్వామ్యంతో రూ.16,000 కోట్ల పెట్టుబడితో పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అదానీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

తొలి రోజు రూ.56 వేల కోట్ల ఒప్పందాలు

వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ తొలి రోజున రూ.56,000 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించి 130 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదిరాయి. అందులో చాలా వరకు ఒప్పందాలు నౌకాశ్రయాలు, రవాణా రంగాలకు సంబంధించినవే. గుజరాత్‌లోని ధోలేరాలో ఓ స్టీల్ ప్లాంట్ తోపాటు కారు బ్యాటరీల తయారీ ప్లాంట్ ఏర్పాటు కోసమని రూ.21,000కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు చైనాకు చెందిన సిసిన్హాన్ గ్రూపు ప్రకటించింది.

రిలయన్స్..

రూ.3 లక్షల కోట్లు



వచ్చే పదేళ్ల కాలంలో గుజరాత్‌లో వివిధ ప్రాజెక్టుల్లో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ ప్రకటించారు. ఇంధనం నుంచి పెట్రోకెమికల్, కొత్త టెక్నాలజీలు, డిజిటల్ వ్యాపార రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. తొమ్మిదో వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిలయన్స్‌కు గుజరాత్ జన్మభూమి మాత్రమే కాదని కర్మభూమి అని అన్నారు. గుజరాత్‌లో ఎప్పటికీ పెట్టుబడులు పెడుతూనే ఉంటామని, అంతేకాకుండా ఇది తమకు మొదటి చాయిస్ అని ఆయన పేర్కొన్నారు.

5జీకి జియో నెట్‌వర్క్ రెడీ..

రిలయన్స్ జియో నెట్‌వర్క్.. 5జీ సేవలకు సిద్ధంగా ఉందని ముకేశ్ అంబానీ ప్రకటించారు. 2016లో జియో కార్యకలాపాలను ప్రారంభించినపుడు 5 జీ సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించామని, ప్రస్తుతం ఈ సేవలను అందించేందుకు జియో సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే ఎప్పటికల్లా 5జీ సర్వీసులను ప్రారంభిస్తారనేది మాత్రం ఆయన వెల్లడించలేదు.

అమెజాన్‌కు దీటుగా ఈ-కామర్స్ విభాగంలోకి..

అమెజాన్, వాల్‌మార్ట్ ఇంక్. ఫ్లిప్‌కార్ట్‌లకు దీటుగా ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకువచ్చేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ రెడీ అవుతోందని ముకేశ్ అంబానీ వెల్లడించారు. చిరు వ్యాపారులు, దుకాణదారుల కోసం త్వరలోనే కొత్త ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ను రిలయన్స్ జియో సహా రిటైల్ డివిజన్ విడుదల చేయనున్నాయని చెప్పారు.

డేటా వలసపై చర్యలు తీసుకోండి..

భారతీయులకు చెందిన డేటాను అంతర్జాతీయ సంస్థలు తీసుకువెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని ముకేశ్ అంబానీ కోరారు. మన డేటాపై మనకే హక్కులు ఉండేలా చూడాలని, మన డేటాను ఇతరులకు అప్పగించటం ఏ మాత్రం మంచిదికాదని ఆయన అన్నారు.

అమరావతిలో మరో 7 ఫైవ్‌స్టార్ హోటళ్లు

- వెంకటపాలెంలో రూ.448 కోట్లతో ఐటీ పార్కు
- సీఆర్‌డీఏ అధికారుల సమీక్షలో చంద్రబాబు

అమరావతి (ఆంధ్రజ్యోతి): ఎన్ని హోటళ్ల గదులొస్తే రాజధానిలో అంత త్వరగా ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విమానయాన సేవలు, కళాశాలలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లే కొత్త నగరాల భవితవ్యాన్ని నిర్దేశించే వనరులన్నారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో 7 ప్రముఖ ఫైవ్‌స్టార్ హోటళ్లకు భూకేటాయింపు ధృవీకరణ లేఖలు అందించారు. జీవీ ఎస్టేట్ అండ్ హోటల్స్ (వివెంటా), ఓంశ్రీ భావనసాయి ఎల్ఎల్‌పీ (వెస్టిన్), సదరన్ ట్రావెల్స్ (మారియెట్), కాంధారి హోటల్స్ (ఫార్చ్యూన్), అంబికా అగరబత్తీస్ అరోమా (రెజెంటా ఇన్), స్పెండర్ ల్యాండ్ బేస్ (జింజర్), స్వాగత్ మోటార్స్ (కీస్ సెలెక్ట్) ఇందులో ఉన్నాయి. దీంతో రాజధానిలో నిర్మాణమయ్యే హోటళ్ల సంఖ్య 16కు చేరింది. రాజధానిలో కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థ (డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్)ను గ్యాస్, వాటర్, విద్యుత్, రోడ్, ఫైబర్‌గ్రిడ్ తరహాలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ఏర్పాటు అంశంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఒక ఉన్నతస్థాయి బృందం కొద్దిరోజుల కిందట ఇక్కడికి వచ్చి పరిశీలించి వెళ్లిందని సీఆర్‌డీఏ కమిషనర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఉన్న దుబాయ్ మెట్రోలోను, అబుదాబిలోని ఎతిహాద్ టవర్స్‌లోనూ ఈ వ్యవస్థను ఇప్పటికే వీరు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. 40 వేల టన్నుల సామర్థ్యంతో అమరావతిలో ఏర్పాటు చేస్తున్న డీసీఎస్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థగా నిలుస్తుందని చెప్పారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఇక్కడికి వస్తున్నారని మంత్రి నారాయణ ముఖ్యమంత్రికి తెలిపారు.

1.4 లక్షల చదరపు అడుగుల్లో ఐటీ పార్కు...

రాజధాని గ్రామమైన వెంకటపాలెం సమీపంలో రూ.448 కోట్లతో ఐటీ పార్కు నిర్మాణాన్ని చేపట్టాలన్న ప్రతిపాదనకు ఈ సమావేశం ఆమోదం తెలిపింది. మొత్తం 1,41,000 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో చేపట్టే ఐటీ పార్కులో 10 లక్షల చదరపు అడుగుల వరకు ఆఫీసు స్పేస్ అందుబాటులోకి వస్తుంది. ఇందులో సగ భాగం వాణిజ్యపరమైన కేటాయింపులకు పోను, మిగిలిన సగభాగాన్ని దిగ్గజ సంస్థల కోసం అందుబాటులో ఉంచుతామని సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్ ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ కోసం ఫోస్టర్ ప్లస్ పార్టనర్స్ ఇచ్చిన మాస్టర్‌ప్లాన్‌కు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. హ్యాపీనెస్ట్ సిరీస్‌లో భాగంగా రెండో ప్రాజెక్టు చేపట్టాలన్న ప్రతిపాదనపై సమావేశం ఆమోదం తెలిపింది. ఐనవోలు దగ్గర మొత్తం 1704 ప్లాట్లు, 12 బ్లాకులుగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. రాజధానిలో 150 ఎకరాల్లో నిర్మాణ రంగ నగర నిర్మాణాన్ని చేపట్టేందుకు సమావేశంలో ప్రాథమిక అనుమతి లభించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, సీఆర్‌డీఏ ముఖ్యకార్యదర్శి అజయ్ జైన్, ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి పాల్గొన్నారు.

మార్కెట్లోకి జీసీసీ మిరియాలు



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మార్కెట్లోకి కొత్త ఉత్పత్తులను తీసుకురావడానికి రంగం సిద్ధం చేసింది. విశాఖ ఏజెన్సీలోని కాఫీ తోటల్లో అంతర పంటగా గిరిజనులు పండిస్తున్న మిరియాలను సేకరించి 'గిరి గోల్డ్ బ్లాక్ పెప్పర్' పేరుతో మార్కెట్లోకి తీసుకువస్తోంది. ఇప్పటి వరకు ప్రైవేట్ వ్యాపారులు మిరియాలను కొనుగోలు చేసి విక్రయించేవారు. దళారుల కారణంగా గిరిజనులకు గిట్టుబాటు ధర లభించకపోవటంతో జీసీసీ వాటికి బ్రాండింగ్ కల్పించి మార్కెట్ చేసేందుకు ముందుకు వచ్చిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు తెలిపారు. మిరియాలతో పాటు ఏజెన్సీలో విరివిగా పండే యారో రూట్ (ఒక రకమైన చిన్న దుంపలు)తో పౌడరు చేసి విక్రయించనున్నారు. దీనిని చిన్నపిల్లలకు పౌష్టికాహారంగా ఉపయోగిస్తారు. ఇందులో పొటాషియం, ఐరన్, విటమిన్-బి పుష్కలంగా ఉంటాయి. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి, డయేరియా తగ్గడానికి వినియోగిస్తారు. ఔషధంలా పనిచేసే ఈ పౌడర్‌కు డిమాండ్ ఉన్నందున ఈ నెల 26న మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు బాబూరావు నాయుడు తెలిపారు.

90,000 ఉద్యోగాలు కోల్పోయాం

జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించండి.. ఎంఆర్‌ఓ పరిశ్రమ వినతి

ముంబై: సమతూకం లేని పన్ను విధానాల కారణంగా 90,000 ప్రత్యక్ష ఉద్యోగాలను విదేశాలకు కోల్పోవాల్సి వచ్చినట్టు దేశీయ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మార్కెట్లలో శ్రీలంక, సింగపూర్, థాయ్‌లాండ్, ఫ్రాన్స్, జర్మనీ వంటివి ఉన్నట్టు పేర్కొంది. విమానాల ఎంఆర్‌ఓ సర్వీసులపై ప్రస్తుతం 18 శాతం జీఎస్‌టీని విధిస్తున్నారని, దీన్ని 5 శాతానికి తగ్గించాలని పరిశ్రమ డిమాండ్ చేస్తోంది. పరిశ్రమను దెబ్బతీసే విధంగా ఉన్న విపరీత విధానాలను సరిదిద్దకపోతే పరిశ్రమ మూతపడే ప్రమా దం ఉందని హెచ్చరించింది. ఎంఆర్‌ఓ అవసరాల్లో 90 శాతం విదేశాల ద్వారానే తీరుతున్నాయని, ఫలితంగా ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తున్నట్టు తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్‌టీ రేటును 5 శాతానికి తగ్గించాలని ఏవియేషన్ మంత్రిత్వ శాఖను కోరుతున్నట్టు ఎంఆర్‌ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ భరత్ మల్కాని తెలిపారు. ఎంఆర్‌ఓ సర్వీసులపై కస్టమ్స్ సుంకాన్ని 18 శాతం వసూలు చేయాలని అన్నారు. సమప్రాధాన్యం ఇస్తేనే దేశీయంగా పరిశ్రమ నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకుందన్నారు. ఎంఆర్‌ఓ సర్వీసులపై భారత్‌లో 18 శాతం జీఎస్‌టీ ఉంటే.. సింగపూర్, మలేషియాలో కేవలం 7 శాతమే పన్ను ఉందని, శ్రీలంకలో అసలు పన్ను వసూలు చేయడం లేదని చెప్పారు. ఎయిర్‌ఫ్రేమ్ సర్వీసులకు సంబంధించి దేశీయ ఎంఆర్‌ఓ పరిశ్రమ వద్ద తగినంత సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఎంఆర్‌ఓ వ్యయం సుమారు రూ.31,500 కోట్లు ఉండగా.. ఎయిర్‌ఫ్రేమ్ ఎంఆర్‌ఓ వ్యయం 27 శాతం (రూ.9,450 కోట్లు) ఉందని చెప్పారు.



బీఎండబ్ల్యూ మోటరాడ్ నుంచి

రెండు బైకులు

న్యూఢిల్లీ: ప్రీమియం మోటార్‌సైకిళ్ల కంపెనీ బీఎండబ్ల్యూ మోటరాడ్ దేశీయ మార్కెట్లోకి రెండు కొత్త బైక్ మోడళ్లను విడుదల చేసింది. బీఎండబ్ల్యూ ఆర్ 1250 జీఎస్, బీఎండబ్ల్యూ ఆర్ 1250 జీఎస్ అడ్వెంచర్ పేర్లతో తెచ్చిన ఈ మోడళ్లలో ఆర్ 1250 జీఎస్ స్టాండర్డ్ ధర రూ.16.85 లక్షలు, ఆర్ 1250 జీఎస్ ప్రో ధర రూ.20.05 లక్షలు, బీఎండబ్ల్యూ ఆర్ 1250 జీఎస్ అడ్వెంచర్ స్టాండర్డ్ ధర రూ.18.25 లక్షలు, అడ్వెంచర్ ప్రో ధర రూ.21.95 లక్షలుగా ఉంది. టూ సిలిండర్ ఇన్‌లైన్ 1,254 సీసీ ఇంజన్ కలిగిన ఈ బైక్స్ 136 హెచ్‌పీ పవర్‌ను వెలువరిస్తాయి. గత ఏడాది అత్యధికంగా అమ్మకాలను నమోదు చేసుకున్న ఐదు మోడళ్లలో భారత్‌లో తయారు చేసిన జీ 310, జీ 310 జీఎస్ ఉన్నట్టు కంపెనీ తెలిపింది. 2017 సంవత్సరంలో భారత్‌లో వీటి ఉత్పత్తిని కంపెనీ ప్రారంభించింది. 2018 చివరి వరకు ప్రపంచవ్యాప్తంగా ఈ రెండు మోడళ్ల అమ్మకాలు 24,363 యూనిట్లుగా ఉన్నాయి. గత ఏడాదిలో దేశీయంగా మొత్తం 2,187 మోటార్‌సైకిళ్లను కంపెనీ విక్రయించింది. ఇదేకాలంలో ప్రపంచవ్యాప్తంగా 1,65,566 బైకులను అమ్మింది.



ఆంధ్రజ్యోతి

కృషి అగ్రి బిజినెస్

11 krushi@andhrajyothy.com

విజయవాడ • శనివారం 19 జనవరి 2019



రసాయనాలు ఉపయోగించకుండా ఎకరాకు 5 వేల ఖర్చుతో దేశవాళీ వరి సాగు చేస్తున్నారు గుంటూరు జిల్లా అత్తోటకు చెందిన బాపన్న. గ్రాఫిక్ డిజైనర్ ఉద్యోగానికి స్వస్తిచెప్పి, రసాయనరహిత సేద్యం ద్వారా సమాజానికి ఆరోగ్యప్రదమైన ఆహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్న ఆయన 110 రకాల దేశీ విత్తనాలు పండిస్తున్నారు. వరి విత్తనాలను రైతులకు ఉచితంగా కూడా అందిస్తున్న ఆ ఆదర్శరైతు ప్రస్థానం.

110 రకాల దేశీ వరి సిరులు

ఎకరా సాగుకు రూ. 5వేలే ఖర్చు.. ఉచితంగా దేశీ విత్తనాల పంపిణీ

విత్తనం నాటిన దగ్గర నుంచి కోత కోసే వరకు రసాయనాలే, కృత్రిమ ఎరువులే. దశాబ్దాలుగా రసాయనాలు వాడడంతో నిర్వీర్యం మారిన పొలంలో పండించిన ఆహార పదార్థాలను తింటే ఆరోగ్యం ఏమవుతుంది? భావితరాలకు మనం ఎలాంటి ఆహార భద్రత ఇస్తున్నాం? అనే ప్రశ్నలు ప్రస్తుత వ్యవసాయరంగాన్ని కుదిపివేస్తున్నాయి. మన పూర్వీకులు 100 సంవత్సరాలు పైబడి జీవించే వారు. ప్రస్తుతం 60 ఏళ్లకు ముందు నుంచే అనారోగ్యాలు వెంటాడుతున్నాయి. ఎందుకు ఇలా జరుగుతోందని ఆలోచించాడు ఓ యువకుడు. గ్రాఫిక్ డిజైనింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన బాపన్న హైదరాబాద్‌లో నెలకు 50 వేల జీతంతో ఉద్యోగంలో చేరారు. నా జీతం, నా జీవితం అనుకుని సరిపెట్టుకుంటే అందరి లాగే ఆయనదీ యాంత్రిక జీవితం అయ్యేదేమో! గ్రాఫిక్స్‌తో అద్భుతాలు సృష్టించే శక్తి వున్న బాపన్న దృష్టి పాలేకర్ చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై పడింది. మనం తినే ఆహారం విషతుల్యమని, భావితరాలకు అనారోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలుసుకున్న ఆయన ప్రకృతి సహజమైన వ్యవసాయం దిశగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఉద్యోగం వదిలేసి స్వగ్రామం అత్తోట వచ్చేశారు. తనకున్న నాలుగు ఎకరాలలో దేశవాళీ విత్తనాల సాగుకు 2016లో తొలి అడుగు వేశారు. లాభసాటి కాదని, అసలు ఆ విధానమే సరికాదని వాదించిన వారిలో ఒక్కొక్కరు అతని అడుగులో అడుగు వేస్తూ వస్తున్నారు. రూ. 5వేలతో ఎకరా వరిని సాగుచేయవచ్చని నిరూపించటంతో ఇప్పుడు ఆ గ్రామం దేశవాళీ విత్తనాలతో ప్రకృతి సాగుకు నిలయంగా మారింది. విత్తన వృద్ధి కోసం ఏ లాభం ఆశించకుండా ఉచితంగా విత్తనాలు పంపిణీచేస్తూ భవిష్యత్ తరాల కోసం విత్తన నిధినే సిద్ధం చేస్తున్నారు గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన ఎర్రు బాపన్న.



రాజ్ స్ఫూర్తితో విత్తన బ్యాంక్

కేవలం ప్రకృతి వ్యవసాయంతో సాగు ఒక్కటే రానున్న రోజుల్లో ఎదురయ్యే ముప్పునకు పరిష్కారం కాదని, మన ప్రాంతాల్లో మన పూర్వీకులు పండించిన ధాన్యాన్ని పండించగలిగితేనే భూమి ఆరోగ్యంతోపాటు మనిషి ఆరోగ్యం మెరుగవుతుందని 'భారత్ భీజ్ స్వరాజ్‌మంచ్' సంస్థ ప్రతినిధి శివప్రసాద్‌రాజ్ ద్వారా తెలుసుకున్నారు. అటు పాలేకర్ ప్రకృతి వ్యవసాయం, ఇటు శివప్రసాద్‌రాజ్ దేశవాళీ విత్తనాల వృద్ధి ఆలోచనలను జతకలిపి 2016లో తన స్వగ్రామం అత్తోటలోని నాలుగెకరాల సొంత క్షేత్రంలో సాగు చేపట్టారు. శివప్రసాద్ రాజ్ దగ్గర దేశవాళీ విత్తనాలు తీసుకొచ్చి మొదట ఒక్కోటి పది నుంచి 25 సెంట్ల విస్తీర్ణంలో సాగుచేస్తూ వచ్చారు. పండించిన పంట నుంచి వచ్చిన విత్తనాలను స్వయంగా తయారు చేసుకుంటూ సాగు పెంచుకుంటూ వచ్చారు. ప్రస్తుతం వచ్చిన విత్తనాలను స్వగ్రామంలోని మరికొందరు రైతులకు అందించారు. ప్రస్తుతం బాపన్న తోపాటు మరో 15 మంది రైతులు ఆయన బాటలోనే పయనిస్తున్నారు. వీరు కూడా తాము పండించిన పంటలో కొంత తాము తినేందుకు ఉపయోగిస్తూ చాలావరకు సాగుపై ఆసక్తితో వచ్చిన రైతులకు ఒక్కొక్కరికి అరకిలో చొప్పున విత్తనాలను ఉచితంగా అందిస్తున్నారు. అయితే దేశవాళి రకాలు అంతరించిపోకుండా కాపాడేందుకు విత్తన బ్యాంక్ ఉండాలని ఆలోచించారు బాపన్న. రానున్న రోజుల్లో విత్తన కంపెనీల గుత్తాధిపత్యంతో రసాయనకర విత్తనాలను తీసుకునే కంటే మేలుజాతి దేశవాళీ విత్తనాలను మనమే దాచుకుంటే మేలని 'మన ఊరు - మన విత్తనం' నినాదంతో విత్తన బ్యాంక్‌ను కూడా సిద్ధం చేస్తున్నారు.

మనం ప్రస్తుతం పండిస్తున్న వరి వంగడాలను తెగుళ్లు, కీటకాల ముప్పు వంటివాటి కారణాలతో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ సృష్టించుకుంటున్నాం. అధిక దిగుబడుల కోసం హైబ్రీడ్ విత్తనాలను ఆశ్రయిస్తున్నాం. అటు చేనుకు, ఇటు ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే మన దేశవాళి రకాలు ఏకంగా 110 వరకు ఉన్నాయంటే నమ్ముతారా! ఇది నిజమేనంటున్నారు బాపన్న. శివప్రసాద్‌రాజ్ ద్వారా విత్తనాలను సంపాదించిన ఆయన మొదట 58 రకాలను ప్రయోగాత్మకంగా పండించి, ప్రస్తుతం మిగిలిన రైతుల సహకారంతో మొత్తం 110 రకాలను పండిస్తున్నారు. వీటన్నిటిలో ఒక్కోదానిలో ఒక్కో ఔషధ గుణం ఉందని, ప్రస్తుతం వస్తున్న బి.పి, షుగర్, కేన్సర్ వంటి రోగాలకు ఇవి ఔషధాలుగా కూడా ఉపయోగపడుతున్నాయంటున్నారు పండించిన రైతులు. రత్నశోళి, సిద్దసన్నం, హెచ్.ఎం.టి, చింతలూరి సన్నం, పులాకర్, బాసుమతి, ఢిల్లీ బాసుమతి, కాలాబట్టి, నల్ల బియ్యం, సముద్ర లహరి, తులసిబాసో వంటి అనేక రకాలు పండించడం విశేషం.

- ఆంధ్రజ్యోతి, తెనాలి



మందుల స్థానంలో జీవామృతం

రసాయన వ్యవసాయ విధానంలో ఎకరా వరి సాగుకు రూ. 18వేల నుంచి రూ. 25వేల వరకు ఖర్చుచేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి రకాలు పండించటానికి ఎకరాకు కేవలం రూ. 5వేల లోపే ఖర్చవుతుంది. జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్యతోనే సాగు పూర్తవుతుంది. ఈ ఏడాది దోమ, ఇతర కీటకాలకు మిగిలిన రైతులు చల్లినట్టు కనీసం పైపూతగా మందు కూడా చల్లలేదు. అయినా మొక్కకు 40 వరకు పిలకలు వస్తే, ఒక్కో కంకికి 350 నుంచి 370 వరకు గింజలు ఉన్నాయి. భవిష్యత్తులో కూడా దేశీ వంగడాల సాగుతో రైతులకు ప్రకృతి సేద్య స్ఫూర్తిగా నిలవాలన్నది నా సంకల్పం.

- ఎర్రు బాపన్న, రైతు, అత్తోట



లండన్ నుంచి ప్రకృతి సేద్యంలోకి..

ఆధునిక పద్ధతులతో కూరగాయల సాగు విదేశాలకు ఎగుమతి

విదేశాల్లో కొలువు కోసం కలలు కంటూ అవకాశం వస్తే రెక్కలు కట్టుకుని ఎగిరిపోయేవారే ఈ రోజుల్లో అధికం. అలాంటిది లండన్‌లో ఉద్యోగాన్ని వదిలి స్వదేశంలోని స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్నారు విశాఖ యువకుడు శివకుమార్ రాజు. ప్రకృతి పద్ధతిలో నాణ్యమైన కూరగాయలు పండిస్తూ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారాయన.

విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బిళ్లలవలసకు చెందిన శివకుమార్‌రాజు విశాఖలో ఎంబీయే చేసి, కంప్యూటర్ విద్యను అభ్యసించి బెంగళూరులో అమెరికా అనుబంధ కంపెనీలో ఉద్యోగంలో చేరారు. అక్కడ విశేషంగా రాణించడంతో 2003 డిసెంబర్‌లో అమెరికాలో ఉద్యోగం సంపాదించారు. రెండేళ్ల ఉద్యోగం చేశాక బ్రిటన్‌లో ఉద్యోగం చేశారు. చిన్నప్పటి నుంచి రాజుకు వ్యవసాయం చేయడమంటే మక్కువ. దీంతో 2015లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తిరిగి స్వదేశానికి వచ్చి విశాఖలో స్థిరపడ్డారు. గరివిడి మండలంలోని కుమరాం గ్రామ పంచాయతీ పరిధిలో తమ సమీప బంధువుకు చెందిన 32 ఎకరాలను లీజుకు తీసుకున్నారు. ఆనప, బీర, కాకరకాయ, బెండకాయలు, మిర్చి, ములక్కాడలు, బెంగళూరు మిర్చి, కీరదోశ, తర్బూజ, కర్బూజ తదితర కూరగాయలు, పండ్లు పంటలను రసాయనాలు వాడకుండా గెత్తం, ఆముదం, కానుగ, వేపపిండి వంటి సంప్రదాయ వనరులను ఉపయోగించి పండిస్తున్నారు. కూరగాయలను వైజాగ్‌లోని స్పెన్సర్స్ మాల్స్ వంటి వాటికి, విజయనగరంలోని మార్కెట్లకు విక్రయిస్తున్నారు. దుబాయ్, సింగపూర్, యూరప్ వంటి దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో పాలీహౌస్ సేద్యం తక్కువ. తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో తన క్షేత్రంలో పాలీహౌస్ ఏర్పాటుచేసుకున్నారు. ఇందులో నియంత్రిత వాతావరణ పరిస్థితులుంటాయి. తక్కువ నీటిని ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చు. అన్ని కాలాల్లో పంటలు సాగు చేయవచ్చు. ఇన్ని ప్రయోజనాలున్న పాలీ హౌస్ ద్వారా ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారీయన. మిగిలినవారి కంటే మూడు రెట్లు అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ రైతు.

- ఆంధ్రజ్యోతి, విజయనగరం, గరివిడి



టెక్నాలజీతో లాభాలు

టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చేస్తే అధిక లాభాలు గడించవచ్చు. వినూత్న సాగు విధానాల గురించి ప్రభుత్వ యంత్రాంగం మాకు అవగాహన కల్పిస్తున్నది. మొదట్లో కాస్త ఇబ్బంది పడినా గత రెండేళ్లుగా లాభాల బాటలో నడుస్తున్నాను.

- బుద్ధరాజు శివకుమార్‌రాజు, రైతు

సలహా

మొక్కజొన్న విత్తడానికి అనువైన కాలం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగం వివిధ పంటలకు ఏవిధమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలో సూచిస్తున్నారు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు.



తొలకరి వరి కోసిన తరువాత పొలంలో దుక్కి దున్నకుండానే పదును చూసుకుని మొక్కజొన్న విత్తనాలను నేరుగా విత్తుకునే విధానమే జీరోటిల్లేజ్. కోస్తా జిల్లాల్లో జనవరి వరకు మొక్కజొన్నను విత్తుకోవచ్చు. మొక్కజొన్న విత్తనం మొలకెత్తడానికి అనువైన తేమ నేలలో ఉండేటట్లు వరికి ఆఖరి తడి ఇవ్వాలి. వరి మాగాణుల్లో నేలను దున్నడం ఉండదు. కాబట్టి కలుపు ఎక్కువగా ఉంటుంది. నివారణకు ఎకరాకు 1 కిలో అట్రాజిన్ 50% కలుపు మందును పిచికారీ చేయాలి. ఇతర యాజమాన్య పద్ధతులు రబీ మొక్కజొన్న పంటకు ఆచరించినట్లుగానే వరి మాగాణుల్లో సాగు చేయబడే పంటకు కూడా పాటించాలి. వరి దుబ్బులు చిగురు వేసే అవకాశం ఉంది. కాబట్టి వీటి నివారణకు పారక్వాట్ 1 లీ. మందును ఎకరానికి పిచికారీ చేయాలి.

వేరుశనగ : వేరుశనగ పంటకు రసం పీల్చు పురుగులు, మొదలుకుళ్లు తెగులు ఆశిస్తోంది. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ, హెక్సాకొనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకుముడత నివారణకు క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. ఎకరాకు 4 లింగాకర్షక ఎరలను అమర్చాలి. లద్దెపురుగును గమనిస్తే తొలి దశలో ఉన్న పురుగులను 5% వేపగింజల కషాయం పిచికారీ చేసి నివారించవచ్చు. తరువాత దశలలో గొంగళి పురుగులను థయోడికార్బ్ 1 గ్రా. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ. లేదా క్లోరోఫినాఫిర్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసి నివారించుకోవచ్చు.

రైతులు మరిన్ని సలహాల కోసం ఉచిత కాల్ సెంటర్ నెంబరు 1800-425-0430కు ఫోన్ చేయవచ్చు.

రాష్ట్రంలో పది జిల్లాల్లో పండుతున్న అరటికాయలను విదేశాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో 460 బ్రాంచిలతో విదేశీ ఎగుమతుల వ్యాపారం చేస్తున్న దేశాయ్ ఫ్రూట్స్, వెజిటబుల్స్ గ్రూప్ ప్రతినిధులతో ఉద్యానవన శాఖ అధికారులు ఈ మేరకు చర్చించారు. ఎగుమతులు పెరిగితే రైతులకు మంచి ధరలు వస్తాయని, దళారీల బెడద తొలగుతుందని భావిస్తున్నారు.

పది జిల్లాల్లో 70వేల మెట్రిక్ టన్నుల దిగుబడి

50 శాతం ఎగుమతులకు ప్రణాళికలు

అనంతపురంలో ప్రత్యేక ప్యాకింగ్ యూనిట్

విదేశాలకు ఆంధ్రా అరటి

కొత్తకళ



రాష్ట్రంలో ప్రస్తుతం పది జిల్లాల్లో 90వేల హెక్టార్లలో పది రకాల అరటికాయలు పండుతున్నాయి, ఏటా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల పంట వస్తోంది. 35వేల మెట్రిక్ టన్నులు రాష్ట్ర అవసరాలకు సరిపోతుంది. మిగిలిన పంట ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అనంతపురం, కడప జిల్లాల నుంచి ఏటా 400 మెట్రిక్ టన్నుల అరటిని ఇతర దేశాలకు దేశాయ్‌గ్రూప్ ద్వారానే ఎగుమతులు చేస్తున్నది. వ్యవసాయోత్పత్తులు, పండ్లు, ఇతర ఆహారోత్పత్తుల ఎగుమతులు పెరిగితే రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయి. గతంలో టిష్యూకల్చర్ అరటికాయలు కిలో రూ.4 నుంచి రూ. 6 చొప్పున అమ్మారు. దేశాయ్ గ్రూప్ రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుని ఎగుమతులు ప్రారంభించిన తరువాత కిలో టిష్యూకల్చర్ అరటి కాయలకు రూ.13 నుంచి రూ.14 చొప్పున ధర పలుకుతోంది. మన రాష్ట్రం నుంచి కర్నాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాలకు అరటిని ఎగుమతి చేస్తున్నారు. రాష్ట్రంలో పండే హైబ్రిడ్ రకాలైన టిష్యూకల్చర్ (జి-9) రకం మాత్రమే ప్రస్తుతం దేశాయ్ గ్రూప్ ఎగుమతులు చేస్తోంది. పది జిల్లాలో 9 నాటు రకాల అరటి పండుతోంది. నాటురకాల అరటిని ఎగుమతి చేయడానికి ఈ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చింది. ఈ సంస్థ అంతర్జాతీయ మార్కెట్లో వివిధ దేశాల్లో అమలుచేస్తున్న సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఏపి రైతుల్లో అవగాహన పెంచుతోంది. రైతుల నుంచి ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలు దళారుల ద్వారా కొనుగోలు చేసి వినియోగదారులకు అమ్ముతున్నారు. ఈ సంస్థలు కూలింగ్ చాంబర్‌లను ఏర్పాటుచేసుకుని కాయలు ఎక్కువకాలం నిల్వ ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. అదే తరహాలో దేశాయ్ గ్రూప్ అరటి పండే ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీలు, కూలింగ్ చాంబర్లు, ఇంటిగ్రేటెడ్ ప్యాకర్స్‌ను స్థాపిస్తాయి. ప్రస్తుతం ఈ సంస్థ అనంతపురం జిల్లాలోని నార్పల, కొడవకల్లులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అరటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉద్యానపంటల సాగు విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాలను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా అరటి ఉత్పత్తిలో ఏపి మొదటి స్థానంలో ఉంది. ఇప్పటివరకు హైదరాబాద్ విమానాశ్రయం ద్వారా ఏపిలోని వ్యవసాయ, ఆహారోత్పత్తులను ఎగుమతులు చేస్తున్నారు. ప్రస్తుతం దేశాయ్ గ్రూప్ బెంగుళూరు, హైదరాబాద్ నుంచి అరటి ఎగుమతులను చేస్తోంది. తాజాగా నవ్యాంధ్రలోని విశాఖ, గన్నవరం విమానాశ్రయాల నుంచి కూరగాయలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో అరటి ఎగుమతులతో రైతులకు సిరులు పండించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది.

- ఆంధ్రజ్యోతి, గుంటూరు



అరటికాయలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, దేశాయ్ గ్రూప్ ప్రతినిధులు

రాష్ట్రంలో అరటి పండే జిల్లాలు...

తూర్పు గోదావరి, నెల్లూరు, పశ్చిమ గోదావరి, విజయనగరం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, కడప, చిత్తూరు.

రాష్ట్రంలో పండే అరటి రకాలు ...

నాటు రకం : తెల్ల చెక్కెరకేళీ, ఎర్ర చెక్కెరకేళీ, కర్పూర కేళి, సుగంధాలు, బూడిద అమృతపాణి, అమృతపాణి, బొంత అరటి (కూర), రస్తాలి (కడప), ఎర్ర అరటి (అమలాపురం)...

హైబ్రిడ్ రకం : టిష్యూకల్చర్ (గ్రాండ్ 9)



అన్నిరకాల అరటి ఎగుమతి

ప్రపంచంలో మా సంస్థకు 460 శాఖలు ఉన్నాయి. ఏపిలో హైబ్రిడ్ అరటి టిష్యూ కల్చర్‌ను కడప, అనంతపురం నుంచి విదేశాలకు ఎగుమతులు చేస్తున్నాం. రాష్ట్రంలో పండే అన్ని రకాల నాటు అరటిని ఎగుమతి చేస్తాం. పంటలో నాణ్యతను పెంచడానికి రైతుల్లో అవగాహన పెంచుతాం.

- హజర్ పఠాన్, దేశాయ్ గ్రూప్ సిఇవో



ఎఫ్‌పివోలతో ఎగుమతులు

రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్- ఎఫ్‌పివో) ద్వారా ఎగుమతులు చేస్తాం. ఎఫ్‌పివోలలో అవగాహన పెంచుతాం. ఎగుమతులు పెరిగితే పంటలో నాణ్యత పెరుగుతుంది.

- చిరంజీవి చౌదరి, ఉద్యానశాఖ కమిషనర్

మిద్దెతోట

విత్తనాలు నాటే వేళ...

వేసవికి అవసరమైన కూరగాయలను మిద్దెతోటల్లో, పెరట్లో పండించుకునేందుకు నారు లేదా విత్తనాలు నాటుకునేందుకు ఇది సరైన సమయం. మడులు ఎలా సిద్ధం చేసుకోవాలి? నారు లేదా విత్తనాలు ఎలా నాటాలో చెబుతున్నారు ప్రముఖ మిద్దెతోట నిపుణులు తుమ్మేటి రఘోత్తమరెడ్డి.





వేసవికాలంలో కూరగాయలను పండించుకోవడానికి సరైన సమయం ఆరంభమైంది. జనవరి మధ్య నుండి ఫిబ్రవరి మధ్య దాకా కూడా విత్తనాలను విత్తుకోవచ్చు. మనం గతంలోనే మడులను సిద్ధం చేసుకోవడం, నార్లు పోసుకోవడం, విత్తనాలను సమకూర్చుకోవడం గురించి వివరంగా చెప్పుకున్నాం. అలా చేసుకోలేని వారు ఇప్పటికైనా చేసుకోవచ్చు. కుటుంబ అవసరాలకు తగినన్ని మడులను లేదా బెడ్స్‌ను తయారుచేసుకోవాలి. మూడు భాగాల ఎర్రమట్టి, ఒక భాగం చివికిన పశువుల ఎరువు చొప్పున కలుపుకుని మడులను నింపుకోవాలి. పెరటితోటల వారు కూడా అలాగే చేసుకోవాలి. సిద్ధంగా ఉన్న నార్లను ఇప్పటినుండి నాటుకోవాలి. వచ్చేది వేసవికాలం కనుక, టొమాటో, పచ్చిమిర్చి, క్యాలీఫ్లవర్, క్యాబేజీ, క్యారెట్ వంటివి నాటుకోకపోవడం మంచిది. ఒకవేళ నాటుకుంటే మొక్కల మీద నీడపడేలా జాగ్రత్త తీసుకోవాలి. టొమాటో, మిర్చి అయితే మొక్కలు బాగానే పెరుగుతాయి కానీ, ఎండల వేడిమికి పూత నిలవదు. కాపు కాయదు. కనుక టొమాటో, మిర్చి నాటుకోకపోవడం మంచిది. మిగిలిన అన్నిరకాల కూరగాయలను వేసవిలో పండించవచ్చు. అన్ని రకాల పొద జాతులు- అంటే బెండ, వంగ, గోరుచిక్కుడు వంటివి. అన్ని రకాల తీగజాతులు - అంటే సొర, బీర, కాకర, దొండ, దోస వంటివి. చామదుంపలను కూడా నాటుకోవచ్చు. ఆకుకూరలు సరేసరి. వీలైనన్ని ఎక్కువ రకాలను నాటుకుంటే, కొన్ని సరిగా రాకపోయినా మరికొన్ని బాగా వస్తాయి. పొద జాతులైన బెండ, వంగ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, గోరుచిక్కుడు వంటి వాటిని, ఎటుచూసినా పది లేదా పన్నెండు అంగుళాలకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి లేదా విత్తనాలను విత్తుకోవాలి. నారు లేనివారు, ఇప్పుడు నేరుగా కూడా అదే పద్ధతిలో విత్తనాలను నాటుకోవచ్చు. ప్రతి పాదులో రెండు విత్తనాలను నాటుకోవాలి. ఒకటి మొలవకపోయినా, రెండవది మొలుస్తుంది. ఒకవేళ ప్రతీ పాదులో రెండు మొక్కలు మొలిస్తే, వారం దాకా చూసి, రెండింటిలో బలమైన మొక్కను ఉంచి రెండవ మొక్కను తీసేయాలి. ఒకే పాదులో రెండు మొక్కలు ఉంటే వాటి ఎదుగుదల సరిగా ఉండదు. తీగ జాతి విత్తనాలైన బీర, దోస విత్తనాలను పాదుకు నాలుగు విత్తనాలను నాటుకోవాలి. కనీసం మూడు అడుగుల పొడవు, వెడల్పు, ఎనిమిది అంగుళాల లోతు కలిగిన మడులు వాటికి కావాలి. ప్రతీ మడి మధ్యలో ఒక తీగజాతి పాదును నాటుకోవాలి. అన్నిరకాల ఆకుకూరల విత్తనాలను కూడా వేసవి పంటల కోసం విత్తుకోవచ్చు. నార్లను కానీ, విత్తనాలను కానీ సాయంత్రం వేళల్లో నాటాలి. నారు మొక్కలు ఉన్న నేలను ముందు నీటితో తడిపి జాగ్రత్తగా పీకాలి. వేర్లు తెగకూడదు. తిరిగి నాటేటప్పుడు వేర్లు మునిగేలా మట్టిలో నాటాలి. నాటడానికి ముందు, తరువాత నీరు పెట్టాలి. విత్తనాలను మట్టిలో పావు అంగుళం లోతులో నాటాలి. మరీ లోతు ఎక్కువయితే మట్టి బరువుకు సరిగా మొలవవు. పైపైన నాటినా సరిగా మొలవవు. విత్తనాలను నాటాక, మట్టి తడిసేలా నీరు పెట్టాలి. విత్తనాలను లేదా నారును నాటాక నీరు పెట్టి, మళ్లీ రెండు రోజుల తరువాత పలుచగా నీరు పెట్టాలి. తరువాత అవసరాన్ని గమనిస్తూ మూడు, నాలుగు రోజులకో సారి ఒక తడి పలుచగా ఇస్తూ ఉండాలి. మొక్కల పెరుగుదలను అనుసరించి నీరు పెడుతూ ఉండాలి.

ప్రపంచ మాంద్యం

ఇప్పుడిప్పుడే ఉండదు

వస్తే చైనా వల్లే.. స్థిరమైన ప్రభుత్వమే మార్కెట్‌కు కీలకం

» అదే జరిగితే.. నిఫ్టీ 14,000 స్థాయికి

» 'ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహం' నివేదికలో కార్వీ

హైదరాబాద్, ఆంధ్రజ్యోతి బిజినెస్

ఒకవేళ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం సంభవిస్తే.. అది చైనా ఆర్థిక వ్యవస్థ వల్ల జరిగే అవకాశం ఉంది. మాంద్యం అమెరికా ఆర్థిక వ్యవస్థ వల్ల రాకపోవచ్చని కార్వీ స్టాక్ బ్రోకింగ్ సీఈఓ రాజీవ్ సింగ్ అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు తగ్గుతోందని, వ్యాపార విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. మళ్లీ ప్రపంచ మాంద్యం వచ్చినా.. అది 2020 రెండో త్రైమాసికం తర్వాత ఉంటుందని, అప్పటి వరకూ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టుకోవచ్చని తెలిపారు. 2019కి 'పెట్టుబడి వ్యూహం' నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నివేదికలోని అంశాలను వివరించారు.

2019లో దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆశావహ దృక్పథాన్ని వ్యక్తం చేశారు. దేశీయంగా మార్కెట్ దిశను నిర్దేశించే అంశాలను వివరిస్తూ.. రాజకీయ స్థిరత్వంపై ప్రధానంగా మార్కెట్ కదలికలు ఆధారపడి ఉంటాయని, దీంతోపాటు స్థూల స్థిర మూలధన లభ్యత (జీఎఫ్‌సీఎఫ్) వంటి అంశాలు మార్కెట్‌ను ప్రభావితం చేయనున్నాయని తెలిపారు. 2019-20లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 7.4 శాతం ఉండగలదని ఐఎంఎఫ్ అంచనా వేస్తోంది. 2018-19 ద్వితీయార్థంలో వినియోగ ప్రవృత్తి తగ్గింది. వినియోగ ఆధారిత ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఏడాది క్రితంతో పోలిస్తే స్థూల స్థిర మూలధనం 12.5 శాతం పెరిగింది. ఇవి మార్కెట్‌కు సానుకూల అంశాలుగా పని చేయగలవని రాజీవ్ సింగ్ అన్నారు. 2019ని రెండు భాగాలుగా చూడొచ్చని, బ్యాంకులకు మూలధన నిధుల సమకూర్చడం, మధ్యంతర బడ్జెట్‌లో ప్రజాకర్షక చర్యలు, వ్యవసాయ రుణాల రద్దు, జీఎస్‌టీ వసూళ్లు, వడ్డీ రేట్లు మొదలైన వాటిపై మార్కెట్ దృష్టి సారించగలదని వివరించారు. ఎన్నికల తర్వాత స్థిరమైన ప్రభుత్వం ఏర్పడితే నిఫ్టీ 14,000 పాయింట్ల స్థాయికి చేరగలదని.. బలహీనమైన ప్రభుత్వం వస్తే.. 9,000 పాయింట్ల స్థాయికి పడిపోయే వీలుందని సింగ్ అన్నారు. స్థిరమైన ప్రభుత్వం వస్తే ద్రవ్య ఏకీకరణ జరుగుతుందని, ఆర్థిక సంస్కరణలు కొనసాగుతాయని తెలిపారు. రాజకీయ స్థిరత్వం చాలా కీలకమైన అంశమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అమెరికాలో వడ్డీరేట్లు, చైనా, అమెరికాల మధ్య వాణిజ్య యుద్ధ పరిణామాలు తదితరాలు మార్కెట్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరించారు.



ఆ 4 రంగాలు ఆశావహం

వచ్చే రెండేళ్లపాటు పెట్టుబడి ఆధారిత ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగనుంది. మూలధన లభ్యత పెరుగుతున్నందున క్యాపిటల్ గూడ్స్ రంగంలోని కంపెనీల షేర్లు వెలుగులో ఉండేందుకు అవకాశం ఉందని రాజీవ్ సింగ్ చెప్పారు. మొండి బకాయిలు తగ్గుతున్నందున ప్రభుత్వరంగ బ్యాంకుల షేర్లు అనుకూలమేనని, వీటితోపాటు ఔషధ, ఐటీ రంగాల షేర్లను కొనుగోలు చేయొచ్చని అభిప్రాయపడ్డారు.

రెండో రోజూ అదే తీరు

రిలయన్స్‌దే హవా

స్వల్ప లాభంతో ముగిసిన సూచీలు



ముంబై: అంతర్జాతీయ మార్కెట్ సంకేతాలు సానుకూలంగా ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ప్రధానంగా అగ్రశ్రేణి షేర్ల కొనుగోళ్లకే ప్రాధాన్యత ఇవ్వడంతో సూచీలు నామమాత్రపు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలే రానున్న కాలంలో సెంటిమెంట్‌పై ప్రభావం చూపుతాయని, దేశీయ మార్కెట్ నుంచి ఉత్ప్రేరకాలేవీ లేకపోవడం వల్ల సూచీలు ఒక పరిధిలోనే సంచరించవచ్చునని విశ్లేషకులంటున్నారు. రోజంతా మార్కెట్ ఆటుపోట్లు చవిచూసినా చివరికి సెన్సెక్స్ 12.53 పాయింట్ల లాభంతో 36,386.61 పాయింట్ల వద్ద, నిఫ్టీ 1.75 పాయింట్ల లాభంతో 10,906.95 పాయింట్ల వద్ద ముగిశాయి. సూచీలు ఒక పరిధిలోనే కదలాడి స్వల్పలాభంతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. వారం మొత్తం మీద సెన్సెక్స్ 379 పాయింట్లు, నిఫ్టీ 112 పాయింట్లు లాభపడ్డాయి.

నిఫ్టీలో రిలయన్స్ రారాజుగా నిలిచింది. ఒక త్రైమాసికంలో రూ.10 వేల కోట్ల లాభం ఆర్జించి చరిత్ర సృష్టించిన రిలయన్స్ సెన్సెక్స్‌లో లాభపడిన షేర్లలో అగ్రగామిగా ఉంది. బీఎస్‌ఈలో 4.34 శాతం లాభంతో రూ.1,182.95 వద్ద, ఎన్‌ఎస్‌ఈలో 4.53 శాతం లాభంతో రూ.1,185.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ షేరు బీఎస్‌ఈలో 4.89 శాతం పెరిగి రూ.1189.25ని తాకింది. శుక్రవారం ఒక్క రోజులోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.31,208.91 కోట్లు పెరిగి రూ.7,49,829.58 కోట్లకు చేరింది.

● లాభపడిన షేర్లలో కోటక్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఓఎన్‌జీసీ, ఏషియన్ పెయింట్స్, వేదాంత, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ ఉన్నాయి.

రూపాయికి 16 పైసలు నష్టం

ముడిచమురు ధరలు పెరుగుతుండడం, ఎగుమతిదారుల నుంచి డాలర్ డిమాండ్ కారణంగా డాలర్ మారకంలో రూపాయి శుక్రవారం 16 పైసలు నష్టపోయి 71.19 వద్ద ముగిసింది.

కొనుగోలుకు అవకాశం

ఫార్మా షేర్ల పతనం, రూపాయి బలహీనత మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీన పరిచాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధన విభాగం అధిపతి వినోద్ నాయర్ అన్నారు. సమీప భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ పరిణామాలే మార్కెట్‌ను ఒక పరిధిలో ఉంచుతాయని, కాని క్యు3 ఫలితాల్లో కనిపిస్తున్న ఆశావహ ధోరణి కారణంగా మార్కెట్‌లో ఏ మాత్రం కరెక్షన్ ఏర్పడినా కొనుగోలుకు మంచి అవకాశంగా మలచుకోవచ్చని ఆయన సూచించారు.

ఐఐఎఫ్‌ఎల్ రూ.2,000 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: వ్యాపార విస్తరణకు అవసరమైన నిధుల కోసం ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ కంపెనీ రూ.2,000 కోట్లను నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) ద్వారా సమీకరించబోతోంది. ఈ నెల 22న ప్రారంభమయ్యే ఈ ఇష్యూ ఫిబ్రవరి 20న ముగుస్తుంది. ఒక్కో ఎన్‌సీడీ ముఖ విలువ రూ.1,000 ఉంటుందని కంపెనీ సీఈఓ సుమిత్ బాలి చెప్పారు. నిజానికి కంపెనీ రూ.250 కోట్ల నిధుల కోసమే ఈ ఎన్‌సీడీలు జారీ చేస్తోంది. అయితే ఈ ఇష్యూ ఓవర్ సబ్‌స్క్రైబ్ అయితే అందులో రూ.1,750 కోట్లు అట్టిపెట్టుకునే ఆప్షన్‌తో ఈ ఎన్‌సీడీలు జారీ చేస్తోంది. 39, 60, 120 నెలల కాల వ్యవధి ఉండే ఈ ఎన్‌సీడీలపై కంపెనీ 10.35-10.5 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

చల్లారని చమురు సెగ

పారిస్: అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు సెగ కొనసాగుతోంది. పీపా బ్రెంట్ ముడి చమురు ధర శుక్రవారం 61.90 డాలర్లకు చేరింది. గత వారం రోజుల్లోనే బ్రెంట్ చమురు ధర 2.4 శాతం పెరిగింది. గత నెల రోజులగా చూస్తే 15 శాతం పెరిగింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర సెగలు కక్కుతోంది. ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఈ ముడి చమురు ధర, శుక్రవారం పీపా 52.93 డాలర్లకు చేరింది. ఈ చమురు ధర కూడా గత మూడు వారాల్లో 16 శాతం పెరిగింది. ఒపెక్‌తోపాటు రష్యా తదితర ఉత్పత్తి దేశాలు చమురు ఉత్పత్తి మరింత తగ్గించే అవకాశం ఉందన్న వార్తలు ఇందుకు ప్రధానంగా దోహదం చేస్తున్నాయి. సౌదీ అరేబియా ఇప్పటికే రోజువారీ ఉత్పత్తిని కొంత తగ్గించినట్టు పారిస్ కేంద్రంగా పని చేసే అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) తెలిపింది.

ఈసీబీ నిబంధనలతో రీఫైనాన్స్ కట్టడి: ఫిచ్

ముంబై: విదేశీ వాణిజ్య రుణాల(ఈసీబీ) సేకరణను సులభం చేస్తూ ఆర్‌బీఐ జారీ చేసిన నిబంధనలపై అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థ ఫిచ్ అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ కొత్త నిబంధనలు, కంపెనీలకు ఉన్న రీఫైనాన్స్ వెసులుబాటును పరిమితం చేసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే కంపెనీల రీఫైనాన్స్ ఆప్షన్లపై దీని ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని అంచనా వేసింది. అర్హత ఉన్న కంపెనీలు మసాల బాండ్లు/ఫారిన్ కరెన్సీ రుణ ఇష్యూల ద్వారా నిధులు సమీకరించే అవకాశం ఉండడం ఇందుకు కారణమని పేర్కొంది. ఈసీబీ నిబంధనలను హేతుబద్ధం చేసి కంపెనీలు విదేశాల నుంచి తేలిగ్గా నిధుల సమీకరించేందుకు తోడ్పడే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఈసీబీ నిబంధనలు సరళీకృతం చేసింది.

సన్‌ఫార్మాకు మరో షాక్!

» సంస్థ పాలన ప్రమాణాలపై సెబీకి ఫిర్యాదు

» నెల రోజుల్లో ఇది రెండోది

» కుప్పకూలిన సంస్థ షేర్లు

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ఔషధ తయారీ సంస్థ సన్ ఫార్మాలో కార్పొరేట్ పాలన ప్రమాణాలపై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబీ'కి ఓ ప్రజా వేగు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో కంపెనీ షేర్లు కుప్పకూలాయి. శుక్రవారం నాడు బీఎస్‌ఈ ఇంట్రాడే ట్రేడింగ్‌లో షేరు ధర 13 శాతం మేర క్షీణించి దాదాపు ఆరేళ్ల కనిష్ఠ స్థాయి రూ.375.40కి పడిపోయింది. ఆఖరి గంటలో కాస్త కుదురుకొని 8.52 శాతం నష్టంతో రూ.390.75 వద్ద స్థిరపడింది. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులో రూ.8,735.71 కోట్లు పడిపోయి రూ.93,751.44 కోట్లకు జారుకుంది. బీఎస్‌ఈతోపాటు ఎన్‌ఎస్‌ఈలోనూ అత్యధికంగా నష్టపోయిన షేరు సన్ ఫార్మానే. బీఎస్‌ఈలో సంస్థకు చెందిన 66.72 లక్షల షేర్లు ట్రేడవగా.. ఎన్‌ఎస్‌ఈలో 8.29 కోట్ల షేర్లు చేతులు మారాయి. గురువారం కూడా కంపెనీ షేర్లు 5.77 శాతం మేర నష్టపోయాయి.

గడిచిన నెల రోజుల్లో సన్‌ఫార్మాపై నమోదైన రెండో ప్రజా వేగు ఫిర్యాదు ఇది. ఈ విషయంపై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు కంపెనీ నుంచి వివరణ కూడా కోరాయి. ఇందుకు సంస్థ స్పందిస్తూ.. మీడియా కథనంలో పేర్కొన్నట్లుగా తమకైతే ప్రజా వేగు నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపింది. సన్ ఫార్మా, దాని ప్రమోటర్లు దిలీప్ సంఘ్వీ, ఇతరులు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ గత ఏడాది ఓ ప్రజా వేగు సెబీకి ఫిర్యాదు చేశారు.

పనిగట్టుకొని చేస్తున్నారు: సన్ ఫార్మా

వాటాదారులు, సంబంధిత వర్గాల ప్రయోజనాలకు హాని చేకూర్చేలా కొన్ని సంస్థలు, వ్యక్తుల అనుచిత విధానాలను అవలంబిస్తున్నారని సన్ ఫార్మా సెబీకి ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై దర్యాప్తు చేయాలని కోరింది. సంస్థకు వ్యతిరేకంగా సెబీ వద్ద మరో ప్రజా వేగు ఫిర్యాదు నమోదైందన్న వార్తల నేపథ్యంలో సన్‌ఫార్మా ఫిర్యాదు చేసింది. తమ కం పెనీపై మరో ఫిర్యాదు నమోదైందన్న విషయం మీడి యా కథనం ద్వారానే తెలిసిందని సెబీ చీఫ్ అజయ్ త్యాగికి రాసిన లేఖలో సన్ ఫార్మా పేర్కొంది.

ఎస్‌బీఐ లైఫ్ లాభం రూ.264 కోట్లు

న్యూఢిల్లీ: గత ఏడాది అక్టోబరు - డిసెంబర్ కాలానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభం 14.7 శాతం పెరిగి రూ.264.28 కోట్లకు చేరుకుంది. అంతక్రితం సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.230 కోట్లుగా నమోదైంది. గడిచిన మూడు నెలల్లో ఆదాయం రూ.12,156.39 కోట్లకు పెరిగిందని ఆర్థిక ఫలితాల నివేదికలో ఎస్‌బీఐ లైఫ్ వెల్లడించింది. డిసెంబరు చివరినాటికి కంపెనీ నిర్వహణలో ఉన్న ఆస్తుల (ఏయూఎం) విలువ రూ.1,34,150 కోట్లకు ఎగబాకింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), బీఎన్‌పీ పారిబా కార్డిఫ్ ఎస్‌ఏ సంయుక్తంగా 2001లో ఈ సంస్థను ఏర్పాటు చేశాయి.

ఐసీఐసీఐ లాంబార్డ్ లాభం రూ.239 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ రూ.239.14 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (రూ.231.76 కోట్లు)తో పోల్చితే వృద్ధి 3 శాతంగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.2,019.77 కోట్ల నుంచి రూ.2,416 కోట్లకు పెరిగినట్టు కంపెనీ తెలిపింది.

ఇండిగో లెర్న్‌కు రూ.కోటి నిధులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌కు చెందిన ఎడ్యు టెక్ స్టార్టప్ ఇండిగో లెర్న్ డాట్ కామ్‌కు తాజాగా దాదాపు రూ.కోటి నిధులు లభించాయి. ఫాలో ఆన్ నిధుల సమీకరణలో భాగంగా ఏంజిల్ మదుపర్ల నుంచి 1,35,000 డాలర్లు (రూ.93 లక్షలు) సమీకరించినట్లు ఇండిగో వ్యవస్థాపకులు శ్రీరామ్ సోమయాజులు, సత్య రఘు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 2,65,000 డాలర్లను ఇండిగో సమీకరించింది. తాజా నిధుల సమీకరణకు ముందు 2018, ఏప్రిల్‌లో ఏంజిల్ రౌండ్‌లో భాగంగా మదుపర్ల నుంచి నిధులు సమీకరించినట్లు సోమయాజులు చెప్పారు. ఇండిగో సీఏ, సంబంధిత కోర్సులు చేస్తున్న వారికి ఫైనాన్స్, అకౌంటింగ్, ఇతర సబ్జెక్ట్‌లలో ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహించడం, మెటీరియల్ అందించడం చేస్తోంది.

ఎన్‌ఐఐటీ టెక్‌కు రూ.100 కోట్ల లాభం

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం(అక్టోబరు-డిసెంబరు)లో ఎన్‌ఐఐటీ టెక్నాలజీస్ నికర లాభం 32.6 శాతం వృద్ధి చెంది రూ.100.20 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి లాభం రూ.75.6 కోట్లుగా నమోదైంది. అమెరికా, యూరప్ వంటి బడా మార్కెట్ల నుంచి ఐటీ సేవలకు డిమాండ్ సమృద్ధిగా ఉండటం లాభాల పెరుగుదలకు తోడ్పడిందని సంస్థ పేర్కొంది. రెండో త్రైమాసికం(జూలై-సెప్టెంబరు)తో పోలిస్తే మాత్రం నికర లాభం 10 శాతం తగ్గింది. ఇతర ఆదాయం తగ్గుముఖం పట్టడంతోపాటు పన్ను భారం పెరగడం ఇందుకు కారణమైంది. గడిచిన మూడు నెలల్లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 28.5 శాతం పెరిగి రూ.971.70 కోట్లకు చేరుకుంది.

బీఎస్‌ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM .63(.63)5
ADITYA SPIN. 5.71(6.01)384
AGRO TECH FO 606.5(612.3)118
AISHWARYA TE 3.01(3.15)350
ALPHAGEO (I) 474.35(476.95)97
ALU FLUORIDE 118.8(122.4)4556
AMAR RAJA BA 779(781.1)9385
ANDHRA BANK 28.55(28.8)29875
ANDHRA CEMEN 5.74(5.73)3650
ANDHRA PETRO 66.6(68)53727
ANJANI PORTL 130.45(130.1)428
ASTRA MICRO 81.85(83.55)13126
AUROB.PHARMA 770.55(774.3)88946
AVANTEL LTD 228.6(228.3)558
AVANTI FEEDS 375.15(378.65)13529
B.N.RATHI SE 26.25(25.8)2636
BALAJI AMINE 479.95(482.25)1562
BAMBINO AGRO 183.05(188.2)67
BARTRONICSIN 7.18(7.17)3562
BCG 3.06(2.91)99674
BHAGIRA.CHEM 444.35(432.7)12680
BHAGYA INL 35.5(36.5)975
BHARATFIN 958.85(960.15)6854
BNR UDYOG 17.29(16.96)11
CAMBRIDGE 45.95(46.4)199
CAT TECHN. .66(.69)250
CCHHL 7.16(7.4)10510
CCL PRODUCTS 274.55(266.95)1487
CELESTIAL 8(7.95)2922
CIL SECURITS 15.2(15.8)2995
COROM INTER 449.05(454.35)1073
CYBERMATE 2.08(2.09)42390
CYIENT 614.85(627.55)130947
DANLAW TECH. 97(92.7)5567
DECAN CEMENT 396.25(400.45)12
DHAN ROTO SP 29.8(31.35)827
DIAMONPOWER 1.36(1.35)3416
DIVI'S LAB. 1508.85(1504.25)19416
DIVYA.GRANIT 103.8(98.9)5984
DQ ENT 7.5(7.85)4108
DR.REDDY'S 2598.95(2616.8)9698
EMPEE SUGARS 1.48(1.49)300
EVEREST ORG. 117(116)1223
FACOR ALLOYS 1.87(2.02)197977
FIRSTOBJ 10(10.01)880
GATI LTD. 78.55(80.8)47397
GAYATRI PROJ 176.7(180.95)1488
GENNEX LAB 3.57(3.63)47240
GMR INFRASTR 16.25(16.35)891055
GODAVARI DRU 22.5(22.5)414
GOLDSTONE EN 15.35(15.55)15213
GRANULES (I) 87.85(90.05)48844
GVK POWERINF 7.33(7.49)241056
HBL P SYS 28.25(28.75)28949
HERITGFOOD 534.6(531.1)1560
IPAPPM 446.1(449.4)2097
IVRCL LTD 1(1)33526
KAKATIYA CEM 193.3(195.5)1429
KALLAM 18.1(18.2)4725
KAVERI SEED 561.2(570.4)13018
KCP LTD 88.6(89.45)1299
KERNEX MICRO 27(26.7)3871
KNR CONST 213.65(210.7)3581
LOKESH MACH 44.3(45.4)6673
MADHUCON PRJ 6.83(7.05)7682
MOLD-TEK TEC 46.15(48.2)1299
MOSCHIP SEMI 24(24.25)12843
MSR INDIA 10.5(11.05)7906
N C L IND. 128.2(129.55)682
NACLIND 27.25(27.55)6012
NATCO PHARM 685.05(692.65)4320
NCC 87.85(89.55)543854
NEHA INTER. 4(3.98)5656
NETTLINX LTD 50.6(49.7)18952
NEULAND LAB. 514.45(501.75)1003
NIHAR INFO 13.9(13.5)241
NILE LTD. 358.2(368.15)1265
NTL 1.26(1.32)2570
OIL COUNTRY 14.8(15.3)2179
OLECTRA 238(242.05)19568
PADMALAYA TE 2.33(2.38)115
PALRED 40.7(37)1470
PANYAM CEMEN 12.99(13.68)5657
PENNAR STEEL 38.2(37.65)18545
PFL INFOTECH 8.49(8.49)99
PHYTOCHEM I. 43(44.8)4150
PITTIENG 65.7(66.65)7788
POKARNA LTD 186.3(188.8)7613
PRAJAY ENGS. 8.45(8.84)1000
PREMIER EXPL 232.35(236.6)283
PRSMJOHNSN 83.9(84.6)7615
RAIN 119.85(121.85)90161
RAJ PACKAGIN 28.85(27)1932
RAJVIR IND 18.7(19.65)125
RESTILE CER. 4.21(4.05)7458
SAGAR CEM. 654.1(648.9)21
SAMKRG PIST. 189.3(191.7)1197
SANGHI IND. 58.45(57.9)4874
SATVAH.ISPAT 9.42(9.2)6500
SAVEN TECHNO 26.65(25.4)5274
SIBAR AUTO 31.1(32.7)535
SMPL .39(.41)1902
SMS PHARMACE 75.55(79)17814
SREE RAYALA 155(159.45)6
STEEL EXCH 12.7(13.15)3293
SURYACHAKRA .29(.3)20985
SURYAMBA SP 71(68.65)566
SURYLAK.COTT 43.9(43.15)2
SUVEN LIFE S 217.6(218.7)24080
TAJ GVK HOTL 176.6(179.45)1774
TANLA 30.65(30.15)32529
TCI INDUS. 752.85(717)450
TRANSCORP IN 24(24.2)422
TRANSGENE BI 5.42(5.17)132885
TRANSPORT CO 291.15(292.2)1098
VICEROY HOTE 4.43(4.45)12083
VIJAY TEXTIL 41.5(42.5)482
VIMTA LABS 280.9(285.15)4097
VIRAT CRANE 32.55(33)472
VIRINCHI 78.9(80)3385
VISAKA IND. 429.15(429.15)292
VISTA PHARMA 28.35(28.4)2929
VIVIMED LABS 33.15(33.1)12783
VST INDUS. 3224.9(3221.95)568
WATERBASE 159.25(159.9)31120
XLENERGY 1.03(1.03)2
ZEN TECH 79(80.95)3120
ZENOTECH 30.85(31.95)15284

ఎన్‌ఎస్‌ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా


AARTIDRUGS 600.3(608.4)4537
AARTIIND 1549.55(1525.9)35355
ABAN 72.95(73.9)316806
ABB 1276.1(1286.7)32134
ABFRL 203.25(202.25)1525355
ABGSHIP 1.95(1.9)47053
ACC 1439.75(1455.15)335850
ADANIENT 146.75(149)2306520
ADANIPORTS 399.3(394.5)3617922
ADANIPOWER 50.75(50.85)11090779
ADANITRANS 216(220.35)64014
AEGISCHEM 197.35(206.3)57731
AHLUCONT 308.05(315)5583
AIAENG 1682.35(1644.95)16178
AJANTPHARM 1140.8(1151.55)171263
AKZOINDIA 1725.3(1730.8)2315
ALBK 43.8(44.45)2404477
ALLCARGO 111.2(110.95)60864
ALOKTEXT 3.65(3.65)1321395
AMARAJABAT 782.05(785.2)395333
AMBUJACEM 212.65(215.25)787152
ANANTRAJ 34.5(34.7)217078
ANDHRABANK 28.6(28.75)347821
APARINDS 621.25(620.9)2143
APLLTD 588.5(591.4)461074
APOLLOHOSP 1366.3(1352.95)702678
APOLLOTYRE 217.9(218.4)1519378
ARVIND 93.1(94.45)914293
ASHIANA 116.3(117.9)14916
ASHOKA 133.75(135)42260
ASHOKLEY 92.3(93.25)10880766
ASIANPAINT 1400.45(1389.6)1092189
ASTRAL 1099.1(1111.9)25946
ASTRAZEN 1600.3(1624.25)3213
ATUL 3552.85(3490.8)55762
AUROPHARMA 770.05(775)2473473
AXISBANK 664.6(676.65)7037386
BAJAJ-AUTO 2720.75(2729.65)269686
BAJAJCON 370.05(385.7)90514
BAJAJELEC 468.6(470.45)89186
BAJAJFINSV 6249.9(6359)191626
BAJAJHIND 8.95(9.15)1725174
BAJAJHLDNG 2960.4(2950.05)5107
BALKRISIND 868.4(873.15)252535
BALLARPUR 4.5(4.6)588832
BALMLAWRIE 194.8(199.2)45047
BALRAMCHIN 108.75(110.55)1910598
BANKBARODA 118(119.2)6772442
BANKINDIA 102.65(104.35)5684518
BASF 1512.9(1513.05)4207
BATAINDIA 1155.85(1152.25)273012
BBTC 1252.2(1251.35)54583
BEML 892.1(895.1)1609645
BERGEPAINT 326.15(324.75)329669
BFUTILITIE 213.75(225.8)594665
BGRENERGY 58.7(59.9)36082
BHARATFIN 957.9(962.65)191279
BHARATFORG 479.8(489.2)1490363
BHARTIARTL 311.15(332.05)14744448
BHEL 70.95(70.15)17158253
BIOCON 652.05(657.65)3525582
BIRLACORPN 555(556.25)12511
BLISSGVS 162.65(165.75)405190
BLUEDART 3327.15(3336.7)1522
BLUESTARCO 610.25(608.35)46633
BOMDYEING 120.5(123.75)530270
BOSCHLTD 19210.45(19150.55)7530
BPCL 354.2(355.2)2504157
BRFL 8.95(9.05)31937
BRIGADE 210.65(214.6)126639
CADILAHC 347.05(355.85)1220994
CANBK 272.6(275.45)2620498
CARERATING 1017.35(999.75)29892
CASTEXTECH 1.1(1.15)620717
CASTROLIND 165.65(166.45)737706
CCL 272.45(264.5)40723
CEATLTD 1232.1(1232.8)311955
CENTRALBK 34.95(35.45)215034
CENTURYPLY 179.15(184.8)65676
CENTURYTEX 882.15(893.95)214695
CERA 2683.85(2611.05)5067
CESC 689(686.15)375606
CHAMBLFERT 163.5(168.25)114240
CHENNPETRO 263.1(266.2)259019
CHOLAFIN 1176.15(1196.2)111078
CIPLA 509.4(509.6)1502360
CLNINDIA 402.85(405.45)5419
COALINDIA 230(232.05)2944908
COLPAL 1310.8(1326.6)204682
COROMANDEL 451.9(453.5)24073
CORPBANK 28(28.45)114858
COX&KINGS 164.95(169.5)50169
CRISIL 1663.9(1654.6)6527
CUB 190.7(189.6)291852
CUMMINSIND 844.35(841.75)350513
CYIENT 612.1(629.45)1231524
DABUR 424.1(420.3)2301927
DBCORP 176.35(177.2)13663
DBREALTY 26.7(27.45)137141
DCBBANK 185.55(186.3)1234401
DCMSHRIRAM 346.1(350.2)38184
DEEPAKFERT 130.55(138.1)601942
DELTACORP 246.65(251.3)505019
DEN 69.9(69.95)195836
DENABANK 13.5(13.55)1084567
DHANUKA 415.1(417.2)5344
DHFL 216.05(219.8)4305225
DISHTV 33.65(34.9)6693586
DIVISLAB 1509.15(1505.35)454592
DLF 180.35(184.2)4243642
DREDGECORP 422.65(436.65)209586
DRREDDY 2596.8(2619.15)536273
DYNAMATECH 1470(1495.3)352
ECLERX 1080.05(1094.5)769
EDELWEISS 165.8(168)862632
EICHERMOT 20122.75(20369.95)108140
EIDPARRY 213.35(222.4)118665
EIHOTEL 180.25(182.1)33712
ELECTCAST 21.4(21.4)71038
ELGIEQUIP 260.2(265.1)16292
EMAMILTD 433.5(437.55)238313
ENGINERSIN 116.95(118.35)1500283
EROSMEDIA 81(82.15)134488
ESCORTS 728.95(733.8)838252
ESSDEE 17.35(18.25)36726
ESSELPACK 113.8(110.3)431825
EVEREADY 224.8(222.55)301902
EXIDEIND 246.8(250.55)940266
FCONSUMER 42(42.8)1728601
FDC 171.75(171.95)37579
FEDERALBNK 90(88.5)19374838
FINCABLES 446.45(447.95)38120
FINPIPE 542.8(559.4)23913
FLFL 407.35(390.35)351419
FORTIS 135.5(136.55)524388
FSL 49.4(50.35)1574901
GAIL 322.15(332.4)4459122
GATI 78.4(80.95)369014
GDL 111.9(113.85)59490
GEPIL 823.95(815.85)9863
GESHIP 306(308.55)16776
GET&D 319.45(321.2)11736
GILLETTE 6493.55(6499.7)1716
GLAXO 1417.7(1437.9)8132
GLENMARK 640.4(661.5)959374
GLOBOFFS 13.3(13.35)2193
GMDCLTD 85.1(86.05)53382
GMRINFRA 16.25(16.35)11481087
GODFRYPHLP 951.8(964.6)189091
GODREJCP 789.65(793.3)348112
GODREJIND 525.6(527.85)255018
GODREJPROP 749.45(759.95)515026
GPPL 92.4(93.75)85259
GRANULES 88.3(90.2)723677
GREAVESCOT 122.55(123.3)111109
GREENPLY 139(141.1)48387
GRINDWELL 566.9(555.4)7433
GRUH 232.3(237.9)962154
GSFC 107.85(111.05)1060632
GSKCONS 7231.4(7288.6)25407
GSPL 182.45(177.75)1203399
GUJFLUORO 938.25(942.2)22713
GULFOILLUB 889.35(894.85)23891
GVKPIL 7.3(7.5)1136004
HATHWAY 30.85(31.25)1100726
HAVELLS 677.5(676.15)1299538
HCC 13.4(13.1)13014569
HCL-INSYS 23.9(24.45)516841
HCLTECH 966.3(954.7)2342528
HDFC 2006.85(2004.55)1942136
HDFCBANK 2130.25(2132.3)1301994
HDIL 27.15(27.55)2986017
HEIDELBERG 151.65(152)29844
HEROMOTOCO 2898.75(2903.6)389524
HEXAWARE 325.15(324.85)689455
HFCL 22.85(23.6)2104263
HIMATSEIDE 212.3(210.4)19612
HINDALCO 208.8(206)6258424
HINDCOPPER 49.15(49.85)320340
HINDPETRO 239.5(244.2)2690204
HINDUNILVR 1744.1(1751.5)3234056
HINDZINC 272.4(271.75)389477
HMT 18.5(19.25)2668
HMVL 121.95(122.9)10066
HONAUT 22040.2(21937.05)863
HOTELEELA 15.25(15.25)205384
HSIL 236.95(242.5)118683
HTMEDIA 44.15(44.85)218911
IBREALEST 85.15(85.75)754986
IBULHSGFIN 817.35(816.75)3202545
ICICIBANK 372(374.6)12212121
ICRA 3186.45(3187)552
IDBI 58.2(60.7)3015286
IDEA 35.2(36.95)28861742
IDFC 43.15(43.6)2503090
IFBIND 892.95(918.85)3112
IFCI 14.6(14.85)3117999
IGARASHI 527.7(535.15)7997
IIFL 454.75(461.85)55759
IL&FSTRANS 10.3(10.8)543498
INDHOTEL 136.75(137.35)561297
INDIACEM 85(86.1)3845570
INDIANB 245.95(260.15)1914816
INDOCO 198.85(216.4)39751
INDUSINDBK 1516.9(1523)1589082
INEOSSTYRO 684.3(685.2)1306
INFRATEL 278.05(280.45)3096388
INFY 730.95(733.35)5902151
INGERRAND 589.15(583.65)9410
INOXLEISUR 237.1(246.05)103259
INOXWIND 75.05(73.5)43681
INTELLECT 216.75(219.4)127846
IOB 14.3(14.4)238182
IOC 137.85(137.65)7023754
IPAPPM 445.85(449.1)17267
IPCALAB 771(787.95)45673
IRB 149.9(155)1511779
ITC 291.45(293.95)10994807
J&KBANK 38.5(38.55)1753022
JAGRAN 110.3(110.3)61670
JAICORPLTD 111.95(112.1)959357
JBCHEPHARM 310.45(315.65)43763
JBFIND 20.4(21.1)26507
JCHAC 1791.4(1809)719
JETAIRWAYS 281.2(285.3)37902370
JINDALPOLY 244.9(244.95)16237
JINDALSTEL 145.65(146.05)7490296
JISLJALEQS 64.65(65.25)3117499
JKCEMENT 733.65(716.9)26439
JKIL 123.85(127.6)514747
JKLAKSHMI 300.25(301.75)22352
JKTYRE 100(101.1)243040
JMFINANCIL 86.65(87.65)187908
JPASSOCIAT 7.15(7.25)6506724
JPINFRATEC 3.5(3.55)772566
JPPOWER 1.95(1.95)2524377
JSWENERGY 68(68.8)747820
JSWHL 2589.7(2588.1)1775
JUBILANT 709.1(703.65)218678
JUBLFOOD 1217.95(1212.3)1253983
JUSTDIAL 472.2(477.35)1447351
JYOTHYLAB 196.35(196.05)47583
KALPATPOWR 377.3(375.3)14906
KANSAINER 455.8(449.65)33482
KEC 274.45(274.85)89929
KESORAMIND 80.85(82.05)129805
KIRLOSENG 193.1(195.1)6919
KITEX 108.7(108.9)21644
KOLTEPATIL 263.15(266.6)92949
KOTAKBANK 1240.2(1219.95)2598572
KPIT 216.15(213.55)2101682
KRBL 379.9(339.1)1763053
KSCL 561.7(572)147155
KSK 1.35(1.4)199696
KTKBANK 122.1(120.95)5294119
KWALITY 7.6(7.85)1697004
L&TFH 140.65(141.3)5024148
LAKSHVILAS 73.45(74.8)272351
LAOPALA 220.55(219.95)27810
LAXMIMACH 5500.2(5679.8)3831
LICHSGFIN 476.05(490.7)1353649
LT 1317.9(1346.05)2135781
LUPIN 862.3(868.75)1824696
M&M 734.95(734.65)1601885
M&MFIN 441.55(447.75)956676
MAGMA 106.5(105.55)70184
MAHINDCIE 231.55(231.75)68267
MAHLIFE 392.85(392.9)13601
MANAPPURAM 97.4(99.6)2513100
MANPASAND 82.65(83.9)151499
MARICO 379.35(380.2)1112430
MARKSANS 27.45(27.95)619880
MARUTI 7357.95(7336.25)334555
MAYURUNIQ 395.55(394.1)7610
MCLEODRUSS 108.3(110.6)86631
MERCK 3189.3(3182.65)10937
MHRIL 215.1(215.9)32915
MINDACORP 150.25(154.85)72688
MINDTREE 887(867.85)4875592
MMTC 28.6(28.85)385138
MOIL 163.4(164.6)57529
MONSANTO 2567.95(2561.6)1169
MOTHERSUMI 157.55(159.6)4071763
MOTILALOFS 671.95(681.8)92772
MPHASIS 871.6(900.7)322628
MRF 65739.8(65802.8)1613
MRPL 69.35(70.35)737450
MTNL 14.9(14.95)968878
MUTHOOTFIN 527.6(533.4)635070
NATCOPHARM 686.85(689.6)41694
NATIONALUM 61.45(61.8)1471753
NAUKRI 1579.4(1622.85)212390
NAVKARCORP 48.3(50.8)176102
NCC 87.95(89.7)6623450
NETWORK18 38.45(39.55)183022
NHPC 25.15(25.55)1081187
NIITTECH 1224.75(1222.15)1480479
NITINFIRE 1.7(1.75)161346
NLCINDIA 67.7(67.75)157058
NMDC 90.7(91.85)3938111
NTPC 144.3(144.9)2583594
OBEROIRLTY 449.85(460.25)619559
OFSS 3615.85(3694.4)20052
OIL 172.4(172.75)552777
OMAXE 213.7(213.7)204392
ONGC 146.75(145)4904282
ORIENTBANK 95.4(96.8)2218264
ORIENTCEM 77.7(76.8)97072
ORISSAMINE 879.15(895.6)3042
PAGEIND 22969.7(23265.75)32584
PARSVNATH 7.25(7.25)153922
PCJEWELLER 78.15(79.7)6539247
PEL 2296.2(2387.9)427320
PERSISTENT 550.75(549.9)53366
PETRONET 218.55(221.95)3744509
PFC 107.3(107)6625811
PFIZER 2664.45(2685)11573
PFS 17.25(17.4)344145
PGHH 9962(9996.95)1619
PHOENIXLTD 577.4(564.65)7163
PIDILITIND 1148.8(1151.55)289024
PIIND 855.65(855.75)58808
PNB 82.85(84.55)16185024
POWERGRID 193.6(193.9)2456405
PRAJIND 139.85(142.5)9458173
PRESTIGE 211.4(215.25)61452
PRSMJOHNSN 84(84.45)86907
PTC 87.35(89.45)1068663
PUNJLLOYD 4(4.2)1335967
PURVA 76.85(79.55)54075
PVR 1621.05(1634.1)216452
RADICO 407.25(413.25)228589
RAIN 120.2(121.65)583353
RAJESHEXPO 580.15(593.6)170184
RALLIS 164.4(173.5)1371462
RAMCOCEM 622.85(627.1)114646
RAMCOSYS 256.8(263.05)11617
RATNAMANI 920.4(920.45)1947
RAYMOND 806.95(809.45)644948
RCF 64.5(64.9)609583
RCOM 13.35(13.55)50095135
RECLTD 126.15(128.35)6614737
REDINGTON 80(80.75)209394
RELAXO 748.6(739.75)13437
RELCAPITAL 210.05(217.65)5310518
RELIANCE 1184.35(1134.45)25684142
RELINFRA 298.3(296.45)6027997
RENUKA 10.7(11.1)1344454
REPCOHOME 430.7(445.15)425419
RIIL 338.75(336.65)395981
RKFORGE 491.6(510.95)83384
RNAVAL 13(13.25)1065576
ROLTA 7.85(8.15)738959
RPOWER 28.5(29.35)4861476
RTNPOWER 3.6(3.7)748774
RUCHISOYA 7.6(7.9)830967
SADBHAV 206.85(215.75)44322
SADBHIN 94.5(94.4)4285
SAIL 49.7(49.9)9014258
SANOFI 6389.15(6388.25)1891
SBIN 294.95(297.4)9082501
SCHAEFFLER 5631.05(5604.75)310
SCHNEIDER 96.3(97.1)19432
SCI 44.6(45.15)129667
SHARDACROP 309.35(309.5)4472
SHILPAMED 398.25(397.6)55146
SHK 180.25(181.3)105660
SHOPERSTOP 508.4(508.35)13496
SHREECEM 15590.25(15914.7)16832
SHRIRAMCIT 1773.4(1738.3)3911
SIEMENS 1054.75(1064.8)117785
SIMPLEXINF 184.2(187.8)10399
SINTEX 11.1(11.35)1529886
SITINET 10.1(9.95)14818
SJVN 25.35(25.75)309014
SKFINDIA 1929.55(1930.65)9752
SMLISUZU 634.2(633.1)2523
SNOWMAN 34.5(34.5)108918
SOBHA 502.25(503.9)593642
SOMANYCERA 358.7(367.15)39582
SONATSOFTW 306.15(312.4)136964
SOUTHBANK 15.55(15.7)10627342
SPARC 148.25(171.7)8363612
SREINFRA 33.5(33.45)6659680
SRF 2071.15(2050.9)232828
SRTRANSFIN 1135.8(1149.5)1077840
STAR 517.25(528.4)1678240
STCINDIA 128.85(130.4)67774
SUNDARMFIN 1477.55(1458.5)13657
SUNDRMFAST 519.95(534.95)109439
SUNPHARMA 390.75(426.55)82906214
SUNTV 525.2(564.95)6658747
SUPREMEIND 1066.25(1080)29755
SUVEN 217.8(218.35)154896
SUZLON 5.25(5.3)17363199
SWANENERGY 98.3(99)264363
SYMPHONY 1137.8(1151.55)5502
SYNDIBANK 37.8(39.55)4498325
SYNGENE 561.85(562.25)16322
TAKE 154.3(151.9)64892
TATACHEM 693.7(693.1)185280
TATACOFFEE 97.75(98.7)99460
TATACOMM 520.05(531.15)844270
TATAELXSI 962.9(968.4)366679
TATAGLOBAL 216.25(218.15)771653
TATAMOTORS 183.3(184.9)6797621
TATAMTRDVR 97.1(98.15)1162618
TATAPOWER 76(76)4009644
TATASPONGE 770.5(779)104627
TATASTEEL 470.65(473.15)4914849
TATASTLBSL 35.65(36.15)455900
TBZ 63.05(63.6)25001
TCS 1900.65(1894.3)1683728
TECHM 709.15(705.55)1888004
TEXRAIL 58.8(59.95)402501
THERMAX 1080.5(1079.25)50378
THOMASCOOK 229.95(232.9)342977
TIDEWATER 5282.3(5307.8)475
TIMKEN 578.35(576.2)9424
TITAN 960.95(961.55)1168989
TNPL 239.45(239.25)47114
TORNTPHARM 1897.75(1886)348517
TORNTPOWER 264.95(261.6)2065303
TREEHOUSE 4.55(4.45)21119
TRIDENT 69.95(70.8)517614
TRITURBINE 113.4(113.35)17003
TTKPRESTIG 7678.15(7571.05)3362
TTML 4(3.85)985133
TV18BRDCST 34.05(36)8273973
TVSMOTOR 535.65(547.15)479977
TVSSRICHAK 2420.85(2402.6)1369
TVTODAY 371.7(372.8)5641
UBL 1414.8(1410.55)163769
UCOBANK 20.5(20.55)391173
UFLEX 266.7(269)31782
ULTRACEMCO 3819.95(3846.45)237908
UNICHEMLAB 208.15(213.7)45531
UNIONBANK 92.5(94.85)7303587
UNITECH 1.95(1.95)1673060
UPL 766.05(769.05)919475
VAIBHAVGBL 712(709.6)1739
VAKRANGEE 50.5(48.1)5952830
VEDL 198.7(197.45)8307081
VIDEOIND 3.05(3.05)85663
VIJAYABANK 46.75(47.45)539674
VINATIORGA 1588.9(1597.55)8085
VIPIND 511.8(518.4)152860
VOLTAS 535.15(534.65)371360
VRLLOG 288.7(289.95)46490
VSTIND 3209.65(3240.25)2338
VTL 1072.45(1078.7)2734
WABAG 300.6(309)134456
WABCOINDIA 6384.45(6446.85)747
WELCORP 119.9(124.05)288413
WELSPUNIND 60.4(61.05)349885
WHIRLPOOL 1460.6(1462.75)47834
WIPRO 346.15(335.4)10091966
WOCKPHARMA 489.35(501.3)1504398
WONDERLA 277.1(275.7)15122
ZEEL 440.3(440.9)4546785
ZEELEARN 35.65(35.5)83394
ZYDUSWELL 1290.9(1342.5)9339

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	33,490	---	33,330	32,870	32,400
క్రితం ముగింపు	33,580	---	33,490	32,800	32,580
22 క్యారెట్లు	31,010	---	30,660	30,420	30,930
క్రితం ముగింపు	31,090	---	30,810	30,390	31,110
వెండి (కిలో)	40,300	---	40,100	40,400	42,500
క్రితం ముగింపు	40,500	---	40,300	40,050	42,900

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.70 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	410	చిత్తూరు	443
వరంగల్	412	చెన్నై	450
విజయవాడ	425	నమక్కల్	435
గోదావరి	425	బెంగళూరు	445
విశాఖపట్నం	425	ముంబై	460

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	82	విజయవాడ	84
కరీంనగర్	82	గుంటూరు	85
వరంగల్	82	ఒంగోలు	86
మహబూబ్‌నగర్	82	చిత్తూరు	91
కర్నూలు	82	నెల్లూరు	91
విశాఖపట్నం	80	అనంతపురం	83
గోదావరి	81		

ఇక.. జీవితకాల సర్టిఫికెట్లు

- కులం, పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశం ధ్రువపత్రాలు
- పోలీస్ వెరిఫికేషన్‌కు కూడా తెర
- నాలుగేళ్లు పనిచేసేలా ఇన్‌కం సర్టిఫికెట్: సీఎస్



అమరావతి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రతి పౌరునికి కులం, పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశంలో జీవితాంతం మార్పులు ఏమీ ఉండవని, అందు వల్ల ఒకసారి ఇచ్చిన సర్టిఫికెట్ జీవితాంతం ఉపయోగపడేలా ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనిల్ చంద్ర పునేఠ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన కార్యదర్శుల సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. సీఎస్ మాట్లాడుతూ.. ఈ సర్టిఫికెట్ల కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి విద్యార్థులను, నిరుద్యోగులను, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను రెవెన్యూ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాల చుట్టూ తిప్పడం సరైన పద్ధతి కాదన్నారు. ఒకసారి ఇచ్చిన సర్టిఫికెట్ జీవితాంతం ఉపయోగపడేలా చూడాలన్నారు. ఆదాయంలో మార్పు వచ్చే అవకాశం ఉన్నా.. ఆ సర్టిఫికెట్ కూడా నాలుగేళ్ల వరకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సర్టిఫికెట్ల విషయంలో అన్ని శాఖల సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. 15 రోజుల్లో జీవో రూపొందించాలని ఆర్టీజీ సీఈవో అహ్మద్‌బాబుకు సూచించారు. అవసరంలేని పోలీస్ వెరిఫికేషన్, ఇతర సర్టిఫికెట్లను తీసివేయాలన్నారు. సర్టిఫికెట్ల విషయంలో ప్రజలు ఇబ్బందిపడకుండా చూడాలని సీఎస్ చెప్పారు. కాగా, ఈ నెల 21కి మంత్రి మండలి ఆమోదించవలసిన అన్ని ఫైళ్లను సిద్ధం చేయాలని కార్యదర్శులకు, హెచ్‌వోడీలకు సీఎస్ సూచించారు. కేంద్రం నుంచి రావలసిన నిధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలను అధ్యయనం చేసి ఆ నిధులను పూర్తిస్థాయిలో పొందడానికి ప్రయత్నించాలన్నారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటివారంలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అవకాశం ఉన్న మేరకు రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడానికి ప్రయత్నిస్తానన్నారు. ఈ-ప్రగతి, ఈ ఆఫీస్ ద్వారా సమయం చాలా ఆదా అవుతున్నట్లు అధికారులు చెప్పారు. ప్రజలకు కూడా కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పిందన్నారు.

జంతువులు కాదు.. హ్యూమనాయిడ్!

- ప్రయోగ పరీక్షల్లో రోదసిలోకి వెళ్లేది ఇదే: ఇస్రో

న్యూఢిల్లీ, జనవరి 18: గగన్‌యాన్ ప్రాజెక్టు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ముందుగా అంతరిక్షంలోకి జంతువులను కాకుండా మానవరూపాలను పంపుతామని ఇస్రో స్పష్టం చేసింది. మానవరూపం(హ్యూమనాయిడ్) కూడా సిద్ధమైందని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.శివన్ శుక్రవారం తెలిపారు. 'ఈ రోబో ఒక మనిషి చేసినట్లే పనిచేస్తుంది. దీనిని సొంతంగానే తయారు చేశాం' అని ఆయన చెప్పారు. మరోవైపు పైలట్లుగా ఉన్న వారినే వ్యోమగాములుగా ఎంపిక చేసి గగన్‌యాన్ ద్వారా అంతరిక్షంలోకి పంపుతామన్నారు. వ్యోమగాముల ఎంపికలో భారత వాయుసేన ఇతర ఏజెన్సీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉపగ్రహాల తయారీపై అవగాహన కల్పిస్తామని శివన్ చెప్పారు. ఈ కార్యక్రమానికి యంగ్ సైంటిస్ట్ అనే పేరు పెట్టామన్నారు.



పేలుడు దాటికి ధ్వంసమైన భవనం

సిలిండర్ పేలి ఇద్దరి మృతి

- మరో ఏడుగురికి గాయాలు
- పేలుడు ధాటికి ఇంట్లోంచి బయటకు ఎగిరిపడ్డ కుటుంబ సభ్యులు

ఏఎస్‌రావునగర్/హైదరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలోని కాప్రాలో ఓ ఇంట్లో శుక్రవారం తెల్లవారు జామున భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇంటి యజమాని ఎన్.మోహన్‌లాల్ చౌదరి(52), వీధిలో బైకు మీద వెళుతున్న యువకుడు ఎలగందుల రవి(32) మృతి చెందారు. మోహన్‌లాల్ భార్య, ఇద్దరు పిల్లలు సహా మరో ఏడుగురు గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మోహన్‌లాల్ భార్య లీలావతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాజస్థాన్‌కు చెందిన నగల వ్యాపారి మోహన్‌లాల్ చౌదరి పదేళ్ల క్రితం నగరానికి వచ్చారు. కాప్రా సాయిప్రియ కాలనీలో సొంత ఇల్లు కట్టుకొన్నారు. పైఅంతస్తులో భార్య లీలావతి(42), కుమారుడు గోవింద్ చౌదరి (14), కుమార్తె నిఖితా చౌదరి(11)లతో ఆయన నివాసం ఉంటున్నారు. మోహన్‌లాల్ కుటుంబం గురువారం రాత్రి భోజనానంతరం నిద్రకు ఉపక్రమించింది. శుక్రవారం తెల్లవారు జామున 7.15 గంటల సమయంలో ఇంట్లో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి మోహన్‌లాల్, ఆయన భార్య లీలావతి, కుమారుడు, గోవింద్ చౌదరి, నిఖితా చౌదరిలు పై అంతస్తు నుంచి ఎగిరి బయటకు వచ్చి కిందపడ్డారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్న మోహన్‌లాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ పేలుడుకు మోహన్‌లాల్ ఇంటి గోడల ఇటుకలు అరకిలో మీటర్ మేర ఎగిరిపడ్డాయి. బైక్‌పై వెళ్తున్న కాప్రా అరుణ్‌కాలనీకి చెందిన ఎలగందుల రవి(32) తలకు ఇటుకలు బలంగా తాకడంతో, తీవ్ర గాయాల పాలై మృతి చెందారు.

వరాలు రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తిగా ఎన్నికల మూడ్‌లోకి జారిపోయింది. ఈ ఏడు వారాలను సద్వినియోగం చేసుకుని వివిధ వర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు, సాధ్యమైనన్ని ఎక్కువ వరాలివ్వడానికి శ్రమిస్తోంది. ప్రతీ ఓటుబ్యాంకునూ స్పృశిస్తోంది. దేశవ్యాప్తంగా రైతుబంధు అమలుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు శుక్రవారం టీవీ చానెల్లో మాట్లాడిన ఆర్థిక మంత్రి జైట్లీ సంకేతాలు ఇచ్చారు. 10 శాతం రిజర్వేషన్లతో ఇప్పటికే ఆర్థిక బలహీనులకు గాలమేసిన కేంద్రం ఉప కోటాలపై దృష్టి సారించింది. కులాల వారీగా లెక్కలు తీయండని వివిధ మంత్రిత్వ శాఖలను ఆదేశించింది. ఓబీసీల వర్గీకరణ జరిపి కులాల ఓటుబ్యాంకులను చీల్చేసే వ్యూహం రచిస్తోంది. ఎన్నికల కోడ్ వస్తే చేయడానికి ఏమీ ఉండదని, 60 రోజుల్లోగా పరిష్కరించగల అంశాలను గుర్తించాలని ఆదేశాలు అందాయి. వ్యవసాయ రుణమాఫీతో లాభం లేదని నిపుణుల చెప్పడంతో ప్రభుత్వం తెలంగాణలోని రైతుబంధు, వడ్డీలేని రుణాలు.. మొదలైనవి పరిశీలిస్తోంది. వ్యయసాయ సబ్సిడీని నేరుగా రైతుకే అందించాలని నీతీ ఆయోగ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు తెలిసింది. ఏటా ఎరువులు, ఇంధనం, విద్యుత్తు, సాగునీటి వ్యవస్థ, పంట బీమా వడ్డీ రాయితీ వంటి సబ్సిడీలు అందించడానికి కేంద్రం రూ.2 లక్షల కోట్ల వరకూ వెచ్చిస్తోంది. ఈ మొత్తాన్ని నేరుగా నగదు బదిలీ ద్వారా రైతులకే అందించాలని యోచిస్తోంది. ఈ మొత్తాన్ని సాగులో ఉన్న భూమికి విభజిస్తే ఏటా ఒక్కో హెక్టారుకు రూ. 15 వేల వరకూ అందే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి. దేశంలో హెక్టారుకు తక్కువ భూమి కలిగి ఉన్న రైతు కుటుంబాలు 53 శాతం దాకా ఉన్నాయి.

సవాళ్లెన్నో..

ఈ ప్రతిపాదన అమల్లో కూడా అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఉచిత విద్యుత్తు, నగదు బదిలీ, పంట బీమా వంటి సదుపాయాలు అమలు చేస్తున్నాయి. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఆయా పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రయోజనాలకు కల్పిస్తున్నాయి. దాంతో రాష్ట్రాల భాగస్వామ్యం కీలకం కానుంది. లబ్ధిదారులను గుర్తించడం మరో పెద్ద సమస్య. నగదు బదిలీ చేయడానికి భూపరిమితి విధించాలా? ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలా? వంటి అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. కౌలు రైతుల అంశమూ ముఖ్యమే.. మూడోది.. ఈ విధానాన్ని సవ్యంగా అమలు చేయడానికి భూరికార్డులను ప్రక్షాళన చేయాలని అధికార వర్గాలు అంటున్నాయి. జైట్లీ ప్రకటించబోయే తాయిలాల్లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రెట్టింపు చేయడం ఒకటి. తమ కీలక ఓటుబ్యాంకైన మధ్య తరగతిని ప్రసన్నం చేసుకునేందుకు పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతారని ప్రచారం జరుగుతోంది. సెక్షన్ 80-సీలో మార్పులు, గృహ రుణాల వడ్డీరేట్ల తగ్గింపు, పెన్షనర్లకు వరాలూ పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు.

సాయుధ బలగాల లభ్యతే కీలకం

సార్వత్రిక ఎన్నికలను ఎన్ని దశల్లో, ఏయే నెలల్లో చేపట్టాలనే అంశంపై ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. సాయుధ బలగాల లభ్యత, ఇతర అవసరాలను బట్టి ఎన్ని దశల్లో ఎన్నికలు నిర్వహించాలనేది ఈసీ నిర్ణయిస్తుంది. ఏపీ, ఒడిసా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ ఎన్నికలు లోక్‌సభతో పాటు జరగనున్నాయి. జమ్మూ కశ్మీరు శాసనసభను గత నవంబరులో రద్దు చేసిన నేపథ్యంలో ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులతో ఈసీఐ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది.

ఓబీసీ ఉద్యోగుల 'కులాల' జాబితా ఇవ్వండి

కులాలు, ఉపకులాల వారీగా ఓబీసీ ఉద్యోగుల జాబితాను పంపించాలని అన్ని మంత్రిత్వ శాఖలను కేంద్రం కోరింది. ఆర్థిక బలహీనవర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బీసీ కోటా విభజనపై సాధ్యాసాధ్యాలను హైకోర్టు న్యాయమూర్తి జి.రుక్మిణి నేతృత్వంలోని కమిషన్ పరిశీలించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ కమిషన్ కోసమే ఓబీసీ ఉద్యోగుల కులాలు, ఉప కులాల వారీ జాబితాను అన్ని మంత్రిత్వ శాఖలను ఈ కమిషన్ అడిగినట్లు సమాచారం. శుక్రవారం డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఓబీసీ కులాల డేటా ఇవ్వాలని కమిషన్ గతంలోనే మంత్రిత్వ శాఖలను కోరినా శాఖలు పట్టించుకోలేదు. ఉప కోటాల ద్వారా బీసీల్లో చీలిక తెచ్చి ఎస్పీ, ఆర్జేడీ లాంటి పక్షాలను దెబ్బతీయాలన్న వ్యూహాన్ని బీజేపీ ఎప్పట్నుంచో రచిస్తున్నట్లు వార్తలొచ్చాయి.

పేదల ఇళ్లకు బ్యాంకులు సహకరించాలి

- పట్టణాల్లో 75 వేల గృహ నిర్మాణాలు పూర్తి: సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణాలకు బ్యాంకులు రుణాలిచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పట్టణ పేదల గృహ నిర్మాణంపై శుక్రవారం ఆయన సచివాలయంలో టిడ్కో, మెప్మా, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ ఇప్పటికే 75 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, వాటికి ఈ నెలాఖరు లోపు రుణాలందించాలని బ్యాంకర్లకు సూచించారు. పేదల ఇళ్ల కోసం తాము నిరంతరం శ్రమిస్తుంటే బ్యాంకులు ఎందుకు సహకరించవని ప్రశ్నించారు. ఏ బ్యాంకు అయినా ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేకపోతే సమాధానం చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రుణాలివ్వని బ్యాంకులు మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. రుణాల వేగవంతానికి రాష్ట్రంలోని 44 బ్యాంకులు ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించుకోవాలని సీఎం సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఫిబ్రవరి నెలాఖరుకు 1.75 లక్షల ఇళ్ల నిర్మాణం తమ లక్ష్యమని, దీనికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. నిబంధనల పేరిట పేదలను ఇబ్బంది పెట్టొద్దని, అవసరమైతే నిబంధనలు సరళీకరించుకోవాలన్నారు. రాష్ట్రంలో 4,82,597 మంది పట్టణ గృహ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని ఎస్ఎల్‌బీసీ లక్ష్యం కాగా, బ్యాంకులు కేవలం 5,988 మందికి రూ.199.62 కోట్లు మాత్రమే రుణాలందించాయని అధికారులు సీఎంకు వివరించారు. 20 బ్యాంకులు మాత్రమే రుణాలు ఇస్తున్నాయని తెలిపారు. పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ (ఏహెచ్‌సీ)పథకం కింద 5,29,786 ఇళ్లు మంజూరు చేశామని, 4,60492 ఇళ్లకు టెండర్లు ఖరారయ్యాయని, వీటిలో 3,60,365ఇళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. వీటిలో 1,42,061 శ్లాబుల నిర్మాణం పూర్తయ్యాయని, 75,284ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయని చెప్పారు.



'దుబాయ్'కు జై

- బెజవాడ నుంచి ఆ సర్వీసుకు రెండు లక్షలమంది
- కూలీ నుంచి టూరిస్టు దాకా దుబాయ్ విమానానికే

విజయవాడ, జనవరి 18(ఆంధ్రజ్యోతి): విజయవాడ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నుంచి రెండవ అంతర్జాతీయ సర్వీసుగా దుబాయ్‌కు సర్వీసు నడిపే విషయమై ప్రజల నుంచి అనూహ్య మద్దతు వ్యక్తమవుతోంది. తొలి సర్వీసు అయిన సింగపూర్ సేవలతో పోల్చితే రెట్టింపు దుబాయ్ విషయంలో ప్రజాభిప్రాయం రావటం పట్ల రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీఎల్) అధికారులు, విమానాశ్రయ వర్గాలు ఆనందంతో ఉన్నాయి. ఏపీ ఏడీసీఎల్ తన వెబ్‌సైట్ ద్వారా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నవారిలో శుక్రవారం సాయంత్రానికి 2,01,092 మంది తమ మద్దతును తెలిపారు. మరికొద్ది రోజులు ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత.. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) ప్రాతిపదికన దుబాయ్‌కు విమాన సర్వీసులు నడపటానికి ఆసక్తి చూపే సంస్థల కోసం టెండర్లను పిలవనున్నారు. దుబాయ్‌కు సర్వీసును నడిపేందుకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గతంలో ఆసక్తి చూపి వెనుకడుగు వేసింది. ఈ సంస్థ ఒక వేళ ఇప్పుడు ఆసక్తి చూపిస్తే.. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ప్రాతిపదికన కాకుండా నేరుగానే నడపవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వీజీఎఫ్ విధానంలో విమాన సర్వీసు నడపటానికి శ్రీకారం చుట్టడంతో ప్రైవేటు సంస్థలే ముందుకు రావాల్సి ఉంటుంది. ఇండిగో సంస్థతోపాటు, స్పైస్‌జెట్ సంస్థ కూడా ఆసక్తి కనబరుస్తున్నట్టు తెలుస్తున్నా.. టెండర్లు పిలిచిన తర్వాత ఏఏ సంస్థలు పాల్గొంటాయన్నదానిపై స్పష్టత వస్తుంది. ఈ నెలాఖరుకు ఆసక్తి చూపించే విమానయాన సంస్థల కోసం టెండర్లు పిలిచే అవకాశం ఉంది. దుబాయ్‌కు ఎన్ని సీట్ల విమానం నడిపితే బాగుంటుందన్న అంశాన్ని ఏడీసీఎల్ నిర్దేశిస్తుంది. దీని ప్రాతిపదికన టెండర్లు పిలిచే అవకాశం ఉంది.

చాన్స్ కొట్టిన సర్కారు..

సింగపూర్ సర్వీసు కన్నా ముందు నుంచే దుబాయ్ సర్వీసుపై గట్టి డిమాండ్ ఉంది. దుబాయ్‌కు ఫ్లైట్ నడపటానికి ఆ దేశంతో ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలను దృష్టిలో ఉంచుకుని దేశీయ విమానయాన సంస్థలకు స్లాట్లను అప్పట్లో కేటాయించారు. ఈ స్లాట్లు ప్రాతిపదికన విమాన సర్వీసులు నడపాల్సి ఉంటుంది. స్లాట్ లేదన్న కారణంతోనే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నడిపే విషయంలో వెనుకడుగు వేసింది. ఇటీవల కాలంలో స్పైస్‌జెట్ కొన్ని అనుకోని కారణాల వల్ల దుబాయ్‌కు పలు విమాన సర్వీసులు రద్దు చేసుకుంది. దీంతో ఆ ఖాళీల మేర స్లాట్స్‌కు అవకాశం కలిగింది. సరిగ్గా ఈ పరిణామాన్నే రాష్ట్ర ప్రభుత్వం అందిపుచ్చుకుంది. సింగపూర్ సర్వీసు కోసం టెండర్లు పిలిచినపుడు 180 సీటింగ్ విమానానికి ఏడీసీఎల్ అధికారులు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం దుబాయ్‌కు ఊహించని మద్దతు రావటంతో ఎన్ని సీట్ల కలిగిన విమానాన్ని నడిపేందుకు నిర్ణయిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది. విమానయాన సంస్థలు కూడా అన్ని సీట్ల విమానాలను కలిగి ఉండాల్సి ఉంటుంది.

అందుకే ఇంత ఆసక్తి..

- ✦ విజయవాడ నుంచి సింగపూర్ కన్నాదుబాయ్‌కే డిమాండ్ ఎక్కువ.
- ✦ ఉపాధి కోసం ఎక్కువగా దుబాయ్ వెళ్లే ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు చెన్నై కన్నా బెజవాడ రావడమే తేలిగ్గా ఉంటుంది.
- ✦ విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా దుబాయ్‌కు ఫ్లైట్ లేదు. ఇది కూడా కలిసి వచ్చే అంశమే.
- ✦ యూఏఈ,దుబాయ్‌ల నుంచి అనేక కంపెనీలు విజయవాడ వచ్చి వ్యాపారావకాశాలపై వర్క్‌షాప్‌లు నిర్వహించడం పెరిగింది.

విద్యుత్తు చార్జీలు తగ్గించండి

- లేకుంటే ప్రాజెక్టులు తరలిపోతాయి
- ఏపీఈఆర్‌సీ అభిప్రాయ సేకరణలో వాదనలు



హైదరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఏపీలో విద్యుత్తు చార్జీలు సవరిస్తే పలు ప్రాజెక్టులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయే ప్రమాదం ఉందని దక్షిణ మధ్య రైల్వే ఆందోళన వ్యక్తం చేయగా.. వ్యవసాయ రంగంపై భారం మోపితే రైతాంగం నష్టపోతుందని అఖిలభారత రైతు సం ఘాల సమాఖ్య వివరించింది. చిన్న పరిశ్రమలకు చార్జీలు తగ్గించాలని, గుజరాత్ విధానం పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు నివేదించగా.. తాము ప్రతిపాదించిన ధరకు విద్యుత్తు కొనుగోలు చేయాలని హిందూజా పవర్‌కు చెంది న శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ జి.భవానీప్రసాద్, సభ్యుడు పెండ్యా ల రామ్మోహన్ ఎదుట పలువురు తమ వాదనలు వినిపించారు. 2019-20 సంవత్సరానికి ఏపీలో విద్యుత్తు ఆదాయ అవసరాలు(ఏఆర్ఆర్), టారిఫ్ ప్రతిపాదనలపై గురువారం హైదరాబాద్‌లో అభిప్రాయ సే కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి వరప్రసాద్ మాట్లాడుతూ యూ నిట్ విద్యుత్తుకు రూ.3.55గా ఉన్న ధరను రూ.3.95కు ప్రతిపాదించడంపై అభ్యంతరం తెలిపారు. రెండేళ్లుగా ఏపీలో కొ త్త ప్రాజెక్టులు చేపడుతున్నామని, ఇప్పుడు చార్జీలు పెంచితే పలు ప్రాజెక్టులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు

- హీరా గ్రూప్ బాధితుల గగ్గోలు.. షేక్ నౌహీరాపై కొత్తగా కేసులు

హైదరాబాద్ సిటీ, జనవరి 18(ఆంధ్రజ్యోతి): హీరా గ్రూప్ బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ సంస్థ అధినేత్రి షేక్ నౌహీరా 3 నెలలుగా రిమాండ్‌లోనే ఉన్నా.. బయట మాత్రం ఆమె అనుచరుల బెదిరింపులు కొత్తగా తెరపైకి వస్తున్నాయి. హీరా కంపెనీల్లో రూ.20లక్షలు పెట్టుబడిగా పెట్టిన ఓ మహిళను ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని బెదిరించినట్లు సమాచారం. దానికి ఆమె ఒప్పుకోకపోవడంతో దుష్ప్రచారానికి దిగుతూ.. ఆమె మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టారు. కంగుతిన్న బాధితురాలు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదే తరహాలో మరికొందరు బాధితులకు బెదిరింపు ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు బాధితుల సంఘం అధ్యక్షుడు షాబాజ్ ఖాన్ తెలిపారు. ఈ కేసు విచారణను సీబీఐకి లేదా ఎన్ఐఏకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. షేక్ నౌహీరా తరుపున ఇప్పటి వరకూ వాదించిన సుప్రీంకోర్టు న్యాయవాది వినీత్‌దందా ఫోన్‌లో మాట్లాడినట్లు చెబుతున్న ఒక సంభాషణ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చి కలకలం రేపుతోంది. సౌదీ అరేబియా వయా పాకిస్థాన్ వరకూ నౌహీరా వెళ్లానుకుపోయిందని, కొంతమంది తీవ్రవాదులతోనూ ఆమెకు సంబంధాలున్నాయని సదరు న్యాయవాది ఒక సోషల్‌మీడియా చానెల్ ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పిన మాటలు వైరల్‌గా మారాయి. ఈ ఫోన్ సంభాషణలపై వినీత్‌దందాను ప్రశ్నించగా.. 'నేను హీరా గ్రూప్ కేసును మాత్రమే వదిలాను. వారితో సంబంధాలు కొనసాగుతున్నాయి. కొన్ని విషయాలు రాబట్టడానికి అలా మాట్లాడాల్సి వచ్చింది. కొంతమంది కావాలనే నాపై దుష్ప్రచారం చేస్తున్నార'న్నారు.

ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ ఎన్నికలు నేడు

- టీఎన్జీవోలు, ఏపీఎన్జీవోల మధ్య వేడెక్కిన వాతావరణం

హైదరాబాద్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఇళ్ల స్థలాల వివాదం మరోమారు తెలంగాణ ఉద్యోగులు, ఆంధ్రా ఉద్యోగులకు మధ్య చిచ్చు రగిల్చింది. రాష్ట్రం విడిపోయి ఐదేళ్ళవుతున్నప్పటికీ ఈ చిచ్చు ఇంకా రుగులుతూనే ఉంది. గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి శనివారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇరు వర్గాల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలు గుప్పించుకుంటున్నారు. ఏపీ ఉద్యోగులు ఇక్కడి సొసైటీ ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తారంటూ టీఎన్జీవోలు ప్రశ్నిస్తుండగా, తాము పోటీ చేసేది సొసైటీ పాలకవర్గానికి తప్ప ప్లాట్ల కోసం కాదంటూ ఏపీఎన్జీవోలు చెబుతున్నారు. తమకు అప్పటినుంచీ సొసైటీలో సభ్యత్వమున్నందువల్లే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తున్నారు. 'అప్పట్లో ఏపీ ఉద్యోగులు చెల్లించిన డబ్బులు ఇచ్చేస్తాం. ఇదే విషయాన్ని గతంలోనూ స్పష్టం చేశాం. మళ్లీ ఇప్పుడు సొసైటీ ఎన్నికల్లో వారు పోటీకి దిగడమేమిటి?' అని టీఎన్జీవోఏ అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి ప్రశ్నించారు. అయితే తాము నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించడంలేదని, గచ్చిబౌలి సొసైటీకి ఇంకా విభజన జరగలేదని, ఈ క్రమంలోనే తాము ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ఏపీఎన్జీవోఏ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి చెబుతున్నారు.

కొత్త క్షేత్రాల్లో గుంటూరు సత్తా



సహజ వనరులను వాడుకొని ఐటీలో మెరుగైన ఉద్యోగిత

ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రకం.. ప్రగతి పథకాలకు రూపకల్పన

రాజధాని ప్రాంత సుక్షేత్రాలలో ఏపుగా ఐటీ కలల పంటలు

పై డేటా సెంటర్ నిర్మాణంతో సాఫ్ట్‌వేర్‌లో గణనీయ పురోగతి

యడ్లపాడుకు 2 స్పిన్నింగ్ మిల్స్.. పల్నాడుకు 4 భారీ పరిశ్రమలు

చిన్న పట్టణాలకూ సిటీ లుక్కు.. మంగళగిరిలో ఎకరం రూ.7 కోట్లు

గుంటూరు, అమరావతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) సహజ వనరులకు ప్రసిద్ధిగాంచిన గుంటూరు జిల్లాకు భారీ పరిశ్రమల రాక ప్రారంభమైంది. విద్యా, వ్యవసాయ రంగాల్లో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే.. కొత్తగా ఐటీ, భారీ పరిశ్రమల రంగంలోనూ గుంటూరు తన ముద్రను విస్తరిస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం కావడం ఈ ప్రగతికి ఊతమిస్తోంది. సుక్షేత్రాల భూమి మంగళగిరి.. సాఫ్ట్‌వేర్ కలల పంటభూమిగా రూపుదాల్చుతుండగా, సున్నపురాళ్ల స్వర్ణ గని పల్నాడుకు వరుసగా భారీ పరిశ్రమలు తరలి వస్తున్నాయి. యడ్లపాడులో రెండు స్పిన్నింగ్ మిల్లులు సిద్ధమవుతున్నాయి. ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ చొరవతో పైడేటా వంటి ప్రతిష్ఠాత్మక ఐటీ సెంటర్లు రావడం, సీకే కన్వెన్షన్ వంటి అంతర్జాతీయ సభా వేదికల ఏర్పాటుతో రాజధాని ప్రాంతం హైటెక్ లుక్ సంతరించుకొంది. విజయవాడను ఆనుకొని ఉన్న గుంటూరు పరిధిలోని ప్రాంతాలు ఆకాశహర్మ్యాలూ, కొత్త కొత్త వెంచర్లతో రియల్‌ఎస్టేట్ బాగా పుంజుకొంది. విభజనకు ముందు గుంటూరు జిల్లాలోని అన్ని పరిశ్రమలు కలిపి నాలు గు వేలమందికి ఉద్యోగాలు కల్పించేవి. అలాంటిది ఈ నాలుగేళ్లలోనే ఐటీ, భారీ పరిశ్రమల్లో ఇప్పటికే మూడు వేలమందికి కొత్తగా కొలువులు దొరిగాయి. త్వరలోనే మరో పాతిక వందలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించే దిశగా గుంటూరు పారిశ్రామిక చిత్రం వేగంగా మారుతోంది.



రాబోతున్నాయి..

చెట్టినాడ్ సిమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ : ర1,090 కోట్ల పెట్టుబడితో పల్నాడులోని దాచేపల్లిలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం. ప్రత్యక్షంగా 590 మందికి, పరోక్షంగా 500 మందికి ఉపాధి.

శ్రీ సిమెంట్స్ లిమిటెడ్ : రూ. 1,234 కోట్లతో కారంపూడి మండలం పెదగార్లపాడులో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు. 413 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 250 మందికి ఉద్యోగాలు.

మైహోం ఇండస్ట్రీస్ : రూ. 1,420 కోట్ల పెట్టుబడితో పల్నాడు ప్రాంతం దాచేపల్లిలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు. ప్రత్యక్షంగా 350 మందికి, పరోక్షంగా 200 మందికి ఉద్యోగాలు.

ఈమామి సిమెంట్స్ : రూ. 200 కోట్లతో పల్నాడు ప్రాంతం దాచేపల్లిలో ఫ్యాక్టరీ నిర్మాణం. 150 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా, 50 మందికి ఉద్యోగాలు.

విస్తరణ దిశగా..

మంగళగిరిలో మరిన్ని ఐటీ కంపెనీలను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇందుకోసం మంగళగిరి హైవే, తెనాలి రోడ్డు మార్గం వెంబడి రత్నాల చెరువు ఏరియాలో ఖాళీగా ఉన్న యాభై ఎకరాల అసైన్డు భూమిలో కనీసం 30 ఎకరాలలోనైనా ఐటీ రంగాన్ని ఏర్పాటు చేయించాలని మంత్రి నారా లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. మంగళగిరి ఐటీ పార్కులో ఏపీఐఐసీ తన సొంత కార్యాలయం కోసం రూ వంద కోట్ల వ్యయంతో నిర్మించిన 11 అంతస్తుల భవనంలో కనీసం ఎనిమిది అంతస్తులను ఐటీ సంస్థలకు అద్దె ప్రాతిపదికన కేటాయించాలని ఆయన భావిస్తున్నారు.

అసిస్టెంట్ ఫిట్టర్‌గా చేరాను..

"నేను వైజాగ్‌లో ఐటీఐ మెకానికల్ చదివాను. ఉద్యోగం కోసం వెదుకుతున్న సమయంలో వసంత ఇండస్ట్రీస్ గురించి తెలిసి ఇక్కడికి వచ్చి ఉద్యోగంలో చేరాను. యాజమాన్యం మంచి జీతం, సౌకర్యాలు కల్పిస్తోంది. ఇటీవలే నాకు వివాహం కూడా కుదిరింది"

- పీ యోగేశ్‌రాజ్, విశాఖ



మారుతున్న రూపురేఖలు

నాలుగేళ్ల క్రితం వరకు చిన్న పట్టణంగా ఉన్న మంగళగిరి నేడు విజయవాడ నగరంతో పోటీ పడే స్థాయికి చేరుకొన్నది. కొత్తగా విట్, ఎస్ఆర్ఎం, అమృత, షెట్టి వంటి విద్యా సంస్థలు యూనివర్శిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసి తరగతులు కూడా ప్రారంభించాయి. లింగమనేని, జయభేరి వంటి సంస్థలు మెగా వెంచర్లను వేసి అపార్టుమెంట్లను నిర్మిస్తున్నాయి. ఇప్పటికే నిర్మాణం పూర్తి వినియోగంలోకి వచ్చిన సీకే కన్వెన్షన్ సెంటర్ అంతర్జాతీయ సదస్సులకు ఆతిథ్యం ఇస్తోంది. త్రీస్టార్ హోటళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. పైడేటా సెంటర్ నిర్మాణంతో మంగళగిరి దశ తిరిగిపోగా, ఈ సెక్టారులో సుమారు 20కి పైగా చిన్నాపెద్ద ఐటీ సంస్థలు కొలువుదీరాయి. ఎపీ ఎన్నార్టీ పార్కులో డజనుకు పైగా ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు.. పల్నాడులో కొత్తగా నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోంది. వాటిల్లో చెట్టినాడ్ సిమెంట్స్ వచ్చే నెల నుంచి ఉత్పత్తి ప్రారంభించబోతోంది. స్పిన్నింగ్ మిల్లులు ఏర్పాటుతో యడ్లపాడు ప్రాంతం టెక్స్‌టైల్స్ కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది.

పైడేటా ప్రత్యేకతలు..

- దక్షిణ భారతదేశంలో నాల్గో టైర్ డాటా సెంటర్.
- రాజధానిలో రూపుదిద్దుకుంటున్న తొలి అంతర్జాతీయ ఐటీ ప్రాజెక్టు.
- మంగళగిరి ఐటీ పార్కులోని ప్రాజెక్టుల్లోకెల్లా అతి పెద్దది.
- మూడొందల మందికి పైగా ఐటీ నిపుణులకు ఉపాధి
- ఈ సెంటర్ కోసం పదెకరాలను 33 ఏళ్లపాటు అంతర్జాతీయ కంపెనీకి లీజుకు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.
- ఈ 33 ఏళ్లకుగాను లీజుకింద రూ. 10 కోట్లు చెల్లించిన పైడేటా యాజమాన్యం
- రూ. 600 కోట్ల వ్యయంతో నిర్మాణం.
- తొలిదశ పనులు పూర్తిచేసి కార్యకలాపాలకు శ్రీకారం. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఐదు వేల సర్వర్ ర్యాక్‌ల ఏర్పాటు. ఒక్కో ర్యాక్‌లో 47 సర్వర్‌లు.

భూమి.. బంగారం!

మంగళగిరిలో గతంలో ఎకరం రూ. 3 కోట్లకు అమ్మిన భూమి, ఇప్పుడు రూ. 7 కోట్లు పలుకుతోంది. ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటవుతున్న హోటళ్లు, అపార్టుమెంట్లతో దక్షిణ మంగళగిరి ప్రాంతం నగర వాతావరణాన్ని సంతరించుకుంది. యడ్లపాడులో గతంలో ఎకరం రూ. 10 లక్షల లోపే భూమి ధర ఉండేది. ఎప్పుడైతే స్పిన్నింగ్ మిల్లులు రావడం మొదలయిందో భూమి ధర పెరుగుతూ పోయింది. ఇప్పుడక్కడ ఎకరం కొనాలంటే రూ.కోటి చేతిలో ఉండాలి.

భోజనం.. వసతి.. రూ.365 జీతం..

"మాది ఒడిసా రాష్ట్రం. అక్కడ ఉపాధి అవకాశాలు లేక రెండేళ్ల క్రితం ఇక్కడికి వచ్చాం. నా భార్యతో కలిసి యడ్లపాడులోని వసంత ఇండస్ట్రీస్ స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్నాను. మాకు రోజూ పని దొరకుతోంది. రోజుకు రూ. 365 జీతం, నాణ్యమైన భోజన, వసతి సౌకర్యాలను యాజమాన్యం కల్పించింది. ఇప్పుడు మా ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది.

- ఉపేంద్ర, ఒడిసా

విభజనకు ముందు..

గుంటూరు జిల్లాలోని మెగా పరిశ్రమలు: కేసీపీ సిమెంట్స్, ఎపెక్స్ సొల్యూషన్స్, భవ్య సిమెంట్స్, కాంటినెంటల్ కాఫీ, ఎత్నిక్ టుబాకో, సంగం డెయిరీ, తిరుమల డెయిరీ, కోకాకోలా, జోసిల్. వీటన్నింటిలో కలిపి ఇంచుమించు నాలుగు వేల మందికి ఉపాధి.

విభజన తరువాత..

2014-15 : రెండు మెగా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఒకటి స్పిన్నింగ్ మిల్ విస్తరణ కాగా, మరొకటి కొత్త కాటన్ స్పిన్నింగ్ మిల్లు. ఈ రెండింటి ద్వారా రూ. 43 కోట్ల పెట్టుబడులు రాగా, 186 మందికి ఉద్యోగాలు లభించాయి.

2015-16: ఐదు టెక్స్‌టైల్స్ కంపెనీలు వచ్చాయి. వీటి ద్వారా రూ. 202 కోట్ల పెట్టుబడులు రాగా, కొత్తగా 752 మందికి ఉద్యోగాలు వచ్చాయి.

2016-17: యడ్లపాడులో వసంత ఇండస్ట్రీస్ విస్తరణ రూపంలో ఒక భారీ పరిశ్రమ ఏర్పాటైంది. రూ. 75 కోట్ల పెట్టుబడి రాగా 300 మందికి ఉద్యోగాలు లభించాయి.

2017-18 : పలు ఐటీ పరిశ్రమల రాక మొదలయింది. మంగళగిరి కేంద్రంగా పై డేటా సెంటర్ వచ్చింది. రూ. 600 కోట్ల పెట్టుబడులు రాగా, ఐటీ రంగానికి చెందిన ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో 1,500 మందికి ఉద్యోగాలు వచ్చాయి. నాదెండ్ల మండలం కనపర్రులో హెచ్‌బీఎల్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ స్పన్ కాంక్రీట్ పోల్స్ ఉత్పాదక పరిశ్రమ ఏర్పాటుచేసింది. దీనివల్ల రూ. 18.70 కోట్ల పెట్టుబడి రాగా, 50 మందికి ఉద్యోగాలు లభించాయి.





సెమీస్‌లో సైనా

'మలేసియా మాస్టర్స్'లో శ్రీకాంత్‌కు నిరాశ

కౌలాలంపూర్: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో అదరగొడుతోంది. ఈ హైదరాబాదీ ఏస్ సింగిల్స్‌లో సెమీఫైనల్ చేరి టైటిల్‌కు రెండడుగుల దూరంలో నిలిచింది. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఆశలు రేపిన కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లోనే ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. శుక్రవారం హోరాహోరీగా జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ఏడోసీడ్ సైనా 21-18, 23-21తో జపాన్ స్టార్, ప్రపంచ మాజీ చాంపియన్ నొజొమి ఒకుహరను కంగుతినిపించింది. నలభై ఎనిమిది నిమిషాల పాటు సాగిన థ్రిల్లింగ్ ఫైట్‌లో సైనా 9-15తో తొలిగేమ్‌లో, 14-18తో రెండోగేమ్‌లో వెనుకబడ్డా, పుంజుకొని మరీ విజయం సాధించడం విశేషం. ఈ గెలుపుతో రెండోసీడ్ ఒకుహరపై సైనా విజయాల రికార్డును 9-4కు పెంచుకుంది. రెండేళ్లక్రితం ఈ టోర్నీలో చాంపియన్‌గా నిలిచిన 28 ఏళ్ల సైనా ఫైనల్లో చోటుకోసం మూడుసార్లు ప్రపంచ చాంపియన్, రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ (స్పెయిన్)తో అమీతుమీ తేల్చుకోనుంది. మారిన్‌తో ముఖాముఖి పోరులో సైనా 5-5తో సమంగా ఉంది. అయితే, చివరిసారిగా ఇద్దరూ గతేడాది ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తలపడితే, మారిన్‌ను విజయం వరించింది. మరి..ఈసారి సైనా పైచేయి సాధిస్తుందో చూడాలి. కిడాంబి శ్రీకాంత్ పోరాటం క్వార్టర్స్‌కే పరిమితమైంది. కొరియాకు చెందిన నాలుగో సీడ్ సన్ వాన్ హోతో జరిగిన పోరులో శ్రీకాంత్ మూడుగేమ్‌ల పాటు పోరాడి ఓడాడు. గంటా పన్నెండు నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సన్ వాన్ హోన్ 21-23, 21-16, 21-17తో శ్రీకాంత్‌పై గెలిచి సెమీస్‌లో ప్రవేశించాడు.

చాంపియన్ అవుట్

కరోలిన్‌కు షరపోవా షాక్ ● ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రీక్వార్టర్స్‌లో ఫెడరర్

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో స్విస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ సెంచరీ కొట్టాడు.. మూడో రౌండ్ గెలుపుతో సెంటర్ కోర్టులో 100వ విజయం సాధించాడు. ఫెడరర్‌తో పాటు రఫెల్ నడాల్ కూడా నాలుగో రౌండ్ చేరుకున్నాడు. ఇక నిషేధం తర్వాత పునరాగమనంలో గ్రాండ్‌స్లామ్‌కోసం ఎదురుచూస్తున్న రష్యా అందాల తార మరియా షరపోవా.. డిఫెండింగ్ చాంపియన్ కరోలిన్ వోజ్నియాకికి షాకివ్వడం ఐదోరోజు ఆటలో సంచలనం.

మెల్‌బోర్న్: ఏడో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌కోసం ఉవ్విళ్లూరుతున్న వెటరన్ స్టార్ రోజర్ ఫెడరర్ ఆ దిశగా మరో అడుగు వేశాడు. శుక్రవారం రాడ్ లావెర్ ఎరీనాలో జరిగిన మూడో రౌండ్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్ 6-2, 7-5, 6-2 స్కోరుతో భారీ సర్వీసుల అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. సెంటర్ కోర్టులో 100వ విజయం సాధించిన ఫెడెక్స్ ఈ టోర్నీలో 17వ సారి నాలుగో రౌండ్‌కు చేరడం విశేషం. కాగా వర్షంతో రాడ్ లావెర్ ఎరీనా కోర్ట్ రూఫ్‌ను మూసివేసి ఫెడరర్-టేలర్ మ్యాచ్ నిర్వహించారు. స్టెఫానోస్ మూడో రౌండ్‌లో 6-3, 3-6, 7-6 (7), 6-4తో నికోలోజ్ (జార్జియా)పై నెగ్గాడు.



ఫెడరర్

వోజ్నియాకి ఆశలు గల్లంతు: మరోవైపు మహిళల విభాగంలో నిరుటి చాంపియన్ కరోలిన్ వోజ్నియాకికి చుక్కెదురైంది. రష్యాకు చెందిన ఐదు గ్రాండ్‌స్లామ్‌ల విజేత మరియా షరపోవా 6-4, 4-6, 6-4 స్కోరుతో మూడో సీడ్ వోజ్నియాకి (డెన్మార్క్)ని కంగుతినిపించింది. రష్యన్ భామ మరియా ప్రీక్వార్టర్స్‌లో స్థానిక ఆశాకిరణం ఆష్లీ బార్తీని ఢీకొనుంది. బార్తీ మూడో రౌండ్‌లో 7-5, 6-1 స్కోరుతో సకారి (గ్రీస్)పై నెగ్గింది.

నడాల్‌దీ అదేజోరు..: రెండో సీడ్ స్పెయిన్ బుల్ నడాల్ అదే జోరు కొనసాగిస్తున్నాడు. మూడో రౌండ్‌లో అతడు 6-1, 6-2, 6-4 స్కోరుతో అలెక్స్ డిమినార్ (ఆస్ట్రేలియా)పై విజయం సాధించాడు. ప్రీక్వార్టర్‌ఫైనల్లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన అన్ సీడెడ్ థామస్ బెర్డిచ్‌తో నడాల్ తలపడతాడు. బెర్డిచ్ మూడో రౌండ్‌లో 5-7, 6-3, 7-5, 6-4 స్కోరుతో స్వార్ట్‌జమన్‌ను ఓడించాడు. ఆరోసీడ్ మారిన్ సిలిచ్, బౌటిస్టా అగట్, టియాఫో, డిమిత్రోవ్ కూడా మూడోరౌండ్‌లో విజయాలు సాధించారు. మహిళల్లో రెండో సీడ్ ఆంజలిక్ కెర్బర్ (జర్మనీ) 6-1, 6-0 స్కోరుతో కింబర్లీ బిరెల్ (ఆస్ట్రేలియా)ని చిత్తుచేసి నాలుగో రౌండ్‌లో ప్రవేశించింది. అలాగే ఎనిమిదో సీడ్ క్విటోవా, అనిసిమోవా, డానిలీ కొలిన్స్, స్లోన్ స్టీఫెన్స్, ప్లవ్యుచెన్కోవా కూడా ప్రీక్వార్టర్స్‌కు చేరారు.



కరోలిన్ వోజ్నియాకి

షరపోవా

టీమిండియాకు ప్రైజ్‌మనీ ఏదీ?



మెల్‌బోర్న్: చారిత్రక వన్డే సిరీస్ గెలిచిన భారత జట్టుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నగదు బహుమతి అందజేయకపోవడాన్ని సునీల్ గవాస్కర్ ఆక్షేపించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ చాహల్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ధోనీకి చెరో 500 డాలర్లతో సరిపెట్టి జట్టుకు కేవలం ట్రోఫీనే ప్రదానం చేయడంపట్ల క్రికెట్ ఆస్ట్రేలియాపై ధ్వజమెత్తాడు. చాహల్, ధోనీ తమ ప్రైజ్‌మనీని ఓ స్వచ్ఛంద సంస్థకు ఇచ్చేశారు. 'ప్రసార హక్కులతో ఆతిథ్య బోర్డు భారీగా ఆర్జిస్తుంది. అందులో కొంత మొత్తమైనా క్రికెటర్లకు ఇవ్వకపోతే ఎలా? స్పాన్సర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతుందంటే అందుకు ఆటగాళ్లే కారణం కదా' అని గవాస్కర్ సీఏను దుయ్యబట్టాడు.

స్పెయిన్ పర్యటనకు రజని



న్యూఢిల్లీ: రాణి రాంపాల్ నేతృత్వంలో భారత మహిళా హాకీ జట్టు స్పెయిన్ పర్యటనకు వెళ్లనుంది. స్పెయిన్‌తో నాలుగు మ్యాచ్‌లు, ప్రపంచకప్ రన్నరప్ ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌లు ఆడేందుకు 18మంది సభ్యుల జట్టును శుక్రవారం ప్రకటించారు. ఇందులో తెలుగమ్మాయి రజనికి గోల్‌కీపర్‌గా చోటు దక్కింది. మరో గోల్‌కీపర్ సవిత వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనున్నది. ఈనెల 24న స్పెయిన్‌కు బయలుదేరనున్న భారత జట్టు 26న తొలి మ్యాచ్ ఆడనుంది.

ఢిల్లీని గెలిపించిన సాక్షి మాలిక్

పంచకుల: రియో ఒలింపిక్స్ కాంస్య పతకధారి సాక్షి మాలిక్ ప్రొ రెజ్లింగ్ లీగ్‌లో ఢిల్లీ సుల్తాన్ జట్టును గెలిపించింది. ఈ లీగ్‌లో ఢిల్లీకి ఇదే తొలి విజయం. శుక్రవారం యూపీ దంగల్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఢిల్లీ 4-3తో నెగ్గింది. తొలుత ఢిల్లీ రెజ్లర్ పంకజ్ పురుషుల 57 కిలోల విభాగంలో ప్రత్యర్థిని చిత్తుచేసి జట్టుకు శుభారంభాన్ని అందించాడు. ఆతర్వాత మహిళల 57 కిలోల విభాగంలో యూపీ రెజ్లర్ సరిత విజయం సాధించి స్కోరును సమం చేసింది. అనంతరం గేర్ మార్చిన ఢిల్లీ రెజ్లర్లు ఖేతిక్ సబ్లోవ్ 74 కిలోల బౌట్‌లో, పింకీ 53 కిలోల విభాగంలో నెగ్గడంతో ఆ జట్టు 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో జరిగిన 86 కిలోల బౌట్‌లో యూపీ రెజ్లర్లు మిషితురి, 125 కిలోల సూపర్ వెయిట్‌లో జార్జి సకండ్లిజ్ విజయం సాధించి 3-3తో రెండోసారి స్కోరును సమం చేశారు. ఇక, నిర్ణయాత్మక ఆఖరి 62 కిలోల బౌట్‌లో బరిలోకి దిగిన సాక్షి అద్భుతంగా పోరాడి నవజ్యోత్ కౌర్‌ను మట్టికరిపించి ఢిల్లీని విజయతీరాలకు చేర్చింది.

భారత పారా పవర్‌లిఫ్టర్‌పై నాలుగేళ్ల నిషేధం

న్యూఢిల్లీ: భారత పారా పవర్ లిఫ్టర్ విక్రమ్‌సింగ్ అధికారి డోప్ పరీక్షలో విఫలమయ్యాడు. ఫలితంగా అతను నిషేధానికి గురయ్యాడు. డోప్ పరీక్షలో పట్టుబడడం 39 ఏళ్ల విక్రమ్‌సింగ్‌కు ఇది రెండోసారి. దీంతో అతనిపై నాలుగేళ్ల నిషేధాన్ని విధిస్తున్నట్టు అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ (ఐపీసీ) శుక్రవారం ప్రకటించింది. 2017లో దుబాయ్ వేదికగా జరిగిన పారా పవర్‌లిఫ్టింగ్ వరల్డ్ కప్ సందర్భంగా నిర్వహించిన డోప్ టెస్ట్‌లో విక్రమ్‌సింగ్ యూరిన్ శాంపిల్ పాజిటివ్‌గా తేలిందనీ, దీంతో అతనిపై వేటు వేసినట్టు భారత పారాలింపిక్ ఉపాధ్యక్షుడు గురుశరణ్ సింగ్ తెలిపారు.

ఛెత్రి గోల్.. అత్యుత్తమం



న్యూఢిల్లీ: యూఏఈలో జరుగుతున్న ఏఎఫ్‌సీ ఆసియా కప్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో గ్రూప్ దశ మ్యాచుల్లో పది ఉత్త మ గోల్స్ సాధించిన ఆటగాళ్లలో భారత స్టార్ సునీల్ ఛెత్రికి చోటు దక్కింది. థాయ్ లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 46వ నిమిషంలో ఛెత్రి చేసిన గోల్.. పది ఉత్తమ గోల్స్‌లో ఒకటిగా ఎంపికైంది. 34 ఏళ్ల ఛెత్రి ఇప్పటివరకు 67 అంతర్జాతీయ గోల్స్ సాధించి వర్తమాన ఆటగాళ్లలో క్రిస్టియానో రొనాల్డో (85) తరువాత రెండో స్థానంలో నిలిచాడు. ఈ నేపథ్యంలో లియోనల్ మెస్సీ (65)ని అధిగమించాడు.

ఏ ఆర్డర్‌లోనైనా ఆడేస్తా: ధోనీ

'ఇది చాలా నెమ్మదైన వికెట్. ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు షాట్లు ఆడలేం. అందుకే క్రీజులో పాతుకుపోవాలని భావించా. ఇందుకు కేదార్ జాదవ్ అద్భుతంగా సహకరించాడు. విభిన్నమైన షాట్లకు అతడు ప్రయత్నించాడు. ఇక జట్టు అవసరార్థం నేను ఏ స్థానంలోనైనా ఆడతా. 14 ఏళ్ల కెరీర్ తర్వాత కూడా ఆరో నెంబర్‌లో ఆడను.. నాలుగో నెంబర్‌లో ఆడతానని చెప్పలేను'




ధోనీ (114 బంతుల్లో 6 ఫోర్లతో 87 నాటౌట్)

మరో చరిత్ర

వహ్వా.. భారత్! ఆస్ట్రేలియా గడ్డపై అసమాన ప్రదర్శనతో విరాట్ సేన మరో చరిత్ర సృష్టించింది. ఏడు దశాబ్దాలుగా ఊరించిన టెస్టు సిరీస్ విజయాన్ని దక్కించుకున్న జోష్‌తోనే తొలిసారిగా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను సైతం ఖాతాలో వేసుకుంది. అంతేనా.. కంగారూ నేలపై ఒక్క సిరీస్ కోల్పోకుండా వెనుదిరిగిన మొదటి జట్టుగానూ నిలిచింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విసిరింది స్వల్ప లక్ష్యమే... కానీ మందకొడి పిచ్‌పై పరుగులు రావడం కష్టమైన వేళ, ఎంఎస్ ధోనీ మరోసారి ఆపద్బాంధవుడయ్యాడు. విమర్శకులకు గట్టి సమాధానమిస్తూ హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో రెండోసారి ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. ఒక్కో ఇటుకా పేర్చినట్టుగా సింగిల్స్‌పై దృష్టి సారిస్తూ.. అటు రన్‌రేట్ పెరుగుతున్నా ఎలాంటి తడబాటు లేకుండా ఆడుతూ.. చివర్లో పంజా విసిరాడు. అతడికి కేదార్ జాదవ్ చక్కటి సహకారం అందించడంతో విజయం సులువైంది. అంతకుముందు స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ మాయాజాలానికి ఆసీస్ కుదేలైంది.

- ● ఆస్ట్రేలియా టూర్‌ను అజేయంగా ముగించిన భారత్
- ● 2-1తో వన్డే సిరీస్ కైవసం ● మరోసారి ధోనీ మ్యాజిక్
- ● రాణించిన కేదార్ జాదవ్ ● చాహల్ 'సిక్సర్'

మెల్‌బోర్న్: దాదాపు రెండు నెలల ఆస్ట్రేలియా పర్యటనను భారత జట్టు చిరస్మరణీయంగా మలుచుకుంది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో నెగ్గి దిగ్విజయంగా కంగారూ నేలకు గుడ్‌బై పలికింది. ధోనీ క్లాసిక్ ఇన్నింగ్స్ (114 బంతుల్లో 6 ఫోర్లతో 87 నాటౌట్)కు తోడు కేదార్ జాదవ్ (57 బంతుల్లో 7 ఫోర్లతో 61 నాటౌట్) కీలక సహకారం అందించగా.. మూడో వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. అంతకుముందు లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ (6/42) ధాటికి ఆసీస్ 48.4 ఓవర్లలో 230 పరుగులకు ఆలౌటైంది. హ్యాండ్స్‌కోంబ్ (58), షాన్ మార్ష్ (39), ఖవాజా (34) రాణించారు. పేసర్లు భువనేశ్వర్, షమి రెండేసి వికెట్లు తీశారు. లక్ష్య ఛేదనలో భారత్ 49.2 ఓవర్లలో 3 వికెట్లకు 234 పరుగులు చేసి గెలిచింది. కోహ్లీ (46) ఫర్వాలేదనిపించాడు. ధోని, జాదవ్ నాలుగో వికెట్‌కు అజేయంగా 121 రన్స్ జత చేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా చాహల్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా ధోనీ నిలిచారు.


చాహల్ (6/42)

1 — ఆసీస్ గడ్డపై ఓ వన్డేలో అత్యధిక వికెట్లు (6/42) తీసిన తొలి స్పిన్నర్ చాహల్. ఓవరాల్‌గా అతడు అగార్కర్ (6/42)తో కలిసి టాప్‌లో ఉన్నాడు. స్టార్క్ (6/43), వోక్స్ (6/45) ఆ తర్వాత ఉన్నారు.

నిదానంగా: లక్ష్యం చిన్నదైనా ఆరంభంలో భారత్ తడబడింది. ఆసీస్ పేసర్లు కట్టుదిట్టమైన బంతులు విసరడంతో స్కోరు నెమ్మదిగా సాగింది. ఆరో ఓవర్‌లోనే రోహిత్ శర్మ (9)ను రిచర్డ్సన్ అవుట్ చేశాడు. అటు కోహ్లీ క్రీజులో ఉన్నా తొలి పవర్‌ప్లేలో జట్టు 26/1 రన్స్ మాత్రమే చేసింది. ఫీల్డింగ్ కూడా పకడ్బందీగా ఉండడంతో ధవన్ (23), కోహ్లీ 61 బంతుల్లో రెండో వికెట్‌కు 44 పరుగులే జోడించారు. 10 పరుగుల వద్ద కోహ్లీ క్యాచ్‌ను హ్యాండ్స్‌కోంబ్ వదిలేశాడు. 17వ ఓవర్‌లో స్టొయినిస్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ధవన్ అవుటయ్యాడు.

లెక్క ప్రకారం ఆడుతూ: నాలుగో నెంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన ధోనీ వ్యూహాత్మకంగా ఆడి చివరిదాకా క్రీజులో నిలిచాడు. అయితే ధోనీ ఖాతా తెరవక ముందే ఇచ్చిన క్యాచ్‌ను మ్యాక్స్‌వెల్ మిస్ చేశాడు. అలాగే కోహ్లీ కూడా రనౌట్ నుంచి తప్పించుకున్నాడు. మూడో వికెట్‌కు 54 రన్స్ జత చేశాక 30వ ఓవర్‌లో కోహ్లీ వికెట్‌ను రిచర్డ్సన్ తీశాడు. ఇక్కడి నుంచి ధోనీ-జాదవ్ జోడీ వికెట్ పడకుండా ఆసీస్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. ముఖ్యంగా ధోనీ వికెట్ల మధ్య చురుగ్గా పరిగెత్తుతూ సింగిల్స్‌పై దృష్టి సారించాడు. భారీ షాట్లు ఆడితే వికెట్ పడే చాన్సుండడంతో అటు జాదవ్ కూడా రిస్కీ షాట్లకు వెళ్లలేదు. రన్‌రేట్ ఓ దశలో పదికి పైగా ఉన్నా కూడా ఈ జోడీ ఎలాంటి తొందరపాటును ప్రదర్శించ లేదు. 74 బంతుల్లో ధోనీ ఈ సిరీస్‌లో మూడో అర్ధ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత ధోనీ ఇచ్చిన క్యాచ్‌ను ఫించ్ వదిలేశాడు. చివరి ఐదు ఓవర్లలో భారత్ 44 రన్స్ చేయాల్సి ఉండగా ఈ ద్వయం బౌండరీలతో అంతరం తగ్గించింది. ఇక 18 బంతుల్లో 27 రన్స్ రావాల్సి ఉండగా స్టొయినిస్ వేసిన 49వ ఓవర్‌లో ఇద్దరూ చెరో బౌండరీ బాది 13 రన్స్ రాబట్టారు. దీంతో గెలుపు ఖాయమవగా జాదవ్ మరో ఫోర్ తో మ్యాచ్‌ను ముగించాడు. చివరి 14 బంతుల్లో జట్టు 30 పరుగులు చేయడం విశేషం.

చాహల్ హవా: అంతకుముందు ఆసీస్‌ను పేసర్లు భువనేశ్వర్, షమి కొత్త బంతితో ఇబ్బందిపెట్టారు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ కేరీ (5)ని భువీ అవుట్ చేశాడు. కొద్దిసేపటికే అతడి బౌలింగ్‌లోనే ఫించ్ (14) వెనుదిరిగాడు. దీంతో తొలి 10 ఓవర్లలో ఆసీస్ స్కోరు 30/2గా ఉంది. ఈ దశలో షాన్ మార్ష్, ఖవాజా మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించారు. కానీ 24వ ఓవర్‌లో నాలుగు బంతుల తేడాతో మార్ష్, ఖవాజాను చాహల్ అవుట్ చేయడంతో ఆసీస్ లయ తప్పింది. ఆ తర్వాత స్టొయినిస్ పనిపట్టాడు. అయితే హ్యాండ్స్‌కోంబ్ జట్టుకు అండగా నిలిచాడు. మ్యాక్స్‌వెల్ (26)తో కలిసి ఆరో వికెట్‌కు 38 పరుగులు, రిచర్డ్సన్ (16)తో కలిసి ఏడో వికెట్‌కు 45 పరుగులు జత చేశాడు. కానీ, ఆఖర్లో మరోసారి విజృంభించిన చాహల్ ఆసీస్‌ను స్వల్ప స్కోరుకే పరిమితం చేశాడు.

లక్ష్య ఛేదనలో ఉత్తమ సగటు

ఆటగాడు	జట్టు	ఇన్నింగ్స్	పరుగులు	సగటు	సెంచరీలు
ధోనీ	భారత్	73	2783	103.07	2
కోహ్లీ	భారత్	78	4899	97.98	21
బెవాన్	ఆస్ట్రేలియా	45	1725	86.25	3
డివిల్లీర్స్	దక్షిణాఫ్రికా	59	2566	82.77	5
రూట్	ఇంగ్లండ్	34	1556	77.80	4

అత్యధిక వయస్సు(37 ఏళ్ల 195 రోజులు)లో భారత్ తరపున మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు ధోనీ. ఈ జాబితాలో గవాస్కర్ (37 ఏళ్ల 191 రోజులు)ను అధిగమించాడు.

1 — వన్డేల్లో 7 సార్లు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌లు దక్కించుకున్న తొలి వికెట్ కీపర్ ధోనీ. ఇక భారత్ నుంచి ఎక్కువసార్లు మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను సచిన్ (15) సాధించగా.. కోహ్లీ, యువరాజ్, గంగూలీ ఏడుసార్లు దక్కించుకున్నారు.

4 — ఆస్ట్రేలియాలో వెయ్యి పరుగులు పూర్తి చేసిన నాలుగో భారత బ్యాట్స్‌మన్ ధోనీ.

స్కోరుబోర్డు

ఆస్ట్రేలియా: అలెక్స్ కేరీ (సి) కోహ్లీ (బి) భువనేశ్వర్ 5; ఫించ్ (ఎల్బీ) భువనేశ్వర్ 14; ఖవాజా (సి అండ్ బి) చాహల్ 34; షాన్ మార్ష్ (స్టంప్డ్) ధోనీ (బి) చాహల్ 39; హ్యాండ్స్‌కోంబ్ (ఎల్బీ) చాహల్ 58; స్టొయినిస్ (సి) రోహిత్ (బి) చాహల్ 10; మ్యాక్స్‌వెల్ (సి) భువనేశ్వర్ (బి) షమి 26; రిచర్డ్సన్ (సి) కేదార్ జాదవ్ (బి) చాహల్ 16; జంపా (సి) విజయ్ శంకర్ (బి) చాహల్ 8; సిడిల్ (నాటౌట్) 10; స్టాన్‌లేక్ (బి) షమి 0; **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం: 48.4 ఓవర్లలో 230 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-8, 2-27, 3-100, 4-101, 5-123, 6-161, 7-206, 8-219, 9-228, 10-230. **బౌలింగ్:** భువనేశ్వర్ 8-1-28-2; షమి 9.4-0-47-2; విజయ్ శంకర్ 6-0-23-0; కేదార్ జాదవ్ 6-0-35-0; జడేజా 9-0-53-0; చాహల్ 10-0-42-6.

భారత్: రోహిత్ (సి) షాన్ మార్ష్ (బి) సిడిల్ 9; ధవన్ (సి అండ్ బి) స్టొయినిస్ 23; కోహ్లీ (సి) కేరీ (బి) రిచర్డ్సన్ 46; ధోనీ (నాటౌట్) 87; జాదవ్ (నాటౌట్) 61; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 49.2 ఓవర్లలో 234/3. వికెట్ల పతనం:** 1-15, 2-59, 3-113. **బౌలింగ్:** రిచర్డ్సన్ 10-1-27-1; పీటర్ సిడిల్ 9-1-56-1; స్టాన్‌లేక్ 10-0-49-0; మ్యాక్స్‌వెల్ 1-0-7-0; జంపా 10-0-34-0; స్టొయినిస్ 9.2-0-60-1.

టీమిండియాకు ప్రైజ్‌మనీ ఏదీ?

● సీఏపై గవాస్కర్ ధ్వజం

మెల్‌బోర్న్: చారిత్రక వన్డే సిరీస్ గెలిచిన భారత జట్టుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నగదు బహుమతి అందజేయకపోవడాన్ని సునీల్ గవాస్కర్ ఆక్షేపించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ చాహల్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ధోనీకి చెరో 500 డాలర్లతో సరిపెట్టి జట్టుకు కేవలం ట్రోఫీనే ప్రదానం చేయడంపట్ల క్రికెట్ ఆస్ట్రేలియాపై ధ్వజమెత్తాడు. చాహల్, ధోనీ తమ ప్రైజ్‌మనీని ఓ స్వచ్ఛంద సంస్థకు ఇచ్చేశారు. 'ప్రసార హక్కులతో ఆతిథ్య బోర్డు భారీగా ఆర్జిస్తుంది. అందులో కొంత మొత్తమైనా క్రికెటర్లకు ఇవ్వకపోతే ఎలా? స్పాన్సర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతుందంటే అందుకు ఆటగాళ్లే కారణం కదా' అని గవాస్కర్ సీఏను దుయ్యబట్టాడు.

సెమీస్‌లో సైనా

'మలేసియా మాస్టర్స్'లో శ్రీకాంత్‌కు నిరాశ

కౌలాలంపూర్: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో అదరగొడుతోంది. ఈ హైదరాబాదీ ఏస్ సింగిల్స్‌లో సెమీఫైనల్ చేరి టైటిల్‌కు రెండడుగుల దూరంలో నిలిచింది. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఆశలు రేపిన కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లోనే ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. శుక్రవారం హోరాహోరీగా జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ఏడోసీడ్ సైనా 21-18, 23-21తో జపాన్ స్టార్, ప్రపంచ మాజీ చాంపియన్ నొజొమి ఒకుహరను కంగుతినిపించింది. రెండేళ్లక్రితం ఈ టోర్నీలో చాంపియన్‌గా నిలిచిన 28 ఏళ్ల సైనా ఫైనల్లో చోటుకోసం మూడుసార్లు ప్రపంచ చాంపియన్, రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ (స్పెయిన్)తో అమీతుమీ తేల్చుకోనుంది. శ్రీకాంత్ పోరాటం క్వార్టర్స్‌కే పరిమితమైంది. కొరియాకు చెందిన నాలుగో సీడ్ సన్ వాన్ హోతో జరిగిన పోరులో శ్రీకాంత్ మూడుగేమ్‌ల పాటు పోరాడి ఓడాడు. సన్ వాన్ హో‌న్ 21-23, 21-16, 21-17తో శ్రీకాంత్‌పై గెలిచి సెమీస్‌లో ప్రవేశించాడు.

స్పెయిన్ పర్యటనకు రజని

న్యూఢిల్లీ: రాణి రాంపాల్ నేతృత్వంలో భారత మహిళా హాకీ జట్టు స్పెయిన్ పర్యటనకు వెళ్లనుంది. స్పెయిన్‌తో నాలుగు మ్యాచ్‌లు, ప్రపంచకప్ రన్నరప్ ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌లు ఆడేందుకు 18మంది సభ్యుల జట్టును శుక్రవారం ప్రకటించారు. ఇందులో తెలుగమ్మాయి రజనికి గోల్‌కీపర్‌గా చోటు దక్కింది. మరో గోల్‌కీపర్ సవిత వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనున్నది. ఈనెల 24న స్పెయిన్‌కు బయలుదేరనున్న భారత జట్టు 26న తొలి మ్యాచ్ ఆడనుంది.

లిఫ్టింగ్ శిక్షణ శిబిరానికి శివరామకృష్ణ



కడప స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): కడప స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి శివరామకృష్ణ యాదవ్.. న్యూఢిల్లీ వేదికగా నిర్వహిస్తున్న భారత వెయిట్‌లిఫ్టింగ్ జట్టు శిక్షణ శిబిరానికి ఎంపికయ్యాడు. ఆ శిబిరంలో మెరుగ్గా రాణిస్తే.. త్వరలో చైనాలో జరిగే అంతర్జాతీయ టోర్నీలో జాతీయ జట్టు తరపున పోటీపడనున్నాడు.

చాంపియన్ అవుట్

కరోలిన్‌కు షరపోవా షాక్ ● ప్రీక్వార్టర్స్‌లో ఫెడరర్, నడాల్


వోజ్నియాకి


షరపోవా

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఐదోరోజు పెద్ద సంచలనమే చోటుచేసుకుంది. డిఫెండింగ్ చాంపియన్ కరోలిన్ వోజ్నియాకి మూడో రౌండ్‌లో పరాజయం పాలైంది. రష్యాకు చెందిన ఐదు గ్రాండ్‌స్లామ్‌ల విజేత మరియా షరపోవా 6-4, 4-6, 6-4 స్కోరుతో మూడో సీడ్ వోజ్నియాకి (డెన్మార్క్)ని కంగుతినిపించింది. ఇక ఏడో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కోసం ఉవ్విళ్లూరుతున్న వెటరన్ రోజర్ ఫెడరర్ ఆ దిశగా మరో అడుగు వేశాడు. శుక్రవారం రాడ్ లావెర్ ఎరీనాలో జరిగిన మూడో రౌండ్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్ 6-2, 7-5, 6-2తో అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. సెంటర్ కోర్టులో 100వ విజయం సాధించిన ఫెడెక్స్ ఈ టోర్నీలో 17వసారి నాలుగో రౌండ్‌కు చేరడం విశేషం. కాగా వర్షంతో రాడ్ లావెర్ ఎరీనా కోర్ట్ రూఫ్‌ను మూసివేసి ఫెడరర్-టేలర్ మ్యాచ్ నిర్వహించారు. ఇక ప్రీక్వార్టర్స్‌లో ఫెడెక్స్ 14వ సీడ్ స్టెఫానోస్ టిట్సిపాస్ (గ్రీస్)ను ఎదుర్కొంటాడు. రెండో సీడ్ స్పెయిన్ బుల్ నడాల్ మూడో రౌండ్‌లో 6-1, 6-2, 6-4 స్కోరుతో అలెక్స్ డి మినౌర్ (ఆస్ట్రేలియా)పై విజయం సాధించాడు. ప్రీక్వార్టర్ ఫైనల్లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన థామస్ బెర్డిచ్‌తో నడాల్ తలపడతాడు. ఆరోసీడ్ సిలిచ్, బౌటిస్టా అగట్, టియాఫో, డిమిత్రోవ్ కూడా మూడోరౌండ్‌లో విజయాలు సాధించారు. మహిళల్లో కెర్బర్ 6-1, 6-0 స్కోరుతో బిరెల్‌ను చిత్తుచేసి నాలుగో రౌండ్‌లో ప్రవేశించింది. అలాగే క్విటోవా, అనిసిమోవా, డానిలీ కొలిన్స్, స్లోన్ స్టీఫెన్ కూడా ప్రీక్వార్టర్స్ చేరారు.

దళిత మహిళ మృతదేహానికి అవమానం

- అంత్యక్రియలకు సహకరించని స్థానికులు
- సైకిల్‌పై 5 కిలోమీటర్లు తోసుకెళ్లి అడవిలో ఖననం చేసిన కొడుకు

భువనేశ్వర్, జనవరి 18: చెల్లిని, తనను నమ్ముకొని బతుకున్న తల్లి అకస్మాత్తుగా ప్రాణాలు విడిచింది! ఆమె 17 ఏళ్ల కొడుకు ఏడుస్తూ తల్లి అంత్యక్రియలు జరిపించేందుకు సహకరించడయ్యా అంటూ ఊర్లో గడప గడపకూ తిరిగాడు! దళితుడనే కారణంతో ఎవ్వరూ సాయం చేసేందుకు ముందుకురాలేదు. ఊర్లోని శ్మశానంలో ఖననం చేసేందుకు కూడా వీల్లేదన్నారు. ఒడిసాలోని కర్పాఫాల్‌లో వెలుగుచూసిందీ ఘటన. జానకి (45) అనే మహిళకు బాబు, పాప ఉన్నారు. భర్త చనిపోవడంతో పిల్లలతో కలిసి పుట్టింట్లోనే ఉంటోంది. కడవతో మంచినీళ్లు తెస్తుండగా జారిపడి మరణించింది. స్థానికులు సహకరించకపోవడంతో చెల్లెలితో కలిసి తానే తల్లికి అంత్యక్రియలు జరిపేందుకు సిద్ధమయ్యాడు. తన సైకిల్ క్యారియర్‌కు ఓ రేకును బిగించి.. దానిపై తల్లి మృతదేహాన్ని ఉంచి తాడుతో కట్టాడు. అనంతరం దాన్ని తోసుకుంటూ 5కిలోమీటర్లు నడిచి ఓ అడవిలోకి వెళ్లాడు. అక్కడ తానే గొయ్యిని తవ్వి.. తల్లిని ఖననం చేశాడు.



పైసల్లేక మృతదేహాన్ని జెట్టీకి కట్టి..

చర్ల, జనవరి 18: జనావాసాలకు దూరంగా అడవిలో వారి జీవనం.. పూట గడవాలంటే పని చేయాల్సిందే.. అలాంటిది రోగం వస్తే ఆస్పత్రులకు తీసుకెళ్లలేని దీనస్థితి.. నాటువైద్యులే వారికి శరణ్యం.. జెట్టీలే అంబులెన్సులు అవుతాయి.. మార్గమధ్యంలో ఆరోగ్యం విషమిస్తే ప్రాణాలు విడవాల్సిందే.. ఇదీ గిరిజనుల పరిస్థితి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా వెట్టగూడెంకు చెందిన మడివి గంగి(18) తీవ్ర జ్వరంతో బాధపడటంతో భద్రాద్రి జిల్లా చర్ల మండలం కందిపాడులోని చుట్టాల ఇంటికి తీసుకొచ్చి స్థానిక ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోగా చేతిలో పైసలన్నీ అయిపోయాయి. దీంతో గురువారం బూరుగుపాడులోని ఓ నాటు వైద్యుడి వద్దకు తీసుకెళ్తుండగా గంగి మృతిచెందింది. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మృతదేహాన్ని జెట్టీకి కట్టి కందిపాడుకు తరలించారు.



లెక్చరర్లకు భారీగా జీతాలు

- ఏడో పే కమిషన్‌తో గరిష్ఠంగా 40వేల పెరుగుదల
- బోధనేతర సిబ్బందికి కూడా.. కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 18: విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్లు, ప్రొఫెసర్లకు శుభవార్త. ఏడో పే-కమిషన్ సిఫార్సుల అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం వేతనాలను భారీగా పెంచనుంది. కాలేజీలు, వర్సిటీల్లో పనిచేసే బోధనేతర సిబ్బందికి కూడా ఈ పెంపు వర్తించనుంది. ఎన్నికలకు ముందు మోదీ సర్కారు కురిపించిన వరాల జల్లుగా దీన్ని లెక్చరర్ల సంఘాలు భావిస్తున్నాయి. ఒక అంచనా ప్రకారం 2016 జనవరి 1 నుంచే ఈ పెంపు అమల్లోకి రానుందని లఖ్‌నవూ యూనివర్సిటీ అసోసియేటెడ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్ పాండే అన్నారు. కింది స్థాయి సిబ్బందికి రూ. 7,000 వరకు.. ప్రొఫెసర్ స్థాయి ఉద్యోగులకు రూ. 40 వేల వరకు ఈ పెరుగుదల ఉంటుందని ఆయన తెలిపారు. 'వాస్తవానికి యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ గత ఏడాది వేతనాల పెంపుపై ఆదేశాలు జారీ చేసింది. కొన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయలేదు. ఇప్పుడు కేంద్రం నిర్ణయంతో.. దేశవ్యాప్తంగా అన్ని వర్సిటీలు, వాటి అనుబంధ కాలేజీల సిబ్బందికి జీతాలు పెరుగతాయి' అని మనోజ్ పాండే వివరించారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా 29,264 మందికి ప్రత్యక్షంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే 3.5 లక్షల మందికి పరోక్షంగా లబ్ధి చేకూరుతుందన్నారు.

● ట్రంప్ సలహా సంఘంలో పరమేశ్వరన్!

- 12 మంది సభ్యుల్లో ఏకైక భారతీయ అమెరికన్



వాషింగ్టన్, జనవరి 18: అమెరికా అధ్యక్షుడి సలహా సంఘంలో భారతీయ అమెరికన్ ప్రేమ్ పరమేశ్వరన్‌కు చోటు దక్కింది. ఈ సంఘంలో 12 మంది సభ్యులుంటారు. ట్రంప్ సలహా సంఘంలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ అమెరికన్‌గా పరమేశ్వరన్ రికార్డు సృష్టించారు. న్యూయార్క్‌కు చెందిన ప్రేమ్.. ఇంటర్నేషనల్స్ నార్త్ అమెరికా ఆపరేషన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

● యూపీలో తెలంగాణ ఐఏఎస్‌కు ఈడీ సమన్లు

న్యూఢిల్లీ, జనవరి 18: ఉత్తరప్రదేశ్‌లో అక్రమంగా ఇసుక తవ్వకాలకు సంబంధించిన కేసులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారి చంద్రకళ, మరో ముగ్గురికి ఈడీ నోటీసులిచ్చింది. లఖ్‌నవూలోని ఈడీ కార్యాలయంలో ఈనెల 24న విచారణకు హాజరుకావాల్సిందిగా చంద్రకళను, 28న హాజరుకావాల్సిందిగా ఎస్పీ ఎమ్మెల్సీ ఆర్కే మిశ్రాను ఆదేశించింది. 2012-16 మధ్యకాలంలో అఖిలేశ్ యాదవ్ సీఎంగా ఉన్నప్పుడు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని పేర్కొంటూ సీబీఐ ఇదివరకే పలు కేసులు నమోదు చేసింది. వీటి ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది.

● జస్టిస్ మాహేశ్వరి, ఖన్నా జడ్జిలుగా ప్రమాణం



న్యూఢిల్లీ, జనవరి 18: సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన జస్టిస్ దినేశ్ మాహేశ్వరి, జస్టిస్ సంజీవ్ ఖన్నాలు బాధ్యతలు స్వీకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గోగోయ్ శుక్రవారం వారిద్దరితో సుప్రీంకోర్టులో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టుకు మంజూరైన మొత్తం జడ్జి పోస్టుల సంఖ్య 31కాగా, ఇప్పుడు జడ్జిల సంఖ్య 28కి చేరింది.

● అయ్యప్ప సన్నిధికి 51 మంది మహిళలు

- సుప్రీం కోర్టుకు జాబితా అందజేసిన కేరళ సర్కారు

న్యూఢిల్లీ, జనవరి 18: సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శబరిమల అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించిన మహిళల సంఖ్య 51గా తేలింది. శుక్రవారం ఈ మేరకు కేరళ సర్కారు సుప్రీంకోర్టుకు వివరాలు అందజేసింది. ఇది. తీర్పు వెలువరించిన తేదీ (గత ఏడాది సెప్టెంబరు 28) నుంచి ఇప్పటి వరకు వీరంతా అయ్యప్పను దర్శించుకున్నారని పేర్లతో కూడిన జాబితాను కోర్టుకు సమర్పించింది. ఈ నెల 2న అయ్యప్ప సన్నిధిలోకి వెళ్లొచ్చిన బిందు అమ్మిని, కనకదుర్గ తమకు రక్షణ కల్పించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ ఎల్ఎన్‌రావు, జస్టిస్ దినేశ్ మహేశ్వరితో కూడిన బెంచీ కేసును విచారించింది. ఈ సందర్భంగా కేరళ ప్రభుత్వం తరఫున న్యాయవాది ఆ జాబితాను జడ్జిలకు అందజేసింది. మరోవైపు, బిందు, కనకదుర్గలకు ఎల్లవేళలా భద్రత కల్పించాలని కేరళ పోలీసులను కోర్టు ఆదేశించింది. అటు.. సుప్రీంకోర్టులో కేరళ సర్కారు అఫిడవిట్ సమర్పించడంపై ఆ రాష్ట్ర బీజేపీ భగ్గుమంది. ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

నేడే మమత మెగా షో

కోల్‌కతాలో బీజేపీ వ్యతిరేక పార్టీల ఐక్య బల ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బీజేపీ వ్యతిరేక పార్టీల 'మహా బల ప్రదర్శన'కు రంగం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల ముందు... మహానగరి కలకత్తాపురిలో మోదీ సర్కారుపై విపక్ష కూటమి సమర భేరీ మోగించనుంది. 'యునైటెడ్ ఇండియా బ్రిగేడ్' పేరిట శనివారం తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, బెంగాల్ ముఖ్యమంత్రి మమత నిర్వహిస్తున్న భారీ ర్యాలీకి దాదాపు 20 పార్టీల నాయకులు హాజరవుతున్నారు. ఈ సభలో మమతతోపాటు పలువురు నాయకులు ప్రసంగిస్తారు. 'బ్రిగేడ్ పరేడ్' మైదానంలో జరిగే ఈ ర్యాలీలో పాల్గొనేందుకు ఇప్పటికే దాదాపు 4 లక్షల మంది కోల్‌కతా చేరుకున్నట్లు తెలుస్తోంది.

వారి బదులు మరొకరు...

మహా కూటమి ఆవిర్భావంలో అతికీలకమైన ఈ భేటీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, యూపీఏ అధ్యక్షురాలు సోనియా హాజరు కావడంలేదు. బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ నేతల వినతి మేరకే వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ తరఫున సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, అభిషేక్ సింఘ్వీ ఈ ర్యాలీకి వస్తారు. మరోవైపు... బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి కూడా పాల్గొనడంలేదు. ఆమె తరఫున పార్టీ ముఖ్య నేత సతీశ్ చంద్ర మిశ్రా హాజరవుతారు. ఇక... బెంగాల్‌లో ప్రధాన ప్రతిపక్షమైన సీపీఎం ఈ సభకు హాజరు కాకూడదని నిర్ణయించుకుంది. సీపీఐ తరఫున పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ హాజరవుతున్నారు. ఇక.. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పాల్గొంటున్నందున తాను హాజరుకాబోనని తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించగా... తాము బీజేపీ, కాంగ్రెస్‌లకు సమదూరం పాటిస్తున్నందున హాజరుకావడంలేదని బీజేడీ అధ్యక్షుడు, ఒడిసా సీఎం నవీన్ పట్నాయక్ మమతకు చెప్పినట్లు తెలిసింది. వెరసి... వీరిద్దరూ బీజేపీ వ్యతిరేక శిబిరంలో ఉండబోమని దీనిద్వారా స్పష్టమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక... వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు మమత నుంచి ఆహ్వానం వెళ్లలేదు. ఇది జాతీయ స్థాయిలో మోదీ వ్యతిరేక కూటమి కోసం జరుగుతున్న ప్రయత్నమని, రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులకు సంబంధం లేదని తృణమూల్, ఎస్పీ, కాంగ్రెస్ ప్రతినిధులు వేర్వేరుగా ట్వీట్ చేశారు. కోల్‌కతా ర్యాలీకి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుతోపాటు మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక సీఎం కుమారస్వామి(జనతాదళ్- ఎస్), ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్(ఆప్), శరద్ పవార్ (ఎన్‌సీపీ), అఖిలేశ్ యాదవ్(ఎస్పీ), స్టాలిన్ (డీఎంకే), ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా(నేషనల్ కాన్ఫరెన్స్), తేజస్వీ యాదవ్(ఆర్జేడీ), సతీశ్ చంద్ర మిశ్రా(బీఎస్పీ), అజిత్ సింగ్(ఆర్ఎల్‌డీ)లతోపాటు బీజేపీ అసంతృప్త నేతలు యశ్వంత్ సిన్హా, శత్రుఘ్న సిన్హా, అరుణ్‌శౌరీ కూడా హాజరవుతున్నారు. ఇంకా... పటీదార్ నేత హార్దిక్ పటేల్, మిజోరాం విపక్షనేత లాల్‌దువాహమా, అరుణాచల్ మాజీ సీఎం గెగాంగ్ అపాంగ్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్, దళిత నేత, గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.






కోల్‌కతా విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు; కోల్‌కతాలో దేవెగౌడ, కుమారస్వామితో సీఎం

సత్తా చాటిచెప్పండి!

మమతకు రాహుల్ లేఖ



కోల్‌కతా ర్యాలీకి దూరంగా ఉంటున్న రాహుల్ గాంధీ సభకు సంఘీభావం ప్రకటిస్తూ మమతా బెనర్జీకి లేఖ రాశారు. ఈ భారీ ర్యాలీ ద్వారా 'ఐక్య భారత' సందేశం బలంగా వినిపిస్తుందని ఆకాంక్షించారు. "ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, లౌకికవాదానికి మూల స్తంభాలు నిజమైన జాతీయవాదం, అభివృద్ధి! మోదీ సర్కారు వీటినే ధ్వంసం చేస్తోంది" అని ఈ లేఖలో పేర్కొన్నారు.




అయోధ్యలో నిర్మించనున్న రామమందిరం నమూనా. కుంభమేళాలో దీనిని ఏర్పాటు చేశారు

2025లోగా రామాలయం నిర్మించాలి

- మోదీకి సంఘ్ అల్టిమేటం

ముంబై, జనవరి 18: సార్వత్రిక ఎన్నికల్లోపే అయోధ్యలో రామాలయ నిర్మాణంపై ఆర్డినెన్సు తేవాలని ఎన్ని హెచ్చరికలు చేసినా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వినకపోవడంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తితో ఉంది. దీంతో రామాలయ నిర్మాణానికి కొత్త గడువును ప్రకటించింది. 2025లోపు దానిని నిర్మించాలని సంఘ్ నేత భయ్యాజీ జోషీ శుక్రవారం స్పష్టం చేశారు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు స్థల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చాకే ప్రభుత్వం తరఫున ఒక నిర్ణయం తీసుకోగలుగుతామని ప్రధాని మోదీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. దీనిపై సంఘ్ గుర్రుగా ఉంది. ఐదేళ్ల పదవీకాలంలో మోదీ ప్రభుత్వం రామాలయం నిర్మించాలని ప్రజలు ఆశించారని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది ఎన్నికల్లో గెలిచినా కూడా మోదీ ప్రభుత్వం ఆలయ నిర్మాణం దిశగా చర్యలు చేపట్టకపోవచ్చని సంఘ్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రయాగరాజ్‌లో కుంభమేళాకు హాజరైన జోషీ ఓ ర్యాలీలో మాట్లాడారు. రామాలయ నిర్మాణంతోనే దేశ పురోభివృద్ధి సాధ్యమని చెప్పారు. 1952లో సోమనాథ్ ఆలయాన్ని నిర్మించిన తర్వాతే దేశం ముందుకు వెళ్లిందన్నారు. 2025లోగా రామాలయాన్ని నిర్మిస్తే దేశాభివృద్ధి పుంజుకుంటుందని తెలిపారు. వచ్చే 150 ఏళ్లలో దేశానికి ఇది అతిపెద్ద సంపద అవుతుందని వ్యాఖ్యానించారు.



హవాయ్ తీరంలో భారీ సొరచేప ఒకటి డైవర్ల కంటపడింది. ప్రపంచంలో ఇదే అతి పెద్ద షార్క్ కావొచ్చని భావిస్తున్నారు. శ్వేతవర్ణంలో మెరిసిపోతున్న ఈ ఆడ సొర చేప పొడవు 20 అడుగుల వరకు ఉంది. బరువు 2.5 టన్నులు కాగా దాని వయసు 50 ఏళ్ల వరకు ఉండొచ్చని ఓ డైవర్ తెలిపాడు. హవాయ్ తీరంలో భారీ తెల్ల సొరచేపలు కనిపించడం ఎంతో అరుదు.

ఆర్ఎల్డీతోనూ పొత్తు కుదిరింది

కాంగ్రెస్‌తో అవగాహన లేదు: అఖిలేశ్

లఖ్‌నవ్, జనవరి 18: రానున్న లోక్‌సభ ఎన్నికలకు బీఎస్పీతోపాటు ఆర్ఎల్డీ, నిషాద్ పార్టీ వంటి చిన్నపార్టీలతోనూ పొత్తు కుదిరిందని సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకంలో ఇబ్బందేమీ ఉండబోదన్నారు. కాంగ్రెస్‌తో మాత్రం తమకు ఎటువంటి అవగాహన లేదని శుక్రవారం స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌తో పొత్తు ప్రసక్తే లేదు : ఆప్

న్యూఢిల్లీ: కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఆప్ స్పష్టం చేసింది. దేశం కోసం కాంగ్రెస్ విషమైనా తాగడానికి తాము సిద్ధపడ్డామని, కానీ వారి అహంకార, దురుసు ప్రవర్తన కారణంగా పొత్తుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామని ఆ పార్టీ నేత గోపాల్ రాయ్ తెలిపారు.

అమేఠీ వస్తా.. రెచ్చగొడతా

- రాహుల్‌కు అసదుద్దీన్ ఒవైసీ సవాల్
- బీజేపీకి బీ-టీం వ్యాఖ్యలపై ఆగ్రహం



ముంబై, జనవరి 18: ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'అమేఠీకి వస్తా. రెచ్చగొట్టేలా ప్రసంగిస్తా' అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి సవాలు విసిరారు. మహారాష్ట్రలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి ఎంఐఎం 'బి' టీమ్ అని తెలంగాణ ఎన్నికల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ విమర్శించిన విషయం తెలిసిందే! ఈ వ్యాఖ్యలను ఉటంకిస్తూ 'బీజేపీకి ఒవైసీ బీ-టీమ్ అని రాహుల్‌గాంధీ అన్నారు. నేను అమేఠీ వస్తా. మీ నియోజకవర్గంలో రెచ్చగొట్టేలా ప్రసంగిస్తా' అని సవాలు విసిరారు.


బీజేపీతో పొత్తు ఉండదు : అన్నాడీఎంకే

కోయంబత్తూరు, జనవరి 18 : బీజేపీతో పొత్తు ఉండదని లోక్‌సభ డిప్యూటీ స్పీకర్, అన్నాడీఎంకే సీనియర్ నేత ఎం.తంబిదురై అన్నారు. బీజేపీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుంటున్నట్లు వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టివేశారు. బీజేపీని తమ వీపుపై తాము మోస్తామని, తమిళనాడులో వారు పాగా వేయడానికి సహకరిస్తామని చెప్పడం పెద్ద జోక్ అన్నారు.

చాప కింద నీరులా చైనా!

- సరిహద్దుల్లో భూగర్భ స్థావరం నిర్మాణం
- లద్దాఖ్‌కు 60 కిలోమీటర్ల దూరంలో!
- 'ద ప్రింట్' కథనం

న్యూఢిల్లీ, జనవరి 18: 'ముత్యాలసరం' పేరిట హిందూ మహాసముద్ర తీర దేశాల్లో నౌకాశ్రయాలు, ఓడరేవులు నిర్మిస్తూ భారత్‌ను దిగ్బంధించే ప్రయత్నం చేస్తున్న డ్రాగన్ దేశం చైనా.. భారత సరిహద్దు లద్దాఖ్‌లోని డెంచోక్ వద్ద ఉన్న భారత సైన్యం పోస్టుకు 60 మీటర్ల దూరంలో భూగర్భంలో సైనిక స్థావరాన్ని నిర్మించింది. టిబెట్‌లో చైనా ప్రజావిముక్తి సైన్యం నిర్మించిన రెండో భూగర్భ సైనిక స్థావరం ఇది. ఈ మేరకు ఉపగ్రహ ఛాయాచిత్రాలతో సహా 'ద ప్రింట్' వార్తాసంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. 2016 డిసెంబరులో.. అంటే, డోక్లాంలో చైనా-భారత్‌ల మధ్య జరిగిన సంఘర్షణకు ఆరు నెలలు ముందే ఈ స్థావర నిర్మాణం ప్రారంభమైందని వెల్లడించింది.



చైనా భూగర్భ సైనిక స్థావరం ఉపగ్రహ ఛాయాచిత్రం

లోపల ఇలా..

'ద ప్రింట్' కథనం ప్రకారం.. చైనా సైన్యం నిర్మించిన భూగర్భ స్థావరానికి నాలుగు పెద్ద సొరంగ ప్రవేశ మార్గాలు, మూడు చిన్న ప్రవేశ మార్గాలు ఉన్నాయి. వాటిలో సైనికులు ఉండడానికి వీలుగా బ్యారక్స్‌ను నిర్మించారు. ప్రవేశమార్గాలను రీయిన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మించారని.. బాంబుదాడులను సైతం తట్టుకునేందుకు త్వరలో వాటిని ఇతర పదార్థాలతో కప్పే అవకాశం ఉంది. కాగా.. ఈ స్థావరాన్ని క్షిపణులను, ఇతర ఆయుధాలను భద్రపరచడానికి ఉపయోగించే అవకాశం ఉంది.

సరిహద్దులకు మనోళ్లు..

దేశ ఉత్తర సరిహద్దుల్లో చైనా సైన్యం కదలికల నేపథ్యంలో భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసు (ఐటీబీపీ) దళాలను మార్చికల్లా లద్దాఖ్ ప్రాంతంలోని లేహ్‌లో మోహరించనుంది. ఈమేరకు చండీగఢ్‌లోని ఐటీబీపీ వాయవ్య కమాండ్ సెంటర్‌ను కేంద్ర హోంశాఖ నుంచి ఆదేశించినట్లు సమాచారం. ఏప్రిల్ 1 నుంచి లేహ్‌లో పూర్తిస్థాయి విధుల్లోకి దిగాలంటూ తమకు ఆదేశాలు అందాయని ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ ఎస్.ఎస్.దేస్వాల్ ధ్రువీకరించారు. కేంద్ర ప్రభుత్వం 2015లోనే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, పలు కారణాలతో ఆ ప్రతిపాదన కార్యరూపు దాల్చలేదు. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో సముద్రమట్టానికి 8,000-14,000 అడుగుల ఎత్తులో మంచుమయమైన లేహ్‌లో ఇప్పటికే 14 విభాగాల సాయుధ దళాలు విధులు నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు వీరికి తోడుగా ఐటీబీపీ సిబ్బంది చేరనున్నారు.

కర్ణాటకలో క్యాంపు రాజకీయం

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మళ్లీ రిసార్టుకు!.. సీఎల్పీ భేటీకి నలుగురు డుమ్మా

- మరో నలుగురి చూపు బీజేపీ వైపు!
- వీరు ఫిరాయిస్తే సర్కారు పతనమే
- గురుగ్రాంలో బీజేపీ ఎమ్మెల్యేల శిబిరం

బెంగళూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో మళ్లీ క్యాంపు రాజకీయం మొదలైంది. వంద మంది బీజేపీ ఎమ్మెల్యేలు ఇప్పటికే హరియాణాలోని గురుగ్రాం రిసార్టులో మకాం వేయగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తన ఎమ్మెల్యేలను బెంగళూరు శివార్లలోని ఈగిల్టన్, వండర్‌లా రిసార్టులకు తరలించింది. శుక్రవారం నిర్వహించిన శాసన సభాపక్ష(సీఎల్పీ) సమావేశానికి నలుగురు సభ్యులు డుమ్మా కొట్టడమే దీనికి కారణం. ఎమ్మెల్యేల తిరుగుబాటు సమసి పోయిందని గురువారం ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్‌కు ఆ సంతోషం ఎంతోసేపు నిలవలేదు. శుక్రవారం అత్యవసరంగా నిర్వహించిన సీఎల్పీ సమావేశానికి మాజీ మంత్రులు సతీశ్ జార్కిహోళి, ఉమేశ్ జాదవ్, ఎమ్మెల్యేలు మహేశ్ కుమటహళ్లి, నాగేంద్ర గైర్హాజరు కావడం కలకలం రేపింది. సీనియర్ నేతలు ఎన్ని సార్లు ఫోన్ చేసినా వారు స్పందించలేదు. నాగేంద్ర తప్ప మిగతా ముగ్గురు ముంబై హోటల్లోనే మకాం వేసినట్లు తెలిసింది. నాగేంద్ర గురువారమే కర్ణాటకకు చేరుకున్నా కోర్టు కేసు కారణంగా తాను సీఎల్పీ భేటీకి రావడం లేదని పార్టీకి సమాచారం ఇచ్చారు. ఈ భేటీకి రాకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. పార్టీ నుంచి వెళ్లి పోయినట్లే భావించాల్సి ఉంటుందని సిద్దరామయ్య హెచ్చరించినా వీరు పట్టించుకోలేదు. హాజరైన వారిలోనూ మరో నలుగురు బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు పార్టీ నాయకులకు ఉప్పందింది. దాంతో సీఎల్పీ భేటీ అనంతరం అందర్నీ రెండు బస్సుల్లో రిసార్టుకు తరలించారు. కుమారస్వామి ప్రభుత్వంలో సతీశ్ మొన్నటివరకు మంత్రిగా ఉన్నారు. ఆయన సోదరుడు రమేశ్ జార్కిహోళి పది మంది ఎమ్మెల్యేలతో తిరుగుబాటు చేశారు. దీంతో సతీశ్‌ను తొలగించి రమేశ్‌కు మంత్రి పదవి ఇచ్చారు. సతీశ్ బీజేపీలో చేరిపోతానని బెదిరించారు. నిజానికి అన్నాదమ్ములిద్దరూ మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య వర్గీయులే. సీఎల్పీ భేటీకి హాజరైన రమేశ్‌తో సతీశ్‌కు ఫోను చేయాలని సిద్దరామయ్య సూచించారు. ఎంత ప్రయత్నించినా ఆయన అందుబాటులోకి రాలేదు. సతీశ్ గ్రూపులో ఆయనతో పాటు ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ముంబైలో మకాం వేయగా ఆనంద్‌సింగ్, భీమానాయక్ గురువారం వెనక్కి రావడంతో కాంగ్రెస్ సంతోషించింది. శుక్రవారం సమావేశానికి నలుగురు రాకపోవడం, ఇంకో నలుగురు అనుమానాస్పదంగా ఉండడంతో అధిష్ఠానం షాక్‌కు గురైంది. మంత్రి పదవులు రానందుకు చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిలో ఎవరూ చేజారిపోకుండా ఈగిల్టన్ రిసార్టుకు వారందరినీ తరలించడం విశేషం.

బలాబలాలు..

224 మంది సభ్యుల శాసనసభలో బీజేపీ 104 స్థానాలతో అతి పెద్దపార్టీగా ఉంది. కాంగ్రెస్‌కు 79 స్థానాలు(స్పీకర్ గాక), జేడీఎస్ 37 స్థానాలు, బీఎస్పీకి ఒక స్థానం ఉన్నాయి. ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. వీరిద్దరూ మద్దతు ఉపసంహరించుకున్నాక సంకీర్ణ బలం 120 నుంచి 118కి పడిపోయింది. ఇప్పుడు నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దూరమవడంతో 114కి పడిపోయింది. సాధారణ మెజారిటీకి 113 మంది కావాలి. ఇంకో నలుగురు కాంగ్రెస్ సభ్యులు బీజేపీ వైపు చూస్తున్నారని ఓ కాంగ్రెస్ నేత స్వయంగా తెలిపారు. ఇదే జరిగితే కుమారస్వామి ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం.

మోదీ-షా వల్లే: సిద్దూ

కర్ణాటకలో సంక్షోభానికి ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా కారణమని సిద్దరామయ్య ఆరోపించారు. ప్రభుత్వాన్ని కూల్చాలని వీరే నేరుగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. లోక్‌సభలో కర్ణాటక నుంచి బీజేపీకి 3-4 సీట్లు కూడా రావని, అందుకే తమ ప్రభుత్వాన్ని పడదోయాలని చూస్తున్నారన్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.